www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

విజయవాడ సిటీ

బుధవారం | 23-8-2017 | పేజీలు: 18 + 20 | సంపుటి: 58 సంచిక: 129 | వెల: రూ.5.00

శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, భాద్రపద, శుక్లపక్షం; తిథి: విదియ రా. 9.03 తదుపరి తదియ; నక్షత్రం: పుబ్బ మ. 2.04 తదుపరి ఉత్తర; వర్జ్యం: రా. 9.15-10.51; దుర్ముహూర్తం: ఉ. 11.53-12.43; అమృతఘడియలు: ఉ. 7.51-9.24; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.04; సూర్యాస్తమయం: 6.33

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



'ఆమె' గెలిచింది!

అతడి ఆధిపత్యాన్ని ధిక్కరించి నిలిచింది!!

తనతో నిఖా చేసుకొని, తన ప్రమేయం లేకుండానే అప్పటికప్పుడు తలాక్ చెప్పి తప్పుకొనే మగవాడి అహంకారాన్ని అడ్డుకొని ఆపింది.

తన ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండానే.. ఉన్నట్టుండి వైవాహిక బంధం నుంచి వైదొలగాల్సిన వైచిత్రి నుంచి విముక్తి పొందింది.

భర్త దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతికే దుస్థితిని దునుమాడింది.

స్త్రీ, పురుషులు సమానమేనని ప్రవచించిన రాజ్యాంగం తోడుగా ఆమె గెలిచింది.

ఒకేసారి 'ముమ్మారు తలాక్ (తలాక్-ఎ-బిద్దత్)' చెల్లదంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో సగర్వంగా నిలిచింది.


సుప్రీంకోర్టు ముందు మీడియాతో మాట్లాడుతున్న ట్రిపుల్ తలాక్ బాధితురాలు జీనత్

తలాక్.. తలాక్.. తలాక్

ముమ్మాటికీ చెల్లదు

వెంటవెంటనే తలాక్‌పై సంచలన తీర్పు

- విడాకులు తీసుకోవడానికీ ఒక పద్ధతి ఉంది
- వెనువెంటనే తలాక్ ఖురాన్‌లోనూ లేదు
- విడాకులు దేవుడికీ ఇష్టంలేదని ప్రవక్త చెప్పాడు!
- 3-2 మెజారిటీతో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు
- కొత్త చట్టం చేయం.. ట్రిపుల్ తలాక్ ఆపడానికి ప్రస్తుతమున్న చట్టాలు చాలు: కేంద్రం వివరణ

-సమగ్ర కథనాలు 15,16,17 పేజీల్లో

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ఉరుములేని పిడుగులా ఒకే సారి మూడుసార్లు 'తలాక్' చెప్పేసి భార్యను వదిలించుకోవడం చెల్లనే చెల్లదని భారత సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. చాలా కాలం నుంచి దేశవ్యాప్తంగా ముస్లిం మహిళలు

మిగతా 15వ పేజీలో...



చరిత్రాత్మకం

మహిళా సాధికారతకు శక్తినిచ్చింది


జస్టిస్ జోసెఫ్, జస్టిస్ నారిమన్, జస్టిస్ లలిత్ — మెజారిటీ తీర్పు ..120 పేజీలు
చీఫ్ జస్టిస్ ఖేహర్, జస్టిస్ నజీర్ — మైనారిటీ తీర్పు ..275 పేజీలు

వివక్షా పూరితం

- సమానత్వం, స్వేచ్ఛకు విఘాతం
- సంప్రదాయమంటూ ఊరుకోలేం
- ముగ్గురు జడ్జిల స్పష్టీకరణ

రాజ్యాంగ విరుద్ధం కాదు కానీ..

- ఆర్నెల్లలోపు చట్టం చేయాలి
- అప్పటిదాకా 'తలాక్' చెల్లదు
- ఇద్దరు జడ్జిల మైనారిటీ తీర్పు


సామగ్రి తీసుకుని పోలింగ్ సెంటర్లకు తరలేందుకు సిద్ధమైన సిబ్బంది

నంద్యాల ఫైట్ నేడే

ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్

- భారీగా బందోబస్తు
- కేంద్ర బలగాల మోహరింపు
- అంతటా డ్రోన్ నిఘా
- పోలింగ్ కేంద్రాలు: 255
- అతి సమస్యాత్మకం: 141
- సమస్యాత్మక బూత్‌లు: 70

కర్నూలు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్న నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నిక బుధవారం జరగనుంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 2,18,858 మంది ఓటర్లు తమ ఓటు హక్కు

మిగతా 14వ పేజీలో...

రాయలసీమకు గోదారమ్మ!

నేరుగా సోమశిలకు.. అట్నుంచి రాజంపేటకు

అక్కడి నుంచి హంద్రీ-నీవా, గాలేరు-నగరికి

- ఎగువ నుంచి కృష్ణా జలాలు రావడం లేదు
- అందుకే ఈ కొత్త ఆలోచన: ముఖ్యమంత్రి
- సర్వేల్లో నిర్మొహమాటంగా వాస్తవాలే చెప్పాలి
- ప్రజలు మొహమాటపడితే తప్పులు దిద్దుకోలేం
- నంద్యాలలో మాకు 20 వేల మెజారిటీ: సీఎం
- రియల్ పాలన.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- అవినీతి అంతం.. దాంతో ప్రజల్లో ఆనందం
- హిజ్రాలకూ పింఛన్లు ఇస్తాం.. ఇళ్లు కట్టిస్తాం
- అనాథలకు, వృద్ధులకూ ప్రత్యేక హోమ్‌లు
- పెరుగుతున్న ఉన్మాదానికి అడ్డుకట్ట వేయాలి
- మీడియా సమావేశంలో చంద్రబాబు పిలుపు


సీఎం చంద్రబాబును కలిసిన కేంద్ర మంత్రి నడ్డా

అమరావతి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): సీమ గొంతు తడిపేందుకు గోదావరిని జలాలను రప్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఎగువ నుంచి కృష్ణా జలాలు రాకపోవడంతో కొత్త ఆలోచన చేస్తున్నామన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో విలేకరుల సమావేశంలో

మిగతా 2వ పేజీలో...

సురేఖకు అర్జున అవార్డు 18

దోస్తీ నిజమేనా?

మేయర్ ఎన్నిక క్యాంపు ఖర్చు కృష్ణసింగ్‌దేనా?

- అతడితో ఫోన్లో గంటలకొద్దీ ఏం మాట్లాడారు?
- ఆర్థిక లావాదేవీలు జరిపారా?.. ఫండ్ తీసుకున్నారా?
- వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, అనీల్‌పై పోలీసుల ప్రశ్నల పరంపర.. నాలుగున్నర గంటల విచారణ
- 27న మళ్లీ రావాలని ఇద్దరికీ ఆదేశం 13
- కాకినాడలో 16 మంది క్రికెట్ బుకీల అరెస్టు?


మీడియాతో మాట్లాడుతున్న కోటంరెడ్డి, అనీల్

తంబీల క్యాంపు మళ్లీ మొదలు 13

- ఎడప్పాడిపై దినకరన్ తిరుగుబాటు
- 19 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్ వద్దకు
- ప్రభుత్వానికి తమ మద్దతు లేదని వెల్లడి
- ఆ వెంటనే పుదుచ్చేరిలో శిబిరం



రాష్ట్ర ప్రజలకు.. వారాంతంలో ఆనంద లహరి!

- 110 మునిసిపాలిటీల్లో అమలు
- సాంస్కృతిక శాఖ ప్రతిపాదన.. సీఎం ఆమోదం
- సామాజిక రుగ్మతల్ని తొలగించడమే లక్ష్యం
- బెజవాడలో 'కళా భవన్' నిర్మాణం

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు ఇకపై.. ప్రతి వారం చివరి రోజు మధురానుభూతిని మిగల్చనుంది. వారాంతపు రోజును 'ఆనంద లహరి' పేరుతో పూర్తి వినోదాత్మకంగా, ఆనందదాయకంగా గుర్తిండిపోయేలా పలు కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో 'ఆనంద లహరి' పేరుతో వారాంతపు వినోద కార్యక్రమాలను నిర్వహించనున్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ చేసిన ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఆ శాఖ అధికారులతో మంగళవారం సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల్లో ఉన్న సృజనను వెలికితీసేలా 'ఆనంద లహరి' కార్యక్రమాలు ఉండాలని సూచించారు. సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్య వివాహాలు, లింగ వివక్ష, మత్తు పదార్థాలు, కుల వివక్షవంటి వాటిని రూపుమాపడానికి కూడా ఇలాంటి ఆహ్లాద కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. తరచూ ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించి ప్రజలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోగల రుచులను అందుబాటులో ఉంచాలన్నారు. 30 రకాల సంప్రదాయ ఆంధ్ర రుచులను తొలుత ఫుడ్ ఫెస్టివల్స్‌లో ఉంచుతామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకి చెప్పారు. వచ్చే నెలలో సచివాలయంలో భారీ ఎత్తున ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ సత్యనారాయణపురంలో 'కళాభవన్'ను నెలకొల్పాలన్న ప్రతిపాదననూ సీఎం ఆమోదించారు. రూ.10 కోట్లతో నిర్మించే ఈ భవనానికి ఇప్పటికే స్థలాన్ని గుర్తించారు.

రాష్ట్రంలో రియల్ పాలన

ప్రజలు, అధికారులు, కార్యకర్తలతో సమన్వయం.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- అవినీతి అంతం .. ప్రజల్లో ఆనందం
- పాలనపై సర్వేలో జాతీయస్థాయి రికార్డు
- అనాథలకు, వృద్ధులకు ప్రత్యేక హోమ్‌లు
- హిజ్రాలకూ పింఛన్లు.. గృహాలు: సీఎం


అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 'రియల్ (వాస్తవ) పాలన అందిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం నాడు 'రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్' ద్వారా ప్రజల నుంచి పాలనపై వస్తున్న అభిప్రాయాలను మీడియాకు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ పథకాలపై రోజుకు పది లక్షల మంది అభిప్రాయాలను సేకరిస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందన్నారు. సంప్రదాయ చట్రంలో ఇంకా ఇరుక్కుంటున్నామని, నంద్యాలలో ఎన్నిక తర్వాతే రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాలని కొందరు సూచించారని సీఎం చెప్పారు. అయితే.. ఇప్పుడు విస్తరణ కార్యక్రమమే కలిసి వచ్చిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాల్సిందేనని, ఇదే సమయంలో పాత ప్రభుత్వాల హయాంలో జరిగినట్లుగా దెయ్యాలు కూడా వచ్చి పింఛన్లు, బియ్యం, గృహ నిర్మాణాలలో లబ్ధి పొందినట్లుగా ఉండకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వ పాలనలో అవినీతిని అంతం చేయడం ద్వారా ప్రజల్లో ఆనందం నింపేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్‌లో ప్రతి లబ్ధిదారుని అభిప్రాయాన్ని సేకరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అవినీతిని పూర్తిగా నియంత్రించడం, సేవలు సులభంగా ప్రజలకు చేరడం, కార్యాలయాలకు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలన్నింటినీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. పాలనపై సర్వేలో జాతీయ స్థాయిలో రికార్డు సాధించామన్నారు. కొన్ని సమస్యలను సవాలుగా తీసుకుని పరిష్కరిస్తామని అన్నారు. సమాజంలో వివక్షకు గురవుతున్న హిజ్రాలకూ పింఛన్లు ఇచ్చి ఆదుకునే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. అదేవిధంగా అనాథలు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వహోమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు, అధికారులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని సుపరిపాలనను కొనసాగిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఇసుక మాఫియాపై ఉక్కు పిడికిలి

బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపామని, ఇసుక మాఫీయాపై ఉక్కుపిడికిలి బిగిస్తామని చంద్రబాబు హెచ్చరించారు. ఇసుక ఉచితమేనని, కానీ లారీలు, ట్రాక్టర్లలోకి ఇసుకను ఎత్తిపోయడానికి స్థానిక కూలీలకు వేతనాలు, లారీ రవాణా చార్జీల విషయంలో దందా చేస్తే కఠినంగా ఉంటామని అన్నారు. ఉచిత ఇసుక విధానంలో మొదట 53% మంది అసంతృప్తిగా ఉండేవారని, ఈ విధానంలో మార్పులూ చేర్పులతో సహా జిల్లాలవారీగా కమిటీలు వేశాక... ప్రజల్లో సంతృప్తి స్థాయి 85 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు.

మహిళలు కోరినట్లుగానే పాలన

విశాఖలో పట్టాల పంపిణీపై మహిళల నుంచి మంచి స్పందన వచ్చిందని సీఎం అన్నారు. ఈ పట్టాల పంపిణీలో అవినీతి కేవలం ఒక శాతమేనని మహిళలు చెప్పారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ లావాదేవీలకు చట్టబద్ధత కల్పించాలని చాలా మంది కోరుతున్నారని, న్యాయపరమైన వివాదాలు, సర్వే పూర్తికాని భూములకు తప్ప.. మిగిలిన భూములన్నింటికీ రూ.25 చెల్లిస్తే 15 నిమిషాల్లో పట్టాదార్ పాసుపుస్తకాలను అందజేస్తామని సీఎం చెప్పారు. మహిళలు కోరుకున్న విధంగానే పాలన సాగుతుందన్నారు. ఇళ్లమధ్య మద్యం దుకాణాలు ఉంటే వాటిని తరలిస్తామని చెప్పారు. బెల్టు షాపులను రద్దు చేశాక మహిళలతో సహా ప్రజల్లో భారీ స్పందన వస్తోందన్నారు. మొబైల్ బెల్ట్‌షాపులు నిర్వహిస్తూ పట్టుబడితే... మద్యం బాటిల్‌పై ఉన్న లేబుల్ ఆధారంగా సంబంధిత షాపు యజమానిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. బెల్ట్ షాపులతో సహా ఇతర సమస్యలపైనా 1100 నంబరుకు ఫోన్ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్న అమృతహస్తం పథకంపైనా సంతృప్తి వ్యక్తం అవుతోందని సీఎం ఆనందం వ్యక్తం చేశారు. కొందరు మహిళలు ఇంటికే సరుకులు పంపిస్తే బాగుంటుందని సూచించారని, అయితే.. గర్భిణులకు పౌష్టికాహారం అవసరమని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో రైతు బజార్‌లనూ పెంచుతున్నామని ప్రకటించారు. విశాఖకు చెందిన ఓ అమ్మాయిని ప్రేమ పేరుతో ఇటీవల ఓ యువకుడు కిరోసిన్ పోసి చంపడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్మాదాన్ని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సెప్టెంబరు 5వ తేదీ నుంచి ఫైబర్ నెట్ సేవలు విస్తృతం కానున్నాయని, లక్ష మంది వినియోగదారులకు ఫైబర్ నెట్ సేవలను అందిస్తామన్నారు. ట్రిపుల్ ప్లే బాక్సుల కోసం భారీగా ఆర్డరు చేశామన్నారు. రాష్ట్రంలో కంటెంట్ కార్ప్‌ను ఏర్పాటు చేస్తామని, విజ్ఞాన ఖనిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని చంద్రబాబు అన్నారు. విద్య, ఆరోగ్యం, ఎంటర్‌టైన్‌మెంట్‌లో కంటెంట్ కార్ప్ సహకారం అందిస్తుందని అన్నారు.



సంక్షేమ కార్యక్రమాల అమలుపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

విద్యార్థులందరికీ హెల్త్ కార్డులు

- అన్ని జిల్లాలకు పూర్తిస్థాయి డీఈవోలు: గంటా



అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా హెల్త్‌కార్డులు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. విశాఖ జిల్లాలో 71 వేలమంది విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్డుల వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయని, తద్వారా వారి అనారోగ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టవచ్చన్నారు. మంగళవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులు ఆదిత్యనాథ్ దాస్, బి.ఉదయలక్ష్మి, కె.పండాదాస్, కె.సంధ్యారాణి, శ్రీనివాసులు, వెంకట్ ఈదర ఈ సమీక్షలో పాల్గొన్నారు. సెప్టెంబర్ ఒకటిలోపు అన్ని జిల్లాలకు పూర్తిస్థాయి డీఈవోలను నియమించేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం యాన్యుటీ ప్రాతిపదికన రూ.4848 కోట్లు ఖర్చు చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరించాలని నిర్ణయించారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, ఏపీఆర్ఈఐఎస్‌లలో 8 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలను ఎదుర్కొనేలా ఫౌండేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. నియోజకవర్గానికో అకడమిక్ హెడ్‌ను నియమించాలని సూచించారు. మధ్యాహ్న భోజనంనాణ్యతతో ఉండేలా.. పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
శ్రీకాకుళం	23.0	32.0
హైదరాబాద్	23.1	32.9
చిత్తూరు	24.0	34.4
గుంటూరు	24.0	36.0
విజయవాడ	25.2	35.4
ఒంగోలు	25.3	36.9
కడప	26.0	34.0
నెల్లూరు	26.1	35.1
అనంతపురం	29.5	34.6

కోస్తాలో పెరగనున్న వర్షాలు

విశాఖపట్నం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఈశాన్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని మయన్మార్ తీరంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. బంగ్లాదేశ్ తీరంలోనూ మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. మంగళవారం కోస్తాలో పలుచోట్ల వర్షాలు కురిశాయి. మయన్మార్ తీరంలో ఉన్న ఉపరితల ఆవర్తనం వాయవ్య బంగాళాఖాతంలోకి వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీంతో బుధవారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయి. ఈనెల 24, 25 తేదీల్లో కోస్తాలో, 25, 26 తేదీల్లో తెలంగాణాల్లో అక్కడక్కడా భారీవర్షాలు పడే అవకాశముంది. గురువారం నుంచి వర్షాలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి మయన్మార్ తీరంలో ఉన్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడే అవకాశం తక్కువేనని, అయితే దీని ప్రభావంతో రుతుపవనాలు చురుగ్గా మారి వర్షాలు పెరుగుతాయని వెల్లడించింది.

హైపోగ్లైసీమియాను గుర్తించే పరికరం

లాస్ ఏంజెలిస్, ఆగస్టు 22: మధుమేహంతో బాధపడే కొంతమందికి రక్తంలో చక్కెర స్థాయులు తగ్గిపోతున్నాయా(హైపోగ్లైసీమియా).. లేదా.. అన్న విషయం సరిగా తెలీదు. ఒకవేళ చక్కెర తగ్గితే వెంటనే నీరసం, చెమటలు పట్టడం, గుండె దడ, తల తిప్పడం, కోమాలోకి వెళ్లడం లాంటివి జరుగుతుంటాయి. అందుకే వారికోసం చక్కెర శాతం ప్రమాద స్థాయికి తగ్గడాన్ని గుర్తించే పరికరాన్ని అమెరికాలోని కైజర్ పర్మనెంట్ డడివిజన్ ఆఫ్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు తయారు చేశారు. పరికరంతో పరీక్షించాక చక్కెర శాతం తగ్గుతుందని తెలీగానే సరైన చికిత్స చేయించుకోవడానికి ఉపకరిస్తుందన్నారు.

టైఫాయిడ్, మలేరియాపై పోరాడే స్టాటిన్

వాషింగ్టన్, ఆగస్టు 22: రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించే స్టాటిన్, ఏజెటిమైబ్ ఔషధాలు కూడా మలేరియా, టైఫాయిడ్ లాంటి అంటువ్యాధుల్ని అడ్డుకుంటాయని అధ్యయనంలో తేలింది. ఎక్కువ ఇన్ఫెక్షన్ ఉండే వ్యాధులనూ కొందరు ఎలా ఎదుర్కొనగలుగుతున్నారన్న దిశగా పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలకు జన్యు రూపాంతరం కొలెస్ట్రాల్ స్థాయులపై ప్రభావం చూపుతుందని, దానితోనే టైఫాయిడ్ జ్వరం వస్తుందని తెలిసింది. అలా స్టాటిన్ మం దులు వాడే వారిలో అంటువ్యాధులు రాకుండా ఉంటాయని తేలిందని పరిశోధకులు వెల్లడించారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేక శిక్షణ

- ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ

అమరావతి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించి మంగళవారం ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ శిక్షణను పారా మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో ఇవ్వనుంది. దీని కోసం ప్రత్యేకంగా ఓ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీకి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. చైర్మన్‌తో పాటు వైద్య విభాగ పరిషత్ కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్లు సభ్యులుగా, పారా మెడికల్ బోర్డు కార్యదర్శి సభ్య కన్వీనర్‌గా ఉంటారు. ప్రస్తుతం ఆర్ఎంపీలు, పీఎంపీలుగా పిలుస్తున్న వీరిని ఈ శిక్షణ అనంతరం కమ్యూనిటీ పారా మెడిక్స్ (సీపీఎం)గా పిలుస్తారు. శిక్షణ అనంతరం వీరికి పరీక్ష నిర్వహిస్తుంది. అనంతరం పారా మెడికల్ బోర్డు ఇన్‌స్టిట్యూషన్ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 65 వేల మంది ఆర్ఎంపీలు, పీఎంపీలకు లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆర్ఎంపీలు, పీఎంపీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల తమకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని వారు పేర్కొన్నారు.



కేంద్ర మంత్రి నడ్డాను సన్మానిస్తున్న సీఎం చంద్రబాబు

వచ్చే ఏడాది నుంచే.. ఎయిమ్స్‌లో తరగతులు

- సీఎం సమక్షంలో కేంద్ర మంత్రి నడ్డా హామీ
- 'ఫాతిమా' విద్యార్థులకు న్యాయం చేస్తానని వెల్లడి
- రాష్ట్ర ఆరోగ్య పథకాలపై ప్రశంసలు
- మరింత సహకరించండి: సీఎం

అమరావతి/గుంటూరు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఏపీ రాజధాని ప్రాంతం మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్న ఎయిమ్స్‌లో 2018-19 నుంచే ఎంబీబీఎస్ కోర్సును ప్రారంభించనున్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ఆయన ఉండవల్లిలో సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో కలిసి పలు అంశాలపై చర్చించారు. మంగళగిరిలో 'ఎయిమ్స్' నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా తరగతులు ప్రారంభించాలని సీఎం విన్నవించగా నడ్డా సానుకూలంగా స్పందించారు. వచ్చే ఏడాది నుంచే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో సీట్ల పెంపుపై కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఫాతిమా మెడికల్ కాలేజీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్య పథకాలను ప్రశంసించారు. సామాన్యులకు కూడా అత్యుత్తమ వైద్యం అందిస్తూ దేశానికి ఏపీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ ఉచిత వైద్య పరీక్షలు, చంద్రన్న సంచార వైద్యశాలలు, అందరికీ ఆరోగ్య రక్ష, ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇలా అన్ని విధాలా ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. 9 రోజుల్లో 92 లక్షల మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ వేయించి దేశంలోనే ఏపీ ముందు నిలిచిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, వినియోగించడాన్ని దేశమంతటా అమలు చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైద్య రంగానికి కేంద్రం మరింత చేయూత ఇవ్వాలన్నారు. కర్నూలు కేన్సర్ ఇనిస్టిట్యూట్‌కు రూ.54 కోట్లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య విద్యార్థులతో ముఖాముఖి

గుంటూరు వైద్య కళాశాలలో బోధనా సిబ్బంది, విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖిలో మంత్రి నడ్డా పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యరంగం బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు వైద్యసేవలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. 'ప్రధాన మంత్రి డయాలసిస్ యోజన' పథకం కింద పీపీపీ పద్ధతిలో దేశంలో 400 రక్తశుద్ధి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలోని వంద జిల్లాల్లో సార్వత్రిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఎంబీబీఎస్, పీజీ సీట్లు పెంచుతామన్నారు. ఈ సందర్భంగా వైద్య బోధన రంగంలోని డాక్టర్లకు యూజీసీ పేస్కేల్ అమలు చేయాలని, పీజీ, ఎంబీబీఎస్ సీట్లు పెంచాలని పలువురు మంత్రికి విజ్ఞప్తి చేశారు. తొలుత జేపీ నడ్డా గుంటూరులోని శ్రీనివాసరావుతోటలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.

2022 నాటికి అభివృద్ధి చెందిన దేశం

2022 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దాలన్న లక్ష్యంతోనే ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని మంత్రి నడ్డా వెల్లడించారు. ప్రధాని పిలుపు మేరకు కేంద్ర మంత్రులు ప్రతి నియోజకవర్గంలోనూ కేంద్ర పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 'సంకల్ప సిద్ధి, నవ నిర్మాణ దీక్ష'ను చేస్తున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగా మంగళవారం ఆయన గుంటూరులో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తయ్యాయని, ఇప్పటి నుంచి ఐదేళ్ల పాటు సంకల్ప సిద్ధిని నిర్వహిస్తూ నవ నిర్మాణ దీక్ష ద్వారా ఐదేళ్లలో అభివృద్ధి చెందిన భారత్‌ను చూడటమే ప్రధాని మోదీ లక్ష్యమని అన్నారు.

రాయలసీమకు గోదారమ్మ!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. గోదావరి నీటిని నేరుగా సోమశిల రిజర్వాయరుకు తీసుకెళ్లాలని యోచిస్తున్నామని చెప్పారు. 'మధ్యలో బొల్లాపల్లి రిజర్వాయర్ వంటి నిర్మాణాలను ప్రస్తుతం పక్కన పెడుతున్నాం. గోదావరి నీటిని నేరుగా సోమశిల తీసుకెళ్లి.. అక్కడి నుంచి రాజంపేట మీదుగా హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులకు తీసుకెళ్లాలని భావిస్తున్నాం' అని పేర్కొన్నారు. కృష్ణానదిలో వచ్చే నీటిని దామాషా పద్ధతిలో దిగువ రాష్ట్రాలకు కూడా పంచితే తప్ప.. కనీసం మంచినీళ్లు దొరకవని, దీనిపై కేంద్రానికి లేఖ రాస్తున్నామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం వద్దని ప్రతిపక్షాలు విమర్శించాయని, కానీ దానిని పూర్తిచేయడం వల్లే ఇప్పుడు ఇక్కడ మంచినీళ్లు తాగగలుగుతున్నామని చెప్పారు. ఆనాడు విమర్శించినవారిని ఇప్పుడెవరైనా నిలదీస్తున్నారా అని ప్రశ్నించారు. తాము చేస్తున్న సర్వేల్లో ప్రజలు వాస్తవాలు చెప్పాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. 'ప్రజలు మొహమాట పడితే వాస్తవాలు తెలియవు. సమస్య ఏమిటో నిర్భయంగా చెబితేనే వాటిని పరిష్కరించగలుగుతాం. నన్ను సంతోషపెట్టాలని అబద్ధాలు చెప్పవద్దు. మా తప్పులు చెబితే సరిచేసుకుంటాం. నా వరకూ నేను చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను. మా క్యాడర్‌కు కూడా కొన్ని ఆశలున్నా దాని వల్ల ప్రజలకు ఇబ్బంది రాకుండా పనిచేస్తున్నాం. పింఛను ఎవరికి ఇవ్వాలో మా వాళ్లను అడిగి ఇవ్వం. నిజమైన అర్హులకే ఇస్తాం. దానిని మా పార్టీ వారు ఘనంగా చెప్పుకోవాలి. మా యంత్రాంగం బాగున్నచోట మంచి ఫలితాలు వస్తున్నాయి. లేనిచోట ఆ ఫలితాలు రావడం లేదు' అని ఆయన పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి 20 వేలకు పైగా మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తానెప్పుడూ జోస్యాలు చెప్పనని, అనధికారికంగా అడిగారు కాబట్టి చెబుతున్నానని విలేకరులతో అన్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి చేసే పౌర సన్మానానికి పార్టీలతో నిమిత్తం లేకుండా అందరినీ పిలుస్తున్నామని, వారితోపాటు న్యాయమూర్తులు, న్యాయకోవిదులు, మేధావులు, వివిధ రంగాల ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. ఈ నెలలో ఎన్నికల వల్ల జలసిరికి హారతి కార్యక్రమాన్ని సెప్టెంబరు 5 నుంచి... ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని సెప్టెంబరు 10 నుంచి మొదలుపెడుతున్నామన్నారు.

పిల్లలకు ఇవే నేర్పుదామా?

'మనం ఏం మాట్లాడితే మన పిల్లలు అవే నేర్చుకుంటారు. ముఖ్యమంత్రినని కూడా చూడకుండా చంపుతాను... నరుకుతాను... కాలుస్తాను... బట్టలూడదీస్తానని ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నారు. ఇదేనా సంస్కారం? మనం మన పిల్లలకు నేర్పేది ఇదేనా? చర్చ పెరగకూడదనే నేను సహనంతో భరిస్తున్నాను. రాష్ట్రాధినేతను నన్నే ఇన్ని మాటలు అంటున్నారు. నేను అందరికీ రక్షణ ఇవ్వాలి. నాకే రక్షణ లేకపోతే నేను మిగిలిన వారికి ఏం ఇవ్వగలను? ఎవరి సభ్యత... సంస్కారం ఏమిటో అందరూ ఆలోచించాలి' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విశాఖ జిల్లాలో ఒక వ్యక్తి ఉన్మాదం పెరిగిపోయి తాను ప్రేమించిన అమ్మాయిని, ఆ అమ్మాయి తమ్ముడిని పెట్రోల్ పోసి తగలబెట్టాడని, వారేం పాపం చేశారని ప్రశ్నించారు. 'చివరకు ఆ ఉన్మాది కూడా రైలు కింద పడి చనిపోయాడు. విచక్షణ కోల్పోవడం వల్లే వచ్చే సమస్యలివి. ఇలాంటివారు రాజకీయ నేతలైతే సమాజం పరిస్థితేమిటి? నాకూ చాలా తలనొప్పులు ఉన్నాయి. విభజన సమస్యలు అనేకం ఉన్నాయి. సాధించాల్సిన లక్ష్యాలు చాలా ఉన్నాయి. అయినా ఓపికతో పని చేసుకుంటూ వస్తున్నా. వర్షపాతం 30 శాతం లోటు ఉన్నా తాగునీటికి ఇబ్బంది రాకుండా చూశాం. ఆర్థికంగా అనేక కష్టాలున్నా 24 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కంకణం కట్టుకుని పనిచేస్తున్నాం. ఏ గ్రామం చూసినా సిమెంటు రోడ్లు కొట్టొచ్చేలా వేస్తున్నాం. రోడ్లపై గుంతలు చాలా వరకూ తగ్గించాం. నగరాలు, పట్టణాల్లో ప్రతి దీపం వెలిగేలా చేస్తున్నాం. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నాం. సమస్య పరిష్కారమయ్యాక దానిపై మన దృష్టి పడదు. కానీ దానిని పరిష్కరించడానికి ఎన్ని తిప్పలు పడ్డామో మాకు మాత్రమే తెలుస్తుంది. ఎన్ని ఒత్తిళ్లకు గురైనా మేం సహనం కోల్పోవడం లేదు. బయట కూర్చున్నవారు మాత్రం నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఆ మాటలను పత్రికలు పతాక శీర్షికల్లో పెడుతున్నాయి. ఇది న్యాయమా అన్నది నా ప్రశ్న' అని ఆయన అన్నారు. గాలి జనార్దన్‌రెడ్డి, వైఎస్ జగన్ ఒకప్పుడు యువతకు... సమాజానికి ఆకర్షణీయ నమూనాలుగా కనిపించారని, వారిలా కోట్లు గడించాలని చాలా మంది తపించారని. కానీ అదెక్కువ కాలం నిలబడలేదన్నారు. 'కొన్ని సందర్భాల్లో అవినీతి కూడా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. కానీ దానిపై పోరాడాలి. ప్రజలకు దాని వల్ల ఎంత నొప్పి కలుగుతుందో చెప్పాలి. ఆ పోరాటంలో భాగంగానే మేం రకరకాల సంస్కరణలు, ప్రయత్నాలు చేస్తున్నాం. గతంలో దెయ్యాలు పింఛన్లు తీసుకునేవి. ఒకే ఇంట్లో ఐదుగురికి పింఛన్లు వచ్చేవి. ఇప్పుడు టెక్నాలజీ ద్వారా అటువంటి తప్పులకు అవకాశం లేకుండా చేశాం. అవినీతి ఒక జబ్బు. అంత తొందరగా పోదు. గట్టి చర్యలు, టెక్నాలజీ వినియోగం దీనిపై పోరాటంలో ఒక భాగం' అని ఆయన చెప్పారు. తనపై కోపంతో పేదలను కూడా కష్టాలపాలు చేస్తున్నారని, ఉపాధి హామీ నిధులపై వైసీపీ నేతల ఫిర్యాదులతో కేంద్రం నుంచి ఆ నిధుల విడుదల ఆలస్యమైందని ధ్వజమెత్తారు.

సత్యంబాబుకు రెండెకరాలు



- త్వరలోనే ఇల్లు, పూర్తి స్థాయి ఉద్యోగం

విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఆయేషా మీరా హత్య కేసులో నిర్దోషిగా బయట పడిన పిడతల సత్యంబాబుకు అధికారయంత్రాంగం హామీలను దాదాపు నెరవేర్చింది. సత్యంబాబును నిర్దోషిగా ప్రకటించిన న్యాయస్థానం అతనికి ఏమేమి ప్రయోజనాలు కల్పించాలో జిల్లా యంత్రాంగానికి నిర్దేశించింది. ఈ మేరకు అప్పటి కలెక్టర్ బాబును కలిసిన సత్యంబాబు నష్టాన్ని భర్తీ చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. హైకోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకుని కూడా వీలైనంత ఎక్కువగానే సహాయం చేయటానికి కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బాబు బదిలీ కావటంతో హామీలు పెండింగ్‌లో పడగా... ప్రస్తుత కలెక్టర్ లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు సత్యంబాబుకు అందించాల్సిన సహాయాలను దాదాపు పూర్తి చేశారు. నందిగామలో రెండెకరాల భూమిని కేటాయించారు. అతని సోదరి సత్యవతికి ఏఎన్ఎం ఆర్డర్స్‌ను మచిలీపట్నంలోని డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి మంగళవారం తీసుకున్నారు. సత్యంబాబుకు తక్షణం తాత్కాలిక ఉద్యోగం ఇవ్వటానికిజిల్లా యంత్రాంగం నిర్ణయించింది. కాగా, దళిత సంఘాలు శాశ్వత ప్రాతిపదికనే ఉద్యోగం ఇవ్వాలని కోరాయి. దీనికి జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి త్వరలోనే శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. దీంతో పాటు ఎన్టీఆర్ హౌసింగ్‌లో భాగంగా సత్యంబాబుకు సొంత ఇంటిని నిర్మించి ఇవ్వనున్నారు. కాగా, మంగళవారం తనకు కేటాయించిన భూమికి సంబంధించి సబ్‌కలెక్టర్‌ను కలిసేందుకు సబ్‌కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన సత్యంబాబు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కృష్ణాజిల్లా యంత్రాంగం తనకు అందించిన సహకారం మరువలేనిదని చెప్పాడు.

ఎగువ రాష్ట్రాల తీరు మారాలి!

దిగువన కరువు తాండవిస్తున్నా నీరు వదలకపోవడం సరికాదు

- దీనిపై కేంద్రానికి లేఖ రాస్తాం
- ఏపీ, తెలంగాణ బోర్డు సర్వసభ్య సమావేశంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ శ్రీవాత్సవ
- పంపిణీలో స్కీమ్-ఏ, స్కీమ్-బీపై చర్చ
- టెలీమెట్రీలపై ఏపీ, తెలంగాణ మధ్య వాడివేడి చర్చ

అమరావతి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): 'కృష్ణా నదిపై ఎగువ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులు నిండు కుండలా కళకళలాడుతున్నాయి. దిగువ రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల్లో చుక్కనీరు లేదు. ఈ రాష్ట్రాలు తాగడానికి కూడా నీళ్ల లేక అలమటిస్తున్నాయి. ఏపీ, తెలంగాణల్లో పరిస్థితి దుర్భరంగా ఉన్నా చుక్క కూడా నీరు వదలబోమంటే ఎలా? ఇలాంటి విధానం అమానవీయం. ఈ పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తాం. బజాజ్ కమిటీకి కూడా వివరిస్తాం' అని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ ఎస్.కె.శ్రీవాత్సవ వెల్లడించారు. విజయవాడలో మంగళవారం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 6వ సర్వసభ్య సమావేశంలో ఆయన ఈ విషయంపై చర్చించారు. ప్రస్తుతం ఎగువ రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటకలో పుష్కలంగా జలాలంటే .. దిగువ రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నీటి కోసం పరితపిస్తున్నాయని ఆయన అన్నారు. దీనిపై కేంద్రం దృష్టి సారించాలని, నీటి విడుదలపై కేంద్ర జలవనరుల శాఖ చొరవ తీసుకోవాలని కోరారు. బోర్డు సమావేశానికి హాజరైన తెలంగాణ నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, నీటి పారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్‌రావు, ఏపీ జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు ఎప్పటిలానే వాడివేడి చర్చకు దిగారు. ప్రధానంగా టెలిమెట్రీల ఏర్పాటు, బోర్డు మాన్యువల్, సిబ్బంది నియామకం తదితర అంశాలపై చర్చ జరిగింది. పోతిరెడ్డిపాడుతో పాటు దిగువ భాగంలోనూ టెలిమెట్రీలను ఏర్పాటు చేయాలన్న తెలంగాణ వాదనతో ఏపీ ఏకీభవించలేదు. కిందకు జలాలు వెళ్లాక ఇంకా టెలిమెట్రీలెందుకని ఏపీ ప్రశ్నించింది. నీటి వాడకం లెక్కలు ఖచ్చితంగా ఉండేందుకు టెలిమెట్రీలు అవసరమని తెలంగాణ పేర్కొనగా.. దానికి ఏపీ సంతృప్తి చెందలేదు. నీటి వినియోగంపై తాము ప్రత్యేకంగా 'యాప్'ను రూపొందించామని, అవసరమైతే శాటిలైట్ ద్వారా నీటి వినియోగ లెక్కలను తీసుకుందామని ఏపీ స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదనను తెలంగాణ ఆమోదించలేదు. అదేవిధంగా నీటి పంపిణీ విషయంలోనూ ఏపీ, తెలంగాణ మధ్య వాగ్వాదం జరిగింది. నీటి విడుదలపై కేఆర్ఎంబీ ఇస్తున్న ఆదేశాలను తెలంగాణ పాటించడం లేదని, ప్రాజెక్టులపై అజమాయిషీ కేఆర్ఎంబీకి ఉండడం లేదని ఏపీ వాదించింది. దీంతో ఇప్పటిదాకా తాము ఉదాసీనంగానే వ్యవహరించామని, ఇకపై కఠినంగా ఉంటామని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది. తమ ఆదేశాలను బేఖాతరు చేస్తే విభజన చట్టం మేరకు చర్యలు తీసుకుంటామని శ్రీవాత్సవ హెచ్చరించారు.

ఎగువ, దిగువ రాష్ట్రాలతో మేధోమథనం

కరువు పరిస్థితులు తలెత్తినప్పుడు రాష్ట్రాల మధ్య సయోధ్య ఉండడంతో పాటు మానవీయ కోణంలో ఆలోచించేలా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పూణే జల వనరుల సంస్థ వేదికగా మేధోమథనం ఏర్పాటు చేస్తామని కేఆర్ఎంబీ చైర్మన్ శ్రీవాత్సవ వివరించారు. నీటి పంపిణీపై తెలంగాణ అనుసరిస్తున్న ధోరణిపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని శ్రీవాత్సవ హామీ ఇచ్చారు. మధ్యతరహా నీటి వినియోగంపై తెలంగాణ లెక్కలు చెప్పకపోవడాన్ని ఏపీ ప్రస్తావించగా.. త్వరలోనే త్రిసభ్య కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారం కోసం కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఉమాభారతి నేతృత్వంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతామన్నారు. తెలంగాణ, ఏపీ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై నివేదికలు తమకు సమర్పించాలని శ్రీవాత్సవ చెప్పారు.


బోర్డు చైర్మన్ శ్రీవాత్సవకు వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం నేతలు

షరీన్ వల్లే నేడు దుర్భిక్షం!

ఎగువ రాష్ట్రాలు, దిగువ రాష్ట్రాల మధ్య జలాల పంపిణీలో స్కీమ్-ఏ, స్కీమ్-బీపై చర్చ జరిగింది. అప్పట్లో ఉమ్మడి ఏపీ జల వనరుల శాఖ అధికారులు స్కీమ్-బీనే కోరుకున్నారని, కానీ నాడు రాష్ట్రపతి పాలన అమలులో ఉండడంతో గవర్నర్ సలహాదారు షరీన్ స్కీమ్-ఏను ఎన్నుకోవాలని హుకుం జారీ చేశారని పేర్కొన్నారు. స్కీమ్-బీ ఎన్నుకుని ఉంటే కరువు పరిస్థితులు తలెత్తినప్పుడు ఎగువ రాష్ట్రాల్లో నిల్వ ఉన్న నీటిని దామాషా ప్రకారం పంచుకునే వీలుండేదని వివరించారు. ఇప్పటికైనా ఈ విషయమై కేంద్రానికి విన్నవించాల్సి ఉందని ఆయన కోరారు. ఏపీ జల వనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వాదనతో కేఆర్ఎంబీ, తెలంగాణ సమ్మతించాయి.

8 టీఎంసీల నీరు తక్షణమే ఇవ్వండి

- కేఆర్ఎంబీకి రాష్ట్ర అపెక్స్ కమిటీ, ఎన్ఎస్ఎల్ఆర్సీ రైతు సంఘం డిమాండ్

రాష్ట్రంలో తాగు నీటి ఎద్దడి నివారణకు తక్షణం ఎనిమిది టీఎంసీల నీటిని ఏపీకి విడుదల చేయాలని కేఆర్ఎంబీ చైర్మన్ శ్రీవాత్సవను రాష్ట్ర అపెక్స్ కమిటీ, నాగార్జున సాగర్ ఎడమ, కుడి కాలువల రైతు సంఘం (ఎన్ఎస్ఎల్ఆర్సీ) నేతలు డిమాండ్ చేశారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని తాగునీటి ఎద్దడి నివారణ కోసం చెరువుల్లో నీటిని నింపేందుకు 6 టీఎంసీలు, అదేవిధంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల తాగు నీటి అవసరాలకు మరో 2 టీఎంసీలు అత్యవసరమని వివరించారు. ఈ డిమాండ్‌ను పరిశీలిస్తానని వారికి చైర్మన్ హామీ ఇచ్చారు. మూడేళ్లుగా నీటి విడుదలలో తెలంగాణ అనుసరిస్తున్న నిరంకుశ వైఖరితో విసిగిపోయామని చైర్మన్ దృష్టికి వీరు తీసుకువెళ్లారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాజెక్టుల పర్యవేక్షణాధికారాన్ని ఏపీకే స్వాధీన పరచాలని రాష్ట్ర జల వనరుల శాఖ అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, సాగర్ ఎడమ కాలువ కమిటీ చైరన్ వై.పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ఎన్.చెన్న కేశవరావు, సాగర్ కుడి కాలువ కమిటీ చైర్మన్ జీవీ భుజంగ రాయులు కోరారు. ఈ మేరకు కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన చైర్మన్ శ్రీవాత్సవకు లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని అందించారు. ఈ వినతి పత్రంలో ప్రధానంగా నీటి విడుదల, సాగర్ ప్రాజెక్టుల పరిధి-నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలకు కేటాయించిన జలాలు పూర్తి స్థాయిలో ఏపీకి విడుదల కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కేటాయింపులకు, విడుదలకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటే తెలంగాణ వితండవాదం చేస్తోందని విమర్శించారు. కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులను బోర్డు తన పరిధిలోకి తీసుకోవాలని, లేదంటే ఏపీ పరిధిలో ఉన్న ప్రాజెక్టులను ఏపీ జలవనరుల శాఖకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

సుప్రీం కోర్టుకెళ్తాం

- నీళ్లిస్తే మహారాష్ట్రకు కరెంటు ఇస్తాం: సీఎం

అమరావతి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఎగువ రాష్ట్రాల జలాల్లో వాటా కోసం అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 'మహారాష్ట్ర, కర్ణాటకల్లో వరదలు వచ్చినప్పుడే దిగువ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు నీళ్లిస్తారా? మీకు అధికమైనప్పుడు కిందకు నీళ్లు వదిలేస్తే... ఈ రాష్ట్రాలు వరదలో మునిగిపోవాల్సిందేనా? ఇదేనా న్యాయం?' అని నిలదీశారు. బచావత్ ట్రైబ్యునల్ తీర్పు సమయంలో మన పూర్వ పాలకులు అనుసరించిన విధానాలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు శాపంగా మారాయన్నారు.

తెలంగాణాకూ నీళ్లు రావడం లేదన్నారు. వాస్తవానికి బచావత్ ట్రైబ్యునల్‌ను స్కీమ్-ఏ బదులు స్కీమ్-బీని కోరి ఉంటే... కరువు సమయంలో దామషా ప్రకారం నీటిని పంచుకునే వీలు కలిగేదన్నారు. అయినప్పటికీ.. ఈ అంశంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామన్నారు. అన్యాయానికి ఎక్కడో ఒక దగ్గర న్యాయం జరగాల్సిందేనని అన్నారు.

ఉమను కలిసిన శ్రీవాత్సవ

కృష్ణానదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) 6వ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు మంగళవారం విజయవాడకు వచ్చిన ఆ సంస్థ చైర్మన్ శ్రీవాత్సవ... సచివాలయంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో బోర్డు సభ్య కార్యదర్శి సమీర్ చటర్జీ, తెలంగాణ నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, ఈఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు. ఈ బృందంతో పాటు రాష్ట్ర జల వనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు ఉన్నారు.

5 నుంచి జలసిరి

అమరావతి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టులు, వాగులు, చెరువుల్లో జలాలను పూజించేలా సెప్టెంబరు 5 నుంచి 10వరకు "జలసిరి" కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా జలాల విలువ తెలిసేలా అవగాహన కల్పిస్తారు.

క్ర.సం.	IFB నం.	ప్రదేశం పేరు	ECV (రూ. లక్షలలో)
1	1వ పిలుపు/3153/APSHCL/ SAAP/KVK/తణుకు/WG/2017	తణుకు నియోజకవర్గంలో తణుకు	153.22
2	2వ పిలుపు/2277/APSHCL/ SAAP/KVK/భీమడోలు/WG/2017	ఉంగుటూరు నియోజకవర్గంలో భీమడోలు	136.60
3	2వ పిలుపు/2278/APSHCL/ SAAP/KVK/దేవరపల్లి/WG/2017	గోపాలపురం నియోజకవర్గంలో దేవరపల్లి	134.58
4	2వ పిలుపు/2279/APSHCL/ SAAP/KVK/మొగల్తూరు/WG/2017	నర్సాపురం నియోజకవర్గంలో మొగల్తూరు	139.91
5	2వ పిలుపు/2280/APSHCL/ SAAP/KVK/TPగూడెం/2017	తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తాడేపల్లిగూడెం	136.47
6	2వ పిలుపు/4999/APSHCL/ హుద్.హుద్/ఇన్‌ఫ్రా/VSP/2017	విశాఖపట్నం జిల్లాలో తాళ్లపాలెం	33.35
7	5వ పిలుపు/4663/1/APSHCL/ హుద్.హుద్/ఇన్‌ఫ్రా/VZM/2017	విజయనగరం మున్సిపాలిటీలో లంకపట్నం	253.43

క్ర. సం.	పని పేరు	బయానా (రూ)	టెండరు వ్యయం (రూ)	పని అంచనా వ్యయం (రూ.లక్షల్లో)
1	RCI హైదరాబాద్ వద్ద CHESS కొరకు అడ్వాన్స్ డ్యూ రీసెర్చ్ ఫెసిలిటీ కొరకు 5T డబుల్ గిర్డర్ EOT క్రేన్ ఏర్పాటు చేయుట	రూ.53500.00 CCE (R&D)S, సికింద్రాబాద్ పేరున, DD/బ్యాంకర్స్ చెక్/FDR లేదా 50% BGBరూపంలో చెల్లించాలి	రూ.500 CCE (R&D)S సికింద్రాబాద్ పేరున DD రూపంలో	26.53 లక్షలు
2	ఇ–టెండరు డాక్యుమెంట్ల అప్‌లోడింగ్	23.08.2017 నుండి		
3.	టెండరు డాక్యుమెంట్ల స్వీకరణకు ఆఖరి తేదీ, సమయం	14.09.2017న 1500గం.వరకు		
4.	టెండరు తెరచు షెడ్యూలు			
a)	PQ& టెక్నికల్ బిడ్ (కవర్ 1)	15.09.2017న 1530గం.కు		
b)	ధర బిడ్ తెరుచుట (కవర్ 2) తెలియజేయబడుతుంది	సంస్థల ప్రీక్వాలిఫికేషన్ ఖరారు తర్వాత		
5	పూర్తి చేయుకాలం	05 (ఐదు) నెలలు		
6	CPP పోర్టల్ www.eprocurement.gov.in నుండి టెండరు డాక్యుమెంట్లు చూడవచ్చును/డౌన్‌లోడ్ చేసుకోనవచ్చును			
7	సబ్జెక్ట్ వర్క్‌ప్లేస్‌కు సంబంధించి తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు సంప్రదించగలరు: ప్రాజెక్ట్ మేనేజర్ లేదా అడిషినల్ CCE, టెలిఫోన్ నం.040–27751842/27758290			
8	ఎటువంటి ఆర్థిక నిబద్ధత లేకుండా టెండరు అప్‌లోడ్ చేయబడుతుంది. మరియు ఏదశలోనైనా అందులోని ఏ భాగాన్ని అయిన మార్పుచేయు/ సవరించు హక్కు లేదా టెండరు ప్రక్రియను రద్దుచేయు హక్కు జారీ చేసే అధికారి కలిగియున్నారు.			
9	ఈ సంస్థచే గానీ లేదా ఏదేని ఇతర ప్రభుత్వ సంస్థచే గానీ దుష్ప్రవర్తన లేదా సరియైన పనితీరు లేకపోవుట లేదా ఏదేని ఇతర కారణం వలన ఏదేని సంస్థ రద్దు చేయబడితే, బిడ్ వేయనవసరం లేదు ఎందుకంటే విషయం తెలిసిన వెంటనే అవి తిరస్కరించబడతాయి.			
10	Quoting కొరకు DRDO వెబ్‌సైట్/CPP పోర్టల్‌పై కూడా ఇ–టెండరు ప్రకటన లభిస్తుంది.			

ఫారం	జూలై, 2017 కొరకు
GSTR-3B	ఫారం GST TRAN-1లో ఈ నెలలో ట్రాన్సిషనల్ క్రెడిట్ వినియోగించుకోని పన్ను చెల్లింపు దారులు: ● చెల్లింపులు చేయుటకు మరియు రిటర్న్ దాఖలుకు ఆఖరి తేది 25 ఆగస్ట్, 2017
	ఫారం GST TRAN-1లో ఈ నెలలో ట్రాన్సిషనల్ క్రెడిట్ వినియోగించుకోవాలనుకుంటున్న పన్ను చెల్లింపు దారులకు: ● చెల్లింపులు చేయుటకు ఆఖరి తేది 25 ఆగస్ట్, 2017 ● రిటర్న్ దాఖలుకు ఆఖరి తేది 28 ఆగస్ట్, 2017
GSTR-1	1 – 5 సెప్టెంబర్
GSTR-2	6 – 10 సెప్టెంబర్
GSTR-3	11 – 15 సెప్టెంబర్

దిద్దుబాటు!

ముమ్మారు తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విశేషమైనది. సమాజం పైనే కాక, దేశ రాజకీయాలపై కూడా రాబోయే రోజుల్లో దాని ప్రభావం కాదనలేనిది. పునరాలోచనకు, ఉపసంహరణకు ఏమాత్రం చోటులేని, ఏకబిగిన ఏకపక్షంగా ముమ్మారు తలాక్‌చెప్పేసే తలాక్ ఎ బిద్దత్ విధానం తీవ్రంగా దుర్వినియోగమవుతూ, అనేకుల పాలిట శాపంగా మారిపోతున్న తరుణంలో న్యాయస్థానం తీర్పు ఈ అపసవ్యతను సరిదిద్దుతున్నదనడంలో సందేహం లేదు. 'ప్రభుత్వాలు తెలివిగా తమ చేతికి మట్టి అంటకుండా న్యాయస్థానాలే ఇటువంటి వ్యవహారాలను తేల్చాలని చూస్తాయి' అంటూ విచారణ సందర్భంగా వ్యాఖ్యానించిన న్యాయస్థానం, ఆర్నెల్లలోగా తగిన చట్టం చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వంపై ఉంచింది. ఆ బాధ్యతను నెరవేర్చేక్రమంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు సూచనలను, అభిప్రాయాలను గౌరవిస్తే అనవసరపు వివాదాలు రేగకుండా జాగ్రత్తపడవచ్చు.

మొబైల్‌ఫోన్లు, సోషల్‌మీడియా విస్తృతంగా అందుబాటులో వచ్చిన నేపథ్యంలో, వాట్సప్, ఎస్ఎంఎస్‌లద్వారా కూడా భర్తలు విడాకులు ఇచ్చేస్తున్న దురాచారం పెరిగిపోతుండటంతో కొందరు ముస్లిం మహిళలు ఈ ముమ్మారు తలాక్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. ఈ విధానం ఏకపక్షమైనదీ, అమానుషమైనదే కాక, రాజ్యాంగవ్యతిరేకమన్నది వారి వాదన. ఈ కేసులో ఇతర పిటిషన్‌దారులతో పాటు, ముస్లిం పర్సనల్ లాబోర్డు, ఆల్ ఇండియా ముస్లిం వుమెన్ పర్సనల్ లా కూడా భాగస్వాములైనాయి. వివాదాన్ని పరిష్కరించడానికి అన్ని మతాలకూ చెందిన న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమున్నదనీ, సుప్రీంకోర్టు కులమతాలకు అతీతంగా రాజ్యాంగహితంగా పనిచేయవలసింది మాత్రమేనంటూ పలు విమర్శలు, వ్యాఖ్యలు వచ్చాయి. అది నిజమే కావచ్చును కానీ, విస్తృత ప్రభావాన్ని చూపే ఇటువంటి ఒక వివాదాస్పదమైన అంశంలో వేసే ప్రతి అడుగూ విశ్వసనీయంగా ఉండటం మంచిదే. న్యాయాన్యాయాలు చెప్పడంతో పాటు, న్యాయబద్ధంగా వ్యవహరించారన్న విశ్వాసం కల్పించడం కూడా అవసరమే. న్యాయం చెప్పమని కొందరు ఆశ్రయించినప్పుడు చేతులు ముడుచుకొని కూర్చోవడం న్యాయస్థానానికి సాధ్యం కాదు అంటూ తీర్పుచెప్పిన న్యాయస్థానం, ఐదుగురు న్యాయమూర్తుల్లో ముగ్గురి మెజారిటీతో తలాక్ ఎ బిద్దత్ విధానాన్ని అన్యాయమైనదిగా ప్రకటించింది.

ఐదుగురు న్యాయమూర్తులు, మూడు అభిప్రాయాలు, ఒక ఆదేశం అంటూ నాలుగువందల పేజీల తీర్పుపాఠాన్నీ, అందులో న్యాయమూర్తుల భిన్న సందేశాలను, అభిప్రాయాలను గుదిగుచ్చే ప్రయత్నం చేస్తున్నది మీడియా. ఏ తీర్పులోనైనా భిన్నాభిప్రాయాలు, విభిన్నమైన వ్యాఖ్యానాలు సహజం. ప్రస్తుత వివాదంలో న్యాయమూర్తుల పరస్పరవిభేదాలు, సమర్థనలతో పాటు, తలాక్‌కు సంబంధించిన భిన్నమైన ప్రక్రియల విషయంలోనూ, తీర్పుపాఠాల్లోని నిర్వచనాల విషయంలోనూ అయోమయపరిచారన్న విమర్శ లేకపోలేదు. అయితే, ఈ దేశంలో విస్తృత వినియోగంలో ఉంటూ, అధికంగా దుర్వినియోగం కూడా అవుతున్న విధానం తలాక్ ఎ బిద్దత్. న్యాయస్థానం మెట్లెక్కిన షాయరా బానో సహా పిటిషన్‌దారుల్లో అధికులు దీని బాధితులే. వారు వ్యతిరేకించినదీ ఈ మార్గాన్నే. పలు సందర్భాల్లో ముస్లిం పెద్దలు కూడా ఈ విధానాన్ని ప్రోత్సహించకుండా, వీలైనంతవరకూ నిరుత్సాహపరచేందుకు తమవంతు కృషి చేస్తామని హామీ కూడా ఇచ్చారు. అయితే, అది జరగకపోడంతో అంతిమంగా న్యాయస్థానమే దానిని అక్రమమని నిర్ధారించవలసి వచ్చింది. వాదోపవాదాలు చివరిదశకు చేరుతున్న స్థితిలో ఈ విధానం చుట్టూనే ప్రధానంగా సాగాయి. ముస్లిం మత చట్టాల ప్రకారం స్త్రీ పురుషులిద్దరికీ విడాకులు కోరే హక్కు ఉన్నది. స్త్రీలు తీసుకునే విడాకుల విధానాన్ని 'ఖులా' అంటారు. పురుషులు పాటించవలసిన పద్ధతుల్లో ఒకటైన తలాక్ హసన్‌తో పాటు ఎహసన్ (మెరుగైనది అని దీనర్థం) అనే మరొక విధానం ఉత్తమమైనదిగా చెబుతారు. మూడు విడతలుగా సాక్షుల సమక్షంలో, కనీసం ఒక నెల తేడాను పాటిస్తూ తలాక్‌ను ప్రకటించాలి. ఈ ప్రక్రియ సంప్రదింపులకు, రాజీకీ వీలుకల్పిస్తుంది. మధ్యకాలంలో మనసు మారవచ్చు, లేదా మతపెద్దలే అతడి మనసు మార్చడానికి వీలుంటుంది. విడాకులు వద్దని పురుషుడు ఏ దశలో భావించినా భార్యతో కలసి జీవించడానికి అవకాశమూ ఇస్తుంది. షరియత్ ఈ మూడు పద్ధతులనూ గుర్తించినప్పటికీ, మూడు తలాక్‌లనూ ఒకే సారి ప్రకటించి భార్యని వదిలించుకొనే బిద్దత్ విధానం అత్యధికంగా ఆచరణలో ఉంటున్నది. వాట్సప్‌లను, ఫోన్లను ఉపయోగించి, లేదా షాయరా విషయంలో జరిగినట్టుగా తెల్లకాగితంమీద రాసిచ్చినట్టుగానీ పురుషులు సులభంగా భార్యలను వదిలిపోగలగుతున్నారు. ముస్లిం సమాజంలో సునాయాసంగా భార్యలను వదిలేయవచ్చునన్న తప్పుడు అభిప్రాయానికి ఈ విధానం వీలుకల్పించింది. ఈ ప్రక్రియపై గతంలో న్యాయస్థానాల్లో కేసులు దాఖలైనప్పుడు, ఒకే సమయంలో చెప్పిన ఈ మూడు తలాక్‌లనూ ఒకే తలాక్‌గా గుర్తించాలనీ, అప్పుడు ఆ విడాకులు చెల్లవని న్యాయస్థానాలు సలహా కూడా ఇచ్చాయి. కానీ, ఖాజీల ద్వారా అమలు జరిగే ఈ విడాకుల ప్రక్రియలో ఈ తీర్పులేవీ ప్రతిఫలించడం లేదు. ఇప్పుడు చట్టసభలో బలం ఉన్న అధికారపక్షం న్యాయస్థానం ఆదేశాల ప్రకారం చట్టాన్ని రూపొందించడంలో ఏమాత్రం ఏకపక్ష వైఖరి కనబరచినా అది రాజకీయంగా దానికి ఉపకరిస్తుందేమో కానీ, సమాజాన్ని అతలాకుతలం చేస్తుంది. ఒక కాలంచెల్లే విధానాన్ని కాలానుగుణంగా సరిదిద్దే ప్రక్రియకు సంకల్పించినప్పుడు, అది సమష్టిగా జరగడం అవసరం. అప్పుడు మాత్రమే న్యాయబద్ధంగా అనిపించి, సర్వామోదం లభిస్తుంది.

ధర్మాధికారి పీవీఆర్కే

అవును. "నాదేముంది! అంతా పై వాడిదయ". ఇలా నోటితో చెప్పటానికీ, చేతల ద్వారా అలా కనబడటానికీ మధ్య వ్యత్యాసం ఏమిటో, చెప్పటం కన్నా ఒకే ఒక వ్యక్తిని చూపిస్తే సరిపోతుంది. ఆ వ్యక్తి పేరు పత్రి వెంకట రామ కృష్ణ ప్రసాదు.

ఉద్యోగాలు చాలామంది చేస్తారు. కానీ తాము చేసిన ఆ ఉద్యోగాలకే సార్థకతనీ, కీర్తినీ, ఒక శాశ్వతత్వాన్నీ తీసుకువచ్చి వ్యవస్థీకృతం చేసిన వారు బహుకొద్ది మంది. అటువంటి వారిలో ప్రధానంగా చెప్పుకోవలసిన పేరు పి.వి.ఆర్.కే.ప్రసాద్. కలెక్టరుగా తను పని చేసిన జిల్లా మెట్ట ప్రాంతంలో సాగునీరు లేని కారణంగా క్షామం తాండవిస్తున్న ఒకానొక విపత్కర సమయంలో శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి, యంత్రాంగంలోని వివిధ విభాగాలను సమన్వయ పరచి, రైతాంగం వేయవలసిన పంటలను సూచించటం, పంటను సొమ్ము చేసుకునే సమయం వచ్చేసరికి ప్రభుత్వ విధానంలో చోటుచేసుకున్న మార్పు కారణంగా నిస్సహాయ స్థితిలోకి నెట్టివేయబడ్డ రైతాంగానికి గిట్టుబాటు ధరను కల్పించడంలో ఆయన చొరవ చూపారు.

దివి సీమ ఉప్పెన కారణంగా, బావులూ, చెరువులూ ఉప్పు నీటితో నిండిపోయి తాగటానికి గుక్కెడు నీళ్ళు దొరకక వందలాది గ్రామాల్లో అంగలారుస్తున్నలక్షలాది మందికి గంటల వ్యవధిలో మంచినీరు అందించే కార్యక్రమం కావచ్చు, తిరుమల ఘాట్ రోడ్డు మీద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఆదుకుని బాధితులకు సహాయ పునరావాస కార్యక్రమాలను నిర్వహించటం కావచ్చు, ఏటా కోట్లాది మంది దర్శించే తిరుమలలో యాత్రికుల సౌకర్యార్థం, కొన్ని తరాల పాటు నిలిచిపోయే శాశ్వత సంస్కరణలు చేపట్టటం, నష్టాల్లో నడుస్తున్న ఒక ప్రతిష్టాత్మక

ఉద్యోగాలు చాలామంది చేస్తారు. కానీ తాము చేసిన ఆ ఉద్యోగాలకే సార్థకతనీ, కీర్తినీ, ఒక శాశ్వతత్వాన్నీ తీసుకువచ్చి వ్యవస్థీకృతం చేసిన వారు బహుకొద్ది మంది. అటువంటి వారిలో ప్రధానంగా చెప్పుకోవలసిన పేరు పి.వి.ఆర్.కే.ప్రసాద్.

హార్బరును లాభాల బాట పట్టించటం, దేశ ప్రధానికి అంతరంగిక సలహాదారునిగా విశ్వాసపాత్రునిగా, వెన్నంటి ఉండవలసి రావటం, ఇలా హోదా ఏదైనా, బాధ్యత ఎంత క్లిష్టమైనా, అననుకూల పరిస్థితులకు వ్యతిరేకంగా కార్య నిర్వహణలో చెక్కు చెదరని దీక్ష మాత్రం ఒక్కటే. పాలనా వ్యవస్థలోని కశ్మలాన్ని కడిగి పారేసి, సంస్కరించి పారేయాలన్న వీరావేశంతో అఖిల భారత సర్వీసుల్లోకి ప్రవేశించే యువతీ యువకులకు ఆరంభంలో ఆవేశం, ఆత్మవిశ్వాసం అపరిమితంగా ఉండటం కూడా సహజం. కానీ, ఆ భావాలకి, వాస్తవాలకీ మధ్య దూరం ఎంతో తన ముప్ఫైదేళ్ల సర్వీసులో అర్థం చేసుకున్నది "అసలేం జరిగిందంటే" అనే రచనలో ప్రసాద్ వివరించారు. జలగం వెంగళరావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, యన్.టి. రామారావు, పి.వి.నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగు వంటి రాజకీయ నాయకులతో పని చేయాల్సి వస్తే ఐఎయస్ అధికారులు ఎదుర్కొనే సంక్లిష్టమైన సందర్భాలు ఎలా ఉంటాయో, ఆ సంఘటనలను ఎన్నింటినో మనకు ఆ గ్రంథలో చూపించారు.

వారు వ్రాసిన 'అసలేం జరిగిందంటే', 'నాహం కర్తా హరిహ్ కర్తా', 'తిరుమల చరితామృతం', 'తిరుమల లీలామృతం' అలాగే వారి శ్రీమతి గోపిక రచించిన 'జ్ఞానజ్యోతి శ్రీ మధ్వాచార్య' 'భారతంలో భీమసేనుడు' గ్రంథాను శ్రవణ సంచికలుగా రూపొందించే గొప్ప అవకాశాన్ని తద్వారా ఆ సంచికలు విన్నవారు ఆ మహనీయుడితో పాటు నన్ను కూడా స్మరించుకునే స్థాయి, భాగ్యం, వారు నాకు కల్పించారు. కొద్ది రోజుల క్రితం, నా కార్యక్రమాల వెబ్ సైటు 'దాసుభాషితం(డాట్) కాం' ప్రారంభించే సందర్భంలో అభినందనలు చెబుతూ వారు అన్న మాటలు. "ఇంటర్నెట్ ద్వారా ప్రసారమవుతున్న ఈ సంచికలను ప్రపంచ వ్యాప్తంగా యాభై వేలమందికి పైగా వింటున్నారని తెలుసుకుని చాలా సంతోషం కలిగింది. ఈ కృషిని తెలుగు సాహితీ ప్రియులందరి తరఫునా అభినందిస్తూ మరింత ముందుకు పోయేందుకు అనుగ్రహించవలసినదిగా వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నాను." 15రోజుల క్రితం కలిసి వెబ్ సైట్లో పెట్టిన ఆ సందేశం వీడియో చూపించి కృతజ్ఞతలు తెలుపు కున్నాను. అదే చివరి సమావేశం అవుతుందని ఎలా అనుకుంటాను? ఇక ఆ దర్శనం లభించదనే వాస్తవం నన్ను విషాదంలో ముంచేసింది. ఏం చేయగలం?

'నాహం కర్తా హరిహి కర్తా యత్పూజా కర్మ చాఖిలం
తదాపి మత్కృతాపూజా తత్ప్రసాదేన నా అన్యదా'

■ కొండూరు తులసీదాస్

వాణిజ్య యుద్ధంతో మనకే నష్టం

భారత్ చైనా మధ్య జూన్ 18న డోక్లాం లో వివాదం ప్రారంభమైంది. నేటికీ అది 'ప్రచార యుద్ధం' గానే వుంది. కానీ యాభై రోజుల తర్వాత ఆగస్టు 9న సరుకుల యుద్ధ ప్రకటన నొకదాన్ని భారత ప్రభుత్వం చేసింది. చైనా నుంచి దిగుమతి చేసుకునే 83 రకాల సరుకులపై యాంటీ డంపింగ్ సుంకాలను భారత్ విధించింది. ఇది తనపై భారత్ ప్రారంభించిన 'వాణిజ్య యుద్ధం'గా చైనా వ్యాఖ్యానించింది. డోక్లాం వివాదాన్ని దౌత్య చర్చల ద్వారా పరిష్కరించుకొనుటకు బదులు కొత్తగా వాణిజ్య యుద్ధానికి దిగడం భారత్‌కు తగదని కూడా చైనా వ్యాఖ్యానించింది. ఇది రెండు దేశాల ప్రజల ప్రయోజనాలకు నష్టమేమనన్నది. అయితే తన వైఖరిని భారత్ విడనాడక పోతే ప్రతీకార చర్యలను కూడా అన్యాపదేశంగా హెచ్చరించింది. చైనా అధికార ఆంగ్ల పత్రిక 'గ్లోబల్ టైమ్స్' ఆగస్టు 14 నాటి సంచికలో భారత్‌తో (లో) వ్యాపారం చేస్తున్న చైనా వాణిజ్య కంపెనీలకు ఒక సంకేతాన్ని కూడా ఇచ్చింది. భారత్ చర్యలకు తాను చేపట్టనున్న ప్రతీకార చర్యల విషయమై ఆ కంపెనీలను మానసికంగా సంసిద్ధం చేసే సంకేతమది. భారత్ నుంచి తాను చేసుకుంటున్న దిగుమతులపై చైనా యాంటీ డంపింగ్ సుంకాలను విధించనున్నట్లు అర్థమవుతున్నది. అదే జరిగితే చైనా కంటే భారత్ ఎక్కువ నష్టపోతుంది. అమెరికాకి మాత్రం భారీ లాభం చేకూరుతుంది. ముఖ్యంగా భారత దేశ రైతాంగం కార్మిక ఉద్యోగ వర్గాలు మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ముప్పు ఏర్పడుతున్నది. సరిహద్దుల్లోని ఒక్క జవాను మీద ఒక్క తూటా కూడా పేలకుండానే దేశంలోని కోట్లాది కిసాన్ల మీద భారీ స్థాయి తూటాల జడివాన కురిసే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకు దారితీసే తాజా వాణిజ్య యుద్ధ దుష్ఫలితాలనూ, దుష్పరిణామాలను అవలోకించుదాం.

భారత్ నుంచి చైనా దిగుమతులలో ప్రత్తి, పొగాకు, జీడి, కొబ్బరి, వరి వంటి పంట ఉత్పత్తులూ; ముడి ఇనుము, వజ్రాలు, నగలు, నూలు, చేపలు, రొయ్యల వంటి ఉత్పత్తులూ వున్నాయి. చైనా ప్రతీకార సుంకాల విధింపునకు దిగితే పై ఉత్పత్తుల ఎగుమతులు స్తంభిస్తాయి. పత్తి, పొగాకు, జీడి, కొబ్బరి వంటి పంటల ధర మరింత తగ్గుతుంది. మన నూలు దిగుమతులను చైనా నిలిపితే మన టెక్స్‌టైల్స్, స్పిన్నింగ్, జిన్నింగ్ పరిశ్రమల మూసి వేతకు దారితీయవచ్చు. మన మత్స్య ఉత్పత్తులను కొనకపోతే మత్స్య పరిశ్రమ చితికిపోతుంది. మన వజ్రాలు, రత్నాలు కొనకపోతే వజ్రాల నగరం సూరత్ వెల వెల పోతుంది. చమురు ఉత్పత్తులను కొనకపోతే వాటిని ఉత్పత్తి చేసే అసంఖ్యాక చిన్న పరిశ్రమలు దివాళా తీస్తాయి. కోట్లాది రైతాంగం పండిస్తున్న ఒక్క పత్తి పంటపై దీని ప్రభావాలను ఉదహరించుకుందాం.

నిరుటి కంటే రానున్న ఏడాదిలో భారత్‌లో ప్రత్తి పంట విస్తీర్ణం సుమారు 48 లక్షల ఎకరాలు ప్రత్తి పెరగున్నదని కాటన్ అడ్వైజరీ బోర్డు (సి.ఎ.బి.) అంచనా వేసింది. నిరుడు 2 కోట్ల31 లక్షల ఎకరాలలో సాగు చేస్తే ఈ ఏడాది అది 2 కోట్ల 89 లక్షల ఎకరాలకు పెరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలు తీసుకుందాం. ప్రత్తి పంటలో గుజరాత్, మహారాష్ట్రల తర్వాత మూడో స్థానంలోని తెలంగాణలో నిరుడు 28 లక్షల ఎకరాల సాగు జరిగింది. ఈ ఏడాది 42 లక్షల ఎకరాలకు పెరిగింది. ఎ.పి.లో ఏడులక్షల 14 వేల ఎకరాల నుంచి 8 లక్షల ఎకరాలకు పెరిగింది. పోనీ ప్రపంచ పత్తి సాగు తగ్గితే పరవాలేదు. కానీ అమెరికాతో సహా పత్తి దిగుబడి ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది 8 శాతం పెరగనున్నది. వస్త్ర ఉత్పత్తుల వినియోగంలో వార్షిక పెరుగుదల 2 శాతం లోపు వుంటుందన్న అంచనాలున్నాయి. ఈ ఏడాది ప్రత్తి ధర బాగా పతనమయ్యే సూచనలున్నాయి. నిరుడు మిరప, పసుపు, కందుల ధరలు పతనం కావడం తెలిసిందే. అమెరికా యూరప్ దేశాల రైతాంగానికి నష్ట లేదు. భారీ సబ్సిడీలతో ప్రభుత్వాలు భరిస్తాయి. 2006 నాటి స్వామినాథన్ కమిషన్ సూచనలను మన ప్రభుత్వాలు అమలు చేస్తే భారత రైతాంగానికీ పెద్దగా నష్టం వుండదు. మద్దతు ధర గ్యారంటీ లేనందున కేవలం గిరాకీ సరఫరా మార్కెట్ నియమానికి మన రైతాంగం బలికానున్నది. దీనికి తోడు చైనా ప్రతీకార చర్య మన పత్తి రైతాంగానికి పిడుగుపాటు కానున్నది. మనం చైనా సరుకులను కొనకపోతే చైనా ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం జరుగుతుందన్న భారీ ప్రచారం మన సోషల్ మీడియాలో వేలంవెర్రిగా జరుగుతున్నది. వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. చైనా మొత్తం ఎగుమతులలో భారత్ వాటా రెండు శాతం మాత్రమే. ఈ ఏడాది ఒక్క ఇరాన్‌కు పెరుగనున్న చైనా అదనపు ఎగుమతులకివి సమానం. ఈ ఏడాది ఆఫ్రి



కాకు, పెరగనున్న చైనా ఎగుమతులలో మూడో వంతు మాత్రమే. అంతెందుకు మనచేత చైనా వస్తు బహిష్కరణ కు తెర వెనుక నుంచి ప్రోత్సహిస్తున్న అమెరికాకి ఈ ఏడాది పెరగనున్న చైనా అదనపు ఎగుమతులు ఇంతకంటే ఎక్కువే. నిజానికి చేపలు అలిగితే చెరువు ఎండిపోదు. చేపలకు మాత్రం ఎండుతుంది. మన దేశభక్తి అవాస్తవాలు కల్పనలు, భ్రమలపై ఆధారపడరాదు. అది దేశ ప్రజలకు నిజంగా వుపయోగపడాలి. చైనా జనాభాలో మనదేశ జనాభా 95 శాతానికి చేరనున్నది. కానీ చైనా జీడీపీలో మన జీడీపీ 20నుంచి 22 శాతం మధ్య మాత్రమే వుంది. 2016–17లో ఇండియా మొత్తం ఎగుమతుల రాబడి 18,52,000 కోట్లు కాగా; దిగుమతుల ఖర్చు రూ. 26,77,000 కోట్లు ఉన్నది. మన వాణిజ్య లోటు 7,25,000 కోట్లు ఉన్నది. చైనా వార్షిక వాణిజ్యవిలువ భారత దేశ జీడీపీ కంటే రెట్టింపునకు చేరుతున్నది. చైనా వాణిజ్య మిగులే ఒక ట్రిలియన్ డాలర్లకు పైగా వుంది. అది ఇండియా మొత్తం వార్షిక ఎగుమతి దిగుమతుల విలువ కంటే సుమారు ఒకటిన్నర రెట్లు ఎక్కువే. అసత్యాలు, అర్ధ సత్యాలపై ఆధారపడి చేసే చర్యలు, మన ఆర్థిక వ్యవస్థను మరింత కుంగదీస్తుంది. చైనా చెరువు ఎండిపోదు. కానీ చెరువు మీద అలిగి ఒడ్డున పడే మన చేపలను అమెరికా రక్షించలేదు. ఆగస్టు 9 నాటి యాంటీ డంపింగ్ నిర్ణయంచైనా డ్రాగన్ తోక మీద ముల్లు కర్ర పోటు వంటిది. కానీ చైనా రేపు ఆంటీ డంపింగ్ చర్యకు దిగితే మన దేశ వెన్నెముక రైతాంగం నడుము విరుగుతుంది. ప్రజల ప్రయోజనాల పట్ల ఆసక్తిగల ఏ ప్రభుత్వాలూ ఈ తరహా వినాశకర నిర్ణయాలను తీసుకోవు.

అమెరికా ప్రపంచాధిపత్య వ్యూహంలో భాగంగా భారత దేశాన్ని అమెరికా యుద్ధ రథ చక్రాలకు ముడివేయాలని మోదీ సర్కారు ప్రయత్నిస్తున్నది. చైనా చౌక సరుకులు నేడు అమెరికాను ముంచెత్తుతున్నాయి. చైనా సరుకుల బహిష్కరణ చేపట్టే సామర్థ్యం ట్రంప్ ప్రభుత్వానికి లేదు. అందుకు అమెరికా వాణిజ్య సంస్థలూ, అమెరికా పౌర సమాజమూ అంగీకరించడంలేదు. 2015లో అమెరికాకి చైనా ఎగుమతుల విలువ 463 బిలియన్ డాలర్లు కాగా అమెరికా నుంచి దిగుమతుల విలువ 116 బిలియన్ డాలర్లు మాత్రమే. అమెరికాతో చైనా వార్షిక వాణిజ్య మిగులే 347 బిలియన్ డాలర్లు వుంది. ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా తైవాన్ థాయ్‌లాండ్ సింగపూర్ వంటి సాంప్రదాయ అమెరికా అనుకూల దేశాలు సైతం చైనాతో వాణిజ్య బంధాన్ని పెంచుకుంటున్నాయి. అమెరికా నుంచి ఎక్కువ ఖరీదైన సరుకుల దిగుమతుల కంటే చైనా చౌక సరుకుల దిగుమతుల వల్ల తమ వాణిజ్య భారాన్ని తగ్గించుకో చూస్తున్నాయి. నిజానికి అమెరికా, యూరప్‌ల కంటే చైనా చౌక సరుకుల దిగుమతులకి ప్రాధాన్యత ఇచ్చాక భారత్ వాణిజ్య భారం తగ్గతూ వచ్చిందని ఆర్థిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ ఎదుగుతున్న చైనాను యుద్ధంలోకి దింపి దాని సరళ ఆర్థిక వ్యవస్థను యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నది అమెరికా వ్యూహం. అందుకు పావులుగా వుపయోగపడటానికి జపాన్, ఆస్ట్రేలియా, తైవాన్, దక్షిణ కొరియాలు సైతం తిరస్కరిస్తున్నాయి. కానీ చైనా ను యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మార్చి దాని చౌక సరుకుల ఉత్పత్తి ప్రక్రియను కఠినతరం చేసే అమెరికా, యుద్ధ వ్యూహానికి నేడు మోదీ సర్కారు భారత దేశాన్ని పావుగా మారుస్తున్నది. ఇన్నాళ్లు డోక్లాం వివాదంపై యూఎన్ఓలో భారత్ ఎందుకు ఫిర్యాదు చేయలేదు? దౌత్య పరిష్కారం కోసం ఎందుకు ప్రయత్నించదు? భద్రతా సమితి సమావేశాన్ని ఎందుకు కోరదు? ఇలాంటి ప్రశ్నలను దేశ ప్రజలు మోదీ సర్కారుకు సంధించాలి. యుద్ధోన్మాదం సృష్టించిన భ్రమాజనిత దేశ భక్తితో దేశ ప్రజలకు జరుగనున్న ప్రమాదాలను చూస్తూ మౌనం వహించరాదు. గత 15 ఏళ్ళల్లో మూడు లక్షల మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. అమెరికా కోసం భారత రైతాంగం, కార్మిక వర్గం మరిన్ని కష్టాలకు గురి కారాదు. సరిహద్దులో తూటాలు పేలకుండానే మన సువిశాల పంట పొలాలపై వాణిజ్యయుద్ధం ప్రారంభమైంది. వాణిజ్య యుద్ధం ఉరితాళ్ళను ఉత్పత్తి చేయకుండా నియంత్రించాలి.

■ పి. ప్రసాదు
ఐ.యఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి

అన్నల పార్టీ ఎన్నికల్లో దిగాలి!

మా ఊరు ధూలిమిట్ట. పాత వరంగల్ జిల్లా సరిహద్దు (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)లోని ఓ మారుమూల గ్రామం. నేను చదువుకునే రోజుల్లో అంటే 1980–90లో మా ఊరు నక్సల్ కార్యకలాపాలకు ఆయువుపట్టు. దోర్నాల, బెక్కల్, కూటిగల్లు తదితర పది పన్నెండు పల్లెల పిల్లలు చదువుకునేందుకు మా ఊరి హైస్కూలుకే వచ్చేవారు. రాత్రి అయిందంటే చాలు హాస్టల్‌లో ట్రంకు పెట్టెలు దరువేసేవి. పాటలతో వీధివీధంతా దద్దరిల్లేది. నా స్కూల్‌మేట్స్‌లో చాలామంది విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొనేవారు. ఆ తర్వాత వారిలో కొందరు పార్టీలో పైస్థాయికి ఎదిగారు. కొందరు ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. మా ఊరికి మూడు వైపులా పెద్దవాగు. దీంతో ద్వీపకల్పంలా ఉండేది. రోడ్డు వంటివి లేవు. రావడానికి పోలీసులు, అధికారులు భయపడేవారు. అన్నలు నిర్భయంగా రాత్రివేళ ఊర్లో సంచరించేవారు. హాస్టల్లో బస చేసేవారు. నా వయసు అప్పటికి పద్నాలుగేళ్లలోపే! ఒకరోజు ఊరిలో పెద్దాయన కొడుకు, మాతో చదువుకునే పిల్లగాడే, తనకన్నా పెద్ద అయిన పాలేరును 'రారా పోరా' అని పిలిస్తే, ఉద్యమంలో పాల్గొనే పిల్లలు, గట్టిగా మందలించి బుద్ధి చెప్పడం చూశాను. మా మిత్రుడి అక్కను భర్త వదిలేస్తే, ఎన్నిసార్లు చెప్పినా దారికి రాకపోతే, ఒక్కసారి అన్నలకు చెప్పగానే సమస్య పరిష్కారమైపోయిందని గొప్పగా చెప్పుకొనేవారు. మా నాన్న మిత్రుడైన ఒక అధికారి, ఇంక్రిమెంటు కోసం వెళితే లంచం అడిగారనీ, అతడు అన్నలకు చెప్పగానే, ఏ లంచమూ లేకుండానే రెండ్రోజుల్లో ఇంక్రిమెంటు వచ్చిందని అనేవారు. పక్క ఊర్లో ప్రజాకోర్టు జరిగిందనీ, రేషన్ అమ్ముకున్న డీలర్‌ను అన్నలు కొట్టారనీ, తాగి బడికి లేటుగా వచ్చే టీచర్‌కు దేహశుద్ధి చేశారని, పగటి పూట పోలీసులు వచ్చి హాస్టల్ పిల్లల్ని తుపాకీ చూపి బెదిరించారనీ ఇలా రకరకాల ముచ్చట్లు రహస్యం అన్నట్టుగా బాహాటంగానే వినిపించేవి. చివరికి పిల్లలు ఆడుకునే ఆటల్లో కూడా ఎవరైనా తొండి చేస్తే అన్నలకు చెబుతా అని బెదిరించేవారు. ఇవన్నీ ఆసక్తిగా, హీరోయిక్‌గా కనిపించేవి. పార్టీలో చేరడం ఆదర్శంగా ఉండేది. మొత్తమ్మీద కుటుంబాల నుంచి సమాజం దాకా, తప్పు చేయవద్దనే భావన, చేసే వారిలో భయం, తప్పు చేస్తే ఏమవుతుందో అనే వెరపు ఉండేవి. తప్పు చేసిన వారు కూడా అది బయటపడగానే, ఎందుకొచ్చిన పీకులాటలే అని సరిదిద్దుకునే ప్రయత్నం చేసేవారు. అన్నివర్గాల్లో భయభక్తులు నిండిన, ప్రశ్నించగలిగిన ఒక చైతన్యవంతమైన సామాజిక జీవనం కనిపించేది.

మా నాన్న 20 ఏళ్ల క్రితం చెప్పినట్టు పోరాటం జరగాల్సింది మారుమూల పల్లెలోనో, అడవిలోనో కాదు; మైదానంలో! మావోయిస్టులు పార్లమెంటరీ రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అది సాధ్యం.

టెన్త్‌క్లాస్ చదివేటప్పుడు అనుకుంటా. నాన్న దగ్గర పడుకున్న నేను, రాత్రి 11 గంటలకు ఆయన లేచి బయటకు వెళుతుండడం చూశా. ఒక్కడే వెళుతున్నాడని నేనూ ఆయనతోపాటే పోయా. తీరా మేం వెళ్లింది ఓ ప్రజాకోర్టుకు. రైతు కూడా అయిన నాన్న సుదీర్ఘ కాలం ఆ ప్రాంతంలోనే తెలుగు పండిట్‌గా పనిచేయడం వల్ల, ఉద్యమంలో ఉన్నవాళ్లలో అనేకమంది ఆయన దగ్గర చదువుకుని వెళ్లినవాళ్లే అవడం వల్ల, నాన్న రాగానే గుర్తుపట్టి, నమస్తే పెట్టి ఓ అరుగు మీద కూర్చోబెట్టారు. ఊర్లోని రైతులంతా అక్కడే ఉన్నారు. అది 'భూస్వాముల' పొలాల్లో పనిచేసే పాలేర్ల (తెలంగాణలో జీతగాళ్లంటరు) సమస్య గురించి! వారికి జీతాలు మూడింతలు చేయాలని, మూడు జతల చెప్పులు, రెండు గొంగళ్లు, రెండు జతల అంగీ, ధోవతి/ప్యాంటు, ఛత్రీ, టార్చిలైటు ఇవ్వాలనీ, (నాకు గుర్తున్నంతవరకు) ఇలాంటివే ఇంకేవో సౌకర్యాలు కల్పించాలని అన్నలు చెప్పారు. అవన్నీ ఇస్తే గిట్టుబాటు కాదనీ, దానికంటే యవుసం బంజేయడం మంచిదనీ రైతులన్నారు. కాసేపు చర్చ జరిగింది. అప్పుడు నాన్నను మాట్లాడమన్నరు. "జీతమున్నోళ్లు, కమ్మరి, కుమ్మరి, వడ్లాయన, బేగరి ఇట్లా... రైతు తను బతుకుతూ ఊర్లో నలుగురిని సాదుతున్నడు. నాలుగెకరాలు, ఐదెకరాలు ఉన్న రైతుల్ని పట్టుకుని మీరు భూస్వాములంటున్నరు. ఇక్కడున్న రైతు మొత్తం ఆస్తి హైదరాబాద్‌లో ఉన్న ఓ సేటు ఇంట్లో పాయిఖానా విలువజేయదు. మీరు పోరాటం చేయాల్సింది ఇక్కడ కాదు. అక్కడ" అన్నడు నాన్న. మరికొంత చర్చ తర్వాత, పాలేర్లకు ఇవ్వాల్సిన సౌకర్యాల మీద రాజీ కుదిరి ప్రజాకోర్టు ముగిసింది.

నక్సల్బరీ ఉద్యమానికి 50 ఏళ్లు నిండిన తరుణంలో జరుగుతున్న సిద్ధాంత చర్చను చదివిన తర్వాత నాకు చిన్ననాటి జ్ఞాపకాలు స్ఫురణకు వచ్చాయి. సిద్ధాంత రాద్ధాంతాల గురించి నాకు పెద్దగా తెలియదు. అయితే ఉద్యమం ఉత్థాన పతనాలను చూసే అవకాశం దక్కిన వ్యక్తిగా ఒక విషయం మాత్రం చెప్పగలను. స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిణామాలను విజువలైజ్ చేసి లక్ష్యాలను నిర్దేశించుకోవడంలో నక్సలిజం విఫలమైంది. ఒక్క ఉదాహరణ. దున్నేవాడిదే భూమి అనే నినాదం. నక్సలైట్ల పోరాటం కన్నా మారిన ప్రాపంచిక పరిస్థితుల వల్ల ఇప్పుడు భూమి దున్నేవాడి వద్దకే చేరింది. నా అంచనా నిజమైతే గ్రామాల్లో 70 80 శాతం భూమి, చిన్న కమతాలుగా సొంతంగా గానీ, కౌలు రూపంలో గానీ కర్షక కులాల (బీసీలు, ఎస్సీల) వద్దకు చేరింది. వేగవంతమైన ప్రపంచీకరణ క్రమం, వ్యవసాయ సంక్షోభంతో వస్తున్న వరుస నష్టాల కారణంగా అగ్రవర్ణ భూ యజమానులు మెరుగైన జీవితం కోసం, కొత్త ఆదాయ వనరులు వెతుక్కుంటూ పట్టణాల బాట పట్టడంతో ఈ పరిణామం సంభవించింది. అతి త్వరలో భూ బదలాయింపు వందశాతానికి చేరనుంది. ఇలా జరుగుతుందని అంచనా వేయడంలో ఉద్యమం విఫలమైంది. ఇలాంటివే ఎన్నో! వీటిపై 1998లోనే నేను వ్యాసం రాశాను.

'అన్నలుంటే ఇలా జరిగేదా? అన్నలకు చెబితే క్షణాల్లో సమస్య పరిష్కారమయ్యేది. అన్నలున్నప్పుడే బాగుండేది. ఈ నా కొడుకులు పి...కుంటూ పని చేసేవారు'... నేను ఊరికి వెళ్లినపుడు, అవినీతి బాధితులైన, నిజాయతీ పరులైన యువకులు, పెద్దవాళ్ల నుంచి వినిపించే మాటలివి. నాడు నక్సలైట్లను వ్యతిరేకించిన అగ్ర కులస్థులు కూడా వీరిలో ఉన్నారు. కానీ ఊర్లలో అన్నలు లేరు. పల్లె నుంచి పట్నానికి చేరడమేమోగానీ, పల్లెల్ని కూడా విడిచి అడవిలోకి పోయారు. వరంగల్ ఆర్ఈసీ విద్యార్థి కులు చేరిన పార్టీ ఇప్పుడు ఆదివాసీలకు పరిమితమైంది. అడవి కోసం అన్నలనో, అన్నల కోసం అడవినో.. మొత్తానికి వేటాడే క్రమంలో అన్నలతో పాటు అడవులూ అంతరిస్తున్నాయి.



పరాయి భావజాలంతో, మూర్ఖపు పట్టుదల, చందాల దందాలతో వ్యవహరించే కమ్యూనిస్టులు, మార్క్సిస్టుల కన్నా నక్సలైట్లకు ఈ దేశ సమస్యలపై అవగాహన, ప్రజల పట్ల నిబద్ధత ఎక్కువ. స్ఫూర్తి పరాయిదైనా, మార్గాన్ని అంగీకరించలేకున్నా, ప్రాణాన్ని పణంగా పెట్టగల వారి విలువలను శంకించలేం. నక్సల్బరీ ఉద్యమం 50 ఏళ్లు పూర్తిచేసుకున్న ఈ తరుణంలో అయినా మావోయిస్టు పార్టీ దృక్పథం సమూలంగా మారాల్సిన అవసరం ఉంది. ఎల్‌టీటీఈ మొదలుకుని ఐఎస్ దాకా ప్రపంచంలో ఎక్కడా సాయుధ పోరాటాలు సఫలమయ్యే సూచనలు కనిపించడం లేదు. అదే సమయంలో పార్లమెంటరీ పార్టీలన్నీ అవినీతికి, సత్యానంతర రాజకీయాలకు కేరాఫ్‌లుగా మిగిలిపోయాయి. వాస్తవ, శాస్త్రీయ, క్షేత్రస్థాయి పరిస్థితులు, గణాంకాలు, అంచనాలపై కాకుండా వ్యక్తిగత విశ్వాసాలు, ఉద్వేగాలపై ఆధారపడి 'ప్రజాభిప్రాయాన్ని' నిర్మించే రాజకీయ శకం నడుస్తోంది. ఇది తప్పని దీటుగా చెప్పేవారు లేరు. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ శూన్యత ఏర్పడింది. వామపక్షాలు ప్రజల, విశ్వసనీయత కోల్పోయాయి. నెహ్రూ కుటుంబమే ఆలంబనగా బతికిన కాంగ్రెస్, చిట్టచివరి వారసుడిపై ఆధారపడి, అవసాన దశకు చేరింది. కుల రాజకీయాలకు కాలం చెల్లిపోయింది. సోషలిస్టులు అవకాశవాదులయ్యారు. జాతీయ స్థాయిలో పోటీ రాజకీయ శిబిరం కనుచూపు మేరలో కనిపించడం లేదు. మైదాన ప్రాంతాల్లో సామాజిక వ్యవస్థకు 'బలమైన చెక్' లేకుండా పోయి, ఇష్టారాజ్యమైంది. నేను ముందు చెప్పినట్టు ఇప్పుడు సమాజానికి ఒక భయం, ఒక చెక్, ఒక డిటరెంట్ ఫోర్స్ అవసరం. సోషల్ మీడియా ఉన్మాదం బదులు సోషలాజికల్ చైతన్యం అవసరం. కమ్యూనిజం పోయి, కన్స్యూమరిజమే యుగధర్మంగా మారిన కాలంలో, మా నాన్న 20 ఏళ్ల క్రితం చెప్పినట్టు పోరాటం జరగాల్సింది మారుమూల పల్లెలోనో, అడవిలోనో కాదు; మైదానంలో! మావోయిస్టులు పార్లమెంటరీ రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అది సాధ్యం. ఎన్నికల రాజకీయాల్లోకి రావాలా? వస్తే ఎన్ని సీట్లు వస్తాయి? ఒక పార్టీకి మద్దతిస్తే ఎలా ఉంటుంది? అన్న చర్చ 1987–88లోనూ మావోయిస్టు పార్టీలో సాగింది. కానీ నిర్ణయం తీసుకోలేదు. ముందడుగు వేయడానికిదే తరుణం. దీనివల్ల అర్థంలేని హింసాకాండ ఆగిపోతుంది. తెలివిడి లేని హిపోక్రటిక్ నేతలతో విసిగిపోయిన లక్షలాది వామపక్ష వాదులు తమను అక్కున చేర్చుకునే నికార్సైన రాజకీయ శిబిరం కోసం ఎదురుచూస్తున్నారు. మావోయిస్టు పార్టీ ఎన్నికల రాజకీయాల్లోకి రావాలి. వంశాలు, కుటుంబాల ప్రాతిపదికన కాకుండా ఆదర్శాల ఆధారంగా జాతీయ స్థాయిలో రైట్, లెఫ్ట్ అనే రెండు పార్టీల రాజకీయ వ్యవస్థ ఏర్పడితే ఎంత బాగుంటుంది?! అడవి నుంచి అందర్లోకి వచ్చినపుడే కదా ఆదర్శం బతికేది!

■ తిగుళ్ల కృష్ణమూర్తి

నిజాయితీలేని విమర్శ

దుగ్గరాజు శ్రీనివాసరావు జూలై 26న రాసిన 'మరో ప్రపంచం' ఎక్కడ? అనే వ్యాసంలో నక్సలైట్లకు కొన్ని ప్రశ్నలు వేశారు. రాడికల్స్‌తో తన పరిచయం, వారితో తనకున్న అనుభవాలు, వారితో తనకు జరిగినట్టుగా రచయిత చెప్పుకుంటున్నట్టు జరిగిన 'సంవాదాల' కాలం అయన మాటల్లోనే 1977 అయి ఉంటుంది. ఎమర్జెన్సీ తర్వాత జనతా పార్టీ కాలంలో రాడికల్స్ అజ్ఞాతంలో లేరు. రాడికల్ విద్యార్థి సంఘం బహిరంగంగా పనిచేస్తూ వుంది.'ఆజాద్'గా అయన ప్రస్తావించిన ఉద్యమకారుడు ఆ సమయంలో ఆజాద్ అనే పేరుతో లేనే లేడు. 'ఆజాద్' పేరు ఆ తర్వాతి కాలంలో పీపుల్స్ వార్ పార్టీలో అయన ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తూ అండర్‌గ్రౌండ్ లో ఉన్న కాలంలో పెట్టుకున్నది. ఆజాద్ అసలు పేరు ఆ రచయిత చెబుతున్నట్టుగా విజయ కుమార్ కూడా కాదు రాజకుమార్. ఆ కాలంలో రాజకుమార్, విమల్ కలిసి విశాఖపట్నంలో రాడికల్ విద్యార్థి సంఘాన్ని అభివృద్ధి చేయటమే కాకుండా అనేక ప్రజా సమస్యలపై విద్యార్థులను కదిలించి పోరాటాలు చేశారు. వాటిలో ప్రముఖంగా చెప్పుకోదగింది సిటీ బస్సుల జాతీయం కోసం జరిగిన ఉద్యమం. చాల స్ఫూర్తి దాయకంగా జరిగి చివరికి విజయం సాధించిన ఆ ఉద్యమంలో రాజకుమార్‌ది చాల కీలక పాత్ర. రాడికల్స్ కలిగించిన స్ఫూహతో, చైతన్యంతో వేలాది మంది విద్యార్థులు ఆనాడు ఉద్యమాల్లోకి నడిచారు. రాడికల్ విద్యార్థి సంఘ నాయకులెవ్వరూ ఆ రోజుల్లో రహస్యంగా లేరు. పూర్తిగా బహిరంగ కార్యకలాపాల్లో ఉన్నారు. రాడికల్స్ రహస్యంగా ఉన్నారని రచయిత రాయడం విడ్డూరం.

ఎవరూ రాడికల్ సంఘం లోకి చేరకపోయేసరికి గద్దర్‌ని కాంపస్‌కి తీసుకొచ్చారని, గద్దర్ గొంగడి, చేతిలో కర్ర, ఎర్ర జెండాతో, అతని బృందంతో వచ్చి ఎంత మోత మోగించినా ఫలితం దక్కలేదని రాయటం హాస్యాస్పదం. అప్పట్లో గద్దర్ చేతిలో కర్ర వాడేవాడు కాదు. అది తర్వాతి పరిణామం. అప్పటినుండి 1985–86 ప్రాంతాల్లో ప్రభుత్వ నిర్బంధం తీవ్రతరం అయ్యేంత వరకు రాడికల్ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అప్రతిహతంగా అభివృద్ధి చెందింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలేజీలు, యూనివర్సిటీలు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో సంఘం బలపడటమేగాక ఆయా కాలేజీలు, యూనివర్సిటీల ప్రత్యక్ష విద్యార్థి ఎన్నికల్లో మెజారిటీ విద్యార్థులు రాడికల్స్‌ని కాలేజీ/యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నుకునేటంతగా విద్యార్థుల ఆమోదం పొందింది రాడికల్ విద్యార్థి సంఘం. అలా RSU బ్యానర్ పై కాలేజీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో గుంటూరు మెడికల్ కాలేజ్ లో ఎన్నికైన వాళ్లలో నేనూ ఒకణ్ణి.

మహాకవి శ్రీ శ్రీ ప్రవచించిన మరో ప్రపంచం అంటే అభ్యుదయం, సమతా, మమతలతో కూడిన ఆదర్శ సమాజం అని రాడికల్స్ స్థూలంగా వివరించేవారు. అభ్యుదయం, సెక్యులరిజం అంటే బూతుగా, సమానత్వం అంటే రోతగా భావించే మేధో మరుగుజ్జులకు ఆ విషయాలు చెప్పినా బుర్ర కెక్కవు. ఏదీ దీనికి 'నమూనా' ఏమిటో చూపించు అంటే స్క్రీన్ పై చూపించే గ్రాఫిక్స్ కాదు అది. అప్పటికే సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, మావో మరణానంతరం చైనా కూడా కమ్యూనిస్ట్ పంథా నుండి వైదొలగి తప్పుడు మార్గంలో వెళ్తున్నాయని, అవి మనకి ఇంకెంత మాత్రం ఆదర్శం కాబోవని రాడికల్స్ స్పష్టంగానే చెప్పేవారు. ఐనా 'నమూనా' ఇదా అదా అంటూ పిడివాదం చేయటం పోటీ పరీక్షల 'నమూనా ప్రశ్న పత్రాల' పరిధిని దాటి విశాల దృక్పథంతో ఆలోచించ లేని కెరీరిస్ట్ అవకాశ వాదులకే చెల్లుబాటవుతుంది.

ఆ రోజుల్లో మా విశ్వవిద్యాలయ వేదిక మీద 'గర్జించు రష్యా, గాండ్రించు రష్యా' అంటూ శ్రీ శ్రీ చెప్పాడన్నది మరో పచ్చి అబద్ధం. అలాంటి అవకాశమే లేదు. అప్పటికే రష్యాని సోషల్ సామ్రాజ్య వాద దేశమని నక్సలైట్లు ప్రకటించి ఉన్నారు. శ్రీ శ్రీ వారి సమర్థకుడు. విరసం నాయకుడు. ఆ కవిత శ్రీ శ్రీ రెండవ ప్రపంచయుద్ధ కాలంలో 1941లో నాజీలను ఎదుర్కొంటున్న సోవియట్ రష్యాను శ్లాఘిస్తూ రాసినది.

ఆజాద్, విమల్ దాకా అవసరం లేదు రాడికల్ విద్యార్థి సంఘంలో సాధారణ సభ్యునికి కూడా శ్రీనివాసరావు వేసిన ప్రశ్నల్లాంటి సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పగల సామర్థ్యం, సైద్ధాంతిక అవగాహన వుండేది. రాడికల్స్ అంటే ఎలాంటి జ్ఞానంలేని, మనుషుల్ని చంపటం మాత్రమే తెలిసిన దుర్మార్గులుగా చూపించటం సరికాదు. అనేక విషయాలు ప్రస్తావించి రాడికల్స్ అనని, అనటానికి అవకాశం లేని హీనమైన మాటలు వారు అన్నట్టుగా నమ్మించే ప్రయత్నం చేయడంలో దురుద్దేశం ఉంది.

రాడికల్స్, నక్సలైట్లు, మావోయిస్టుల భావజాలాన్ని, కార్యాచరణను తప్పు పట్టే వాళ్లు, విమర్శించే వాళ్లు చాలా మందే ఉంటారు. గతంలో వారితో కలిసి ప్రయాణం చేసిన వారికి చాలా మందికి కూడ వారితో ఇప్పుడు పూర్తి ఏకీభావం లేక పోవచ్చు. లేదా అంత త్యాగాలు చేయలేక తప్పుకొని ఉండవచ్చు. అలాంటి వారు కొందరికి వారితో అభిప్రాయ భేదాలూ ఉంటాయి. తీవ్రమైన విమర్శలు చేసే వారూ ఉన్నారు. కానీ వెకిలిగా, ఇసుమంత నిజాయితీ లేకుండా అబద్ధాలు రాసి విమర్శించే వాళ్లు మాత్రం చాల అరుదుగా ఉంటారు.

■ డా.జి.గంగాధర్

भारतीय वायु सेना / Indian Air Force

INVITES UNMARRIED MALE CANDIDATES TO APPEAR IN RECRUITMENT RALLY FROM 09 SEPTEMBER 2017 TO 13 SEPTEMBER 2017 TO JOIN AS AIRMEN IN GROUP 'Y' (NON-TECHNICAL) {INDIAN AIR FORCE (SECURITY)} TRADE AT INDIRA GANDHI OUTDOOR STADIUM, VIJAYAWADA, ANDHRA PRADESH FOR INTAKES 02/2018 & 01/2019

CAUTION

SELECTION IN THE INDIAN AIR FORCE IS "FREE & FAIR" AND ON MERIT ONLY. AT NO STAGE ANY MONEY IS REQUIRED TO BE PAID TO ANYONE FOR SELECTION OR RECRUITMENT IN THE INDIAN AIR FORCE. CANDIDATES SHOULD NOT FALL PREY TO UNSCRUPULOUS PERSONS POSING AS RECRUITING/SELECTING AGENTS.

The Physical Fitness Test for Group 'Y' Indian Air Force (Security) Trade is very rigorous comprising of Run, Chin-ups, Push-ups and Bent-Knee Sit-ups. Candidates are therefore advised to come practiced.

1. **Indian Air Force** offers opportunities for **UNMARRIED MALE INDIAN CITIZENS** from **the State of Andhra Pradesh and UT of Yanam** to join as Airmen. The Recruitment Test for **Group 'Y' (Non-Technical) {Indian Air Force (Security) [IAF(S)]} Trade** will be held at **Indira Gandhi Outdoor Stadium, Vijayawada, Andhra Pradesh** as per the Selection Programme given below.

2. Examination/Rally venue will be open from 0600h-1000h and the examinations will be conducted as per the details given below. Candidates (from designated districts of state of Andhra Pradesh and UT of Yanam) fulfilling the domicile requirements and eligibility conditions reporting up to **10 AM** on **09 September 2017 and 11 September 2017** at **Indira Gandhi Outdoor Stadium, Vijayawada, Andhra Pradesh** (Rally Venue) will only be permitted to appear in the Recruitment Test.

Note: The Recruitment Test is not for selection as Commissioned Officers/ Pilots/Navigators.

DATE	ACTIVITIES	DISTRICTS TO BE COVERED
09 September 2017	Physical Fitness Test (PFT) & Written Test	Vishakhapatnam, Vijayanagaram & Nellore districts of State of Andhra Pradesh and UT of Yanam
10 September 2017	Adaptability Test - 1, Adaptability Test - 2 and Dynamic Factor Test	
11 September 2017	Physical Fitness Test (PFT) & Written Test	East Godavari, Guntur, Krishna & West Godavari districts of State of Andhra Pradesh
12 September 2017	Adaptability Test - 1, Adaptability Test - 2 and Dynamic Factor Test	
13 September 2017	Reserve day	

ELIGIBILITY CONDITIONS

3. **Date of Birth Block.** Candidates born between 13 January 1998 and 27 Jun 2001 **(both days inclusive)** are eligible to appear in the Recruitment Rally.

4. **Educational Qualification.** Candidate should have passed **Intermediate / 10+2 / Equivalent Examination** in any stream/subjects approved by Central / State Education Boards with minimum **50% marks** in aggregate and **50% marks in English.**

Note - 1: Boards recognized/affiliated by Council of Boards for School Education (COBSE) will only be permitted.

Note - 2: Exact aggregate % of marks before decimal as written in the marks sheet of 10+2/Intermediate/Equivalent OR calculated as per the rules of concerned Education Board will only be considered (For example 49.99% should be taken as 49% and not to be rounded off to 50%).

5. **Domicile Requirement.** To be eligible to appear in the rally at **Indira Gandhi Outdoor Stadium, Vijayawada, Andhra Pradesh** the candidates are required to satisfy the following conditions:

(a) The School / College / Institute from where candidates have passed the qualifying examination should be within the geographical / administrative limits of **designated districts (as specified in para 2 above) of state of Andhra Pradesh or UT of Yanam.** If the name of district is not mentioned with the name of Institution in the certificate / marks sheet of qualifying examination, the candidates are to produce **'Domicile Certificate'** issued by Mandal Revenue Officer (MRO) or any official authorized by the State Government of Andhra Pradesh or Union Territory of Yanam.

(b) Permanent Domicile of **designated districts (as specified in para 2 above) of state of Andhra Pradesh or UT of Yanam** who have passed the qualifying examination from anywhere in India are to produce the Domicile Certificate prior to **commencement of examination** from appropriate authority as given in sub-paragraph 5(a) above.

(c) Sons of serving Air Force personnel whose father/mother is presently serving in any Air Force Unit located in **designated districts (as specified in para 2 above) of state of Andhra Pradesh or UT of Yanam,** irrespective of their domicile status, are permitted to appear in the rally subject to production of Son of Serving Air Force Personnel (SOAFP) Certificate (format available on AFNET CASB website).

(d) Sons of Retired/Discharged/Deceased Air Force personnel residing in **designated districts (as specified in para 2 above) of state of Andhra Pradesh or UT of Yanam** are permitted to appear in the rally subject to production of proof of minimum stay of one year along with original and a photocopy of Discharge Book/Service Certificate issued from AFRO/DAV.

6. **Medical Standards.**

(a) **General Medical Standards are as follows: -** (i) **Chest:** Minimum range of expansion: 5 cm (ii) **Weight:** Proportionate to height and age. (iii) **Corneal Surgery (PRK/LASIK)** not acceptable. (iv) **Hearing:** Candidate should have normal hearing i.e. able to hear forced whisper from a distance of 6 meters with each ear separately. (v) **Dental:** Should have healthy gums, good set of teeth and minimum 14 dental points. (vi) **Health:** Candidate should be of normal anatomy without loss of any appendages. He should be free from all communicable diseases and skin ailments. Candidate must be physically and mentally **FIT** to perform duty in any part of the world, in any climate and terrain.

(b) **Height, Leg Length, Visual Standards and Colour Vision are as follows:**

Height	Leg length	Visual Acuity*	Maximum limits of Ref Error*	Colour Vision
152.5 cm	Not applicable	Unaided visual acuity of 6/6	Not applicable	CP-II

7. **Body Tattoo.** Permanent body tattoos only on inner face of the fore arms (inside of elbow to the wrist), back (dorsal) part of the hand/reverse side of palm and Tribals with tattoos which are as per custom and traditions of their tribes only are permitted. However, right to decide on acceptability/ unacceptability of the individual rests with the Selection Centre. **Candidates with permanent body tattoos are to submit a photograph of the tattoo with details of size and type of the Tattoo.**

8. **Only Sikh candidates**, whose religion prohibits the cutting of the hair or shaving of face of its member, will be permitted to grow hair and/or retain beard and moustache. Accordingly, those Sikh candidates willing to retain the same as per laid down specification are to get their photographs with beard and moustache.

9. Candidates discharged from Indian Army/Indian Navy/Any other Government Organisation are also eligible subject to their discharge with **NO ADVERSE ENTRIES.** Such candidate has to declare at the rally venue that he is an Ex-employee of the Organisation discharged from and produce original Discharge Certificate. In case of serving individuals they must be in possession of NOC from their employer at the time of Rally. If any candidate does not disclose the fact of being employed or that of being an Ex-employee, his candidature will be cancelled at any stage during the selection process. **Candidates discharged from Indian Air Force for any reason are not eligible to appear in the rally.**

10. **Writing Materials and Documents Required.** Candidates are to bring the following:-

(a) **HB Pencil, Eraser, Sharpener, Gum tube, Stapler and Black/Blue Ball Point Pen for writing.**

(b) Seven un-attested recent (**taken not before Aug 2017**) passport size colour photograph (front portrait in light background without head gear except for Sikhs). **The photograph is to be taken with candidate holding a black slate in front of his chest with his Name and Date of Photograph taken, clearly written on it with white chalk in capital letters.**

(c) **Original and four self-attested photocopies of Matriculation Passing Certificate (required for Date of Birth verification).**

(d) **Original and four self-attested photocopies of Intermediate/10+2/ Equivalent Examination Passing Certificate and Marks Sheet.**

(e) Original and four self-attested photocopies of Domicile Certificate **(or)** Original and four self-attested photocopies of duly filled Son of Air Force Personnel (SOAFP) Certificate (format available on AFNET CASB webpage) for Sons of serving Air Force personnel **(or)** Original and four self-attested photocopies of Discharge Book/ Service Certificate issued from AFRO/DAV for Sons of retired/deceased/discharged Air Force personnel.

(f) **Candidates discharged from Indian Army/Indian Navy/Any other Government Organisation.** Original and four Self-attested photocopies of Discharge Certificate (as issued from Indian Army/Indian Navy/Government Organisation).

(g) NOC in original and 4 self attested photocopies from the employer for candidates presently serving in any government organization.

(h) Original and four self-attested photocopies of NCC 'A', 'B' or 'C' Certificate (if applicable).

Note. Under no circumstances the candidates will be permitted to appear in the Rally without Original Educational Marks Sheets/Passing Certificates & Documents mentioned above in paragraph 10 (c) to (g). However, candidates with photocopies of Educational Marks Sheets/Passing Certificates can be permitted to appear in the Rally only on production of a certificate from College/School Principal certifying that Educational Certificates/Marks sheets are deposited with College/School.

(j) **Consent Form.** (as per the format given below) Candidates are to bring the "Consent Form' to the Rally Venue (Indira Gandhi Outdoor Stadium, Vijayawada, Andhra Pradesh) and submit it before the Physical Fitness Test. Candidates below 18 years of age are to get the Consent form filled and signed by their parent/guardian. The candidates of 18 years of age and above can sign the consent form themselves.

CONSENT FORM

(Applicable in respect of candidates both **above** and **below** 18 years of age)

1. I, ...son/father/guardian of ....whose date of birth is .... do hereby give my consent for myself/son/ward to appear in the physical/medical tests, as prescribed for selection in the Indian Air Force, at my/his own risk. I am aware that no compensation in any form shall be claimed, in respect of injuries if any, sustained by myself / my son / my ward, during such test.

2. I also certify that myself/my son/ my ward do not / doesn't suffer from any kind of height phobia.

Signature...
Name of candidate/parent/guardian..................
Relationship with the candidate.......................
Date:

(k) **Application Form.** Candidates are to bring duly filled Application Form as per the format given below in A4 size paper while appearing for the rally:-

APPLICATION FORM

AIR FORCE RECRUITMENT RALLY FOR GROUP 'Y' IAF(S) : VIJAYAWADA

Application from unmarried male candidates for registration for Air Force Recruitment Rally for selection as an airman in Group 'Y' Indian Air Force (Security) trade of Indian Air Force

FILL IN ALL COLUMNS IN BLOCK CAPITAL ONLY

1. Name : ....
2. Father's Name : ....
3. Date of Birth: ....
4. Intermediate/10+2/Diploma Certificate No. : ....
5. Percentage in Intermediate/10+2/Equivalent Examination : ....
6. Percentage of marks in English subject in Intermediate/10+2/Equivalent Examination. :.........

Affix recent self attested passport size photo taken on a light back ground

7. Board .... Year of Passing (10+2) ....
8. Intermediate/10+2 Passed from (State & District) ....
9. Height (in Cms) : ....
10. Identification Marks : (a)..
(b) ....
11. Place of domicile ....
12. Declaration. (a) I hereby declare that all statements made above are correct. (b) I understand that I am liable to be disqualified at any stage if the information given above is found to be incorrect/incomplete/false. (c) I undertake to produce all my original certificates and statement of marks and four photocopies of each, duly self-attested at the time of appearing in the rally. (d) I am willing to undergo physical and medical tests, at my own risk and will not be entitled for any compensation for injuries, if any, sustained during such registration/ tests.

Signature of Candidate.

TERMS AND CONDITIONS

11. **Tenure & Training.** Enrolment is for an initial period of 20 years extendable up to the age of 57 years (subject to service conditions). Initially candidates will be sent for a Joint Basic Phase Training (JBPT) at Basic Training Institute, Belagavi (Karnataka). On successful completion of JBPT, candidates will be sent for trade training of specified duration. Training is however liable to be terminated at any time if the trainee fails to achieve the required standards in academics, profession, physical fitness and discipline or is found to be medically unfit. **AFTER SUCCESSFUL COMPLETION OF TRAINING, THE AIRMEN WILL BE DEPLOYED ON JOB AS PER THEIR TRADE.**

12. Candidates appearing for IAF(S) trade must possess basic competency in swimming and that they would be discharged from service if they fail in swimming test at the Training Institute subsequently. Provisionally selected candidates are advised to learn basic swimming which could be an advantage to them during swimming training. The candidates need to render an undertaking that he is not suffering from height phobia.

13. **Pay & Allowances.** During training, a stipend of **Rs. 14,600/-** per month will be paid. On completion of training the **starting gross emoluments at the minimum of scale of pay** including Military Service Pay (MSP) will be **Rs. 26,900/- per month** plus Dearness allowance (as applicable) which, in subsequent years, may rise as per the career progression of the individual. **Special Force (SF) Allowance {IAF(S)} @ Rs. 17,300/- per month on completion of training will be applicable to Indian Air Force (Security) Trade.**

14. Other allowances such as Transport Allowance, Composite Personal Maintenance Allowance (CPMA), Leave Ration Allowance (LRA), Children Education Allowance, HRA etc. are also admissible to airmen.

15. **Perks.** Perks such as **Ration, Clothing, Medical facilities, Accommodation, CSD (Canteen) facilities, Leave (60 days Annual and 30 days Casual in a Calendar year as a privilege, subject to service exigencies), Recreational facilities, Transport for school going children and Leave Travel Concession (LTC)** are also provided as per the existing rules. **Group Insurance Cover of Rs. 37.5 Lakhs at a premium of Rs. 2300/- per month** for all airmen and facility of Group Housing Scheme are also extended. Other facilities by **Air Force Wives Welfare Association (AFWWA)** are also extended to the families of airmen.

16. **Job Specification of Indian Air Force (Security) Trade.** Airmen will be part of elite group of **multi-faceted air warriors. The job profile entails stringent physical fitness regimen, high level of discipline and involves undertaking special operations and carrying out high intensity security operations.**

Note: Airmen will also have to undertake any other tasks as assigned by superior authorities.

SELECTION PROCEDURE

17. **Verification of Eligibility.** Original Certificates, Marks Sheets and other required applicable original documents like NCC 'A', 'B' or 'C' certificate, Son of serving Air Force Personnel (SOAFP) certificate **(or)**, Discharge Book, Service Certificate issued from AFRO/DAV for Sons of retired/deceased/discharged Air Force personnel **(or)** Discharge Certificate (if discharged from Army/Navy/Government organisation), Consent Form, signed by parents if candidate below 18 years of age, and passport size colour photographs will be required and scrutinized/verified at the examination venue prior to commencement of Physical Fitness Test to ascertain the eligibility prima-facie. Detailed verification will be carried out later in respect of candidates who pass Physical Fitness Test and subsequently the Written Test. Candidature of those who do not meet the laid down educational criteria will be rejected during **Initial verification of original certificates & mark sheets** prior to conduct of Physical Fitness Test and also during **detailed verification** on clearing the Physical Fitness Test as well as Written Test.

Note: The original Passing Certificates / Marks Sheets will not be retained by the Selection Centre. The same will be returned to the candidates on completion of detailed verification.

SEQUENCE OF EXAMINATION

18. **Group 'Y' (Non-Technical) IAF(S) Trade.**

(a) **Physical Fitness Test (PFT).** Firstly, Candidates are to undergo **PFT** which consists of a **1.6 Km** run to be completed within **5 minutes 40 seconds. Candidates will also have to complete 08 Chin-ups (*The candidate is to hang from a bar with under-grip and pull his body upwards till the chin clears the bar. He is to lower the body until the elbows are completely straight and the body is in the 'dead hanging' position*), 20 Bent-Knee Sit-ups and 20 Push-ups (plank type) to qualify in the Physical Fitness Test.**

Note: Candidates are advised to bring their **sports shoes** and **shorts.**

(b) **Written Test.** All candidates who qualify PFT will have to undertake Written Test. The Written Test will be objective type and question paper will be bilingual (English & Hindi) except for English paper. Answers are to be annotated on OMR sheet. Detailed procedure shall be explained before conduct of the examination. Duration of the written test will be **45 minutes** and will comprise of **English** as per 10+2 CBSE syllabus and **Reasoning & General Awareness (RAGA). CANDIDATES ARE TO QUALIFY IN EACH PAPER SEPARATELY**. Results of the written test will be declared on the same day.

(c) **Adaptability Test-1.** All candidates who pass the Written Test will have to undertake Adaptability Test-1 on the same or subsequent day depending on the local conditions. Adaptability Test - 1 is to assess suitability of a candidate for employment in the IAF which involves deployment in varied geographic terrain, weather and operational conditions.

(d) **Adaptability Test-2.** All candidates who pass Adaptability Test-1 will have to undertake Adaptability Test-2 as per policy in vogue. Adaptability Test-2 is to select candidates who can adapt to the environment of Indian Air Force and are able to adjust to the military way of life.

(e) **Dynamic Factor Test (DFT).** All candidates who pass Adaptability Test-II will have to undertake Dynamic Factor Test to assess the required qualities to function as IAF(Security) in Indian Air Force.

19. **Medical Examination.** Candidates who qualify Adaptability Test-2 will be medically examined in the month of **January 2018** at **14 Air Force Hospital, Dundigal, Secunderabad**. Medical Examination will be conducted by Air Force Medical Team as per IAF medical standards and existing policy in vogue. Medical Examination would also include Baseline Investigation of: -

(a) Blood Haemogram - Hb, TLC, DLC (b) Urine RE/ME (c) Biochemistry:- (i) Blood Sugar Fasting & PP (ii) Serum Cholesterol (iii) Urea, Uric acid, Creatinine (iv) LFT—Serum Bilurubin, SGOT, SGPT (d) X- Ray chest (PA view) (e) ECG (R)

Candidates declared Medically Unfit can avail the option for Appeal Medical Board (AMB) against their Unfitness by depositing Rs. 40/- in a Government Treasury/RBI/SBI through Military Receivable Order (MRO). The application for AMB along with original copy of MRO, photocopy of Unfitness Certificate are to be submitted to the representative of **12 Airmen Selection Centre** within three working days of Medical examination. AMB Centre will be **Air Force Station Hakimpet**.

Note : Candidates are advised to get tartar & stains removed from their teeth before appearing for the medical examination. Ears should be free of wax. Candidates should be prepared to travel / stay for the medical test for four to five days under their own arrangement. No TA/DA will be admissible.

20. **Publishing of AISL.** The All India Select List (AISL) will be displayed at **12 Airmen Selection Centre, Air Force Station Begumpet, Bowenpally, Secunderabad (Telangana) - 500011** on **30 April 2018**. Copies of the Display List will also be sent to District Magistrate of Vijayawada (through Airmen Selection Centre) and will also be available at Central Airmen Selection Board website **www.airmenselection.gov.in. The inclusion of names of the candidates in the AISL depends upon the performance of the candidates in the Rally. Inclusion of name in the All India Select List (AISL) does not guarantee automatic enrolment. Enrolment is strictly in order of merit from the AISL subject to medical fitness, availability of vacancies, not exceeding the age of 21 years on date of enrolment and meeting other laid down eligibility criteria as and when called for enrolment. The validity of AISL will be 12 months from the date of display and will be applicable only for Intakes No. 02/2018 & 01/2019.**

21. If there is any variation between English & Hindi/any other regional language versions of the advertisement, English version may be taken as authentic.

22. Any CORRIGENDUM/CHANGES/UPDATES shall be available ONLY on our website www.airmenselection.gov.in and NO INTIMATION SHALL BE GIVEN IN ANY NEWS PAPER/ANY OTHER MEDIA. All candidates are required to see the website of this office from time to time.

FOR CAREER DETAILS, PROMOTION PROSPECTS, POST RETIREMENT BENEFITS, DETAILED SYLLABUS, MODEL QUESTION PAPERS, ALL INDIA SELECT LIST AND ENROLMENT LIST, LOG ON TO CENTRAL AIRMEN SELECTION BOARD WEBPAGE: www.airmenselection.gov.in

FOR ANY QUERY CONTACT, PRESIDENT, CENTRAL AIRMEN SELECTION BOARD, BRAR SQUARE, DELHI CANTT, NEW DELHI – 110010, TELEPHONE NO. 011- 25694209 /25699606 AND e-mail : casb@iaf.nic.in OR COMMANDING OFFICER, 12 AIRMEN SELECTION CENTRE, Air Force Station Begumpet, Bowenpally, Secunderabad (Telangana) – 500011. TELE: 040 – 27753512 (Direct), 040 – 27753500 Extn : 467 and E-MAIL: co.12asc-ap@gov.in

DISCLAIMER

THE TERMS AND CONDITIONS GIVEN IN THE ADVERTISEMENT ARE GUIDELINES ONLY AND ORDERS ISSUED BY THE GOVERNMENT AS AMENDED FROM TIME TO TIME WILL APPLY FOR THE SELECTED CANDIDATES.

MOBILE PHONES/ELECTRONIC DEVICES WILL NOT BE PERMITTED IN TESTING AREA

"IMPERSONATORS BEWARE, YOU WILL BE CAUGHT"

DAVP/10801/11/ 0048/1718

రోగులపై జీఎస్టీ భారం: ఐఎంఏ



మీడియాతో మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పొట్లూరు గంగాధరరావు

విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మందులపై జీఎస్టీ విధించడం రోగులకు భారంగా మారిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరు గంగాధరరావు అన్నారు. దీనిపై పునరాలోచన చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. మంగళవారం విజయవాడలోని ఐఎంఏ హాలులో ఆయన మాట్లాడుతూ కొన్ని మందులపై 28 శాతం జీఎస్టీ విధించడంతో రోగులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కాగా, అత్యవసర సమయాల్లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు అనుసరించాల్సిన విధివిధానాలపై శిక్షణ ఇవ్వడానికి అనుభవజ్ఞులైన 30 మంది వైద్యులకు మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ ఇచ్చామని కృష్ణా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కరుణామూర్తి చెప్పారు.

కరెంట్ ఇచ్చిపుచ్చుకుందాం...!

- దక్షిణాది రాష్ట్రాల మధ్య కుదిరిన అంగీకారం

హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి విద్యుత్ అవసరం ఉన్నా, వెంటనే పక్క రాష్ట్రాల నుంచి పొందేందుకు వీలుగా కొత్త విధానానికి రూపకల్పన జరిగింది. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరా విషయాల్లో దక్షిణాది రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోనున్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల విద్యుత్ కమిటీ(ఎస్ఆర్‌పీసీ) ఛైర్మన్, తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ ప్రభాకర్‌రావు నేతృత్వంలో తిరువనంతపురం వేదికగా సోమ, మంగళవారాల్లో కమిటీ సమావేశం జరిగింది. కొత్త విధానానికి సంబంధించిన ముసాయిదాను తయారు చేసి, ఈ సమావేశంలో ప్రవేశ పెట్టారు. దీనిపై రెండు రోజుల పాటు చర్చ జరిగింది. ఈ విధానం అమల్లోకి వస్తే ఎనర్జీ ఎక్స్‌చేంజ్ ఇండియా(ఐఈఎక్స్)తో సంబంధం లేకుండా, ఇరుగు పొరుగు రాష్ట్రాలు విద్యుత్ ఇచ్చిపుచ్చుకునే వెసులుబాటు కలుగుతుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలు ఒప్పందం చేసుకోనున్నాయి.

విభజన నాటికి జడ్జిల వివరాలివ్వండి

- హైకోర్టుని ఆదేశించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి హైకోర్టు పరిధిలో రాష్ట్ర విభజననాటికి జూనియర్ జడ్జిల పోస్టులు, ఖాళీలు తదితర వివరాలు సమర్పించాలని హైకోర్టును, తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. తెలంగాణ జడ్జిల కేటాయింపు కేసుపై న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించింది. జడ్జిల నియామకంపై కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించింది.

'ఆరు లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ'

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: ఈ విద్యాసంవత్సరంలో ఆరులక్షల మంది విద్యార్థులకు ఉపాధికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ కేవీ సత్యనారాయణ పేర్కొన్నారు. యూజీసీ, స్విడ్ స్టార్టప్‌ల సౌజన్యంతో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్, అభివృద్ధి సాధనకు వ్యూహాత్మక ముందడుగు' అంశంపై మంగళవారం విజయవాడలో ప్రారంభమైన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు.

ఓపెన్ స్కూలు పరీక్షలకు ఆధార్ తప్పనిసరి

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ఓపెన్ స్కూలు పరీక్షలు రాసే వారికి ఇకనుంచి ఆధార్ తప్పనిసరి. ఒకరికి బదులుగా మరొకరు పరీక్షలు రాయకుండా మాల్‌ప్రాక్టీసును నిరోధించేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

మన గ్రామాలు జిగేల్!

గ్లోబల్ కంపెనీల అండతో ఆధునిక బాట
మోరి తరహాలో మరిన్ని 'స్మార్ట్' గ్రామాలు



- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో డాక్టర్ సాల్మన్ డార్విన్

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): గ్రామాలు సాంకేతిక బాట పట్టనున్నాయి. రాష్ట్రంలో తొలి ఫైబర్ విలేజ్‌గా గుర్తింపు పొంది ఆధునిక బాట పట్టిన తూర్పు గోదావరి జిల్లా 'మోరి' మాదిరిగా... 5 జిల్లాల్లో ఉన్న 20 మండలాల్లోని 466 గ్రామాలు సాంకేతిక సేవలు పొందనున్నాయి. ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీలు రూపొందించే సాంకేతికత విధానాలు నగరాలు, పట్టణాలకే పరిమితమవకుండా మన గ్రామాలకూ చేర్చి, అా కూడా 'స్మార్ట్'గా రూపొందేందుకు దోహదపడాలన్న సీఎం చంద్రబాబు సూచనతో ఆ దిశగా కృషి చేస్తున్నారు డాక్టర్ సాల్మన్ డార్విన్! 'స్మార్ట్ విలేజ్' ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వంతో కలసి చేపట్టేందుకు సన్నద్ధమవుతున్న ఈయన సోమవారం సీఎంతో ఆ విషయమై విస్తృత చర్చలు జరిపారు. అనంతరం మంగళవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆ ప్రాజెక్ట్ విశేషాలను వెల్లడించారు.

గ్రామానికి 50 గ్లోబల్ సంస్థలు

తగినంత విద్య, ఎక్స్‌పోజర్ ఉండడంతో పట్టణవాసులు సహజంగానే టెక్నాలజీని సులభంగా అందిపుచ్చుకుని, అభివృద్ధి చెందుతుంటారు. వారితో పోల్చితే మన గ్రామాల్లోని రైతులు, ఇతర వర్గాలకు ఆ అవకాశం అంతగా ఉండదు. ఈ పరిస్థితిని మార్చాలంటే సుప్రసిద్ధ సంస్థలు రూపొందించే సాంకేతికతను గ్రామీణుల ముంగిట్లోకి తీసుకెళ్లడం తప్ప మరో గత్యంతరం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని, కాలిఫోర్నియాతోపాటు అమెరికాలోని వివిధ ప్రాంతాలకు చెందిన గూగుల్ తదితర సుమారు 50 సంస్థలను మోరీకి రప్పించాను. అంతకు ముందే గ్రామస్థులను మా వలంటీర్లు కలసి, వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. తాగునీటి కొరత తదితర సమస్యలు ఉన్నప్పటికీ దిగుబడులు తగ్గుతుండడం, పంటలు, ఇతర ఉత్పత్తులకు ధరలు ఆశించినంతగా ఉండకపోవడం తమను కలచివేస్తోందని పలువురు గ్రామీణులు చెప్పారు. దీంతో దిగుబడులను పెంచేందుకు, పండిన పంటలు, ఇతర ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కాలిఫోర్నియా ప్రాంతానికి చెందిన ప్రముఖ సంస్థల ద్వారా అందజేయాలని నిర్ణయించి, ఆ దిశగా చర్యలు చేపట్టాం. అంతంత మాత్రపు చదువు ఉన్న వారు సైతం దానిని అర్థం చేసుకునేలా చూశాం.

స్థానికంగానే ఉపాధి

మోరిలో ఫైబర్‌నెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవడంతోపాటు ఇంటర్నెట్ వాడకంపై అవగాహన కలిగించాం. దీంతో గ్రామీణులు తాము తయారు చేసే చీరలు తదితరాలను అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసుకోగలిగారు. దళారుల ప్రమేయం పూర్తిగా తొలగి, బాగా లబ్ధి పొందారు. దేశంలోని సుమారు 30,000 గ్రామాల్లో శాఖలను కలిగి ఉన్న 'సహజ్' అనే సంస్థ మోరిలో నెలకొల్పిన శాఖ... ఈ- సేవాకేంద్రాల మాదిరిగా గ్రామీణులకు అవసరమైన పౌరసేవలను అందజేస్తూ, అవసరమైన వారికి ఈ-మెయిళ్లు పంపడం వంటి సేవలూ అందిస్తూ బిజినెస్ సెంటర్ మాదిరిగా వ్యవరిస్తోంది. ఆసక్తి ఉన్న గ్రామస్థులను గుర్తించి, వారిద్వారానే ఈ కేంద్రాలను నడపడం దాని ప్రత్యేకత. గ్రామంలో పెద్దసంఖ్యలో ఉన్న నిరుద్యోగ యువతకు జర్మనీకి చెందిన హెల్లా కంపెనీ ద్వారా కార్ల మరమ్మతుల్లో 3 నెలలపాటు శిక్షణ ఇప్పించడంతో పలువురు నెలకు రూ.10వేల నుంచి రూ.25వేల వరకూ సంపాదించుకోగలుగుతున్నారు. వీరిలో కొందరు మెకానిక్ షెడ్లను ఏర్పాటు చేసుకుని, తాము ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకూ జీవనోపాధి కల్పిస్తున్నారు. గ్రామాల్లో ఉండే చిన్న కిరాణా వ్యాపారులకు సహాయపడేందుకు 'స్టోర్‌కింగ్' అనే యాప్‌ను రూపొందించడం ద్వారా వారు సరకుల కోసం వ్యయప్రయాసలకోర్చి పట్టణాలకు వెళ్లనవసరం లేకుండా చేశాం. ఈ చర్యలన్నింటితో మోరి రాష్ట్రంలోనే ప్రప్రథమ క్యాష్‌లెస్ లావాదేవీల విలేజ్‌గా ఎన్నికైంది, గ్రామీణుల స్థితిగతులూ మెరుగయ్యాయి.

త్వరలో ఈ జిల్లాలకు...

మోరి స్ఫూర్తితో రాష్ట్రంలోని కృష్ణా, ఉభయ గోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లోని 20 మండలాల్లో ఉన్న 466 గ్రామాలను కూడా 'స్మార్ట్'గా చేయాలని చంద్రబాబు కోరడంతో ఇప్పు డు ఆ దిశగా కృషి ప్రారంభించాం. ఇందుకోసం సుమా రు 1200 మంది యువతీయువకులను నియమించుకుని, వారి ద్వారా ఆయా గ్రామాల్లోని ఉన్న సమస్యలు, అభివృద్ధికి అడ్డంకిగా పరిణమిస్తున్న అంశాలను గుర్తింపజేస్తున్నాం.

'ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం'

మన గ్రామసీమల అభ్యున్నతికి మాతో కలసి పని చేస్తున్న దేశ విదేశాలకు చెందిన సంస్థల ఛైర్మన్లు, సీఈవోలతో ఈ నెల 29 నుంచి 31 వరకు విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీలో ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం నిర్వహిస్తున్నాం. ఇందులో గ్రామాల్లోని వాస్తవ స్థితిగతులను మదింపు చేసి, వాటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తాం. పలు గ్లోబల్ కంపెనీలతోపాటు హీరో సైకిల్స్, ఉషా ఇంటర్నేషనల్ వంటి భారత దిగ్గజ సంస్థలూ పాల్గొంటున్న ఈ ఫోరం ముగిసిన తర్వాత క్షేత్రస్థాయి పరిశీలనకు ఈ ప్రతినిధులను మోరికి తీసుకు వెళ్లనున్నాం.

సొంత ఊరికి సేవ

తూర్పు గోదావరి జిల్లాలో మారుమూలన ఉన్న మోరి గ్రామంలో జన్మించి, అక్కడి పూరిపాక బడిలో ఇసుకలో అక్షరాలు దిద్ది, కాలక్రమంలో అమెరికా చేరుకుని, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ప్రొఫెసర్‌గా ఎదిగారు డాక్టర్ సాల్మన్ డార్విన్! పరిశోధనలకు పెద్దపీట వేయడం ద్వారా ఎందరో నోబెల్ గ్రహీతలను తీర్చిదిద్దిన ఈ వర్సిటీలో ఎగ్జిక్యూటివ్ ఎంబీఏను బోధిస్తూ, 'బిజినెస్ మోడల్స్'లో నిపుణుడిగా పేరొందిన డాక్టర్ డార్విన్ నేతృత్వంలో పలువురు మేధస్సుకు పదును పెట్టుకున్నారు. సొంత ఊరిని మరిచిపోకుండా సేవ చేస్తున్నారు.

జాన్సన్&జాన్సన్‌కు 2,673 కోట్ల జరిమానా

టాల్కమ్ పౌడర్ వల్ల అండాశయ కేన్సర్!
కోర్టును ఆశ్రయించిన మహిళ

లాస్‌ఏంజిలిస్, ఆగస్టు 22: జాన్సన్&జాన్సన్ టాల్కమ్ పౌడర్ కంపెనీకి రూ.2,673 కోట్ల భారీ జరిమానా విధిస్తూ అమెరికాలోని లాస్‌ఏంజిలిస్ కోర్టు తీర్పునిచ్చింది. ఈ పౌడర్ వల్ల అండాశయ కేన్సర్ వస్తుందని, ఈ విషయాన్ని తెలిపేలా పౌడర్ డబ్బాపై సరైన హెచ్చరికలు ముద్రించడంలో కంపెనీ విఫలమైందంటూ కాలిఫోర్నియాకు చెందిన మహిళ కోర్టుకెక్కారు. దీనిని విచారించిన కోర్టు ప్రస్తుతం కేన్సర్‌తో బాధపడుతున్న ఆమెకు ఈ భారీ మొత్తాన్ని నష్ట పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. తీర్పుపై తాము అప్పీలుకు వెళ్తామని జాన్సన్&జాన్సన్ కంపెనీ వెల్లడించింది. గతంలోనూ ఇదే అంశంపై కోర్టులు భారీ జరిమానాలు విధించడం గమనార్హం.



చేప చిన్నదవుతోంది!

- 30 శాతం తగ్గనున్న పరిమాణం
- వాతావరణ మార్పులే కారణం

టొరంటో, ఆగస్టు 22: వాతావరణ మార్పుల వల్ల రాబోయే రోజుల్లో చేపలు కుచించుకుపోతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. సముద్రాల్లో ఉష్ణోగ్రత ఇలాగే పెరుగుతూ పోతే అతి త్వరలో చేప పరిమాణం 20 నుంచి 30 శాతం తగ్గిపోయే అవకాశం ఉందని కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ వాటికి ఎక్కువ ఆక్సిజన్ అవసరం అవుతుంది. ఆక్సిజన్ అందకపోతే వాటి శరీర పరిమాణం పెరగడం ఆగిపోతుంది' అని వర్సిటీ శాస్త్రవేత్త విలియంచెవుంగ్ తెలిపారు.



పాల గోలీలు!

బెర్లిన్, ఆగస్టు 22: మరికొన్ని రోజుల్లో రోజూ పాలు కొనే అవసరం రాకపోవచ్చు. సరిపడా రోజులకు ముందుగానే కొనుక్కొని భద్రంగా దాచుకోవచ్చు. ఒక రోజుకు మించి పాలను దాచిపెట్టుకుంటే పాడైపోతాయిగా! అనుకుంటున్నారా. అందుకే జర్మనీలోని మార్టిన్ లూథర్ యూనివర్సిటీ పరిశోధకులు పాల గోలీలను తయారు చేశారు. గది ఉష్ణోగ్రత వద్ద వీటిని మూడు వారాల పాటు నిల్వ ఉంచుకోవచ్చట. కాఫీ, డికాషన్ ద్ర వంలో వీటిని వేస్తే అచ్చం పాల రు చిని అందిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

గుండెను బాగుచేసే స్వయం చికిత్సక కణాలు

సింగపూర్, ఆగస్టు 22: గుండె పోటుతో దెబ్బతిన్న హృదయ కణాలు తమంతట తాను బాగుచేసే విధానాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. లాంగ్ నాన్‌కోడింగ్ రైబో న్యూక్లిక్ యాసిడ్(ఎన్‌సీ ఆర్ఎన్ఏ)ను తొలిసారిగా శాస్త్రవేత్తలు గుర్తించారు. అది జన్యువును, గుండె కణాల సామర్థ్యాన్ని నియంత్రిస్తుందట. ఆ కొత్త ఆర్ఎన్ఏకు 'సింగ్‌హార్ట్' అని పేరు పెట్టారు. దీన్ని లక్ష్యంగా చేసుకుని హృద్రోగ వ్యాధులకు సరైన చికిత్సలు అందించవచ్చన్నారు.

అర్హత లేని టీచర్లకు తత్సమాన సర్టిఫికెట్

- డీడీ చానెళ్లలో ఉపాధ్యాయ శిక్షణ!
- బీఎడ్, డీఎడ్‌లేని వారికి అవకాశం
- ఎన్ఐఓఎస్‌లో నమోదు చేసుకోవచ్చు
- సెప్టెంబరు 15 గడువు.. ఫీజు 6 వేలు
- 2018 జూన్, 2019 మార్చిల్లో పరీక్ష

హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): అర్హతలేని టీచర్లకు కేంద్రం ఓ సదవకాశాన్నిచ్చింది. బీఎడ్, డీఎడ్ లేని టీచర్లకు వాటికి ఈక్వలెంట్ (సమాన)సర్టిఫికెట్లు అందించాలని నిర్ణయించిం ది. అందులో భాగంగా ఆయా టీచర్లకు దూరదర్శన్‌కు చెందిన రెండు చానెళ్లలో థియేట్రికల్ శిక్షణ ఇవ్వనుంది. రెండేళ్లు సాగే ఈ శిక్షణకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐఓఎస్) వెబ్‌సైట్‌లో ఆయా టీచర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తు చేసుకునే అవకాశంకల్పించింది. సెప్టెంబరు 15లోగా రూ.6 వేల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్‌గా చేరాలంటే 'బీఎడ్' లేదా'డీఎడ్' అర్హత ఉండాలి. కానీ, ప్రైవేటు బడుల్లోని చాలా మంది టీచర్లు ఆ'అర్హత' లేకుండానే విద్యార్థులకుబోధిస్తున్నారు. అలాంటి వారు 2019లోపు ఉపాధ్యాయ శిక్షణ తీసుకోవాలని కేంద్రం ఆదేశించింది. అందులో భాగంగానే ఈ సదవకాశాన్నిచ్చింది. ఈ విషయాన్ని వారం క్రితం రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మానవ వనరుల అభివృద్ధి మంత్రి ప్రకాశ్ జావదేకర్ వెల్లడించారు. శిక్షణకు తీసుకునే ఫీజులో సెట్‌టాప్ బాక్సుకు రూ.1500, పరీక్ష ఫీజుగా రూ.4,500గా తీసుకుంటారు. పాఠశాల పనివేళల అనంతరం వారికి శిక్షణ ఇస్తారు. తరగతులు పూర్తయ్యాక 2018 జూన్, 2019 మార్చిలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు బీఎడ్, డీఎడ్ సమాన సర్టిఫికెట్లను కేంద్రం అందిస్తుంది.

కేజీహెచ్‌లో ఆక్సిజన్ బకాయి చెల్లింపు

విశాఖపట్నం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): విశాఖ కింగ్‌జార్జ్ ఆస్పత్రికి సంబంధిచి రూ.80 లక్షల ఆక్సిజన్ సరఫరా బకాయిలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. బిల్లులు జాప్యంతో ఆక్సిజన్ సరఫరా నిలిపివేస్తానని కాంట్రాక్టర్ చెప్పిన నేపథ్యాన్ని ఉటంకిస్తూ ఈ నెల 21న 'ఇక్కడా అంతే ఘోరం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం కేజీహెచ్‌తోపాటు రాష్ట్రంలోని ఆస్పత్రులన్నింటికీ ఆక్సిజన్ సరఫరాకు సంబంధించిన బిల్లులను విడుదల చేసింది.

కిడ్నీ సమస్యకు హోమియోతో పరిష్కారం

- ప్రముఖ వైద్యుడు కొంగర రమేశ్

విశాఖపట్నం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): అల్లోపతి వైద్యానికే సవాల్ విసురుతున్న కిడ్నీ సమస్యకు హోమియోలో పరిష్కారం ఉందంటున్నారు ప్రముఖ వైద్యుడు కొంగర రమేశ్. కొన్నేళ్లుగా ఆనందపురం మండలంలోని వ్యవసాయ క్షేత్రంలో ఉచితంగా హోమియో వైద్యాన్ని అందిస్తున్న ఆయన కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరగడానికిగల కారణాలు, హోమియో వైద్యం ద్వారా అందించే చికిత్స గురించి మంగళవారం మీడియాకు వివరించారు. కిడ్నీ సమస్యకుగల కారణాలపై పలు పరీక్షలు నిర్వహించామని, రెండు, మూడు రకాల బ్యాక్టీరియాలు మిళితమై ప్రభావం చూపిస్తున్నట్టు గుర్తించామన్నారు. వీటితోపాటు మరో 30 కారణాలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికే ఏయూ పరిశోధనలో తేలిన ఈ-కొలీతోపాటు, క్లెబ్సిల్లా, స్టెఫిలోకోకస్, డయోరియా, టీబీ, ఆపరేషన్స్, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలు కూడా కిడ్నీ ఫెయిల్యూర్‌కు కారణమవుతున్నట్టు గుర్తించామన్నారు. టీబీ వచ్చినవారిలోనూ, కొన్ని ఆపరేషన్‌లు జరిగిన వారిలోనూ, బోరు నీటిని వినియోగిస్తున్న వారిలోనూ కిడ్నీ ఫెయిల్యూర్ జరుగుతున్నట్టు గుర్తించామన్నారు. ఈ-కొలీ బ్యాక్టీరియా హోమియో మందులతో వారం రోజుల్లోనే కంట్రోల్ అయిందని తెలిపారు. మొదటి, రెండు దశల్లో ఉన్నవారికి పూర్తిగా హోమియో వైద్యం చేయవచ్చన్నారు. క్రియాట్నిన్ నాలుగు దాటినా హోమియో మందులతో సాధారణ స్థితికి తీసుకువచ్చామన్నారు. కాగా, ఉద్దానం కిడ్నీ సమస్యకుగల ప్రధాన కారణాలను తెలుసుకునేందుకు ఈనెల 23న కవిటి మండలం బిజిపుట్టుగ గ్రామంలో పర్యటిస్తామని రమేశ్ తెలిపారు.

దక్షిణాదిన పాగాకు పావులు!

- కుల సమీకరణాలకే పెద్దపీట
- 28-30 వరకూ బీజేపీ చీఫ్ పర్యటన
- బీసీ, ఎస్సీ, ఎస్టీలతో సమావేశాలు
- దళితవాడలో షా సహపంక్తి భోజనం

అమరావతి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): దక్షిణాది రాష్ట్రాల్లో పాగావేసే దిశగా భారతీయ జనతాపార్టీ పావులు కదుపుతోంది. టార్గెట్-350లో భాగంగా ఇప్పటివరకూ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో పార్టీని పటిష్ఠం చేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉత్తరాదిలో మతానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చినా ఇక్కడ మాత్రం కులాలకే పెద్దపీట వేస్తోంది. దీనిలో బాగంగా ఈనెల 28నుంచి మూడు రోజులపాటు అమరావతిలో పర్యటించనున్న బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా... బీసీ, ఎస్సీ, ఎస్టీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. 28న ఉదయం 10గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకునే ఆయన నేరుగా ఉండవల్లిలోని పార్టీ ఎంపీ గోకరాజు గంగరాజు గెస్ట్‌హౌస్‌కు వెళతారు. ఆ తర్వాత పార్టీ ముఖ్యులతో సమావేశమై రాష్ట్రంలో తాజా పరిస్థితులను తెలుసుకుంటారు. రెడ్డి, చౌదరి కులాలు రాష్ట్రంలోని రెండు ప్రధాన పార్టీల వైపు ఉన్నందున బీసీలను బీజేపీ వైపు తిప్పేందుకు ఎలాంటి వ్యూహం రచించాలన్న దానిపై కసరత్తు చేయనున్నారు. కాపురిజర్వేషన్లపైనా పార్టీ నేతలతో షా చర్చిస్తారని తెలిసింది. పార్టీ అధ్యక్ష పదవి ఏ ప్రాంతానికి, ఏ కులానికి ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందో కూడా చర్చిస్తారు. సాయంత్రం ఓబీసీ మోర్చా నాయకులతో సమావేశమై, వారినుంచి వీలయినంత సమాచారం రాబట్టి భవిష్యత్తు కార్యాచరణకు రూపకల్పన చేస్తారని సమాచారం. 29న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎస్సీ మోర్చా నేతలతో అమిత్ షా సమావేశమవుతారు. వర్గీకరణతో పార్టీకి కలిగే లాభ, నష్టాలపైనా సుదీర్ఘంగా చర్చిస్తారు. అనంతరం వారితో కలిసి విజయవాడ లేదా కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని ఒక గ్రామంలో దళితవాడకు వెళ్లి సహపంక్తి భోజనం చేస్తారు. ఆ తర్వాత గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యల్ని తెలుసుకుంటారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ మేరకు అందుతున్నాయో ఆరా తీస్తారు. చివరి రోజైన 30న పార్టీ ముఖ్యులు, బూత్ కమిటీలతో చర్చిస్తారు. పలు జిల్లాల్లోని బూత్ కమిటీలకు ఫోను చేసి మాట్లాడతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అమరావతి ప్రాంతంలో బీజేపీకి కొంతమేర పట్టున్న ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి అక్కడి బూత్ కమిటీలతోపాటు గ్రామపెద్ద(న్యూట్రల్)తోనూ బీజేపీ చీఫ్ మాట్లాడనున్నట్లు సమాచారం.

ఉగ్ర స్థావరంగా పాక్!

- మీరు తక్షణమే మారాలి.. లేకుంటే పర్యవసానాలు తీవ్రం: ట్రంప్

వాషింగ్టన్/న్యూఢిల్లీ/బీజింగ్, ఆగస్టు 22: ఉగ్రవాదులకు అన్నీ తానై సహకరిస్తున్న పాకిస్థాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిప్పులు చెరిగారు. ఈ దేశం ఉగ్ర స్థావరంగా మారిపోయిందని, ఉగ్రమూకలకు నిధులను అందిస్తోందని, ఫలితంగా అఫ్ఘాన్‌లో ఉగ్రమూకలు చెలరేగి అమెరికన్ల ప్రాణాలను హరిస్తున్నాయని, ఈ పద్ధతికి పాక్ తక్షణమే ఉద్వాసన పలకాలని లేకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. "సాయం రూపంలో అమెరికా నుంచి కొన్ని వందల బిలియన్ల డాలర్లను పాక్ పొందుతోంది. కానీ, ఉగ్ర మూకలకు సాయాన్ని మాత్రం కొనసాగిస్తోంది. పాక్ విషయంలో ఇక ఎంతో కాలం మౌనంగా ఉండలేం. తాలిబాన్ సహా ఉగ్రమూకలను ఈ దేశం పెంచి పోషిస్తోంది. ఈ పరిణామం దక్షిణాసియాకే కాకుండా ప్రపంచానికే ప్రమాదకరంగా మారింది. ఉగ్ర సాయం మానుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయి" అని హెచ్చరించారు. అయితే, పాక్ ప్రజలు కూడా ఉగ్రబాధితులేనని, ఈ విషయం తాము గుర్తించామని ట్రంప్ చెప్పారు. విశాల జనహితాన్ని కాంక్షించడమే తప్ప.. అమెరికాలో పక్షపాతం, దురభిమానం, ద్వేషాలకు తావులేదని అధ్యక్షుడు ట్రంప్ ఉద్ఘాటించారు. అమెరికన్లంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. "అమెరికా ప్రేమను కోరుకుంటుంది. ప్రజలందరి పట్లా ప్రేమను చూపిస్తుంది" అని నొక్కిచెప్పారు. ఇక చైనా ఆభిన్నంగా స్పందించింది. "ఉగ్రపోరులో పాక్ చాలా ముందుంది. ఇందుకు అనేక త్యాగాలు చేసింది" అని చైనా పేర్కొంది.

యాడికిలో పండగ మొదలు



యాడికి: అనంతపురం జిల్లా యాడికిలోని ప్రజలు మాత్రం మంగళవారమే వినాయక చవితి జరుపుకున్నారు. ఈ ఏడాది విగ్రహాలను శనివారమే నిమజ్జనం చేయాలని పోలీసులు సూచించారు. శుక్రవారమే వినాయక చవితి పండగ. ఆ రోజు విగ్రహాలను ప్రతిష్ఠించి.. రెండో రోజైన శనివారమే వాటిని ఎలా నిమజ్జనం చేయాలో నిర్వాహకులకు అంతుపట్టలేదు. దీంతో మంగళవారమే విగ్రహాలను ప్రతిష్ఠించేసి.. పూజలు చేశారు.

స్థానం ఉన్నతం... బుద్ధి నీచం!

- జీజీహెచ్‌లో ఓ అధికారి వెకిలి చేష్టలు
- మద్యం తాగి అర్ధరాత్రి క్యాజువాలిటీలో వీరంగం
- ఫోన్ నెంబర్లు ఇవ్వాలంటూ స్టాఫ్ నర్సులకు వేధింపులు

గుంటూరు(సంగడిగుంట), ఆగస్టు 22: పేరుకు ఉన్నతాధికారే...కానీ బుద్ధి నీచం. మద్యం మత్తులో వీరంగం సృష్టిస్తూ... వెకిలి చేష్టలతో మహిళా ఉద్యోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నాడు. విసిగివేసారిన సిబ్బంది ఈయనగారి నిర్వాకాన్ని పై అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. వివరాల్లోకి వెళితే....గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ఉన్నతాధికారి విధుల్లో చేరాడు. విధులు నిర్వహించే సమయం కానప్పటికీ అర్ధరాత్రి 12 గంటల తరువాత మద్యం తాగి క్యాజువాలిటీకి వస్తున్నాడు. గత బుధవారం సీఎంవో గదిలో విశ్రాంతి తీసుకుంటున్న ఓ పీజీ విద్యార్థినిని చేతితో తట్టి లేపగా ఆమె సీరియస్‌గా స్పందించడమే కాకుండా చేతితో కూడా సమాధానం చెప్పినట్టు విశ్వసనీయ సమాచారం. మరింతగా రెచ్చిపోయి నాలుగు రోజులుగా వేధింపుల పర్వం ఎక్కువ చేస్తున్నాడు. సోమవారం రాత్రి మత్తు విభాగపు పీజీ విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించడంతో వివాదం రేగింది. దీనిపై క్యాజువాలిటీ మహిళా ఉద్యోగులు మంగళవారం సూపరింటెండెంట్‌ను కలిసి మౌఖికంగా ఫిర్యాదు చేశారు. కాగా, ఆ అధికారి రాత్రి వేళల్లో తమను ఫోన్ నెంబర్లు ఇవ్వాలని వేధిస్తున్నాడని, ఫోన్ నెంబర్లు తెలిస్తే అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని స్టాఫ్ నర్సులు కూడా ఫిర్యాదు చేశారు.

'పశ్చిమ'లో ఘోరం

- వృద్ధుడిని చంపిన మతిస్థిమితం లేని వ్యక్తి

కొవ్వూరు, ఆగస్టు 22: మతిస్థిమితంలేని వ్యక్తి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో దారుణానికి ఒడిగట్టాడు. చేపల చెరువు వద్ద కాపలాగా ఉన్న ముప్పిడి చిననాగేశ్వరరావు(59)ను కర్రతో తలపై కొట్టడంతో అతను చనిపోయాడు. స్థానికుకు మతిస్థిమితంలేని వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.



సచివాలయ భద్రత కట్టుదిట్టం

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాలయం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇటీవల ఒక వ్యక్తి పురుగు మందుతాగి సచివాలయం లోపలికి వచ్చి పడిపోవడంతో భద్రతా సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు.

కశ్యప పింఛన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ కార్పొరేషన్ అమలు చేస్తున్న కశ్యప పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 31లోగా ఈ పథకానికి బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయాలని కార్పొరేషన్ పేర్కొంది.

సత్యార్థి యాత్రకు సీఎం

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): 'సురక్షిత్ బచ్‌పన్, సురక్షిత్ భారత్' ఉద్యమంలో భాగంగా నోబెల్ అవార్డు గ్రహీత కైలాస్ సత్యార్థి సెప్టెంబరు 11న దేశవ్యాప్త యాత్ర చేపట్టనున్నారు. సెప్టెంబరు 19, 20 తేదీల్లో అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా సాగనున్న ఈ యాత్రలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు.

చిరంజీవికి మంత్రి లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని మంగళవారం మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలన్నారు.

బదిలీలకు మార్గదర్శకాలేవి: యూటీఎఫ్

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అంతర్రాష్ట్ర బదిలీల మార్గదర్శకాలేవని యూటీఎఫ్ ప్రశ్నించింది. దీనికి సంబంధించి డీఈవోలకు తక్షణమే తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, బాబురెడ్డి మంగళవారం పాఠశాల విద్యా కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

'సీపీఎస్' మార్చ్‌కు మద్దతు: ఫ్యాప్టో

సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబరు 1న వేల మంది టీచర్లు, ఉద్యోగులతో నిర్వహిస్తున్న మిలియన్ మార్చ్‌కి ఫ్యాప్టో) సంపూర్ణ మద్దతు ఇచ్చిందని ఫ్యాప్టో ఛైర్మన్ బాబురెడ్డి, సెక్రెటరీ జనరల్ హృదయరాజు తెలిపారు.

'మోడల్' టీచర్లకు వేతనం విడుదల: ఏపీటీఎఫ్

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లకు బకాయి ఉన్న 3 నెలల జీతాలు విడుదల చేస్తూ పాఠశాల విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు విడుదల చేశారు.

పాఠశాలకు 'గాలి' రూ.26 లక్షల విరాళం

బెంగళూరు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): దక్షిణ కన్నడ జిల్లా బంట్వాళ తాలూకా కళ్లడ్కలోని శ్రీరామవిద్యా కేంద్ర విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు కోసం మాజీ మంత్రి గాలి జనార్దనరెడ్డి రూ.26 లక్షలు విరాళంగా అందించారు.

ఆవులపై లైంగిక దాడి

ఆకివీడు, ఆగస్టు 22: ఆవులపై లైంగిక దాడి చేస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు రెడ్డివీధిలోని బొమ్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి తన పశువుల పాకలో రోజూ ఒక్కో ఆవుకు దెబ్బలు ఉండడం గమనించాడు. దీంతో ఆయన పాకలో సీసీ కెమె రా ఏర్పాటు చేసి పరిశీలించగా స్థానికుడు నమ్మి రామకృష్ణ మద్యం సేవించి ఆవుపై లైంగిక దాడి చేసినట్టు తేలింది. తన దారికి వచ్చే వరకూ ఆవులను కొట్టి వాటిపై లైంగిక దాడి చేస్తున్నట్టు గుర్తించాడు.

నవ్య

కుటుంబ కదంబం

navya@andhrajyothy.com

23-8-2017 • బుధవారం

పేరంటచ్

బ్రేక్‌ఫాస్ట్ చేయడం లేదా?



బడికి ఆలస్యమవుతుందనో, తినడం ఇష్టంలేకో పిల్లలు బ్రేక్‌ఫాస్ట్‌ని చాలాసార్లు ఎగ్గొట్టేస్తుంటారు. అలా అసలు చేయొద్దంటున్నారు అధ్యయనకారులు. బ్రేక్‌ఫాస్ట్ క్రమం తప్పకుండా తీసుకునే పిల్లల్లో పోషకవిలువలు బాగా ఉంటాయి. బ్రేక్‌ఫాస్ట్ నిర్లక్ష్యం చేసే పిల్లల్లో పోషకవిలువలు సరిపడా ఉండవు. ఉదయం 7 నుంచి 9 గంటల లోపు బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం మంచిదని పరిశోధకులు తెలిపారు. బ్రేక్‌ఫాస్ట్ సరిగా తినని పిల్లల్లో ఐరన్ పోషకాలు సిఫారసు చేసిన దాని కన్నా తక్కువ ఉంటున్నాయి. బ్రేక్‌ఫాస్ట్ తీసుకునే పిల్లల్లో కన్నా తీసుకోని వారిలో ఐరన్ కూడా తక్కువ పరిమాణంలో ఉంటోంది. క్యాల్షియం విషయంలో 19 శాతం మంది పిల్లల్లో సిఫారసు చేసిన దాని కన్నా తక్కువగా ఉందని ఈ పరిశోధనలో వెల్లడైంది. 21.5 శాతం మంది పిల్లల్లో అయోడిన్ శాతం తక్కువగా ఉందని గుర్తించారు. చిన్నతనంలోనే పిల్లల ఆహారపు అలవాట్లను తల్లితండ్రులు నియంత్రించడం కూడా ఈ పరిస్థితికి కారణం అంటున్నారు అధ్యయనకారులు. ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్ తింటున్న పిల్లలందరూ.. మంచి వేతనాలు వచ్చే కుటుంబాలకు చెందిన వారు కావడం విశేషం. మొత్తానికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పిల్లలకు తప్పకుండా పెట్టాలి. లేకపోతే వారిలో పోషక విలువలు తగ్గి రకరకాల అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంది. అంతేకాదు చిన్నారుల్లో రోగనిరోధకశక్తి లోపిస్తుంది.

బ్యూటీ

తలస్నానం ఇలా వద్దు!

తలస్నానం చేసేటప్పుడు చాలా మంది ఆడవాళ్లు కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. అవేమిటంటే..

- తలస్నానానికి వేడినీళ్ల ఎక్కువగా వాడుతుంటారు. ఇది సరికాదు. ఎందుకంటే వేన్నీళ్లతో తలస్నానం చేయడం వల్ల వెంట్రుకలు వేగంగా డ్రై అవుతాయి. వేడి నీళ్లకు బదులు గోరువెచ్చటి నీళ్లతో చేస్తే మంచిది. దీని వల్ల షాంపు, కండిషనర్లు కూడా వెంట్రుకలపై బాగా పనిచేస్తాయి.



- షాంపుతో తలస్నానం చేసేముందు వెంట్రుకలను నీళ్లతో బాగా కడుక్కోవాలి. షాంపును తలకు రాసుకోబోయే ముందు కనీసం ఒకటి రెండు నిమిషాల పాటు జట్టును షవర్ కింద ఉంచాలి. ఇలా చేయడం వల్ల వెంట్రుకలు బాగా తడుస్తాయి. దీంతో షాంపు, కండిషనర్లు జుట్టుపై బాగా పని చేస్తాయి.
- తలస్నానం వేగంగా చేసేయొద్దు. షాంపు, కండిషనర్లు శుభ్రంగా పోయే దాకా చేయాలి.
- చాలామంది తలకు షాంపును ఎక్కువ రాసుకుంటారు. ఇది ఇంకో తప్పు. ఎక్కువ షాంపు వెంట్రుకలపై అప్లై చేస్తేనేగాని వెంట్రుకలపై షాంపు సరిగా పని చేయదనే దురభిప్రాయం చాలామందిలో ఉంది. కాని ఇది కరెక్ట్ కాదు.. ఎక్కువ షాంపు తలపై రాయడం వల్ల నురగ బాగా వస్తుంది తప్ప ప్రయోజనం ఉండదు.

సర్వేసారం

రోజులు మారాయ్!

భారతీయ మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ఈ మార్పు పట్టణ ప్రాంతాల్లో ఉన్నంత.. పల్లె భారతంలో కనిపించడం లేదు. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సైతం కాలానుగుణంగా మార్పు దిశగా అడుగులు వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో జరిపిన ఒక సర్వే ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.



యూపీలోని వందకుపైగా గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించారు. దాదాపు ఐదువేల మందిని ప్రశ్నించారు. ఇందులో తేలిందేమిటంటే.. దాదాపు 56 శాతం మంది ఆర్థిక స్వాతంత్ర్యం కోసం చిన్నదో, పెద్దదో పని చేయాలనే ఆలోచనలో ఉన్నారు. 67 శాతం మంది చదువు కొనసాగించాలనే సంకల్పంతో ఉన్నారు.

రక్షాబంధం



డ్వాబ్ సంస్థ పాఠశాల విద్యార్థులు

ప్రధాని మోదీకి రాఖీ కడుతున్న రాజ్యలక్ష్మి

రక్షా బంధన్ రోజు భారత్‌లో ఉంటున్న.. పాకిస్థానీ మహిళ ఖమర్ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి.. రాఖీ కట్టారు.

అదే రోజు 103 ఏళ్ల వయసున్న షర్బతీ దేవి కూడా ప్రధానికి రాఖీ కట్టారు.

వీరితో పాటు మరో మహిళ కూడా ప్రధానికి రాఖీ కట్టారు. ఆమె పేరు ఐతగోని రాజ్యలక్ష్మి.

పాకిస్థానీ మహిళ ఇరవై ఏళ్లుగా మోదీకి రాఖీ కడుతున్నారు. 103 ఏళ్ల షర్బతీ దేవి విషయంలో.. ఆమె కొడుకు ప్రధానికి లేఖ రాయడంతో రాఖీ కట్టడం సాధ్యమైంది. రాఖీ కట్టిన ఈ మూడో మహిళకు చూపు లేదు. మరి ఆమె రాఖీ ఎందుకు కట్టిందో.. తెలియాలంటే ఈ కథనం చదవండి.

చీకటిలో చిరుదీపాలు

వెలుతురు ఎలా ఉంటుందో తెలియదు వాళ్లకు. వారి చుట్టూ ఎప్పుడూ కారు చీకట్లే! కంటి చూపులేక బాధపడుతున్న చిన్నారులకు వెన్నుతట్టి ప్రోత్సహించే సంస్థ డ్వాబ్ (డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్). నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉందీ సంస్థ. అంధ విద్యార్థులకు అన్నీ తానై చూసుకుంటోంది. ఉచిత వసతి, విద్య సౌకర్యాలు కల్పిస్తోంది.

అంధుల కోసం అంధులు..

ప్రభుత్వ సహకారం లేదు. అయినా డ్వాబ్ సేవలు 21 ఏళ్లుగా నిర్విరామంగా సాగుతూనే ఉన్నాయి. అంధుల కోసం అంధులే నిర్వహిస్తున్న సంస్థ ఇది. దీనిని ప్రారంభించింది ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు. చూపు లేకపోయినా.. తనలాంటి అంధులకు ఒక దారి చూపాలని భావించారాయన. 1996లో పది మంది అంధ విద్యార్థులను చేరదీసి.. వారికి నిలువ నీడ కల్పించారు. ఒక పాఠశాల ప్రారంభించారు. ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా.. వెనుదిరిగి చూడలేదు. ప్రభుత్వ సాయం లేకున్నా.. సొంత ఆస్తులు కరిగిపోతున్నా.. దాతలు ఇచ్చిన సహకారంతో ముందుకే నడిచారు. డ్వాబ్ నిర్వహిస్తున్న పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 150 మందికిపైగా అంధ విద్యార్థులు ఇక్కడ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటున్నారు. 22 మంది ఉపాధ్యాయులు, 15 మందికిపైగా సహాయకులు ఈ విద్యార్థులకు అండగా ఉంటున్నారు. ఇక్కడ చదువుకుంటున్న వారికి.. ఉచిత విద్య, ఉచిత వసతి. పిల్లలకు బ్రెయిలీ టైప్ నేర్పిస్తున్నారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారు. బ్రెయిలీ పుస్తకాలతో గ్రంథాలయం, బ్రెయిలీ ప్రింటర్.. ఇలా అంధులకు కావాల్సిన అన్ని వసతులూ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా 33 ఏళ్లు పని చేసిన చొక్కారావు.. డ్వాబ్ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. విరాళాలు అంతంత మాత్రంగానే వస్తుండటంతో.. అప్పులు చేసి మరీ సంస్థను నడిపిస్తున్నారు.


అనుకోని అవకాశం

డ్వాబ్ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో.. ఉన్నత స్థానాలకు ఎదిగారు. ఎందరో ప్రముఖులు సంస్థను సందర్శించారు. అయితే ప్రధాని మోదీని కలవాలని ఎప్పట్నుంచో భావిస్తున్నారు డ్వాబ్ నిర్వాహకులు. రాఖీ పండుగ రోజు అనుకోకుండా ఆ అవకాశం వీరికి లభించింది. అదెలాగంటే.. మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు.. గతంలో డ్వాబ్‌ని సందర్శించారు. వీరి సేవలను ప్రశంసిస్తూ లేఖను అందజేశారు. ఆ లేఖతో పాటు ఇతర ప్రముఖులు రాసిన లేఖలనూ, తమ సంస్థ చేస్తున్న సేవల వివరాలనూ ప్రధాని కార్యాలయానికి పంపించారు. ఆ లేఖలను చూసిన ప్రధాని వెంటనే స్పందించారు. రక్షాబంధన్ రోజు తనను కలవాల్సిందిగా వర్తమానం పంపారు.

"ఈ నెల నాలుగో తేదీన ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. తక్షణమే ఢిల్లీకి రావాలని పిలిచారు. ఊహించని అవకాశం ఇది. అప్పటికప్పుడు ప్రయాణం అంటే.. ఆర్థికంగా కష్టమే! అయితే అమెరికాలో ఉంటున్న మిత్రుడు కర్నాటి శ్రీరామ్ ఆర్థిక సహకారం అందించారు. ఈ నెల 6న ఢిల్లీకి బయల్దేరి వెళ్లాం. ఏడో తేదీన ప్రధానిని కలిశాం. రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశామ"ని చెప్పుకొచ్చారు చొక్కారావు.

తప్పకుండా వస్తా..!

చొక్కారావు వెంట వెళ్లినవారిలో అంధ ఉపాధ్యాయురాలు ఐతగోని రాజ్యలక్ష్మి ఉన్నారు. ఆమె కూడా ప్రధానికి రాఖీ కట్టారు. డ్వాబ్ బృందం తనకు కట్టిన రాఖీలను అపురూపంగా చూసుకున్న మోదీ.. వారికో మాటిచ్చారు. తెలంగాణకు వచ్చినప్పుడు నల్లగొండలోని డ్వాబ్ సంస్థను తప్పక సందర్శిస్తానని తెలిపారు.



స్పందిస్తారని అనుకోలేదు

పదిహేను రోజుల కిందటే ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ రాశాం. ఇంత త్వరగా స్పందిస్తారని అనుకోలేదు. చూపు లేని వారి కోసం డ్వాబ్ సంస్థ చేస్తున్న పనుల గురించి తెలుసుకొని ఎంతో సంతోషించారాయన. ఆయనకు రుణపడి ఉంటాం. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా మా సంస్థకు అండగా నిలవాలని కోరుకుంటున్నాం.

- పొనుగోటి చొక్కారావు, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి

అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో కాసేపు మాట్లాడతానని కూడా హామీ ఇచ్చారు. "మా సంస్థ పనితీరు గురించి ప్రధాని అన్ని వివరాలూ అడిగి తెలుసుకున్నారు. మా కష్టాలు విన్నారు. మా ఇష్టాలు తెలుసుకున్నారు. మా అవసరాలు గుర్తించారు. మాకు ఏదో రకంగా సాయం చేస్తానని మాటిచ్చారు" అని సంతోషంగా చెప్పారు చొక్కారావు. ప్రధానిని కలిసిన రోజునే.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కూడా కలిసే అవకాశం వచ్చింది వీరికి. రాష్ట్రపతి భవన్ నుంచి కూడా వీరికి ఆహ్వానం అందింది. అయితే.. చివరి నిమిషంలో అది సాధ్యపడలేదు. నవంబర్ 14న బాలల దినోత్సవం (నెహ్రూ జయంతి) సందర్భంగా అంధ విద్యార్థులతో రాష్ట్రపతి భవన్‌కు వెళ్లేందుకు సన్నద్ధం అవుతున్నారు. ప్రధానితో భేటీ తమ విద్యార్థుల అదృష్టం అంటారు చొక్కారావు. ప్రధాని సహకారం లభిస్తే.. తమ విద్యార్థుల భవిష్యత్తుకు ఏ ఢోకా ఉండదని నమ్ముతున్నారు. ప్రధానమంత్రి తెలంగాణ పర్యటనకు ఎప్పుడొస్తారా..! ఆ అనుకోని అతిథి తమ విద్యార్థులను కలుస్తారా!! అని ఆశగా ఎదురుచూస్తున్నారు. డ్వాబ్ చేస్తున్న కృషికి ప్రభుత్వ సహకారం తోడవ్వాలని కోరుకుంటున్నారు. వీరి 'ఆశ'యం నెరవేరాలని కోరుకుందాం.

మా విద్యార్థులకు రక్ష

ప్రధానమంత్రిని కలిసినప్పుడు ఎంతో ఆనందం కలిగింది. "ఆప్‌కా నామ్ క్యాహై బేటీ" అని ఆయన ఆప్యాయంగా పలకరించడం ఎప్పుడూ మరచిపోలేను. భారత ప్రధాని దగ్గరకు వెళ్తాననీ, ఆయనకు రాఖీ కడతాననీ ఎన్నడూ ఊహించలేదు. త్వరలోనే ఆయన మా విద్యార్థులను కలవడానికి వస్తానన్నారు. ఆయన రాక కోసం అందరం ఎదురు చూస్తున్నాం. ఆయనకు రక్ష కట్టాను. మాకూ, మా విద్యార్థులకూ ఆయన రక్షగా ఉండాలని కోరుకుంటున్నాను.

- ఐతగోని రాజ్యలక్ష్మి, అంధ ఉపాధ్యాయురాలు

• **మారబోయిన మధుసూదన్**, నల్లగొండ

ఫోటోలు: విజయ్

విద్యాసారథి





కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగి పార్థసారథి. రిటైర్ అయ్యాక నెల నెలా పింఛన్ తీసుకుంటూ.. కృష్ణా-రామా అనుకుంటూ కూర్చోలేదాయన. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల కోసం కష్టపడుతున్నాడు. సామాజిక సేవతో తన శేష జీవితాన్ని.. విశేషంగా తీర్చిదిద్దుకున్నారు.

హైదరాబాద్ సంజీవరెడ్డినగర్‌లోని బీకేగూడ పార్థసారథి నివాసం. ఇప్పుడు ఆయన ఇల్లే ఒక పాఠశాల. బస్తీలో ఉంటున్న నిరుపేద పిల్లలను చేరదీసి తన బడిలో పాఠాలు చెబుతున్నారు. చెప్పేవారు ఎవరూ లేక పెడదారి పడుతున్న పిల్లలను అక్కున చేర్చుకుని గురువయ్యారు. పిల్లల తల్లితండ్రులతో మాట్లాడి.. చదువు ప్రాధాన్యాన్ని వివరించారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు అందజేస్తున్నారు. విద్యార్థులకు అల్పాహారం పెడుతూ ఆ చిట్టి కడుపులను నింపుతున్నారు.

బడి బాటే లక్ష్యం

"చదవుకోవాలనే కోరిక అందరిలోనూ ఉంటుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమైపోతున్న చిన్నారులు ఎందరో. బాల్యం బడికి దూరమైతే.. బతుకంతా ఆనందానికి దూరమైపోతుందని నా భావన. అందుకే చదువుకు దూరంగా ఉన్న పిల్లలను బడి బాట పట్టించడమే లక్ష్యంగా ఏడేళ్లుగా పని చేస్తున్నాను" అంటారు పార్థసారథి. ఈ విద్యాసారథి చేయూతతో యాభై మంది చిన్నారులు బడికి వెళ్తున్నారు. వీరందరి మంచి-చెడ్డలూ ఆయనే చూసుకుంటారు. కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విద్యార్థుల అవసరాలు చక్కబెడుతున్నారు. బీకే గూడలో కొందరు స్నేహితులతో కలిసి ప్రాథమిక విద్యాభ్యాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద క్లాసులు చదువుతున్న పిల్లలకు ప్రత్యేకంగా ట్యూషన్లు చెబుతున్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నారు. ఉన్నత చదువులు చదివే దిశగా వారిని ప్రోత్సహిస్తున్నారు.

సేవాపథం

మితభోజన కేంద్రం

విద్యార్థులకు అక్షర భిక్ష పెట్టడంతో పాటు అనాథలకు ఇంత అన్నం ముద్ద పెడుతున్నారు పార్థసారథి. బీకేగూడ పార్క్ సమీపంలో 'మితభోజన కేంద్రాన్ని' ఏర్పాటు చేశారు. ప్రతి వేసవిలో మార్చి నుంచి జూన్ వరకూ నాలుగు నెలల పాటు ఈ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ప్రతి రోజూ ఇక్కడ 400 మందికిపైగా నిరుపేదలు, అనాథలు భోజనం చేస్తుంటారు. ఇతర సామాజిక కార్యక్రమాల్లోనూ పార్థసారథి చురుకుగా పాల్గొంటుంటారు. తన స్నేహితులూ, విశ్రాంత ఉద్యోగులూ అయిన రామమూర్తి, బీకెఎం.సత్యనారాయణ, జీవీఎల్.రెడ్డి, కె.కృష్ణారెడ్డి సహకారంతో సామాజిక సేవాపథంలో తనదైన ముద్ర వేస్తున్నారాయన. "ప్రతి ఒక్కరు తమ గురించి, తమ కుటుంబం గురించి కష్టపడుతుంటారు. మనకోసం కష్టపడటంలో తప్పు లేదు. అప్పుడప్పుడూ మన చుట్టూ ఉన్న వారి కోసం కూడా ఏదైనా చేయాలి. ఇప్పుడు నేనూ అదే చేస్తున్నాను" అంటారు పార్థసారథి. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానంటున్న పార్థసారథిని మనమూ అభినందిద్దాం!

• **తులాయిల చంద్రశేఖర్**

పీసీఓడీ సమస్యకు హోమియోకేర్ వైద్యం

చాలా మంది స్త్రీల విషయంలో సాధారణ ఆహారపు అలవాట్ల పరంగా ఎలాంటి లోపాలు జరగకపోయినప్పటికీ అధిక బరువు, వెంట్రుకలు రాలిపోవడం, మొటిమలు, అవాంఛిత రోమాలు వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ఇవన్నీ సహజమే అనుకోవడం కొన్ని సార్లు సరి కాదు. ఇవి పీసీఓడీ లక్షణాలైతే కచ్చితంగా వైద్యుల్ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి సాధారణ రుతుచక్రం సవ్యంగా ఉన్న మహిళలలో నెలసరి అయిన 11 నుంచి 14 రోజుల మధ్యన గర్భాశయానికి ఇరువైపులా ఉండే అండాశయాలలో ఏదో ఒక అండాశయం నుంచి అండం విడుదల అవుతుంది మరియు ఫలధీకరణకు సిద్ధంగా ఉంటుంది. కాని పీసీఓడీ సమస్య ఉన్న వారిలో అండాశయం నుంచి అండం విడుదల కాకుండా, అపరిపక్వత కలిగిన అండాలు నీటి బుడగల వలె అండాశయపు గోడల పైన ఉండిపోతాయి. ఇవి చూసేందుకు ముత్యాల వలె అండాశయపు గోడలపైన కనిపిస్తూ ఉంటాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జీవనశైలి మార్చుకోవాలి. ఒత్తిడి తగ్గించుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. బరువును అదుపులో ఉంచుకోవడం ద్వారా డయాబెటిస్, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. అధిక కొవ్వు పదార్థాలు, జంక్ ఫుడ్స్ తీసుకోకపోవడం వంటి జాగ్రత్తల ద్వారా పిసిఓడి సమస్యను కొంత వరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు.

హోమియోకేర్ చికిత్స


హార్మోన్ అసమతుల్యత వలన వచ్చే ఇలాంటి జబ్బులను హోమియోపతి మెడిసిన్ ద్వారా పూర్తిగా నయం చేయ...



కారణాలు


లక్షణాలు

కాంప్లికేషన్స్



డాక్టర్ శ్రీకాంత్ మొర్లావర్ CMD హోమియోకేర్ ఇంటర్నేషనల్ టోల్ ఫ్రీ : 1800 108 1212

పైల్స్ వ్యాధికి హోమియో వైద్యం





ఫోన్- 8977 336677, టోల్ ఫ్రీ:1800-108-5566 www.starhomeo.com

ఫేస్ లిఫ్ట్



కార్లకు కొత్తందనాలు

గత సంవత్సరం డీమానిటైజేషన్ దెబ్బకు కార్ల జోరుకు బ్రేక్ పడింది. అయితే ఆ తరువాత వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) కార్ల పరిశ్రమకు ఆనందాన్నే కలిగించిందని చెప్పాలి. మరీ ముఖ్యంగా 'ప్రీ జీఎస్‌టీ సేల్స్' పేరిట చిన్న కార్ల నుంచి లగ్జరీ కార్ల వరకూ భారీగానే అమ్మకాలు చేశారు. ఇప్పుడు లగ్జరీ కార్లపై సెస్ విధించడంతో పరిశ్రమలో ఆందోళనలో పడినా, ఇప్పటి వరకూ ఈ పరిశ్రమకు అమ్మకాల పరంగా మాత్రమే కాదు.. ఆవిష్కరణల పరంగా కూడా ఆనందదాయక సంవత్సరమే! భారతీయులు అమిత ప్రేమ కనబరిచే 'మారుతీ' మొదలు నమ్మకమైన బ్రాండ్‌గా భావించే 'టాటా', లగ్జరీకి కేరాఫ్ 'బెంజ్', 'బీఎండబ్ల్యు'.. ఇలా దాదాపు అన్ని కంపెనీలూ 2017 సంవత్సర తొలి అర్ధభాగంలో కొత్త మోడల్స్‌ను ఆవిష్కరించి కార్ల ప్రేమికులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ ...

...మరింత కిందకి దించడంతో పాటుగా హెడ్‌ల్యాంప్స్ కూడా మార్చారు. అయితే ఫోర్డ్ సిగ్నేచర్ గ్రిల్ మాత్రం అలాగే ఉంచారు. క్రాస్‌ఓవర్ వేరియంట్స్‌లో కనిపించే వీల్ ఆర్చ్‌లు దీనిలో కనిపిస్తున్నాయి.

మారుతీ సుజుకీ సియాజ్



ఫోర్డ్ ఎకోస్పోర్ట్స్



హ్యుందాయ్ వెర్నా

మహీంద్రా కెయువీ 100



మారుతీ సుజుకీ ఎస్‌క్రాస్

మహీంద్రా స్కార్పియో

ఫోర్డ్ ఫిగో



మనసులోని మాట



భార్యాబిడ్డలతో శ్రీశాంత్

పగవాడికి కూడా వద్దు!


శ్రీశాంత్... యంగ్ పేస్ బౌలర్ శ్రీశాంత్... ఈ పేరు వినగానే ఎన్నో గుర్తొస్తాయి!
మైదానంలో నిప్పులు చిమ్ముతూ వేసిన బంతులు... ఆవేశాన్నిఆపుకోలేక వేసిన కుప్పిగంతులు...
జాతీయ జట్టులో పేరు తెచ్చుకోవాలన్న కలలు... వాటి వెన్నంటే వచ్చిన కన్నీళ్ళు...
తిన్న చీవాట్లు... చెంపదెబ్బలు... మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు... జట్టు నుంచి నిషేధాలు...
ఉత్సాహవంతుడైన ఓ యువకుడి జీవితంలో... బోలెడన్ని చేదు, తీపి అనుభవాలు..

ఐ.పి.ఎల్.లో స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో 2013లో అరెస్టయిన శ్రీశాంత్‌పై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు జీవితకాల నిషేధం విధించడం అప్పట్లో ఒక సంచలనం. నాలుగేళ్ళుగా ఉన్న నిషేధాన్ని తాజాగా కేరళ హైకోర్టు ఎత్తివేసింది. జీవితంలో అత్యంత కష్టమైన దశ నుంచి బయటపడ్డ శ్రీశాంత్ మనసులోని మాటలు..

గడచిన నాలుగేళ్ళు నా జీవితంలోని అత్యంత క్లిష్టమైన దశ. ఆ సమయంలో నేను, నా కుటుంబం అనుభవించిన బాధలు, కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇంతటితో అది అయిపోయిందనుకుంటున్నా. పెద్ద నేరస్థులు కూడా ఇంత ...

కుటుంబం జీవితం నిర్లక్ష్యం చేశా!

వాళ్ళే లేకపోతే ఉండే..!



నేను మారిపోయా!

ఇంక దగ్గర ఇండోర్ గ్రౌండ్

మహేశ్ లాంటి హీరోని చూడలేదు

- మురుగదాస్



"నేను తమిళంలో దాదాపు అందరు సూపర్‌స్టార్స్‌తో చేశాను. తెలుగులో చిరంజీవిగారితో చేశాను. మహేశ్‌ను ఎవరితోనూ పోల్చలేను. ప్రతి డైరెక్టరూ మహేశ్‌తో ఒక్క సినిమా అయినా చేయాలనుకుంటాడు. ఆయనతో పనిచేస్తుంటే డైరెక్టర్-యాక్టర్ రిలేషన్‌షిప్‌లా అనిపించదు. మహేశ్ లాంటి 'ఫుల్ డైరెక్టర్స్ యాక్టర్'ను నేను చూడలేదు" అని కితాబిచ్చారు ఎ.ఆర్. మురుగదాస్. తెలుగు, తమిళ భాషల్లో ఏక కాలంలో మహేశ్ కథానాయకుడిగా ఆయన రూపొందిస్తోన్న చిత్రం 'స్పైడర్'. ఎన్వీ ప్రసాద్, ఠాగూర్ మధు సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని విజయదశమి సందర్భంగా సెప్టెంబర్ 27న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ సినిమా గురించీ, మహేశ్ గురించీ మంగళవారం పత్రికలవారితో ముచ్చటించారు మురుగదాస్. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...



'మానవత్వం'పై సందేశం

సెక్యూరిటీ చిత్రం

చెడు సందేశం ఇవ్వకూడదు

బాధ్యతతో తీయాలి

వాస్తవంతో ఉండొచ్చు..

వేరొకర్ని ఊహించలేను

ఆమెతో కష్టం అవుతుందనే..



అలాంటివాడే కావాలి

- రకుల్‌ప్రీత్ సింగ్



ఆ మార్పు వస్తోంది

- కరీనాకపూర్

డైలీ సుడోకు - 161

			7		4		3	6
4					5	7	9	
							2	
			3	2		1		
	8						5	
		4		8	6			
	4							
	1	9	8					4
7	2		1		3			

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి. నిలువుగానూ, అడ్డంగానూ ...

నిన్నటి సుడోకు- 160 సమాధానం

బరువు దించుకోవడమే!


నివేదన



- రాచమడుగు శ్రీనివాసులు

టెక్ కార్నర్

ఆండ్రాయిడ్‌లో కొత్త ఓఎస్



నయా కూల్‌ప్యాడ్



చిరంజీవి, అమితాబ్ తొలి కాంబినేషన్

తెరపై చరిత్రకు.. సైరా!



అభిమానులు, సగటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి తాజా చిత్రానికి 'సైరా' అనే టైటిల్ ఖరారు చేశారు. 'నరసింహారెడ్డి' అనేది ఉప శీర్షిక. దేశంలో తెల్లదొరలపై పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధునిగా చరిత్రకెక్కిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత కథతో తీస్తున్న సినిమా కాబట్టి అదే పేరు పెడతారని ఇప్పటివరకూ అందరూ ఊహించారు. దాంతో పాటే 'మహావీర' అనే టైటిల్ కూడా వినిపించింది. కానీ అనూహ్యంగా 'సైరా' అనే టైటిల్ పెట్టి అందర్నీ ఆశ్చర్యపరిచారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అభిమానుల సమక్షంలో కోలాహలంగా జరిగిన కార్యక్రమంలో 'బాహుబలి' దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి 'సైరా' ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎదురుగా కోటపై ఎగురుతున్న ఆంగ్లేయుల జెండా కాలిపోతుంటే, బయట గుట్టలుగా బ్రిటీష్ సైనికుల శవాలు పడుంటే.. ఓ చేత్తో విల్లు, మరో చేత్తో కరవాలం పట్టుకొని, భుజాన అమ్ములపొది తగిలించుకుని వెనక్కి తిరిగిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిగా చిరంజీవి దర్శనమిచ్చారు. ఇందులో ఆయన ముఖాన్ని వెల్లడిచేయక పోవడం గమనార్హం. సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు. టైటిల్ లోగోను అల్లు అరవింద్, తారాగణం, సాంకేతిక నిపుణుల పోస్టర్‌ను పరుచూరి బ్రదర్స్, వరుణ్‌తేజ్ ఆవిష్కరించారు.

రాజమౌళి మాట్లాడుతూ "మెగాస్టార్ ముఖం చూపించకుండా వెనక నుంచి డిజైన్ చేసిన లుక్ అదిరిపోయింది. తారాగణం సూపర్బ్‌గా ఉంది. 'బాహుబలి' సక్సెస్ అయ్యిందంటే టెక్నీషియన్లే కారణం. ఈ సినిమాకు స్టార్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. దర్శకుడు సురేందర్‌రెడ్డికి 24 శాఖలపై మంచి పట్టుంది. ఇవన్నీ చూస్తుంటే ఇది చిరంజీవి 151వ సినిమాలా కాకుండా ఆయన మొదటి సినిమాలా అనిపిస్తోంది." అన్నారు.

తన కెరీర్‌లో మొదటి బ్లాక్‌బస్టర్ అందించిన రాజమౌళి చేతుల మీదుగా మోషన్ పోస్టర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని రామ్‌చరణ్ అన్నారు. "మోషన్ పోస్టర్‌ను ఎలా ప్రెజెంట్ చేయాలా అని వారం రోజులుగా టెన్షన్ పడుతున్నాం. ఆంజనేయస్వామి శక్తివల్లే అమితాబ్, సుదీప్, విజయ్ సేతుపతి వంటి స్టార్లు మా సినిమాలో భాగమయ్యారు" అని ఆయన చెప్పారు. అరవింద్ మాట్లాడుతూ "చిరంజీవిగారు సినీ పరిశ్రమకు వచ్చి 40 ఏళ్లు. అందులో ఆయనతో నాది 37 ఏళ్ల జర్నీ. 'సైరా.. నరసింహారెడ్డి'ని మాకు అత్యంత ఆప్తుడైన సూరి (సురేందర్‌రెడ్డి) డైరెక్ట్ చేయడం చాలా సంతోషంగా ఉంది. చరిత్ర ఎప్పుడు, ఎవర్ని ఎందుకు ఎంచుకుంటుందో తెలీదు. ఈసారి సూరి వంతైంది. భారతీయ సినిమా చరిత్రలో ఇది బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుంది" అన్నారు. 'సైరా.. నరసింహారెడ్డి' పేరు చెబితేనే తనకు వణుకు పుడుతోందని సురేందర్‌రెడ్డి చెప్పారు. "నాపై చాలా పెద్ద బాధ్యత పెట్టారు. నా ఫోకస్ మొత్తం ఈ సినిమాపైనే. దాన్ని బ్లాక్‌బస్టర్ చేయడమే నా ముందున్న లక్ష్యం" అని ఆయన తెలిపారు.

ఇది నా ఆశలకు ప్రతిరూపం: చిరంజీవి

ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరుకాని చిరంజీవి ప్రత్యేక వీడియో ద్వారా తన భావాలను పంచుకున్నారు. "నా తల్లిదండ్రులు చేసిన పుణ్యమో, లేక నేను చేసుకున్న పుణ్యమో.. ఇంతమంది అభిమానుల్ని సంపాదించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. వాళ్ల కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నా. వాళ్లు గర్వపడే సినిమాలు, పది కాలాల పాటు చెప్పుకొనే పాత్రలు చేయగలను. భగత్‌సింగ్ పాత్రలో నటించాలని చాలా సార్లు అనుకున్నా. ఇన్నాళ్లకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి రూపంలో నా ఆశలకు, అభిమానుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచే పాత్ర దొరికింది. మన స్వాతంత్ర్య పోరాటానికి ఆద్యులు, పోరాట యోధులందరికీ ఆరాధ్యులు, మన తెలుగుబిడ్డ అయిన ఉయ్యాలవాడ పాత్ర దొరకడం గొప్ప అవకాశం. సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఈ సినిమా అద్భుత దృశ్యకావ్యం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలుగువాళ్లు గర్వించేలా ఓ చరిత్ర సృష్టించిన దర్శక బాహుబలి రాజమౌళి ఆశీస్సులు అందుకోవడం నిర్మాత చరణ్‌కు, ఈ సినిమాకు శుభ సూచకం" అని ఆయన చెప్పారు.



అల్లు అరవింద్, సురేందర్ రెడ్డి, రాజమౌళి, రామ్‌చరణ్



శర్వానంద్, విజయ్ దేవరకొండ, షాలిని

అత్యుత్సాహం కాదు.. నమ్మకం

- విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ, షాలిని జంటగా నటిస్తోన్న చిత్రం 'అర్జున్‌రెడ్డి'. సందీప్‌రెడ్డి వంగా దర్శకుడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక జరిగింది. ఇదే వేడుకలో రథన్ సంగీతం అందించిన ఆడియో సీడీలను శర్వానంద్ ఆవిష్కరించారు. హీరో మాట్లాడుతూ "నేను చేసిన సినిమాపై నాకే నమ్మకం లేకపోతే ఇంకెవరికి ఉంటుంది. నమ్మకం ఉంది కాబట్టే మొదటి నుంచీ సినిమా గురించి ధైర్యంగా మాట్లాడుతున్నా. దానిని కొందరు అత్యుత్సాహం అనుకుంటున్నారు. రెగ్యులర్‌గా వాడే ఓ పదానికి కూడా సెన్సార్‌బోర్డ్ మ్యూట్ ఇచ్చింది. కానీ ప్రేక్షకుల్ని ఎవరూ మ్యూట్ చెయ్యలేరు. యువత తలెత్తుకుని తిరగాలనే సందేశం ఇస్తున్నాం" అని అన్నారు.

ఆంధ్రజ్యోతి బిజినెస్
విజయవాడ
బుధవారం 23 ఆగస్టు 2017

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▲ 33.00	▲ 11.20	▼ 45	▼ 75	▲	▼
31291.85	9765.55	29,080	38,870	64.10	51.46
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారల్ ధర (డాలర్లలో..)



ధర 42,078

మార్కెట్లోకి బజాజ్ సిటి100 ఎలక్ట్రిక్ స్టార్ట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బజాజ్ ఆటో.. అప్‌గ్రేడెడ్ ఎలక్ట్రిక్ స్టార్ట్ సిటి100 ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర 42,078 రూపాయలు (తెలంగాణ ఎక్స్‌షోరూమ్). నాణ్యత, రిలయబులిటీ, అత్యంత ఇంధన సామర్థ్యంతో తీసుకువచ్చిన ఈ బైక్ వినియోగదారుకి జాక్‌పాట్ లాంటిందని బజాజ్ పేర్కొంది. కాగా న్యూ సిటి100 అలాయ్ ఇఎస్ పరిమిత కాలం పాటు అధీకృత బజాజ్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఈ బైక్ ధర 38,850 రూపాయలు. 102 సిసి సింగిల్ సిలిండర్ ఇంజన్, 4 స్ట్రోక్ పెట్రోల్ మోటార్‌తో సిటి100 అలాయ్ ఇఎస్‌ను తీసుకువచ్చినట్లు బజాజ్ పేర్కొంది. మూడు రంగుల్లో ఈ బైక్ అందుబాటులో ఉంటుందని బజాజ్ తెలిపింది.



సమ్మెతో నిలిచి పోయిన బ్యాంకింగ్ సేవలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంకు(పిఎస్‌బి)ల ఉద్యోగుల సమ్మెతో మంగళవారం దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ లావాదేవీలు స్తంభించాయి. పిఎస్‌బిలతో పాటు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, పాత తరానికి చెందిన కొన్ని ప్రైవేట్ బ్యాంకులకు చెందిన దాదాపు 10 లక్షల మంది అధికారులు, ఇతర ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోనూ 5,000 శాఖలకు చెందిన దాదాపు 80,000 మంది బ్యాంకింగ్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో చిన్న చిన్న నగరాల్లో అనేక చోట్ల ఎటిఎంలు నిండుకున్నాయి. అయితే ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వంటి ప్రైవేట్ బ్యాంకులు మామూలుగానే పని చేశాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌తో పలు నగరాల్లో బ్యాంకింగ్ ఉద్యోగులు ధర్నాలు జరిపారు. పటిష్టీకరణ (కన్సాలిడేషన్) పేరుతో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలకు వ్యతిరేకంగా తొమ్మిది ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం వహించే 'బ్యాంకింగ్ సంఘాల ఐక్య ఫోరం' (యుఎఫ్‌బియు) ఈ ఒక్క రోజు సమ్మెకు పిలుపు ఇచ్చింది.

సిఇఒలు అభివృద్ధి సైనికులు కావాలి

దేశ దిగుమతుల భారం తగ్గించాలి

పర్యాటకంతో ఉద్యోగాలే ఉద్యోగాలు

దీపావళి బహుమతులుగా 'ఖాదీ' కూపన్లు

ప్రధాని మోదీ పిలుపు



న్యూఢిల్లీ: చిన్న వయసులోనే కంపెనీల ప్రధాన కార్యనిర్వహణాధికారులు(సిఇఒ)గా పని చేసే వ్యక్తులు దేశ అభివృద్ధికి సైనికులుగా మారాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు ఇచ్చారు. దిగుమతుల భారం తగ్గించడంతో పాటు, ఆర్థిక వ్యవస్థలో నగదు లావాదేవీల ప్రమేయం తగ్గించేందుకూ కృషి చేయాలని కోరారు. భీమ్ యాప్‌ను ప్రోత్సహించడం ద్వారా 2022 నాటికి మీ దగ్గర చేసే ఉద్యోగులందరికీ నగదు రహితంగా జీతాలు చెల్లించే విధానం అమలు చేయాలని సూచించారు. చాంపియన్స్ ఆఫ్ చేంజ్ పేరుతో నీతి ఆయోగ్ దాదాపు 200 మంది యువ సిఇఒలు, స్టార్టప్ కంపెనీల ప్రధాన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధాని ఈ పిలుపునిచ్చారు. సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో పండ్లు, కూరగాయలతో సహా ఏటా రూ.లక్ష కోట్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులు వృధా కావడాన్ని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాల కల్పన కూడా పెద్ద వ్యాపార అవకాశం అనే విషయాన్ని సిఇఒలు గుర్తించాలని కోరారు. వ్యవసాయ ఆధారిత ఎగుమతులతో పాటు దేశంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకూ చర్యలు తీసుకోవాలన్నారు. 'గాంధీజీ స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మార్చారు. ప్రతి ప్రభుత్వం దేశ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించింది. అయినా అభివృద్ధి ప్రజా ఉద్యమంగా మారలేదు' అన్నారు. గాంధీజీ స్వాతంత్ర్య పోరాటాన్ని ఎలా ప్రజా ఉద్యమంగా మార్చారో మనమూ భారత అభివృద్ధిని అలానే ప్రజా ఉద్యమంలా మార్చాలని ప్రధాని.. సిఇఒలను కోరారు. అందరం కలిసి కట్టుగా పని చేస్తే ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. దేశంలో ఖాదీ వస్త్రాల వాడకాన్ని పెంచేందుకూ సిఇఒలు సహకరించాలని కోరారు. దీపావళి వంటి పండుగల సందర్భంగా ఉద్యోగులకు ఖాదీ కూపన్లను బహుమతిగా ఇవ్వాలని సూచించారు.


పర్యాటకంతో ఉద్యోగాలు

దేశంలో పర్యాటక రంగ అభివృద్ధి అవకాశాలపైనా యువ సిఇఒలు దృష్టి పెట్టాలని ప్రధాని కోరారు. ఈ రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశంలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. 'సుసంపన్నమైన మన వారసత్వాన్ని మనం గర్వకారణంగా భావించం. దీని గురించి మనం గర్వంగా చెప్పుకోగలిగితే అంతర్జాతీయ పర్యాటకులు మన ఘనమైన వారసత్వ కట్టడాలు చూసేందుకు ఎగబడతారు' అన్నారు. భారత్‌కు మాత్రమే పరిమితమైన సమస్యలు, మార్కెట్లకు అనువైన పరిష్కారాలు అభివృద్ధి చేయగలిగితే ఉద్యోగాలు వాటంతట అవే ఏర్పడతాయని ప్రధాని మోదీ అన్నారు. జిఇఎం పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి వివిధ వస్తువులు సరఫరా చేయడం ద్వారా 28,000 మంది చిన్న వ్యాపారులు గత 4-6 నెలల్లో రూ.1,000 కోట్ల వ్యాపారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

పనగడియా పనితీరు భేష్

ఈ నెలాఖరులో పదవి నుంచి తప్పుకుంటున్న నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగడియాపై ఈ సమావేశంలో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రణాళికా సంఘం స్థానంలో కొత్తగా ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్‌ను ఎలాంటి ప్రచారం లేకుండానే చక్కగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. 'నిర్ణీత లక్ష్య సాధన కోసం కలిసి కట్టుగా ఎలా చేయవచ్చో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ పనగడియా ఆచరించి చూపారు. అందుకు ఆయన్ని అభినందిస్తున్నా. ఈ విషయంలో దేశం ఆయన సేవల్ని పాత్రని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది' అన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా అమెరికాలో పని చేస్తున్న పనగడియా తన విజ్ఞప్తి పైనే భారత్ వచ్చి నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ పదవి చేపట్టారని మోదీ చెప్పారు. ముందు ముందు కూడా పనగడియా ప్రభుత్వంతో కలిసి పని చేస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు.

అమరావతిలో ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్



హైదరాబాద్: ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ 111 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ కిశోర్ కారత్ సహా హైదరాబాద్, కరీంనగర్ జోన్‌కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 110 సంవత్సరాలు పూర్తి చేసుకుని 111 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేశవ్యాప్తంగా వినియోగదారులతో కలిసి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ కిశోర్ కారత్ తెలిపారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమరావతి, వడోదర, బర్ధమ్మాన్‌లో కొత్తగా మూడు జోన్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా బ్యాంక్ 2,700 శాఖలను నిర్వహిస్తుండగా 60 శాతం శాఖలు దక్షిణాదిలోనే ఉన్నాయని తెలిపారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో బ్యాంకు మొత్తం 300 శాఖలతో కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. ఇండియన్ బ్యాంక్‌ను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఐదు వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

రానున్న ట్రిలియన్ డాలర్ మంచి అవకాశం

- సెప్టెంబర్ 7,8 తేదీల్లో టై ఐఎస్‌బి కనెక్ట్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం 2.5 లక్షల కోట్ల డాలర్ల పరిమాణంలో ఉన్నదని, రానున్న లక్ష కోట్ల డాలర్ల వృద్ధి స్టార్టప్‌లకు చక్కని అవకాశమని టై హైదరాబాద్ ప్రెసిడెంట్ ప్రదీప్ మిట్టల్ అన్నారు. వచ్చే నెల 7,8 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న టై ఐఎస్‌బి సదస్సు వివరాలు ప్రకటించిన సందర్భంగా మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ సమీప వృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆ సదస్సుకు రానున్న ట్రిలియన్ డాలర్ అవకాశాలనే థీమ్‌గా ఎంచుకున్నట్టు చెప్పారు. దేశంలో ఇన్‌ఫ్రా రంగం త్వరితంగా విస్తరిస్తున్నదని, రోడ్లు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ చెల్లింపులు వంటి భిన్న రంగాలు స్టార్టప్‌లకు చక్కని అవకాశాలు అందుబాటులోకి తెస్తాయని ఆయన అన్నారు. రెండు రోజుల పాటు జరుగనున్న టై ఐఎస్‌బి సదస్సులో ఆయా రంగాలు స్టార్టప్‌లకు కల్పించే అవకాశాలపై ప్రత్యేక గోష్ఠులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది టై ఐఎస్‌బి కనెక్ట్‌కు 50 మంది ఇన్వెస్టర్లు, 500 మంది ఔత్సాహిక పారిశ్రామికులు, 50 మంది గ్లోబల్ నిపుణులు హాజరవుతారని ఆశిస్తున్నట్టు టై ఐఎస్‌బి చైర్‌పర్సన్ శ్రీని చందుపట్ల తెలిపారు. గత ఏడాది 600 మంది ప్రతినిధులు, 30 మంది వెంచ్ క్యాపిటలిస్టులు వచ్చారని ఆయన చెప్పారు. గత ఏడాది సదస్సులో మూడు నవకల్పనలకు ఫండింగ్ లభించిందని ఆయన చెప్పారు. సాధారణంగా ఔత్సాహిక స్టార్టప్‌ల నిర్వాహకులు తమ ప్రణాళికలు ఆవిష్కరిస్తారని, ఇందుకు భిన్నంగా ఇన్వెస్టర్లే తాము ఏం ఆశిస్తున్నది తెలియచేసే కొత్త విధానం ప్రవేశపెడుతున్నట్టు శ్రీని తెలిపారు. స్టార్టప్‌లకు ఆకర్షణీయ గమ్యంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నట్టు తెలంగాణ ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్‌కు డీల్స్ రాక పెరిగిందని ఆయన అన్నారు. టై ఐఎస్‌బి కనెక్ట్ బ్రోచర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

ఢిల్లీ విమానాశ్రయం విస్తరణ

- మూడు దశల్లో మాస్టర్ ప్లాన్ అమలు
- 2021 నాటికి కొత్త రన్‌వే అందుబాటులోకి
- జిఎంఆర్ గ్రూప్ సంస్థ డిఐఎఎల్ వెల్లడి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జిఎంఆర్ గ్రూప్ సారథ్యంలోని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (డిఐఎఎల్).. ఢిల్లీ విమానాశ్రయాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజిఐఎ) మాస్టర్ ప్లాన్ 2016 ప్రకారం విమానాశ్రయాన్ని విస్తరిస్తున్నట్లు డిఐఎఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రభాకర్ రావు చెప్పారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా నిర్వహణలో ఉన్న రెండు ప్రయాణికుల టెర్మినల్స్ సామర్థ్యాన్ని పెంచటం, టెర్మినల్ 2 కార్యకలాపాలను తిరిగి ప్రారంభించటం, 2021 నాటికి కొత్త రన్‌వేను నిర్మించటం చేయనున్నట్లు ఆయన తెలిపారు. మూడు దశల్లో ఫేజ్ 3ఎ (2018-21), 3బి (2021-25), ఫేజ్ 4 (2026 నుంచి) ఈ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే టెర్మినల్ (టి) 1, టెర్మినల్(టి) 3, నాలుగో రన్‌వేను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని చూస్తున్నట్లు రావు చెప్పారు. కాగా అక్టోబరు నుంచి విస్తరణ పనులు చేపట్టనుండటంతో విమానయాన సంస్థల కార్యకలాపాలను టి1 నుంచి పాక్షికంగా టి2 నుంచి చేపట్టాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

ఐజిఐఎ మాస్టర్ ప్లాన్ ప్రకారం టి 1 ప్రయాణికుల సామర్థ్యాన్ని 2 కోట్ల నుంచి 4 కోట్లకు , టి 3 సామర్థ్యాన్ని 3.4 కోట్ల నుంచి 4.5 కోట్లకు పెంచనున్నట్లు చెప్పారు. అలాగే డిపార్చర్ టెర్మినల్, టి1డి, అరైవింగ్ టెర్మినల్, టి1సి ని ఒక్కటిగా చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దనున్నామని, ఇందులో భాగంగానే 22 ఏరోబ్రిడ్జిలతో టి1ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రావు వెల్లడించారు. ప్రస్తుతం టి1 ద్వారా కొన్ని విమానయాన సంస్థలు దేశీ సర్వీసులు నిర్వహిస్తున్నాయి. కాగా విమానాశ్రయంలోని ఇతర రన్‌వేలపై ఒత్తిడిని తగ్గించేందుకు 2021 నాటికి నాలుగో రన్‌వేను నిర్మించనున్నట్లు ప్రభాకర్ రావు చెప్పారు. రన్‌వే 11/29కి సమాంతరంగా దీన్ని నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. టి1పై సత్వరమే ఒత్తిడి తగ్గించే ఉద్దేశంతో మూడో వంతు కార్యకలాపాలను టి2కి మార్చాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

2010లో టి2 ను మూసివేయగా ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు 100 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రభాకర్ రావు వెల్లడించారు. వచ్చే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలోని ప్రయాణికుల రద్దీని టి3, టి2 తీర్చనుండగా ఆ సమయానికి టి1 విస్తరణ ప్రాజెక్ట్ పూర్తవుతుందని రావు తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఢిల్లీ విమానాశ్రయం నుంచి 5.77 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించగా 8.57 లక్షల టన్నుల కార్గో ఎగుమతి అయింది.

26న ఐఎస్‌బిలో ఆగస్ట్ ఫెస్ట్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌లో మళ్లీ స్టార్టప్‌ల పండగ ప్రారంభమవుతోంది. ఈ నెల 26-27 తేదీల్లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో 'ది ఆగస్టు ఫెస్ట్' పేరుతో ఈ కార్యక్రమం జరుగుతుంది. స్టార్టప్ కంపెనీల వ్యాపార విస్తరణకు అవసరమైన నిధుల సమీకరణకు ఇది మంచి వేదికని తెలంగాణ ఐటి శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ విలేకరులతో చెప్పారు. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో 100-200 మాత్రమే ఉన్న స్టార్టప్ కంపెనీలు ఇపుడు 2,500కి చేరాయన్నారు. వ్యాపార ప్రారంభ దశలో ఉన్న ఈ కంపెనీలకు మరిన్ని నిధుల అవసరం ఉందన్నారు. ఆగస్టు ఫెస్ట్ ఇందుకు వేదికలా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరసగా ఐదో సంవత్సరం జరుగుతున్న ఈ ఫెస్టివల్‌లో 12,000 నుంచి 15,000 స్టార్టప్ కంపెనీల ఔత్సాహికులు పాల్గొంటారని 'ది ఆగస్టు ఫెస్ట్' చీఫ్ ఆఫ్ ఇన్నోవేషన్ వేమూరి ఆది విలేకరులతో చెప్పారు.

గూగుల్‌తో ఓలా క్యాబ్స్ ఒప్పందం

విజయవాడ(లబ్బీపేట): రవాణా రంగంలో దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన మొబైల్ యాప్ ఓలా తమ ఔట్ స్టేషన్ విభాగం కోసం మంగళవారం గుగూల్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఓలా వీపీ - అపరేషన్స్ విజయ్ ఘాడ్గే ఒక ప్రకటనలో తెలిపారు. పలు నగరాల నడుమ ప్రయాణించే ప్రయాణీకులకు ఇంటర్ సిటీ ట్రావెల్స్ కోసం స్మార్ట్ మొబిలిటీ ద్వారా ఓలా ఔట్ స్టేషన్‌ను గూగుల్ మ్యాప్స్ పై తెలుసుకోవచ్చని అన్నారు. దీని ద్వారా ప్రయాణీకులు సౌకర్యవంతంగా తమ బుకింగ్స్ పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో మొదటిసారిగా ఈ తరహ భాగస్వామ్యం ద్వారా 23 నగరాల్లో 215 కు పైగా వన్‌వే రూట్స్ పై ఓలా క్యాబ్స్‌ను బుక్ చేసుకునే సౌలభ్యం కలుగుతుందని, మరికొద్ది రోజుల్లో 500 మార్గాలకు ఈ అనుసంధానం విస్తరించనుందని తెలిపారు. ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, పూణే, హైదరాబాద్, ఇతర నగరాలలో పలు మార్గాలను కవర్ చేసే రీతిలో ఈ భాగస్వామ్యం ఉండటంతో పాటుగా మరింత మంది వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఒకసారి గుగూల్ మ్యాప్స్ పై డెస్టినేషన్ టైప్ చేస్తే, కమ్యూటర్‌ను ట్రాన్సిట్ ట్యాబ్‌కు తీసుకువెళుతుందని, అక్కడి వారు ఓలాను కమ్యూటర్ ఆప్షన్‌గా తీసుకుంటే అది వారిని నేరుగా ఓలా బుకింగ్ స్క్రీన్‌కు తీసుకువెళుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఓలా క్యాబ్ వినియోగదారులందరు ఉపయోగించుకోవాలని కోరారు.

మాక్స్‌క్యూర్ హాస్పిటల్స్‌లో మెడికవర్‌కు వాటా

- రూ.100 కోట్లతో 22 శాతం వాటా కొనుగోలు
- ఏడాదిలోగా రూ.220 కోట్లతో మరో 29 శాతం వాటా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మాక్స్‌క్యూర్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో యూరప్‌కు చెందిన హెల్త్‌కేర్ సర్వీసుల సంస్థ మెడికవర్ 22 శాతం వాటాలను చేజిక్కించుకుంది. 100 కోట్ల రూపాయల పెట్టుబడితో మెడికవర్ ఈ వాటాలను కొనుగోలు చేసిందని మంగళవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాక్స్‌క్యూర్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృష్ణ, సిఇఒ హరికృష్ణ వెల్లడించారు. కాగా మెడికవర్ వచ్చే ఏడాది, ఏడాదిన్నర కాలంలో మరో 220 కోట్ల రూపాయలు పెట్టుబడులుగా పెట్టడం ద్వారా వాటాను 51 శాతానికి పెంచుకోనుందని చెప్పారు. దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించేందుకు మెడికవర్ భాగస్వామ్యం తోడ్పడనుందని మాక్స్‌క్యూర్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృష్ణ తెలిపారు. ప్రస్తుతం మాక్స్‌క్యూర్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తొమ్మిది హాస్పిటల్స్‌ను నిర్వహిస్తుండగా వచ్చే రెండేళ్ల కాలంలో 500 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ సంఖ్యను 20కి చేర్చాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యకలాపాల విస్తరణలో భాగంగా తొలుత ఎపిలోని కాకినాడలో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సిఇఒ హరికృష్ణ పేర్కొన్నారు. వచ్చే ఆర్థి సంవత్సరంలో బెంగళూరు, చెన్నై, పుణె, నాగ్‌పూర్, జైపూర్, నోయిడా, గువహతికి విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం మాక్స్‌క్యూర్ హాస్పిటల్స్ పడకల సంఖ్య 1,500గా ఉండగా విస్తరణతో ఇది 3,000కు చేరుకుంటుందని హరికృష్ణ తెలిపారు.

ఈ ఏడాది రూ.500 కోట్ల రాబడి...

గడచిన ఆర్థిక సంవత్సరం (2016-17)లో మాక్స్‌క్యూర్ హాస్పిటల్స్ రాబడి 350 కోట్ల రూపాయలుగా ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 500 కోట్ల రూపాయల రాబడిని ఆర్జించవచ్చని అంచనా వేస్తున్నట్లు హరికృష్ణ వెల్లడించారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు ఆయన చెప్పారు. హాస్పిటల్ ఏర్పాటుకు ఐదెకరాల స్థలం కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. సుమారు 250 పడకలతో ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. కాగా గడచిన ఏడేళ్లలో భారత హెల్త్‌కేర్ రంగంలో 10 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు మెడికవర్ చైర్మన్ ఫ్రెడరిక్ స్టెన్మో తెలిపారు. గత ఏడాది ఢిల్లీలో 7 ఐవిఎఫ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయగా సంవత్సరాంతం నాటికి మరో 7 క్లినిక్స్‌ను నెలకొల్పాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే భారత్‌లోని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో యూరప్ హాస్పిటల్ పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారని ఫ్రెడరిక్ తెలిపారు.

ఇన్ఫోసిస్ సంక్షోభంపై జైట్లీ ఆరా



న్యూఢిల్లీ: దేశీయ కార్పొరేట్ రంగంలో సంచలనంగా మారిన ఇన్ఫోసిస్ సంక్షోభంపై ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఆరా తీసినట్టు తెలిసింది. ఇన్ఫోసిస్ కో చైర్మన్ రవి వెంకటేశన్ మంగళవారం నాడు ఆర్థిక మంత్రి జైట్లీని కలిసి సంస్థలో చోటుచేసుకున్న పరిణామాలను వివరించారు. షేర్ హోల్డర్లకు, ఇతర స్టేక్ హోల్డర్లకు తాజా పరిణామాల వివరాలను ఎప్పటికప్పుడు అందించేందుకు చేపట్టిన చర్యల గురించి కూడా రవి వెంకటేశన్ ఆర్థిక మంత్రికి తెలియజేశారని తెలిసింది. దీనిపై ఆర్థిక మంత్రి స్పందన మాత్రం తెలియరాలేదు. సిఇఒ విశాల్ సిక్కా ఆకస్మిక రాజీనామాతో ఇన్ఫోసిస్ తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. సిక్కా రాజీనామాకు కారణం నారాయణ మూర్తి అంటూ కొందరు బోర్డు సభ్యులు వ్యాఖ్యానించడం, దీనిపై మూర్తి సహచరులు తీవ్రంగా స్పందించడం తెలిసిందే. స్టాక్ మార్కెట్లో ఇన్ఫోసిస్ షేరు ధరపై కూడా ఈ పరిణామాల ప్రభావం తీవ్రంగా ఉంది.

మూర్తిని అంత మాట అంటారా?

ఇన్ఫోసిస్ ప్రస్తుత సంక్షోభానికి కారకునిగా ఎన్ఆర్ నారాయణ మూర్తిని నిందిస్తూ బోర్డు సభ్యులు చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతోంది. తమ తప్పులకు కప్పిపుచ్చుకునేందుకు ఇన్ఫోసిస్ బోర్డు సభ్యులు నారాయణ మూర్తిపై నిందలు వేస్తున్నారని సంస్థ మాజీ సిఎఫ్ఒ బాలకృష్ణన్ తీవ్రంగా విమర్శించారు. సిక్కా వైదొలగడానికి బోర్డు సభ్యులే కారణమనీ ఇందులో మూర్తి ప్రమేయం ఏమీలేదని ఆయన వెల్లడించారు. మూర్తి తన గౌరవాన్ని తానే పోగొట్టుకున్నారన్న కొందరు మాజీ సభ్యుల వ్యాఖ్యలపై కూడా బాలకృష్ణన్ మండిపడ్డారు. అది వారి కోరిక అయి ఉండవచ్చని అన్నారు.

కార్పొరేట్ గవర్నెన్స్ సమస్యలను చర్చకు తేవడం ద్వారా నారాయణ మూర్తి కంపెనీకి ఎంతో మేలు చేశారని అన్నారు. మూర్తి చుట్టూ అలుముకొని ఉండే కార్పొరేట్ గవర్నెన్స్ వెలుగు ఆరిపోతున్నదనీ ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్ ఓంకార్ గోస్వామి ఒక బిజినెస్ పత్రికలో రాసిన కాలమ్‌లో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యను ప్రస్తావిస్తూ, కొందరు సోకాల్డ్ పండితులు, బోర్డు మాజీ సభ్యులు, నారాయణ మూర్తిని బహిరంగంగా విమర్శిస్తుండటం అసాధారణంగానూ, అసంబద్ధంగానూ ఉందని బాలకృష్ణన్ వ్యాఖ్యానించారు. మూర్తి కీలకమైన కార్పొరేట్ గవర్నెన్స్ అంశాలను మాత్రమే ప్రస్తావించారు తప్ప ఎప్పుడూ విశాల్ సిక్కాను ఆయన వ్యాపార వ్యూహాలను తప్పుబట్టలేదని బాలకృష్ణన్ గుర్తు చేశారు. మూర్తిపై బహిరంగ విమర్శలకు దిగే ముందు ఆయనతో మాట్లాడితే బాగుండేదని కూడా అన్నారు. సిక్కా వైదొలగడానికి కారణమని నిందించడం ద్వారా ఇన్ఫోసిస్ వంటి అంతర్జాతీయ సంస్థను నిర్మించిన నారాయణమూర్తిని బోర్డు అవమానిస్తోందని బాలకృష్ణన్ విమర్శించారు.



కొత్త తరం వెర్నా వచ్చేసింది..

• ప్రారంభ ఆఫర్ ధర రూ.7.99 లక్షలు-రూ.12.61 లక్షలు

న్యూఢిల్లీ: హ్యుండై మోటార్స్ ఐదో తరం వెర్నాను మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రారంభ ఆఫర్‌గా ఈ కారు పెట్రోల్ వేరియెంట్స్ ఎక్స్ షోరూమ్ ధరలను ఢిల్లీలో 7.99 లక్షల నుంచి 12.23 లక్షల రూపాయలుగా ప్రకటించింది. అలాగే డీజిల్ వేరియెంట్స్ ఎక్స్ షోరూమ్ ధరలు 9.19 లక్షల నుంచి 12.61 లక్షల రూపాయల మధ్యన ఉంటాయి. అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ పనితీరు అందించేలా ఈ కొత్త తరం వెర్నాను డిజైన్ చేసినట్టు హ్యుండై మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ వైకె కూ తెలిపారు. మొదటి 20 వేల కస్టమర్లకే ఈ ప్రారంభ ధరలు వర్తిస్తాయని కంపెనీ డైరెక్టర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) రాకేశ్ శ్రీవాస్తవ తెలిపారు. ఆ 20 వేల కార్లను విక్రయించిన అనంతరం ధరలు పెంచుతామని చెప్పారు. మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్లు రెండింటిలోనూ విడుదల చేసిన ఈ కార్లకు 1.6 లీటర్ల పెట్రోల్, డీజిల్ ఇంజన్లు అమర్చినట్టు కూ చెప్పారు. అలాగే సన్ రూఫ్, రియర్ కర్టెన్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, రియర్ పార్కింగ్ సెన్సర్లు ప్రత్యేక ఆకర్షణలని ఆయన అన్నారు. ఈ కార్ల తయారీ కోసం 1,040 కోట్ల రూపాయలతో 32 ప్లాట్ ఫారం అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. 2006 సంవత్సరంలో వెర్నాను భారత మార్కెట్లో ప్రవేశపెట్టిన నాటి నుంచి 3.17 లక్షల కార్లను విక్రయించినట్టు ఆయన చెప్పారు. ఈ కొత్త తరం వెర్నా మార్కెట్లో ప్రస్తుతం ఉన్న మారుతి సుజుకీ సియాజ్, హోండా సిటీలకు గట్టి పోటీ ఇస్తుందని కూ తెలిపారు.

మైక్రోమాక్స్ నుంచి కాన్వాస్ ఇన్ఫినిటీ

న్యూఢిల్లీ: దేశీయ మొబైల్ దిగ్గజం మైక్రోమాక్స్ కాన్వాస్ ఇన్ఫినిటీ హ్యాండ్‌సెట్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర 9,999 రూపాయలు. ప్రీమియం హ్యాండ్‌సెట్లు సామ్‌సంగ్ ఎస్8, ఎల్‌జి జి6 వంటి వాటికి గల 18:9 డిస్‌ప్లేను దీనిలో ఇచ్చినట్లు కంపెనీ సహ వ్యవస్థాపకుడు రాహుల్ శర్మ ప్రకటించారు. దీనిపై యూజర్లు మరింత విశాలమైన డిస్‌ప్లే పొందుతారని, వీడియోలు చూసే వారికి, వీడియో గేమ్‌లు ఆడే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఇది ఇ-కామర్స్ పోర్టల్ అమెజాన్‌లో అందుబాటులో ఉంటుందని రాహుల్ శర్మ చెప్పారు.

ధర రూ.9999

- క్వాల్‌కామ్ 425 ప్రాసెసర్
- 3 జిబి రామ్, 128 జిబి వరకు పెంచుకునే సదుపాయంతో 32 జిబి ఇంటర్నల్ మెమరీ
- 16 మెగాపిక్సెల్ ముందు, 13 మెగాపిక్సెల్ వెనుక కెమెరాలు
- 2900 ఎంఏహెచ్ బ్యాటరీ



రామ్‌కోకు 5 వైమానిక సంస్థల ఆర్డర్

చెన్నై: అంతర్జాతీయ ఏవియేషన్ రంగానికి క్లౌడ్, మొబైల్ సాఫ్ట్‌వేర్ అందించే రామ్‌కో సిస్టమ్స్‌కు ఐదు ప్రపంచ స్థాయి విమానయాన సంస్థలు చైనాలో ఏర్పాటు చేస్తున్న జాయింట్ వెంచర్ కోసం ఆర్డర్ ఇచ్చాయి. ఈ ఆర్డర్ కింద ఈ సంస్థల జాయింట్ వెంచర్‌కు అవసరమైన మెయింటెనెన్స్, ఇంజనీరింగ్, సరఫరాల వ్యవస్థ, ఫైనాన్స్, పేరోల్ విభాగాలకు అవసరమయ్యే సాఫ్ట్‌వేర్‌ను రామ్‌కో అందిస్తుంది. 2016 సంవత్సరంలో చైనా ఏవియేషన్ మార్కెట్లోకి రామ్‌కో తొలిసారిగా ప్రవేశించింది. ఏవియేషన్ పరిశ్రమకు అవసరమైన సాఫ్ట్‌వేర్ అందించడంలో తనకు గల అనుభవంతో చైనా మార్కెట్లో వ్యూహాత్మక డీల్స్‌ను సాధించగలిగినట్టు కంపెనీ తెలిపింది.

ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల అన్వేషణలో ఓఎన్‌జిసి

మార్చిలోగా ఓఎన్‌జిసి చేతికి హెచ్‌పిసిఎల్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా హెచ్‌పిసిఎల్ ఈక్విటీలో ప్రభుత్వ వాటా కొనుగోలు చేయాలని ఓఎన్‌జిసి భావిస్తోంది. ఈ విషయంలో కంపెనీకి సహకరించేందుకు అవసరమైన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల ఎంపిక కోసం చర్యలు చేపట్టింది. హెచ్‌పిసిఎల్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు ప్రభుత్వం ఎంపిక చేసే ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు భిన్నంగా మరో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌ను ఎంపిక చేసుకోవాలని భావిస్తున్నట్టు ఓఎన్‌జిసి వర్గాలు చెప్పాయి. హెచ్‌పిసిఎల్ ఈక్విటీలో ప్రభుత్వానికి ఉన్న 51.11 శాతం ఈక్విటీ షేర్ల కొనుగోలుకు ఓఎన్‌జిసి డైరెక్టర్ల బోర్డు సోమవారం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కేంద్ర కేబినెట్ కూడా ఇందుకు గత నెలలోనే ఆమోద ముద్ర వేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఖరారు చేసేందుకు ఆరుగురు డైరెక్టర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేంద్ర ప్రభుత్వం ఒక మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల సలహాతో ఈ రెండు కమిటీలు ఒక్కో షేరుకు ఎంత ధర చెల్లించాలనే విషయం నిర్ణయిస్తాయి.

ఓపెన్ ఆఫర్ లేదు..

సెబి నిబంధనల ప్రకారం ఏదైనా ఒక కంపెనీ మరో కంపెనీ ఈక్విటీలో 25 శాతానికి మించి కొనుగోలు చేస్తే, కనీసం మరో 26 శాతం వాటా కొనుగోలు కోసం ఓపెన్ ఆఫర్ ప్రకటించాలి. అయితే ఇక్కడ హెచ్‌పిసిఎల్ ఈక్విటీలో తనకు ఉన్న 51.11 శాతం వాటాను తన నియంత్రణలోనే ఉన్న మరో ప్రభుత్వ రంగ సంస్థకు బదిలీ మాత్రమే చేస్తున్నందున ఓపెన్ ఆఫర్ నిబంధన వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో ఈ టేకోవర్‌లో ఓఎన్‌జిసి నుంచి ఎలాంటి ఓపెన్ ఆఫర్ ఉండదని తేలిపోయింది. ఈ లావాదేవీలు పూర్తయ్యేలోపే ఎంఆర్‌పిఎల్ ఈక్విటీలో ఓఎన్‌జిసికి ఉన్న 71.63 శాతం వాటాను కొనుగోలు చేయాలని హెచ్‌పిసిఎల్ భావిస్తోంది. మొత్తం మీద ఈ టేకోవర్‌తో అంతర్జాతీయ స్థాయి సమగ్ర ఆయిల్ కంపెనీని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలకు పునాది పడుతోంది.

ఇన్ఫోసిస్ షేర్లపై
సెబి కన్ను

న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ షేర్ల ధరల్లో ఆటుపోట్లపై సెబి కన్నేసి ఉంచింది. సిఇఒ విశాల్ సిక్కా రాజీనామా నేపథ్యంలో షేరు ధర భారీగా పతనమైన విషయం తెలిసిందే. అయితే మంగళవారం నాడు మళ్లీ కోలుకున్నప్పటికీ తీవ్రమైన ఆటుపోట్లను చవిచూసింది. దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో షేర్ల బై బ్యాక్‌ను ప్రకటించినప్పటికీ షేరు ధర పూర్తిగా కోలుకోలేదు. షేరు ధర పతనంతో సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా భారీగా పడిపోయింది. ఉభయ స్టాక్ ఎక్స్ఛేంజీల్లోనూ టాప్ టెన్ షేర్లలో ఉంటూ వచ్చిన ఇన్ఫోసిస్ ప్రస్తుతం 11వ స్థానానికి పడిపోయింది. మంగళవారం నాడు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 2.01 లక్ష కోట్ల రూపాయలుంది. సిక్కా రాజీనామా వార్త వెలువడిన వెంటనే శుక్రవారం నాడు షేరు ధర 10 శాతం పడిపోయింది. సోమవారం మరో 5 శాతం పతనమైంది. రెండు రోజుల్లోనే కంపెనీ మార్కెట్ క్యాప్ 33,911 కోట్ల రూపాయల మేర హరించుకుపోయింది.

కీలకం కాని వ్యాపారాలకు గుడ్‌బై

ఎల్ అండ్ టి ఎజిఎంలో నాయక్ ప్రకటన



ముంబై: ఇన్‌ఫ్రా దిగ్గజం ఎల్ అండ్ టి అంతగా ప్రాధాన్యం లేని రెండు, మూడు వ్యాపారాల నుంచి వైదొలగాలని భావిస్తోంది. కనీసం ఒక భారీ రక్షణ ఆర్డర్ వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు షేర్‌హోల్డర్ల 72వ వార్షిక సర్వసభ్యసమావేశంలో గ్రూప్ చైర్మన్ ఎఎం నాయక్ చెప్పారు. అర్ధశతాబ్దికి పైబడి కంపెనీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉండి భిన్న హోదాల్లో పని చేసి, 17 సంవత్సరాలకు పైగా సారథ్య బాధ్యతలు కూడా నిర్వహించిన నాయక్‌కు ఇదే చివరి ఎజిఎం. సెప్టెంబర్ 30న ఆయన పదవీ విరమణ చేయబోతున్నారు. ఈ సందర్భంగా షేర్‌హోల్డర్లు, సహచరులు ఆయనకు భావోద్వేగపూరితంగా లేచి నిలబడి అభివాదం చేశారు. కొత్త సిఇఒ ఎస్ఎన్ సుబ్రమణియన్‌కు పుష్పగుచ్ఛం అందించి నాయక్ అభినందనలు తెలిపారు. అయితే నాయక్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా కొనసాగుతారు. రక్షణ వ్యాపారాల్లో మరింతగా విస్తరించాలని కంపెనీ భావిస్తున్నదని, వచ్చే ఐదేళ్లలో 10 వేల కోట్ల నుంచి 15 వేల కోట్ల రూపాయల వ్యాపారం సాధించే విభాగంగా దాన్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నామని వాటాదారుల ప్రశ్నలకు స్పందిస్తూ నాయక్ తెలిపారు.

భారీ నజరానా

నాయక్ పదవీ విరమణ సమయంలో కంపెనీ నుంచి 38.04 కోట్ల రూపాయల భారీ నజరానా అందుకోబోతున్నారు. ఇందులో 32.21 కోట్లు లీవ్ ఎన్‌కాష్‌మెంట్ కింద అందనున్నాయి. స్టాక్ ఆప్షన్స్, జీతం, ఇతర అలవెన్సులు కూడా కలిపితే రిటైరయ్యే నాటికి నాయక్‌కు దాదాపు రూ.78.91 కోట్లు గిట్టుబాటవుతాయని ఎల్ అండ్ టి వార్షిక నివేదికలో పేర్కొంది.

అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఇష్యూకి
40 శాతం సబ్‌స్క్రిప్షన్

అక్వాకల్చర్ ఉత్పత్తుల రంగంలోని అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఇష్యూ తొలి రోజున 40 శాతం సబ్‌స్క్రిప్షన్ సాధించింది. 152 కోట్ల రూపాయల సమీకరణ లక్ష్యంగా కంపెనీ 62.10 లక్షల షేర్లను విక్రయిస్తుండగా తొలి రోజు 25,09,600 బిడ్లు దాఖలయ్యాయి. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 18 శాతం, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగం 79 శాతం సబ్‌స్క్రయిబ్ అయ్యాయి. కంపెనీ సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి 43 కోట్ల రూపాయలు సమీకరించింది. ఈ ఇష్యూ గురువారం నాడు ముగుస్తుంది. ఒక్కోటి 10 రూపాయల ముఖ విలువ గల షేర్ల ధరల శ్రేణి 171-175 రూపాయలుగా కంపెనీ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటు చేయతలపెట్టిన రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్ పెట్టుబడులకు, ఇతర అవసరాలకు ఈ ఇష్యూ ద్వారా సమీకరించే సొమ్ము వినియోగించుకుంటారు.

ఓబిసి రూ.1,000 కోట్ల సమీకరణ

బాసెల్ 3 బాండ్లను జారీ చేయడం ద్వారా 1,000 కోట్ల రూపాయలు సమీకరించనున్నట్టు ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (ఒబిసి) ప్రకటించింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ విధానంలో ఈ బాండ్లు జారీ చేయనున్నట్టు తెలిపింది.

ఆటుపోట్లకు ఆస్కారం
ఆస్ట్రో వ్యూ

తిథి: భాద్రపద శుద్ధ విదియ **నక్షత్రం:** పుబ్బ, ఉత్తర

మృగశిర, చిత్త, ధనిష్ట నక్షత్ర జాతకులు, కన్య, మకర రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 9765.55 (+11.20)

ట్రెండ్ మార్పు వేళలు: 1.40, 2.50

ధోరణి: గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై 9.30 నుంచి 11.30 మధ్యలో నిస్తేజం/బలహీనంగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది. 11.45 నుంచి 1.45 మధ్యలో రికవరీ సాధించి రెండు గంటల నుంచి చివరి వరకు నిస్తేజంగా ట్రేడ్ కావచ్చు.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి)కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్ లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 11.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 11.45 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 2గంటల తర్వాత మళ్లీ ఎటిపి కన్నా దిగువకు వస్తే తాజా షార్ట్ పొజిషన్లు పరిశీలించవచ్చు.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 9805, 9840 మద్దతు స్థాయిలు: 9725, 9690

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

నిరోధం 9800
టెక్ వ్యూ

నిఫ్టీ మైనర్ రికవరీలో ప్రారంభమై నిరోధ స్థాయి 9800 వరకు వెళ్లినా నిలదొక్కుకోలేకపోయింది. అయినా మద్దతు స్థాయిల కన్నా పైనే నిలిచి సైడ్‌వేస్, కన్సాలిడేషన్ ధోరణి కనబరిచింది. డే కనిష్ఠ స్థాయిలో ముగియడం అప్రమత్త ట్రెండ్‌ను సూచిస్తోంది. 50 డిఎంఎ కన్నా స్వల్పంగా పైన ఉంది.

బుధవారం స్థాయిలివే: నిరోధం: 9800 మద్దతు: 9700

- రికవరీ బాట పడితే స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌లో ప్రవేశించేందుకు ప్రధాన నిరోధం 9800 కన్నా పైన బలంగా క్లోజ్ కావాలి.
- ఇంట్రాడే మద్దతు స్థాయి 9740 కన్నా దిగజారితే మైనర్ కరెక్షన్ సంకేతం ఇస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 9700. ఇదే ఇటీవల ఏర్పడిన కనిష్ఠ స్థాయి. ప్రస్తుత అప్‌ట్రెండ్‌లో భద్రత కోసం ఈ స్థాయిలో రికవరీ తప్పనిసరి. అంతకన్నా దిగువన క్లోజయితే స్వల్పకాలిక కరెక్షన్ మరింతగా కొనసాగుతుంది.
- బ్యాంక్ నిఫ్టీ ప్రధాన మద్దతు స్థాయి 24000 కన్నా దిగువనే బలహీనంగా క్లోజయింది. స్వల్పకాలిక అప్‌ట్రెండ్ కోసం ఈ స్థాయి కన్నా పైన క్లోజ్ కావాలి.

■ వి.సుందర్ రాజా

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,060	--	29,850	29,080	--
క్రితం ముగింపు	30,030	--	29,850	29,125	--
22 క్యారెట్లు	29,460	--	27,720	28,930	27,720
క్రితం ముగింపు	29,430	--	27,110	28,975	27,580
వెండి (కిలో)	40,100	--	40,000	38,870	--
క్రితం ముగింపు	39,900	--	39,800	38,945	--

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	355.00	వరంగల్	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నమక్కల్	387.00
బెంగళూరు	382.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	86.00	గోదావరి	88.00
కరీంనగర్	87.00	విజయవాడ	88.00
వరంగల్	86.00	గుంటూరు	88.00
మహబూబ్‌నగర్	86.00	ఒంగోలు	90.00
కర్నూలు	86.00	చిత్తూరు	86.00
విశాఖపట్నం	79.00	నెల్లూరు	86.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.29	67.59
పౌండ్	75.09	87.11
యూరో	68.81	79.80
ఆస్ట్రేలియా డాలర్	46.27	53.54
బహ్రెయిన్ దినార్	157.94	180.90
కువైట్ దినార్	175.45	218.48
ఒమని రియాల్	154.55	176.86
సౌదీ రియాల్	15.50	18.37
సింగపూర్ డాలర్	42.82	50.74
యుఎఇ దిరమ్	15.86	18.54

ఎన్ఎస్ఇ-500
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా..

AARTIDRUGS 516.75(517.65)9550
AARTIIND 859.9(864.7)53140
ABAN 172.65(176.45)931148
ABB 1357.4(1356.1)61604
ABFRL 170.9(170)133279
ABGSHIP 11.2(11.5)43662
ACC 1789.3(1792.6)452387
ADANIENT 106.3(107.5)4036450
ADANIPORTS 375.65(375.95)3245723
ADANIPOWER 27.75(27.9)9042178
ADANITRANS 108.05(107)214090
AEGISCHEM 189.2(190.45)102324
AHLUCONT 283.9(284.25)30456
AIAENG 1384.65(1415.6)7274
AJANTPHARM 1153.45(1154.25)260176
AKZOINDIA 1749.2(1745.65)2513
ALBK 64.1(64.2)2066440
ALLCARGO 161(160.4)759696
ALOKTEXT 3.05(3.1)1934655
AMARAJABAT 758.4(759.75)476691
AMBUJACEM 273.15(274.4)1561082
AMTEKAUTO 25.4(25.2)730660
ANANTRAJ 54.8(55.75)441783
ANDHRABANK 49.9(49.8)1585700
APARINDS 765.1(773.7)14197
APLLTD 511.5(517.8)13854
APOLLOHOSP 1098.5(1051.3)1028554
APOLLOTYRE 259.65(268.9)4894280
ARVIND 361(365.2)572408
ASHIANA 165.1(169.5)18823
ASHOKA 186.1(183.7)27850
ASHOKLEY 100.35(102.25)8361844
ASIANPAINT 1129.45(1134.45)568911
ASTRAL 644.3(659.6)1315359
ASTRAZEN 885.55(895.55)3481
ATUL 2002.25(1994.65)8331
AUROPHARMA 695.7(696.1)1655559
AVANTIFEED 1923.85(1933.4)79301
AXISBANK 499.2(494.8)6654272
BAJAJ-AUTO 2740.55(2766.5)80340
BAJAJCORP 398.45(399.05)24703
BAJAJELEC 333.3(327.55)73761
BAJAJFINSV 5234.6(5216.85)130727
BAJAJHIND 14.5(14.55)5560639
BAJAJHLDNG 2609.9(2622)8098
BALKRISIND 1479.45(1471.1)146268
BALLARPUR 13.3(14.05)1105008
BALMLAWRIE 237.8(239.4)79294
BALRAMCHIN 164.6(165.55)864003
BANKBARODA 139.35(142.1)17697793
BANKINDIA 139.15(139.5)3706438
BASF 1424.35(1436.7)3602
BATAINDIA 683.2(669.4)1566384
BBTC 903.9(895.35)42053
BEML 1789.45(1832.75)1952851
BERGEPAINT 237.15(238.85)313387
BFUTILITIE 317.05(321.4)145145
BGRENERGY 128.35(129.05)30700
BHARATFIN 850.2(867.55)1910925
BHARATFORG 1136.65(1135.85)688862
BHARTIARTL 422.1(419.15)3115334
BHEL 125.65(124.6)4718958
BHUSANSTL 68.5(68.2)762900
BIOCON 328.4(327.35)1716908
BIRLACORPN 949.1(949.8)23656
BLISSGVS 167.35(169.9)87403
BLUEDART 4078.25(4090.25)1872
BLUESTARCO 731.6(730.15)37224
BOMDYEING 74(75.85)562735
BOSCHLTD 21898.6(21969.5)6204
BPCL 510.35(497.75)4590059
BRFL 137.65(139.85)21834
BRIGADE 262.15(266.35)243071
BRITANNIA 4198.85(4229.8)106183
CADILAHC 468.5(473.25)984325
CANBK 326.7(326.75)1547503
CANFINHOME 2703.65(2793.55)176107
CAPF 694.9(707.45)384494
CARERATING 1497.05(1543.75)37787
CASTEXTECH 6.15(6)372337
CASTROLIND 387.8(386.35)389454
CCL 276(277.55)17707
CEATLTD 1628.8(1675.65)1192449
CENTRALBK 73.3(73.85)507546
CENTURYPLY 253.8(253.1)259971
CENTURYTEX 1179.7(1223.6)1089601
CERA 2786.05(2790.85)2767
CESC 933.9(941.1)458045
CHAMBLFERT 141.5(140.15)672047
CHENNPETRO 403.25(402)1317979
CHOLAFIN 1141.95(1150.55)64610
CIPLA 559.25(561.75)848353
CLNINDIA 586.8(588.55)6539
COALINDIA 240.55(238.45)3428907
COLPAL 1084.75(1080.45)317112
CONCOR 1276.4(1221.95)738465
COROMANDEL 420.4(437.75)90445
CORPBANK 44.45(45.15)135755
COX&KINGS 261.45(265.1)67885
CRISIL 1845.3(1843)8818
CUB 156.55(155.6)219773
CUMMINSIND 898.55(881.5)204015
CYIENT 515.25(505.85)17761
DABUR 301.1(304.25)856971
DALMIABHA 2556.05(2583)44353
DBCORP 379.5(379.05)11835
DBREALTY 35.1(36.1)293060
DCBBANK 177.75(178.75)1079019
DCMSHRIRAM 381(383.1)60394
DEEPAKFERT 378.6(376.9)161830
DELTACORP 173.2(171.3)2806513
DEN 84.05(82.3)82373
DENABANK 30.4(30.95)469537
DHANUKA 708.95(726.4)16706
DHFL 455.8(448.75)4689830
DISHTV 79.4(76.25)5235294
DIVISLAB 629.2(622.15)752436
DLF 175.3(180.4)15103601
DREDGECORP 591.5(599.75)72514
DRREDDY 1984.15(1931.1)772164
DYNAMATECH 2133.6(2156.05)955
ECLERX 1254.4(1277.85)5321
EDELWEISS 241(245)2206411
EICHERMOT 30977.15(31634.25)31872
EIDPARRY 319.9(323.9)56800
EIHOTEL 133.5(138.15)130743
ELECTCAST 29.2(28.9)299686
ELGIEQUIP 220.05(217.15)13506
EMAMILTD 1103.05(1110.05)38858
ENGINERSIN 149.8(148.6)1827664
EROSMEDIA 175.05(180.15)1014864
ESCORTS 600.25(601.15)1281052
ESSDEE 31.8(33.1)63795
ESSELPACK 257.95(259.75)61505
EVEREADY 297.65(301.5)107959
EXIDEIND 197.15(201.35)4483993
FCONSUMER 44.3(41.8)8744256
FDC 170.3(169.65)16662
FEDERALBNK 105.3(106)6070776
FINCABLES 531.25(530.3)41743
FINPIPE 590.1(590.35)43059
FLFL 358.95(357.35)186142
FORTIS 141.55(143.7)47735739
FSL 33.55(33.75)605073
GAIL 377.75(374.2)3395213
GATI 107.9(108.05)275583
GDL 230.55(236.1)46211
GEPIL 661.1(663.5)10383
GESHIP 389.9(390.55)44926
GET&D 384(375.6)70876
GILLETTE 5280.8(5304.6)4407
GLAXO 2365.35(2385.5)7928
GLENMARK 601(595.8)785205
GLOBOFFS 33.2(34.95)36670
GMDCLTD 136.95(135.9)249566
GMRINFRA 17(17.5)33758942
GODFRYPHLP 1054.6(1069.35)281095
GODREJCP 886.2(903.6)534682
GODREJIND 577.65(582.9)173368
GODREJPROP 510.05(510.05)46026
GPPL 132.5(136.65)447946
GRANULES 127.4(126)1966654
GREAVESCOT 144.9(145.55)97882
GREENPLY 272.05(270)15932
GRINDWELL 393.85(390.55)9691
GRUH 508.4(498.25)257831
GSFC 131.8(134.15)1535804
GSKCONS 5383.5(5382.2)2509
GSPL 188.95(187.3)710767
GUJFLUORO 751.2(736.55)230800
GUJGASLTD 771.05(766.6)18343
GULFOILLUB 803.9(816)7257
GVKPIL 12.35(12.75)8754798
HATHWAY 32.15(33)45207
HAVELLS 473.05(474.45)852424
HCC 33.45(33.6)5418638
HCL-INSYS 47(42.9)10794592
HCLTECH 875.85(874.05)753231
HDFC 1750.4(1738.15)1505736
HDFCBANK 1747(1743.2)1652389
HDIL 59.55(58.2)22349509
HEIDELBERG 123(122.6)37855
HEROMOTOCO 3888.05(3972.05)290303
HEXAWARE 265.1(265.65)1006519
HFCL 15.7(15.85)1839235
HIMATSEIDE 302.65(316.75)88675
HINDALCO 228.9(224.9)12201333
HINDCOPPER 61.1(61.55)341130
HINDPETRO 449.7(433.8)8273312
HINDUNILVR 1199.6(1191.45)916218
HINDZINC 287.05(290.9)1634192
HMT 33(31.95)4150
HMVL 266.25(269.7)4452
HONAUT 12727.6(13252.55)4854
HOTELEELA 20.2(20.3)175068
HSIL 360.45(355.6)113160
HTMEDIA 91.7(91.5)359400
IBREALEST 219.1(222.5)8496282
IBULHSGFIN 1176.35(1198.7)817906
ICICIBANK 293.95(293.5)7549155
ICRA 3834.5(3902.1)3442
IDBI 53.7(54.1)2456898
IDEA 87.95(89.25)7181822
IDFC 53.85(54.3)2318267
IFBIND 702.5(691.35)238383
IFCI 22.75(22.9)3605215
IGARASHI 984.35(974.9)6052
IGL 1259.3(1256.25)240134
IIFL 583.45(577.2)124043
IL&FSTRANS 76.4(78.2)150056
INDHOTEL 111.45(119.9)1016025
INDIACEM 174.2(177.65)3212566
INDIANB 290.15(296.9)1044992
INDOCO 191.9(194.2)42881
INDUSINDBK 1626.3(1616.1)694864
INEOSSTYRO 897(909)6078
INFRATEL 387.85(386.6)2609604
INFY 875.4(873.4)24621299
INGERRAND 778.85(790.5)9034
INOXLEISUR 230.05(232)73355
INOXWIND 120.7(123.1)425952
INTELLECT 108.45(108.5)228108
IOB 22.45(22.55)352580
IOC 423.2(413.2)5702775
IPAPPM 293.95(297.2)10892
IPCALAB 408.8(409.7)317460
IRB 209.85(206.45)2320320
ITC 282.9(281.6)11956919
J&KBANK 79.75(80.85)862302
JAGRAN 176.3(173.4)46777
JAICORPLTD 76.5(78.25)568565
JBCHEPHARM 285.4(284.95)91571
JBFIND 153.4(158.3)62534
JCHAC 1999.45(2028.45)6233
JETAIRWAYS 556.75(559.85)1571820
JINDALPOLY 357.45(357.35)57488
JINDALSTEL 129(131.7)7656731
JISLJALEQS 93.25(95.9)3638019
JKCEMENT 1013.4(1001.15)8915
JKIL 189.8(196.05)286418
JKLAKSHMI 412.45(413.3)40896
JKTYRE 141.65(143.1)785253
JMFINANCIL 124.5(121.25)841261
JPASSOCIAT 21(21.85)90314893
JPINFRATEC 14.7(15.45)3815145
JPPOWER 5.75(5.95)4554967
JSWENERGY 61(62.8)6564095
JSWHL 1747.85(1742.45)6045
JUBILANT 708.4(697.2)262741
JUBLFOOD 1357.1(1383.6)993348
JUSTDIAL 362.7(361.9)1050557
JYOTHYLAB 375.05(375.6)18227
KALPATPOWR 350.3(353.5)28425
KANSAINER 454.85(456.35)27933
KEC 297.3(297.45)251369
KESORAMIND 126.4(128.55)111687
KIRLOSENG 382.8(380.85)3221
KITEX 230.95(230.35)28320
KOLTEPATIL 161.15(164.4)33756
KOTAKBANK 970.8(969.55)1206098
KPIT 110(110.9)458569
KRBL 452.8(457.7)25575
KSCL 531.2(543.6)706817
KSK 6.8(7.05)769845
KTKBANK 140.95(141.8)1695830
KWALITY 139.3(141.5)950566
L&TFH 169.45(171.9)3806438
LAKSHVILAS 177.9(177.8)978814
LAOPALA 473.85(478.4)3810
LAXMIMACH 5950.45(6058.25)12031
LICHSGFIN 636.1(648.4)1063079
LITL .85(.9)5998763
LT 1117.7(1127.1)1361351
LUPIN 944.4(923.4)2324978
M&M 1374.65(1378.65)292349
M&MFIN 404.75(403.95)2350365
MAGMA 177.3(177.85)140068
MAHINDCIE 241.1(234.05)71553
MAHLIFE 411.3(407.7)12507
MANAPPURAM 91.6(94.6)14920381
MANPASAND 819.4(812.5)37004
MARICO 315.1(317.85)1800960
MARKSANS 37.25(37.4)1262454
MARUTI 7496.1(7501.9)278131
MAYURUNIQ 358.85(346.25)66086
MCDOWELL-N 2492.6(2532.6)136863
MCLEODRUSS 177.8(175.95)78007
MERCK 1161.9(1153)9983
MHRIL 359.9(359.85)27582
MINDACORP 109.45(110.7)110520
MINDTREE 453.95(461.4)241643
MMTC 55.15(55.75)303461
MOIL 351.9(358.05)159692
MONSANTO 2444.9(2442.55)3313
MOTHERSUMI 310.65(320.4)4279049
MOTILALOFS 1144.8(1163.15)78977
MPHASIS 592.8(592.3)9002
MRF 62555.7(63419.8)14404
MRPL 123.45(123.4)2511235
MTNL 17.25(17.7)611238
MUTHOOTFIN 442.9(454.65)367591
NATCOPHARM 736.2(722.5)851543
NATIONALUM 69.65(69.5)3025547
NAUKRI 940.75(936.6)74358
NAVKARCORP 183.15(187.05)92822
NCC 84.15(85.05)1910823
NETWORK18 49.05(50.35)533017
NHPC 29.4(29.85)5866585
NIITTECH 484.2(483.55)350541
NITINFIRE 4.35(4.55)1038403
NLCINDIA 93.5(94.8)150032
NMDC 121.9(121.25)2556190
NTPC 167.7(172)4595418
OBEROIRLTY 374.85(369.1)153289
OFSS 3420.25(3417.85)30626
OIL 276.1(272.7)517343
OMAXE 200.6(201.15)597498
ONGC 159.45(157.15)5611720
ORIENTBANK 119.65(120)2760589
ORIENTCEM 150.15(151.15)62678
ORISSAMINE 1639.6(1677.5)2379
PAGEIND 17214.4(17015.25)13474
PARSVNATH 20.4(20.7)390684
PCJEWELLER 369.95(383.9)7176829
PEL 2579.35(2617)239387
PERSISTENT 620.05(628.15)49151
PETRONET 229.1(228.9)2642613
PFC 116.75(118.5)5779706
PFIZER 1763.3(1779.7)30466
PFS 36.1(36.2)1125994
PGHH 8114.9(8179.15)20576
PHOENIXLTD 540.05(542.7)46494
PIDILITIND 819.45(816.5)335665
PIIND 727.2(751.4)128252
PNB 138(137.6)9256850
POLARIS 240.05(239.95)52905
POWERGRID 219.5(220.3)3738881
PRAJIND 66.5(67.5)209245
PRESTIGE 258.9(259.7)80359
PRISMCEM 107.55(111.3)57761
PTC 110.2(111)3411054
PUNJLLOYD 18.8(19)709707
PURVA 70.2(72.55)80738
PVR 1272.35(1280.65)177930
RADICO 162.65(160.9)910754
RAIN 137.65(139.9)2114876
RAJESHEXPO 719.15(720.35)833989
RALLIS 227.75(228.35)97521
RAMCOCEM 660.85(662.3)344550
RAMCOSYS 363.8(342.25)212643
RATNAMANI 803.05(807.15)8129
RAYMOND 731.35(744.9)386905
RCF 92.9(94.25)2911199
RCOM 22.9(23.4)20863144
RDEL 52.4(52.25)1413379
RECLTD 152.9(161.3)9930387
REDINGTON 148.9(148.7)1130469
RELAXO 494.7(491.95)14283
RELCAPITAL 744.45(775.45)5218291
RELIANCE 1560.05(1564.4)2179230
RELINFRA 465.65(468.7)2491036
RENUKA 17.3(16.9)8129263
REPCOHOME 631.55(643.25)165660
RIIL 408.95(413.9)112484
RKFORGE 538.55(541.95)8419
ROLTA 52.7(53.15)179456
RPOWER 38.5(39.25)2415881
RTNPOWER 5.7(5.8)942996
RUCHISOYA 21.5(21.9)301441
SADBHAV 263.65(266.7)115052
SADBHIN 101.2(102.75)5747
SAIL 58.8(59.45)4384775
SANOFI 3957.25(3979.5)1930
SBIN 273.9(274.65)11814388
SCHAEFFLER 4249.9(4317.7)496
SCHNEIDER 115.8(118.35)65830
SCI 90(89.5)1211567
SHARDACROP 436.85(439.3)6280
SHILPAMED 552.15(552.3)15095
SHK 245.65(249.9)35955
SHOPERSTOP 338.5(334.9)45074
SHREECEM 17181.1(17128.8)7091
SHRIRAMCIT 2198.85(2182.95)95714
SIEMENS 1262.5(1280.7)125699
SIMPLEXINF 484.45(496.35)7856
SINTEX 29.85(31.5)40665156
SITINET 25(25.2)227466
SJVN 30.25(30.35)1028096
SKFINDIA 1556.15(1546.25)2080
SMLISUZU 924.1(931.2)7030
SNOWMAN 48.4(48.7)198682
SOBHA 387.55(392.3)90498
SOMANYCERA 768.65(793.35)63008
SONATSOFTW 155.25(154.65)55259
SOUTHBANK 26.55(26.95)12615349
SPARC 416.85(406.2)1179930
SREINFRA 118.35(119.35)1163608
SRF 1460.45(1480.55)103640
SRTRANSFIN 958.4(959.55)528431
STAR 912.7(902.1)161309
STCINDIA 151.85(152.75)53635
SUNDARMFIN 1599.35(1614.55)15348
SUNDRMFAST 386.25(388.95)56745
SUNPHARMA 470.45(460.55)3797497
SUNTV 698.15(719.25)2082592
SUPREMEIND 1129.9(1097.4)111715
SUVEN 161.95(165.35)189323
SUZLON 16.05(16.15)46896812
SWANENERGY 118.45(115.65)336075
SYMPHONY 1241.3(1223.2)31073
SYNDIBANK 62.75(63)1560766
SYNGENE 441.8(443.35)33701
TAKE 128.65(132.35)227982
TATACHEM 582.8(586.5)509709
TATACOFFEE 132.9(137.35)483667
TATACOMM 615.25(631)474392
TATAELXSI 1616.2(1642)225652
TATAGLOBAL 189.85(196.15)7466196
TATAMOTORS 373.6(374.35)4163794
TATAMTRDVR 224(222.85)983531
TATAPOWER 80.05(80.2)2316424
TATASPONGE 804.1(817.9)130587
TATASTEEL 619.6(621.55)3690708
TBZ 101(102.9)431952
TCS 2497.55(2528.8)565663
TECHM 439.35(431.1)4623000
TECHNO 356.9(362.95)14889
TEXRAIL 87.5(88.6)141849
THERMAX 879.85(885.25)3062
THOMASCOOK 217.95(219.35)1590696
TIDEWATER 5697.05(5660.9)1074
TIMKEN 699.65(720.65)9673
TITAN 615.1(615.5)1367266
TNPL 335.35(340.25)149685
TORNTPHARM 1222.15(1249.1)136527
TORNTPOWER 208.55(211.6)1419907
TREEHOUSE 14.75(14.75)51074
TRIDENT 82(78.95)981613
TRITURBINE 130.2(128)20509
TTKPRESTIG 6365.6(6351.5)6222
TTML 6.7(6.65)925020
TUBEINVEST 799.35(807.85)90330
TV18BRDCST 35.5(35.9)2602874
TVSMOTOR 582.6(574.35)1819737
TVSSRICHAK 3344.9(3370.4)8209
TVTODAY 242.05(244.45)122155
UBL 805.45(803.25)158541
UCOBANK 30(30.15)518701
UFLEX 410.3(416.5)168001
ULTRACEMCO 3975.25(4007.9)106270
UNICHEMLAB 244(244.8)19968
UNIONBANK 128.95(131)4455494
UNITECH 7.15(7.5)24365818
UPL 796.55(810.75)1340235
VAIBHAVGBL 505.9(524.1)9204
VAKRANGEE 446.45(450.1)491642
VEDL 293.05(293.8)9470347
VIDEOIND 18.25(19.2)710794
VIJAYABANK 63.7(62.9)1103304
VINATIORGA 986.65(980.1)8955
VIPIND 208.3(206.1)1085723
VOLTAS 524.9(532.6)973052
VRLLOG 332.5(331.6)31521
VSTIND 2734.2(2759.7)1191
VTL 1178.85(1170.7)14506
WABAG 608.6(614.25)28875
WABCOINDIA 5655.2(5649.25)4039
WELCORP 127.6(126.25)406822
WELSPUNIND 72.45(73.35)288134
WHIRLPOOL 1184.2(1188.4)20215
WIPRO 290.25(287.7)2714521
WOCKPHARMA 543.3(538.05)729067
WONDERLA 335.4(340.15)18027
YESBANK 1712.9(1716.7)2753748
ZEEL 516.45(509.3)1303170
ZEELEARN 41.2(41.85)140079
ZENSARTECH 783.55(791.2)4628
ZYDUSWELL 865.5(860.85)2625

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 5.95(6.26)700
ADITYA SPIN. 8.57(8.5)921
AGRO TECH FO 529.55(507.15)974
AISHWARYA TE 4.4(4.29)7189
ALPHAGEO (I) 755.55(767.75)3166
ALU FLUORIDE 55.9(57.5)2318
AMAR RAJA BA 758.55(759.95)29934
ANDHRA BANK 49.85(49.85)160578
ANDHRA CEMEN 8.57(8.74)10550
ANDHRA PETRO 30.3(28.85)137376
ANJANI PORTL 206.25(210.1)136
ASTRA MICRO 121.9(122.1)13474
AUROB.PHARMA 695.45(695.5)130477
AVANTEL LTD 239.25(238.75)2603
AVANTI FEEDS 1923.35(1929.95)12404
B.N.RATHI SE 30.4(31.65)3190
BALAJI AMINE 310.55(313.95)3577
BAMBINO AGRO 176.25(180)2687
BARTRONICSIN 13.85(14.15)8475
BHAGIRA.CHEM 194.95(191.15)35674
BHAGYA INL 21.4(21.6)572
BHARATFIN 850.2(865.6)181865
BNR UDYOG 44.35(43.85)82041
CAMBRIDGE 73.5(72.1)3843
CAT TECHN. .63(.66)149
CCHHL 12.97(13.11)17938
CCL PRODUCTS 274.8(275.8)418
CELESTIAL 21.25(21.9)14928
CIL SECURITS 28.35(29.5)44
COROM INTER 421.75(437)7748
CUBEX TUBING 16.1(16.85)79
CYIENT 513.55(508.45)1214
DANLAW TECH. 48.45(48.75)715
DECAN CEMENT 1115.15(1142.35)459
DHAN ROTO SP 22.15(21.5)2300
DIAMONPOWER 21.45(21.6)2922
DIVI'S LAB. 630.25(622.45)64960
DIVYA.GRANIT 96.95(97.2)4274
DQ ENT 12.7(12.93)58740
DR.REDDY'S 1984.85(1933.15)59010
EMPEE SUGARS 5.05(5.17)11534
EVEREST ORG. 95.5(94.7)976
FACOR ALLOYS 3.62(3.65)127837
FIRSTOBJ 15.6(14.5)3780
FOURTH GEN. 1.94(2.04)296
GATI LTD. 107.85(107.6)40345
GAYATRI BIO 9.3(9.78)525
GAYATRI PROJ 161.7(160)2012
GENNEX LAB 3.98(4.03)92625
GMR INFRASTR 17.05(17.5)2069789
GODAVARI DRU 37.35(36.15)530
GOLDST INFRA 130.05(136.85)222952
GOLDSTONE EN 11.45(12.05)7710
GRANULES (I) 127.2(126)183462
GVK POWERINF 12.36(12.77)1686180
HBL P SYS 43.7(44.7)28247
HERITGFOOD 1299.25(1290.45)1711
HINDUSTN BIO .86(.86)1319
I.C.S.A. IND 2.69(2.61)6965
INCAP LTD. 59.85(59)14654
IPAPPM 294.75(296.7)1231
IVRCL LTD 4.94(4.96)527439
KAKATIYA CEM 337.4(340.2)4961
KALLAM SPG. 32.6(34.9)158746
KARAN WOO-SN 1(1)500
KAVERI SEED 531.05(542.15)62170
KCP LTD 103.6(103.1)32060
KERNEX MICRO 35(34.25)1531
KNR CONST 213.85(218.6)5367
KREBS BIOCHM 93.7(92)451
LANCO INFRA .86(.9)2578467
LOKESH MACH 78(78.05)12303
MADHUCON PRJ 28.85(29.2)5951
MOLD-TEK TEC 49.75(49.8)13129
MOSCHIP SEMI 46.95(45.6)49000
MSR INDIA 38.2(36.8)38889
N C L IND. 232.5(235.6)60277
NAGAR.AGRICH 34.1(35.3)19221
NATCO PHARM 733.05(723.7)131650
NCC 84.15(85.2)304612
NEHA INTER. 4.7(5.04)44722
NETTLINX LTD 88.95(93.9)17644
NEULAND LAB. 1250.7(1264.65)47
NIHAR INFO 16(16.95)600
NILE LTD. 589.6(607.5)8954
NTL 4.02(4.25)27252
OIL COUNTRY 42.95(43.35)1883
PADMALAYA TE 7.09(7.46)38190
PALRED 96.2(101.5)8032
PANYAM CEMEN 57.95(60.8)8601
PENNAR STEEL 55.85(57.1)73144
PFL INFOTECH 5.77(5.77)2400
PHYTOCHEM I. 46.8(47.8)1766
PITTI LAMIN. 58.75(60.3)62143
POKARNA LTD 1160.8(1179.8)1076
PRAJAY ENGS. 7.65(7.75)4864
PREMIER EXPL 441.5(452.95)4607
PRISM CEMENT 107.85(111.15)6866
RAIN 137.4(139.8)460978
RAJ PACKAGIN 57.2(57.9)1061
RAJVIR IND 42.4(40.45)106
REG.CERAMIC 5.58(5.35)969
RESTILE CER. 5.14(5)1501
SAGAR CEM. 810(810.35)916
SAMKRG PIST. 259.7(253.75)4569
SAMPRE NUTRI 38.5(39)5209
SANGHI IND. 82.3(82.05)61074
SATVAH.ISPAT 35.55(35.75)2529
SAVEN TECHNO 22.8(22.65)4802
SIBAR AUTO 16.27(15.5)800
SMPL 1.54(1.61)35056
SMS PHARMACE 73(71.2)2343
SREE RAYALA 125.7(122.95)2848
STEEL EXCH 83.8(80.3)106255
SUJANA INDUS .96(.95)94580
SURANATP 4.63(4.61)11803
SURYACHAKRA 1.09(1.14)21142
SURYAMBA SP 62(63.45)1607
SURYAVA SPIN 9.1(9.57)2083
SURYLAK.COTT 96.05(97.25)23649
SUVEN LIFE S 161.45(164.55)48722
TAJ GVK HOTL 153.6(156.8)10613
TANLA 32.65(33)31450
TRANSCORP IN 19.2(19.25)5555
TRANSGENE BI 2.3(2.26)24820
TRANSPORT CO 272.55(273.65)7644
USHER AGRO 6.68(6.71)4174
VICEROY HOTE 16.7(17)8253
VIJAY TEXTIL 59.4(59.5)21952
VIMTA LABS 129.8(129.5)6164
VIRAT CRANE 38(38)720
VIRINCHI 69.7(77.4)248921
VISAKA IND. 515.15(520.55)23847
VISTA PHARMA 34.05(32.45)49030
VIVIMED LABS 100.3(104.25)151787
VST INDUS. 2719.75(2751.25)63
WATERBASE 121.2(121)292725
XLENERGY 1.85(1.8)210
YBRANTDIGI 6.35(6.53)93609
ZEN TECH 51.45(51.15)11492
ZENOTECH 45.3(46.4)14708

తంబీల క్యాంపు మళ్లీ మొదలు

- ఎడప్పాడిపై దినకరన్ తిరుగుబాటు
- 19 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్ వద్దకు
- ప్రభుత్వానికి తమ మద్దతు లేదని వెల్లడి
- ఆ వెంటనే పుదుచ్చేరిలో శిబిరం
- ఈపీఎస్ బలం నిరూపించుకోకుంటే అవిశ్వాసం: డీఎంకే

చెన్నై, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని అన్నాడీఎంకేలో రాజకీయ సంక్షోభం ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లతో రసకందాయంగా కొనసాగుతోంది. ఎన్నో చర్చలు... మరెన్నో సంప్రదింపుల తర్వాత సోమవారం ముఖ్యమంత్రి ఇ.పళని స్వామి... మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీరు సెల్వం చేతులు కలిపారు. దాంతో కొన్ని నెలల అన్నాడీఎంకే సంక్షోభానికి ముగింపు పడింది. అయితే, మంగళ వారం తెల్లారేసరికి కథ మళ్లీ మొదటికొచ్చింది. ఈపీఎస్... ఓపీఎస్‌లు కలిసి బహిష్కరించిన టీటీవీ దినకరన్ చక్రం తిప్పారు. తన వర్గంలో ఉన్న 19 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్‌ను కలిసి పళనిస్వామి ప్రభుత్వానికి తమ మద్దతు లేదని తేల్చి చెప్పారు. తామంతా ఎడప్పాడికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు గవర్నర్‌కు వేర్వేరుగా లేఖలు అందజేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరారు. "సీఎంను మార్చడం మీ చేతుల్లోనే ఉంది. దీనిపై నేనెలాంటి చర్యలు తీసుకోలేను" అని వారితో గవర్నర్ వ్యాఖ్యానించినట్లు వారు తెలిపారు. పార్టీ ద్రోహి ఓపీఎస్‌ను దరి చేర్చుకున్న ఈపీఎ‌స్‌కు సీఎం పదవిలో కూర్చునే అర్హత లేదని, సీఎంగా మరొకరిని మార్చాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని విలేకరులకు చెప్పారు. అలాగే అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పదవి నుంచి శశికళను తొలగిస్తే సహించబోమని, పార్టీకి ఆమె చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఇదంతా ముగిసిన తర్వాత దినకరన్ తన వర్గంలోని 19 మంది ఎమ్మెల్యేలను పుదుచ్చేరిలోని ఓ గెస్ట్‌హౌస్‌కు దినకరన్ తరలించారు. వీరేకాకుండా రెండాకుల గుర్తుపై గెలిచి సాంకేతికంగా అన్నాడీఎంకే ఎమ్మెల్యేలుగా చలామణి అవుతున్న మూడు చిన్న పార్టీలకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా దినకరన్‌కే మద్దతు పలికారు. కాగా, సోమవారం వరకూ దినకరన్ వెంట 22 మంది ఎమ్మెల్యేలు ఉండగా వారిలో 19 మంది మాత్రమే గవర్నర్‌ను కలిసేందుకు వచ్చారు. ఇక, అన్నాడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పదవి నుంచి శశికళకు త్వరలోనే ఉద్వాసన పలుకుతామని ప్రకటించిన రాజ్యసభ సభ్యుడు ఆర్.వైద్యలింగంను పార్టీ నుంచి తొలగిస్తున్నటు దినకరన్ ప్రకటించారు. దీనికి వైద్యలింగం కూడా ధీటుగానే స్పందించారు. తనను తొలగించడానికి దినకరన్ ఎవరని ప్రశ్నించారు. ఈ మొత్తం పరిణామాలపై డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పన్నీరు సెల్వం మాత్రం నోరు మెదపలేదు. తొలి నుంచి పన్నీరు సెల్వంతో ఉన్న ఎంపీ మైత్రేయన్ గవర్నర్‌తో సమావేశమయ్యారు. ఇక, బుధవారం అరియలూరులో జరిగే ఎంజీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఈపీఎస్, ఓపీఎస్‌లు బయల్దేరనున్నారు. వీరిద్దరూ కలిసి పాల్గొనే తొలి సభ ఇదే కావడం గమనార్హం.




పుదుచ్చేరిలో ఎమ్మెల్యేల క్యాంపు పెట్టిన రిసార్ట్ ఇదే; దినకరన్ నివాసం వద్ద ఆయన వర్గం ఎమ్మెల్యేలు

తమిళనాడు అసెంబ్లీలో బలాబలాలు

మొత్తం ఎమ్మెల్యేలు:	234
ఖాళీలు:	1
మేజిక్ మార్కు:	118
అన్నాడీఎంకే:	113
దినకరన్ వర్గం:	22
డీఎంకే:	89
కాంగ్రెస్:	8
ఐయూఎంఎల్:	1

రంగంలోకి డీఎంకే... సీఎంపై అవిశ్వాసం

పళనిస్వామి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు 22 మంది ఎమ్మెల్యేలు గవర్నర్‌కు లేఖలు అందజేసినందున సీఎం మెజారిటీ నిరూపించుకునేందుకు తక్షణం శాసనసభను సమావేశపరచాలని డీఎంకే నేత ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం గవర్నర్‌కు లేఖ రాశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తక్షణమే ఎడప్పాడి ప్రభుత్వాన్ని విశ్వాసపరీక్షకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ జోక్యం చేసుకోని పక్షంలో తామే అవిశ్వాసతీర్మానం ప్రవేశపెడతామని చెప్పారు. ఇక, అన్నాడీఎంకే వర్గాల విలీనం వెనుక బీజేపీ ప్రమేయం ఉందని సీపీఎం నేత ప్రకాష్‌కరత్ కోయంబత్తూరులో ఆరోపించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ వర్గాలు విలీనమయ్యాయని పేర్కొన్నారు.

నేడు టంగుటూరి జయంతి

- స్వగ్రామంలో కాంస్య విగ్రహం ఏర్పాటు
- రాష్ట్ర పండగగా ప్రకటించిన ప్రభుత్వం



వినోదరాయునిపాలెంలో టంగుటూరి విగ్రహ ఏర్పాట్లు

ఒంగోలు, అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరగనుంది. ఈ వేడుకలను అధికారికంగా జరపాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో అన్ని జిల్లాల్లో జయంతి కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రకాశం పంతులు సొంత జిల్లా అయిన ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. ఆ గ్రామంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. కాగా, తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్ష కలిగించిన నేతల్లో టంగుటూరి ప్రకాశం పంతులు గారు అగ్రభాగాన ఉంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడలో ఆయన ప్రకాశం పంతులుకు నివాళి అర్పించారు.

చంద్రన్న బీమాకు కేంద్ర పథకాల లింకు



న్యూఢిల్లీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): చంద్రన్న బీమా పథకానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి బీమా పరిహారాన్ని పెంచాలని ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ కోరారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సత్యవతితో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటుతోపాటు పీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని కోరినట్టు తెలిపారు. విశాఖపట్నంలో ఈఎస్‌ఐ ఆస్పత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిందని, దీనిలో కేంద్రం 500 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. అమరావతిలో ఈఎస్‌ఐ నిర్మాణానికి ప్రభుత్వం భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రిని నిర్మించడానికి ముందుకు రావాలని కోరినట్టు తెలిపారు. .

తునికి రైలు ఎందుకొచ్చింది?: వీహెచ్

న్యూఢిల్లీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాపు రిజర్వేషన్ ఉద్యమంలో భాగంగా గతేడాది తునిలో రైలు దగ్ధం ఘటనపై విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి సురేష్ ప్రభును మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంత రావు కోరారు. ట్రాక్‌పై నిరసన జరుగుతుందని తెలిసి కూడా రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను నడవడానికి ఎందుకు అనుమతి ఇచ్చిరని ప్రశ్నించారు. రైలు వచ్చే గంట ముందు ట్రాక్‌పై నిరసన ప్రారంభమైందని, అయినప్పటికీ రైలును నడవడానికి స్టేషన్ మాస్టర్ ఎలా అనుమతించారని అడిగారు. ఈమేరకు మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. 'అధికారులు కావాలనే రైలుకు అనుమతి ఇచ్చారా? ఈమేరకు వారిని ఎవరైనా ప్రభావితం చేశారా?' అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

సీటొచ్చినా.. మీరు చేరొద్దు!

- వైద్య విద్యార్థులపై కేంద్రం కొరడా
- సూపర్ స్పెషాలిటీ ప్రవేశాల్లో అన్యాయం
- కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయించి కూడా రద్దు
- ఇరుకున పడ్డ తెలుగు రాష్ట్రాల విద్యార్థులు
- అడ్డంకిగా.. 'ఆర్టికల్ 370 డీ'

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ కోర్సుల ప్రవేశాల్లో ఏపీ, తెలంగాణ వైద్య విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. స్పెషాలిటీ కోర్సుల్లో ప్రవేశాలకు కేంద్రం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఏపీ, తెలంగాణల నుంచి 64 మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా వివిధ కాలేజీల్లో సీట్లు పొందారు. వాటిలో చేరేందుకు సిద్ధమవుతున్న తరుణంలో.. కేంద్రం నుంచి ప్రత్యేకంగా లేఖలందాయి. ఏపీ, తెలంగాణ విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో సీటు వచ్చినా జాయిన్ కావద్దని వాటిలో స్పష్టం చేశారు. దీంతో కౌన్సెలింగ్ పూర్తయి సీటు కేటాయించిన తర్వాత కాలేజీల్లో చేరొద్దని ఎలా చెబుతారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో ప్రవేశాలకు కేంద్రం 'నీట్' నిర్వహించింది. నీట్ పరీక్ష నిర్వహణతోపాటు దేశవ్యాప్తంగా అన్ని వైద్య కాలేజీల్లోని సూపర్ స్పెషాలిటీ సీట్లను తామే భర్తీ చేస్తామని కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. అదే సమయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డీ పరిధిలోని ఏపీ, తెలంగాణల్లో ఉన్న మెడికల్ కాలేజీల్లోని సూపర్ స్పెషాలిటీ సీట్లను సైతం తామే భర్తీ చేస్తామని పేర్కొంది. అయితే, ఆర్టికల్ 371డీ పరిధిలో ఉన్న ఏపీ, తెలంగాణ మెడికల్ కాలేజీల్లో సీట్లు ఆయా రాష్ట్రాలకే కేటాయించాలని తెలుగు రాష్ట్రాల విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన హైకోర్టు కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చింది. దీంతో కేంద్రం మిగిలిన రాష్ట్రాల్లో సీట్ల భర్తీకి తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహించింది. ఈ కౌన్సెలింగ్‌లో ఇరు రాష్ట్రాలకూ చెందిన 64 మంది విద్యార్థులు దేశంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో సీట్లు పొందారు. మరోపక్క, నోటిఫికేషన్ ఇచ్చి, సీట్లు భర్తీ ప్రక్రియ ముగిసిన తర్వాత కేంద్రానికి తెలుగు రాష్ట్రాల్లో ఆర్టికల్ 371డీ అమలులో ఉన్న విషయం గుర్తుకు వచ్చింది. వెంటనే కౌన్సెలింగ్‌లో పొందిన అభ్యర్థుల సీట్లను రద్దు చేసింది.

కేంద్రానికి వర్సిటీల లేఖలు..

సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే ఏపీ, తెలంగాణాల్లో ఉన్న ఎన్టీఆర్, కాళోజీ హెల్త్ వర్సిటీలు 371డీ అంశాన్ని గుర్తు చేస్తూ కేంద్రానికి లేఖలు రాశాయి. మరోపక్క, కౌన్సెలింగ్ కోసం సీట్ల వివరాలను అందించాలని కేంద్రం ఈ కాలేజీలను కోరింది. కానీ, కాలేజీలు ఎలాంటి వివరాలనూ ఇవ్వలేదు. దీనివల్లే విద్యార్థులకు ఇబ్బందులు వచ్చాయని తెలుస్తోంది.

న్యాయం చేస్తాం: మంత్రి నడ్డా

తెలుగు రాష్ట్రాల వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యపై కేంద్ర మంత్రి నడ్డా స్పందించారు. మంగళవారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రికి ఆర్టికల్ 370డీసహా హైకోర్టులో పిటిషన్ విషయాన్ని వీసీ టి.రవిరాజు, విద్యార్థులు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి హైకోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూద్దామని అన్నారు. విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

కోర్సుల కొరత

దేశవ్యాప్తంగా డీఎంలో 1,323 సీట్లు, ఎంసీహెచ్‌లో 1,234 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏపీలో 49 డీఎం సీట్లు, 47 ఎంసీహెచ్ సీట్లు, తెలంగాణలో 74 డీఎం సీట్లు, 72 ఎంసీహెచ్ సీట్లు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో చాలా కోర్సులకు సీట్లు అందుబాటులో లేని కారణంగానే విద్యార్థులు దేశవ్యాప్తంగా అవకాశం కల్పించాలని కోరుతున్నారు.



అటవీశాఖ అధికారుల సమావేశంలో సీఎస్ దినేశ్‌కుమార్

వనం- మనం లక్ష్యాన్ని అధిగమించాలి

- వర్షాకాలం పూర్తయ్యేలోగా 25 కోట్ల మొక్కలు నాటాలి: సీఎస్

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 'వనం-మనం' కార్యక్రమం కింద 25 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యాన్ని ఈ వర్షాకాలం పూర్తయ్యేలోగా అధికమించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ అటవీ, పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతికశాఖలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ సుమారు 6 కోట్ల మొక్కలు నాటారని, మిగతా 19 కోట్ల మొక్కలను వర్షాకాలం పూర్తయ్యేలోగా నాటించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 23 శాతం భూభాగంలో అడవులు విస్తరించి ఉన్నాయని, వీటిని 33 శాతానికి పైగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నం జరుగుతోందన్నారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు వీలుగా రహదారులు, కార్యాలయాలు, సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పంచాయతీ తదితర అన్నిప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో ఉద్యమ స్థాయిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్యకార్యదర్శి అనంత రాము మాట్లాడుతూ తమ శాఖలో 50 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దాని వల్ల పర్యవేక్షణకు ఇబ్బంది ఎదురవుతోందన్నారు. వెంటనే ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారులూ బడి బాటపట్టండి!

- మరుగుడ్ల నిర్వహణ మెరుగుపడాలి: సీఎస్

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ అధికారులు తరచూ పాఠశాలలకు వెళ్లి వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్తేనే సమస్యలకు పరిష్కార మార్గాలు దొరుకుతాయని తెలిపారు. మంగళవారం సచివాలయంలో విద్యాశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో ఇప్పటికీ పూర్తిస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం, పూర్తయిన చోట నిర్వహణ సరిగా లేకపోవడంపై సీఎస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలకు మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యత అప్పగించాలని సూచించారు. ఈ విషయంలో పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రమాణాలు పాటించని ఎయిడెడ్ పాఠశాలలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏజన్సీల్లో ఐటీడీఏల పనితీరు మెరుగుపడితేనే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సీఎస్ స్పష్టం చేశారు.

పోలవరం అంచనా 58 వేల కోట్లు!

- త్వరలో ప్రాజెక్టు అథారిటీకి అందజేత

అమరావతి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు తుది అంచనా రూ.58,319.06 కోట్లకు చేరుకుంది. 2013 భూ సేకరణ చట్టం నేపథ్యంలో.. భూ సేకరణ, సహాయ పునరావాస కార్యక్రమానికి.. రూ.33,858.45 కోట్లను చెల్లించాల్సి వస్తోంది. అంటే.. ప్రాజెక్టులో సగానికిపైగా వ్యయం భూ సేకరణకే ఖర్చు కానుంది. ఇక హెడ్‌వర్క్స్ పనుల అంచనా రూ.11,637.98 కోట్లు, ఎడమ ప్రధాన కాలువ నిర్మాణ అంచనా రూ.4,960.83 కోట్లు, కుడి ప్రధాన కాలువ నిర్మాణ అంచనా రూ.3656.14 కోట్లు, పవర్ హౌస్ నిర్మాణానికి రూ.4.205.66 కోట్లుగా జల వనరుల శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు అంచనాకు వచ్చారు. ఈ అంచనాలను రాష్ట్ర జల వనరుల శాఖ అధికారికంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీకి పంపనుంది. అనంతరం దీనిపై తుది నిర్ణయం వెలువడనుంది.

దోస్తీ నిజమేనా?

మేయర్ ఎన్నిక క్యాంపు ఖర్చు కృష్ణసింగ్‌దేనా?

నెల్లూరు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): క్రికెట్ బుకీలతో పరిచయం ఉందా? కృష్ణసింగ్‌తో సంబంధాలు ఏమిటి? మేయర్ ఎన్నికల సమయంలో కార్పొరేటర్ల గోవా క్యాంపు ఖర్చు భరించింది కృష్ణసింగేనా? గంటలకొద్దీ అతడితో ఫోన్‌లో ఏం మాట్లాడారు? ఎన్నికల ఫండ్ ఏమైనా ఇచ్చాడా? అంటూ నాలుగున్నర గంటలపాటు నెల్లూరు రూరల్, నగర వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనీల్‌కుమార్ యాదవ్‌లపై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించారు. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాల్లో బుకీలు, పంటర్లు విచారణ అనంతరం మరింత సమాచారం సేకరించేందుకు పోలీసులు ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే కోటంరెడ్డి జిల్లా ఉదయం, అనీల్ మధ్యాహ్నం ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. మొదట మూడు గంటలపాటు కోటంరెడ్డిని, ఆతర్వాత ఒకటిన్నర గంటపాటు అనీల్‌ను విచారించారు. ఏఎస్పీ శరత్‌బాబు నేతృత్వంలో ఈ విచారణ సాగింది. అనంతరం ఈ నెల 27న మరోసారి విచారణకు హాజరుకావాలని పోలీసులు ఎమ్మెల్యేలను ఆదేశించారు.

కోటంరెడ్డికి ప్రశ్నల పరంపర

మీ పేరేంటి, మీ భార్య, తండ్రి పేర్లు, ఎక్కడ ఉంటారు? అంటూ మొదట ప్రశ్నలు సంధించి వివరాలు రాబట్టారు. ఆ తర్వాత క్రికెట్ బెట్టింగ్‌లో సంబంధాలపై ఆరా తీశారు. క్రికెట్ బుకీలు తెలుసా కృష్ణసింగ్‌తో పరిచయం ఉందా అని ప్రశ్నించగా, అతడితో కొద్దిపాటి పరిచయం మాత్రమే ఉందని, క్రికెట్ బెట్టింగ్‌లతో ఏమాత్రం సంబంధాలు లేవని, బుకీలు ఎవరో తెలియదని కోటంరెడ్డి సమాధానం ఇచ్చారు. ఎల్ఎస్ఆర్ (లేబూరు శ్రీధర్‌రెడ్డి) ఎవరో తెలుసా అన్న ప్రశ్నకు బాల్య స్నేహితుడని, బంధువు కూడా అవుతాడని చెప్పారు. 2014లో జరిగిన మేయర్ ఎన్నిక సమయంలో వైసీపీ కార్పొరేటర్ల గోవాలో క్యాంపు ఖర్చు కృష్ణసింగే పెట్టాడా అని అడగగా.. మేయర్ అబ్దుల్ అజీజ్ పారిశ్రామికవేత్త అని, ఆ ఖర్చంతా ఆయనే భరించారని సమాచారం ఉందన్నారు. కృష్ణసింగ్‌తో గంటలు గంటలు ఫోన్‌లో ఏం మాట్లాడేవారని పోలీసులు ప్రశ్నించారు. తాను ఎప్పుడు మాట్లాడినా నిమిషంలోపేనని, కావాలంటే కాల్‌లిస్టు పరిశీలించవచ్చని కోటంరెడ్డి అన్నారు. కృష్ణసింగ్‌తో ఆర్థిక లావాదేవీలు జరిపారా అన్న ప్రశ్నకు అలాంటిదేమీ లేదని చెప్పారు. ఎల్ఎస్ఆర్ ఆఫీ‌సుకి ఎవరెవరు వస్తారు? అక్కడ ఏం జరుగుతుందని ప్రశ్నించారు. బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిపై ప్రశ్నలకు తనకు ముఖ్య అనుచరుడేనని ఆ తరువాత సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్దన్‌రెడ్డికి కూడా అత్యంత ముఖ్యుడని చెప్పారు. ఇలా మూడు గంటలపాటు ప్రశ్నల పరంపర కొనసాగింది.




విచారణ కోసం ఎస్పీ కార్యాలయంలోకి వెళ్తున్న ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనీల్‌కుమార్ యాదవ్

ఎన్నికల ఫండ్ ఇచ్చాడా?

మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎమ్మెల్యే అనీల్‌ను విచారించారు. 2014 ఎన్నికలకు కృష్ణసింగ్ ఫండ్ ఇచ్చాడా అని ప్రశ్నించారు. తాను ఎవరి వద్ద రూపాయి కూడా తీసుకోలేదని అనీల్ చెప్పారు. ఎల్ఎస్ఆర్ ఆఫీసుకు వెళుతుంటారా? అని ప్రశ్నించగా.. ఆయనతో పరిచయం ఉన్న మాట వాస్తవమేనని, కానీ ఎప్పుడూ ఆయన ఆఫీసుకు వెళ్లలేదని తెలిపారు. కృష్ణసింగ్ తెలుసా అన్న ప్రశ్నకు నగర ఎమ్మెల్యేగా ఎన్నో కార్యక్రమాలకు వెళుతుంటానని, వాటిల్లో కనిపిస్తే కృష్ణసింగ్‌తో మాట్లాడి ఉండవచ్చని, వ్యక్తిగత సంబంధాలు మాత్రం లేవని చెప్పారు. బెట్టింగ్ లావాదేవీలు జరిపారా అని ప్రశ్నించగా.. ఎవరైనా ఒక్క లక్ష తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనని తెలిపారు.

27న మరో సారి విచారణ

మంగళవారం వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, అనీల్‌ను విచారించిన పోలీసులు వారిని మరోసారి ఈ నెల 27న విచారణకు రావాలని ఆదేశించారు. కాగా, విచారణ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ తర్వాత ఎమ్మెల్యేలను అరెస్టు చేస్తారని ప్రచారంతో వైసీపీ నేతల్లో ఉత్కంఠ కొనసాగింది.

ఇది రాజకీయ ప్రత్యర్థుల కుట్ర: కోటంరెడ్డి

నెల్లూరు జిల్లా నుంచి క్రికెట్ బెట్టింగ్‌లను తరిమికొట్టేందుకు తాను ముందుంటానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఎస్పీ మూడు సార్లు ఎమ్మెల్యేల ప్రమేయం లేదని చెప్పిన తర్వాత నోటీసులు పంపించడం చూస్తుంటే ఇందులో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు.

నాకు సంబంధం లేదు: అనీల్‌కుమార్

క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో తనకు సంబంధం లేదని ఎమ్మెల్యే అనీల్‌కుమార్ అన్నారు. తాను తప్పు చేయలేదని నెల్లూరు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు నమ్మితే చాలని అన్నారు. ప్రధాన బుకీల్లో సూళ్లూరుపేటకు చెందిన అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఒక్కడే వైసీపీ నేత ఉన్నాడని, మిగిలిన ప్రధాన బుకీలంతా టీడీపీ నేతల అనుచరులేనని చెప్పారు.

కాకినాడలో 16 మంది అదుపులోకి..

కాకినాడ క్రైం, ఆగస్టు 22: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ క్రైం పోలీసులు మంగళవారం 16 మంది క్రికెట్ బుకీలను అదుపులోకి తీసుకున్నారు. వీరు స్థానిక మాజీ ఎమ్మెల్యే అనుచరులుగా ప్రచారం జరుగుతోంది. నిందితుల వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. కాకినాడ సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. బుకీల వెనుక బడా బాబుల ప్రమేయం ఉందని ప్రచారం జరుగుతోంది. క్రైం డీఎస్పీ ఎ.పల్లపురాజును బుకీల వివరాలు అడగ్గా బుకీలు ఎవరని ఆయన ఎదురు ప్రశ్న వేయడం గమనార్హం. ఏ విషయమైనా ఎస్పీ విశాల్ వద్ద సమాచారం తీసుకోవాల్సిందిగా ఆయన మీడియాకు సూచించారు.

బాబోయ్ బ్యాంక్ ఉద్యోగం

- పెరిగిన పనిభారం.. ఉద్యోగులు బెంబేలు
- మానసిక ఒత్తిడితో ఆరోగ్య సమస్యలు
- సెలవు రోజుల్లోనూ తప్పని సేవలు

(ఆంధ్రజ్యోతి-బిజినెస్ డెస్క్)

బ్యాంకు ఉద్యోగమంటే.. అదో గొప్ప! ఉదయం 10 నుంచి 5 దాకానే పని.. బోలెడన్ని సెలవులు.. కడుపులో చల్ల కదలకుండా దర్జాగా కరెన్సీ కట్టల మధ్య కూర్చుని చేసే ఉద్యోగమనే భావన!! బ్యాంకులో ఉద్యోగం వస్తే ఇక జీవితంలో స్థిరపడినట్టేనని భావించేవారు. కానీ అదంతా గతం. ఇప్పుడు ఏ బ్యాంకు ఉద్యోగిని కదిలించినా.. 'బాబోయ్ బ్యాంకు ఉద్యోగం' అనే పరిస్థితి. క్లరికల్ స్థాయిలో కొంతవరకూ ఫర్వాలేదుగానీ.. మేనేజర్, ఆపైస్థాయిలోని అధికారులకు క్షణమైనా విశ్రాంతి దొరకని దుస్థితి. వారి పనివేళలు 'టెన్ టు ఫైవ్' అనే సంగతి మరిచిపోయి చాలాకాలమే అయింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లా వారికీ టార్గెట్లు.. లక్ష్యాలను అందుకోలేకపోతే చీవాట్లు.. పనితీరు మదింపుపై ప్రభావం.. ఇలా ఎన్నో సమస్యలు. బ్యాంకింగ్ విధులకన్నా.. మ్యూచువల్ ఫండ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ఇలా నాన్-బ్యాంకింగ్ విధుల భారమే వారిపై అధికంగా పడుతోంది. టెక్నాలజీ, ఆటోమేషన్ కారణంగా పనిభారం తగ్గాల్సింది పోయి మరింత పెరుగుతోంది. దీంతో బ్యాంకు ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తీవ్రమైన ఒత్తిడి కారణంగా ఆరోగ్య సమస్యలూ పెరుగుతున్నాయి. దీనిపై బ్యాంకింగ్ ఉద్యోగుల సంఘాలు కూడా తీవ్రమైన ఆందోళనతో ఉన్నాయి.

నోట్ల రద్దు నరకం..

ప్రధాని మోదీ ఏమంటూ నోట్ల రద్దు ప్రకటించారోగానీ.. నాటి నుంచి బ్యాంకు ఉద్యోగుల కష్టాలు రెట్టింపయ్యాయి. గత ఏడాది నవంబరు 8న తీసుకున్న ఆ నిర్ణయం ఆ తర్వాత కనీసం 3 నెలలపాటు వారి సహనాన్ని పరీక్షించింది. ఒక వైపు పాత నోట్ల డిపాజిట్లు... మరోవైపు కొత్త నోట్ల పంపిణీ.. వందలు వేల సంఖ్యలో తరలివచ్చిన వినియోగదారులకు సేవలు అందించేందుకు గంటల తరబడి పనిచేయాల్సిన పరిస్థితి. నగదు కొరతతో వేడెక్కిన కస్టమర్లు నోటికి వచ్చిన 'దీవెన'లతో ఆశీర్వదిస్తున్నా పడాల్సి రావడం వారికి నరకాన్నే చూపింది. దేశవ్యాప్తంగా పలువురు బ్యాంకు ఉద్యోగులు ఈ ఒత్తిడి దెబ్బకు ఐసీయూల పాలయ్యారంటే అతిశయోక్తి కాదు. రోజుకు 100 మంది కస్టమర్లను తట్టుకునే సామర్థ్యం ఉన్న బ్యాంకులు 1000-1500 మంది కస్టమర్లకు జవాబు చెప్పుకోవాల్సిన పరిస్థితి. దాన్ని అధిగమించేందుకు.. రోజుకు కనీసం 12 గంటలు పనిచేశారు. పెరిగిన పనిభారాన్ని తట్టుకోవడానికి చాలా మంది సిబ్బంది రోజూ రాత్రి ఎనిమిది గంటల వరకూ పని చేయాల్సి వస్తోందని ఆలిండియా ఆంధ్రా బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐఏబీఏఈయూ) ప్రధాన కార్యదర్శి టి.రవీంద్రనాథ్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ భారం మరింత ఎక్కువగా ఉంది.

సిబ్బంది కొరత

పని భారం పెరిగి పోతున్నా ప్రభుత్వ రంగ బ్యాంకు(పీఎస్‌బీ)ల్లో నియామకాలు మాత్రం అందుకు తగ్గట్టు లేవు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని బ్రాంచ్‌ల్లో బ్రాంచ్ మేనేజర్, క్లర్కే అన్ని పనులూ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు ఆంధ్రా బ్యాంకుకు ఉన్న మొత్తం 2,900 శాఖల్లో దాదాపు 700 శాఖల్లో ఇదే పరిస్థితి. మిగతా పీఎస్‌బీల్లోనూ దాదాపుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కలిపి ప్రస్తుతం దాదాపు 12 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. ఇంకా దాదాపు మూడు లక్షల మంది సిబ్బంది అవసరం ఉందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. యాజమాన్యాలు మాత్రం కంప్యూటరీకరణ, డిజిటల్ బ్యాంకింగ్ పేరుతో నియామకాలు పెంచేందుకు ఇష్టపడడం లేదు. రిటైరైన వారి స్థానంలో కొత్త నియామకాలు లేకపోవడంతోపాటు.. రోజూ 15 శాతం ఉద్యోగులు వివిధ కారణాలతో సెలవుల్లో ఉండటం వల్ల సిబ్బందిపై పని భారం మరింత పెరుగుతోందని 'అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం' ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు చెప్పారు.

నాటి ఓటీ నేటికీ ఇవ్వలేదు

అదనపు పనిగంటలతో పాటు అదనపు పనులు చేసినా చెల్లింపులకు వచ్చేసరికి బ్యాంకింగ్ ఉద్యోగులకు నిరాశే మిగులుతోంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత అన్ని బ్యాంకుల్లో సిబ్బంది, రోజుకు మూడు నాలుగు గంటలు అదనంగా పని చేశారు. ఇందుకు ఓవర్ టైమ్ అలవెన్స్ చెల్లిస్తామని ప్రభుత్వం, ఆర్‌బీఐ ప్రకటించాయి. అయితే దీనికి సంబంధించి ఇప్పటి వరకూ ఏ బ్యాంకు సిబ్బందికీ పైసా కూడా అందలేదు. ఒక్క ఆంధ్రా బ్యాంక్ సిబ్బందికే ఈ ఓటీ రూ.3 కోట్ల వరకు అందాల్సి ఉందని సమాచారం.

జీతాల పెంపు అరకొరే..

"బ్యాంకుల ఆపరేటింగ్ లాభాలు ఏటా బాగానే పెరుగుతుంటాయి. కానీ.. ఆ లాభాల్లో కొంతమొత్తాన్ని 'నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్' లోటు పూడ్చటానికి మళ్లిస్తున్నారు. లాభాలు తగ్గినట్టుగా చూపించి మా జీతాల పెంపులో కోత పెడుతున్నారు" అని ఒక బ్యాంక్ మేనేజర్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలోనే.. కోట్ల రూపాయలను ఎగవేసిన వారిని నేరగాళ్లుగా ప్రకటించి బకాయిలు వసూలు చేయాలని, లాభాలను ఎన్‌పీఏలకు మళ్లించి జీతాల పెంపులో కోత పెట్టొద్దని యూనియన్లు కోరుతున్నాయి.

'నంది' దక్కేదెవరికి?

పట్టణ రహదారుల్లో సైకిల్ సవారీ.. గ్రామాల్లో హోరాహోరీ

(నంద్యాల నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

నంద్యాల గత నెల రోజులుగా రాజకీయ రణక్షేత్రాన్ని తలపించింది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీల అంగ, అర్థ బల ప్రదర్శనకు వేదికైంది. ఎత్తులు-పైఎత్తులు, సవాళ్లు-ప్రతిసవాళ్లతో వీధులు దద్దరిల్లాయి. శ్రుతిమించిన స్వరాలు.. కాల్చి చంపడందాకా వెళ్లాయి. అభ్యర్థులు, వివాదాలు, అభివృద్ధి, వర్గ రాజకీయాలు.. అన్నీ స్థానికమే అయినా పోరు మాత్రం రాష్ట్రవ్యాప్తమైంది. విపక్ష నేత విద్వేష భాష కారణంగా జాతీయ స్థాయిలోనూ చర్చ రేకెత్తించిన నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు బుధవారం తమ తీర్పును ఓటింగ్ యంత్రాల్లో నిక్షిప్తం చేయనున్నారు. 28న ఫలితం వెలువడనుంది.

మద్దతులో మార్పులు..

సామాజికవర్గాల పొందిక, గత ఎన్నికల ఫలితాల కోణంలో చూస్తే వైసీపీకి ఇది కాస్త అనుకూలమైన నియోజకవర్గమే. ముస్లింలు, క్రైస్తవులు, బలిజలు, రెడ్లు, ఎస్సీలు, వైశ్యులు ఎక్కువగా ఉన్నారు. ఈ వరుసలో బలిజలు, వైశ్యుల్లో టీడీపీకి మద్దతు ఎక్కువ. మిగిలిన వర్గాల్లో మెజారిటీ సంఖ్య వైసీపీ వైపు ఉండేవారు. టీడీపీకి సాంప్రదాయిక ఓటుబ్యాంకు అయిన బీసీలు ఇక్కడ తక్కువే. 2014లో వైసీపీ తరపున పోటీ చేసిన భూమా నాగిరెడ్డి 3,610 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.



పోలైన ఓట్ల మోతాదు (1.75 లక్షల ఓట్లు)తో పోలిస్తే ఈ మెజారిటీ నామమాత్రమే. అయితే నంద్యాల పట్టణంతో సహా అంతటా వైసీపీకే మెజారిటీ వచ్చింది. అప్పటి టీడీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిపై భూమాకు నంద్యాల రూరల్ మండలంలో 2,380 ఓట్ల ఆధిక్యం లభించింది. గోస్పాడు మండలంలో 699 ఓట్లు, నంద్యాల పట్టణంలో అతి తక్కువగా 196 ఓట్ల మెజారిటీని భూమా సాధించారు. వర్గ సమీకరణలపరంగా ఉన్న సానుకూలతే అప్పట్లో ఆయనకు వరమైంది. గ్రామాల్లో బలమైన రెడ్డి వర్గంలో ఎక్కువ భాగం, ఎస్సీల్లో ఎక్కువ మంది వైసీపీకి అనుకూలం కావడంతో మెజారిటీ వచ్చింది. భూమా టీడీపీలో చేరాక.. ఆయన మరణం తర్వాత సామాజిక-వర్గ సమీకరణల్లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే.. నంద్యాలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు మరో ఎత్తు. అభివృద్ధి నినాదంతో పట్టణ ఓటర్లు అధికార పక్షం వైపు మొగ్గుతున్నట్లు కనబడుతోంది. గోస్పాడులో వైసీపీకి మొగ్గ కనిపిస్తుండగా నంద్యాల రూరల్‌లో హోరాహోరీగా ఉంది.

అభివృద్ధికి రెండు వైపులా

నంద్యాల ఉప ఎన్నిక షెడ్యూల్ రాకముందే రూ.2158 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రకటించింది. ఇది అసాధారణం. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ బాగు, కుందూ నది ప్రక్షాళన, పేదల కోసం 13 వేల ఇళ్లకు శ్రీకారం వంటి పనులతో 'బిగ్ బ్యాంగ్' తరహా చర్చకు టీడీపీ తెరలేపింది. అదే సమయంలో సీఎంని నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పు లేదని, ఉరి తీయాలని, బట్టలూడదీయాలని జగన్ చేసిన వ్యాఖ్యలతో కలకలం రేగింది. అయితే టీడీపీ గెలిస్తే పనులు పూర్తవుతాయన్న ఆశాభావంతో ఇక్కడి వారు ఉన్నారు.

బలిజ, వైశ్య వర్గాలు టీడీపీవైపు ఉండడమే దీనికి కారణం. వైసీపీ గత కొంత కాలంగా బీజేపీకి దగ్గరవుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలను కలవడం, బీజేపీ ప్రతిపాదించిన రాష్ట్రపతి అభ్యర్థి కోవింద్‌కు మద్దతివ్వడం, బీజేపీతో జట్టుకట్టడానికి బళ్లారి మైనింగ్ కింగ్ గాలి జనార్దన్‌రెడ్డి ద్వారా జగన్ మంతనాలు జరుపుతున్నట్లు వచ్చిన వార్తలు మైనారిటీల్లో అనుమానం రేకెత్తిస్తున్నాయి. శిల్పా కు గతంలో ముస్లిం వర్గాలతో ఉన్న పాత పంచాయితీ దీనికి తోడైంది. గత ఎన్నికల్లో క్రియారహితంగా ఉన్న టీడీపీ ముస్లిం నేతలను సీఎం చంద్రబాబు రంగంలోకి దింపారు. పట్టణంలో అభివృద్ధి పనుల ప్రభావం కూడా ఈ వీరిపై బాగా పనిచేస్తోంది. దీనికి తోడు కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదిర్ చీల్చే ఓట్లు వైసీపీకి అధిక నష్టం చేస్తాయని అంచనా. బలిజ, వైశ్య వర్గాల్లో మెజారిటీ టీడీపీ వైపే ఉన్నారని, దళిత క్రైస్తవులు, ఇతర క్రిస్టియన్లలో ఎక్కువ మంది వైసీపీకి మద్దతిస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రెడ్లలో ఎక్కువ మంది వైసీపీ వైపు మొగ్గచూపుతున్నారని, బీసీల్లో సింహభాగం టీడీపీవైపేనని చెబుతున్నారు.

అభ్యర్థుల బలాబలాలు

శిల్పాకు నియోజకవర్గంలో తనకంటూ సొంత వర్గముంది. అదే ఆయనకు బలం కూడా. ముస్లింలలో ఒక వర్గం ఆయనపై గుర్రుగా ఉంది. ఆయన ముఖ్య అనుచరుల కారణంగా మరికొన్ని వర్గాల్లోనూ కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. జగన్ ప్రచారం తనకు కలిసి వస్తుందని నమ్ముకున్నారు. ఇక టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి రాజకీయాలకు పూర్తిగా కొత్త. పాత వ్యతిరేకతలు లేకపోవడం సానుకూలాంశం. టీడీపీ యంత్రాంగం మొత్తం ఆయనకు దన్నుగా నిలబడింది. ఈ ఉప ఎన్నికలో రూ.2 వేల నోటుకు మహా డిమాండ్ ఏర్పడింది. ఎంత పంచినా ఇంకా అడుగుతున్నారనే మాట పార్టీల నేతల నుంచి వినవచ్చింది.

అటువారిటు... ఇటువారటు..!

సాంకేతికంగా చూస్తే ఈ సీటు వైసీపీది. రాజకీయంగా తెలుగుదేశానిది. నాగిరెడ్డి మరణంతో ఖాళీ అయిన ఈ నియోజకవర్గం తమదంటే తమదంటూ దాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు రెండు పార్టీలూ అన్ని అస్త్రాలూ వినియోగించాయి. 2014లో టీడీపీ తరపున పోటీ చేసిన శిల్పా మోహన్‌రెడ్డి ఇప్పుడు వైసీపీ అభ్యర్థి భూమా వారసుడిగా ఆయన అన్న కొడుకు బ్రహ్మానంద రెడ్డి టీడీపీ తరపున బరిలో ఉన్నారు. అటు వర్గం ఇటు.. ఇటు వర్గం అటు.. కావడంతో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. నియోజకవర్గంలోని 2,18,858 మంది ఓటర్లలో 65.17% (1,42,628 మంది) నంద్యాల పట్టణ వాసులే. అందులో ముస్లిం, బలిజ, వైశ్య, ఎస్సీ వర్గాలవి సింహభాగం. నంద్యాల గ్రామీణ మండలంలో 47,386, గోస్పాడు మండలంలో 28,844 ఓట్లు ఉన్నాయి.

గెలుపుపై ధీమాగా ఉన్న టీడీపీ.. ఈ దఫా 85 శాతానికి పైగా పోలింగ్ జరుగుతుందని ఆశిస్తోంది.

మెజారిటీ మైనారిటీలేదే!

నంద్యాల పట్టణంలో ఓట్లపరంగా ముస్లింలు అగ్రస్థానంలో ఉన్నారు. గెలుపోటములనే కాదు... మెజారిటీని కూడా శాసించే స్థాయిలో ఉన్నారని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో బీజేపీతో కలి సి టీడీపీ పోటీ చేసింది. ఆ కూటమికి వ్యతిరేకంగా బరిలోకి దిగిన వైసీపీకి మైనారిటీలు ఓటేశారని అన్ని పార్టీలూ చెబుతున్నాయి. అయినా పట్టణంలో ఆ పార్టీకి 196 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చింది.

ఇతర ప్రభావాలు..

గోస్పాడు మండలం యాళ్లూరులో 5,800 ఓట్లు ఉంటాయి. ఆరంభంలో ఇక్కడ తనకు భారీ మెజారిటీ ఖాయమని వైసీపీ ఆశలు పెట్టుకుంది, అయితే గంగుల ప్రతాపరెడ్డి టీడీపీలో చేరడంతో ఈ ఆధిక్యానికి గండిపడే సూచనలున్నాయి. ఈ ఊర్లో గంగుల అనుయాయులే అధికం. ఉప ఎన్నికను ప్రభావితం చేసే అంశాల్లో మరో ప్రధానమైనది మహిళా శక్తి. నియోజకవర్గం ఓటర్లలో పురుషుల (1,07,778 మంది) కంటే మహిళలే (1,11,018) ఎక్కువ. మంత్రి అఖిలప్రియ నిర్వహించిన ప్రచారం ప్లస్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

కాకినాడలో ప్రచార హోరు

- వేడెక్కిన వాతావరణం
- అభివృద్ధే టీడీపీ నినాదం
- వైసీపీకి క్రికెట్ బుకీల బెడద

కాకినాడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ప్రచారం పర్వం ఓవైపు హోరెత్తుతుండగా, వ్యూహప్రతివ్యూహాలతో రెండు ప్రధాన పక్షాల నాయకులు మునిగితేలుతున్నారు. కార్పొరేషన్‌ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని టీడీపీ, వైసీపీ పట్టుదలతో ఉన్నారు. టీడీపీ-బీజేపీ తరపున ఉభయ పార్టీల మంత్రులు., కీలక నేతలు, వైసీపీ ముఖ్య నాయకులంతా ఇక్కడే మోహరించారు. టీడీపీ విజయానికి మంత్రి యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో వ్యూహాలు రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారు. ఎన్నికలు జరిగే 48 డివిజన్లలో 39 చోట్ల టీడీపీ, 9 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు బరిలోకి దిగారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, పైడికొండల మాణిక్యాలరావు, బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు తదితరులు కాకినాడలోనే మకాం వేశారు. టీడీపీ ఒక్కో డివిజన్‌కు ఒక్కో ఎమ్మెల్యేని, ఐదు డివిజన్లకో మంత్రిని ఇన్‌చార్జిగా నియమించారు. డివిజన్ల వారీగా టీడీపీ నేతలు సూక్ష్మ ప్రణాళికను అమలు చేస్తున్నారు. ప్రభావిత వర్గాలతో ఆయా నాయకులతో మాట్లాడిస్తున్నారు. వైఎస్ సీఎంగా ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే భూకబ్జాలు, అరాచకాలపై టీడీపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రచారం ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి నిర్వహిస్తున్నారు. రెండుసార్లు సర్వే చేయించి.. ఆ నివేదికల ఆధారంగా బలహీనతలను అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో ఇబ్బందులను చక్కబెట్టేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆ పార్టీ నుంచి బొత్స సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, లక్ష్మీపార్వతి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులను కాకినాడ రప్పించారు. కొన్ని చోట్ల వైసీపీ, బీజేపీ, టీడీపీ అభ్యర్థులకు రెబెల్స్ ఆందోళన కలిగిస్తున్నారు.

క్రికెట్ బుకీల బెడద..

వైసీపీ అభ్యర్థులకు క్రికెట్ బుకీల బెడద పట్టుకుంది. మంగళవారం కాకినాడలో పోలీసులు బుకీ ముఠాకు చెందిన 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో వైసీపీ కీలక నేత ముఖ్య అనుచరులు ఉండడంతో ఆ పార్టీ అభ్యర్థులంతా ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రభావం తమపై పడుతుందేమోనని భయపడుతున్నారు.

అల్లర్లు సృష్టిస్తారు.. అప్రమత్తంగా ఉండండి

- నంద్యాల ప్రజలకు మంత్రి ఆనంద్‌బాబు సూచన
- జగన్ తప్పుచేశావ్: డొక్కా
- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కరువు: ప్రత్తిపాటి

గుంటూరు, కాకినాడ సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): 'వైసీపీ అధినేత జగన్ 15 రోజులపాటు నంద్యాలలో మకాంవేసి అన్ని కులాలు, వర్గాలను రెచ్చగొట్టారు. పోలింగ్ సమయంలో ఆ పార్టీ అల్లర్లు సృష్టించే అవకాశం ఉంది. ప్రజలు అప్రమంతంగా ఉండాలి.' అని మంత్రి నక్కా ఆనందబాబు సూచించారు. మంగళవారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ తీరు సరిగాలేదని, ఆయన వైసీపీ పక్షపాతిగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. 'జగన్ తప్పు చేశావ్, రాజకీయ సంప్రదాయలకు తిలోదకాలు వదిలి, తల్లిదండ్రులు లేని పిల్లలపై పోటీకి పెడతావా' అని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మండిపడ్డారు. జగన్ అధికార కాంక్షతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాజధానిలేని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి కష్ట పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలు తాము వాడుతున్న భాషపై ఆత్మవిమర్శ చేసుకోవాలని, ముఖ్యంగా ఎమ్మెల్యే రోజా తీరు చూసి మహిళాలోకం సిగ్గుపడుతున్నదని అన్నారు. కాకినాడలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు దొరకరని అన్నారు. నంద్యాల, కాకినాడలలో ఓట్లు అడిగే అర్హత, హక్కు వైసీపీకి లేదన్నారు. నంద్యాలలో వైసీపీ ఓడిపోతుందని, కాకినాడలో తుడిచిపెట్టుకుపోతుందని చెప్పారు. ప్రజలను అభద్రతకు గురిచేస్తూ.. గూండాయిజానికి దిగుతూ వైసీపీ నేతలు అరాచకాలు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతమైన కాకినాడలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తేనే చర్య

- వైసీపీ పోలింగ్ ఏజెంట్ల పిటిషన్‌పై హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): పోలీసులు తమను అక్రమ కేసుల్లో నిర్బంధించి అరెస్టులు చేయకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి తరపు పోలింగ్ ఏజెంట్లు ఎం.విజయశేఖర్‌రెడ్డి మరో 44 మంది దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. పిటిషనర్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకోవచ్చని, లేనిపక్షంలో వారిని అరెస్టు చేయరాదని స్పష్టం చేసింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరాం మంగళవారం ఆదేశాలు జారీచేశారు. వైసీపీ తరపున ఏజెంట్లుగా తమ దరఖాస్తులు ఇచ్చిన తర్వాత పోలీసులు జోక్యం చేసుకుని తమను బెదిరిస్తున్నారని, వైసీపీ ఏజెంట్లుగా ఎవరూ ఉండకుండా చేసేందుకే ఇలా వ్యవరిస్తున్నారని ఆరోపిస్తూ... శిల్పా మోహన్‌రెడ్డి పోలింగ్ ఏజెంట్లు హైకోర్టును ఆశ్రయించారు.

అత్యవసరంగా విచారించలేం

- నంద్యాలలో పొరుగు జిల్లాల నాయకుల పిటిషన్‌పై హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నంద్యాల ఉప ఎన్నికలు జరుగుతున్నందున ఇతర జిల్లాల నుంచి వచ్చిన రాజకీయ నాయకులందరూ జిల్లా విడిచి వెళ్లాలంటూ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని అత్యవసరంగా లంచ్ మోషన్‌లో వినాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. రెగ్యులర్ విధానంలో దాఖలు చేస్తే విచారణ చేపడతామని తెలిపింది. పిటిషన్‌లో ఎన్నికల సంఘం కార్యదర్శి, సీఈవో, కడప జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రతివాదులుగా చేర్చారు. పొరుగు జిల్లాలకు చెందిన రాజకీయ నాయకులు జిల్లా విడిచి వెళ్లాలని సీఈవో జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టత లోపించిందని, అందరూ వెళ్లాలని చెప్పడం సరికాదని పిటిషన్‌లో పేర్కొన్నారు.



భన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

నిబంధనలకు విరుద్ధంగా జగన్ మీడియా ప్రసారాలు

- ఎన్నికల కమిషన్‌కు టీడీపీ ఎంపీల ఫిర్యాదు

హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా నంద్యాల ఉప ఎన్నికలో జగన్ మీడియా కార్యక్రమాలు, వార్తలు ప్రసారం చేస్తోందంటూ టీడీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. టీడీపీ ఎంపీలు కొనకళ్ల నారాయణ, కేశినేని నానీ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘం చీఫ్ భన్వర్‌లాల్‌ను మంగళవారం కలిసి ఆధారాలను అందజేశారు. ఎంపీ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల్ని జగన్ అతిక్రమించారన్నారు. ప్రజల్ని రెచ్చగొట్టేలా మాట్లాడారని, అది శిక్షార్హమని తెలిపారు. దీనిపై పూర్తి ఆధారాలు అందజేశామన్నారు. జగన్ మీడియాలో వైసీపీ అభ్యర్థిపై వస్తున్న కథనాల్ని పెయిడ్ ఆర్టికల్స్‌గా గుర్తించి అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ అక్రమాలపై రెండు రోజుల కిందట భన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన సమయంలో ఆయన మాకు వార్నింగ్ ఇచ్చినట్లు జగన్ మీడియాలో ప్రచారం చేశారని, దీనిపై ఈసీ విచారణకు ఆదేశించిందని నారాయణ తెలిపారు. సీఎం చంద్రబాబు వాహనంపై తప్పుడు సమాచారం ఇచ్చి తనిఖీ చేయించారని అన్నారు. కాగా భన్వర్‌లాల్ పనితీరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన తర్వాత ఆయనలో ఏమైనా మార్పు కనిపించిందా? అని మీడియా ప్రశ్నించగా.. తాము భన్వర్‌లాల్‌పై ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, సమయానుసారంగా స్పందించాలని కోరామని టీడీపీ నాయకులు సమాధానమిచ్చారు.



ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నేతలు

నిబంధనలను అతిక్రమించిన టీడీపీ

- ఎన్నికల కమిషన్‌కు వైసీపీ ఫిర్యాదు

హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఒక్క ఎమ్మెల్యే స్థానం కోసం మొత్తం కేబినెట్ అంతా నంద్యాలలోనే ఉందని, నిబంధనలకు విరుద్ధంగా బయటి జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం ఉదయం వరకు నంద్యాలలోనే ఉన్నారని వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. ఈమేరకు ఆయన మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం చీఫ్ భన్వర్‌లాల్‌కి ఫిర్యాదు చేశారు. మీడియాతో మాట్లాడుతూ పోలింగ్‌కు 48 గంటల ముందే మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఉన్నా పాటించలేదన్నారు. టీడీపీ నిబంధనలను అతిక్రమిస్తున్నదంటూ ఐదు అంశాలపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశామని చెప్పారు. 'తప్పు చేస్తే నన్నైనా ఉరి తీయాల్సిందేనని' జగన్ మాట్లాడితే ఆ మాటల్ని వక్రీకరించారన్నారు.

నంద్యాల

ఫైట్ నేడే





బందోబస్తుకు వచ్చిన పోలీసులు, సామాగ్రి తీసుకెళ్తున్న సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకోనున్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటువేసేందుకు నియోజకవర్గమంతటా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల భద్రత బాధ్యతను ప్రత్యేకించి కేంద్ర పారామిలిటరీ బలగాలకు అప్పగించారు. టీడీపీ తరపున భూమా నాగిరెడ్డి అన్న కుమారుడు బ్రహ్మానందరెడ్డి, వైసీపీ తరపున మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అబ్దుల్ ఖాదర్, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాశి పుల్లయ్య సహా 15 మంది బరిలో ఉన్నారు. ఈ ఉప ఎన్నికను టీడీపీ, వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని హోరాహోరీగా ప్రచారం చేయడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాస్పద వ్యాఖ్యలు, ఎన్నికల సంఘానికి పరస్పర ఫిర్యాదులు మొదలైనవాటి నేపథ్యంలో పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ గోపినాథ్‌జెట్టీ మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. 2,18,858 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. తొలిసారిగా ఈ కేంద్రాల వద్ద ఆరు కంపెనీల కేంద్ర పారామిలటరీ బలగాలు మోహరించాయి. కర్నూలు, చిత్తూరు, విశాఖ రూరల్ ఎస్పీలు భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కెమేరాలు, మెన్ విజువల్ రికార్డు కెమేరాలను ఏర్పాటు చేశారు. 255 పోలింగ్ కేంద్రాలకు గాను 141 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా, 70 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రమాదం ఉందని అనుమానిస్తున్న 1971 మందిని బైండోవర్ చేశారు. వీరిపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు ఎస్పీ చెప్పారు. 'ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నిఘా పెట్టి రూ.1.16 కోట్ల నగదును సీజ్ చేశాం. మొత్తంగా నంద్యాల ఉప ఎన్నిక అత్యంత పటిష్ఠ భద్రత, సాంకేతిక నిఘాతో నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసింది. ఇక్కడ ఓటు హక్కు లేని వారు కనబడితే కఠిన చర్యలు తప్పవు. ఈసీ గుర్తింపు కార్డు లేని జర్నలిస్టులు కూడా నియోజకవర్గంలో ఉండరాదు' అని స్పష్టం చేశారు. ఇంకోవైపు పోలింగ్ ఏర్పాట్లను కలెక్టర్ సత్యనారాయణ, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ పర్యవేక్షించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రిని అందజేసి.. వారికి కేటాయించిన కేంద్రాలకు ప్రత్యేక బస్సుల్లో పంపించారు. అక్కడే ఈవీఎంల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. 1600 మంది సిబ్బంది ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొననున్నారు. మరో 250 మందిని అత్యవసర విధుల కోసం నియమించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి బ్యాలెట్, ఈవీఎంతో పాటు వీవీపాట్ యంత్రాన్నీ తరలించారు.

ఓటెవరికి వేశామో చూసుకునే అవకాశం

రాష్ట్రంలో బ్యాలెట్ ఓటింగ్ సిస్టమ్‌ను రద్దై.. 2004లో ఈవీఎం ఓటింగ్ విధానం తొలిసారిగా అమలులోకి వచ్చింది. నాటి నుంచి జరిగిన వివిధ ఎన్నికల్లో ఈవీఎం ద్వారానే ఎన్నికలు నిర్వహించారు. వీటిపై కొంతమంది పలు అనుమానాలు, సందేహాలను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తొలిసారిగా ఓటరు తాను వేసిన ఓటును తాను మాత్రమే చూసుకునే అవకాశం నంద్యాల ఉప ఎన్నికలో కల్పించింది. ఈవీఎంపై మీట నొక్కగానే.. పక్కనే ఉన్న వీవీపాట్ యంత్రంలో ఏ గుర్తుకు ఓటు వేశామో స్క్రీన్‌పై 7 సెకన్లపాటు కనిపిస్తుంది. ఆ తరువాత ఆ పేపర్ కిందపడిపోతుంది. ఓట్ల లెక్కింపు అనంతరం ఏ అభ్యర్థి అయినా ఈవీఎంలపై ఫిర్యాదు చేస్తే.. వీవీపాట్ యంత్రంలోని ఓటరు గుర్తు స్లిప్‌ల ద్వారా ఓట్ల లెక్కింపు చేసే అవకాశం ఉంది. ఈ యంత్రాల పనితీరుపై కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి డెమో ఇచ్చారు. ఓటు హక్కును స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యయుతంగా వినియోగించుకోవడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

- ఎన్నికల విధులకు వచ్చి...

నంద్యాల (ఎడ్యుకేషన్), ఆగస్టు 22: నంద్యాల ఉప ఎన్నిక బందోబస్తుకు వచ్చిన కానిస్టేబుల్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. గుంటూరు జిల్లా వినుకొండ పీఎస్ ఏఆర్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు(38) మంగళవారం ఉదయం ఛాతిలో నొప్పిగా ఉందని సహచరులతో చెప్పారు. ఆయన్ను వెంటనే పట్టణంలోని సురక్ష నర్సింగ్ హోమ్‌కు తరలించారు. గుండె నొప్పి తీవ్రంగా రావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందా రు. ఆయనకు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు.


మీ ఓటెవరికి?

- ఎవరు అధికారంలోకి రావాలనుకుంటున్నారు?
- పథకాలు సక్రమంగా అందుతున్నాయా?
- కృష్ణా జిల్లాలో పీకే బృందం సర్వే



సర్వే చేస్తున్న యువకుడు, సర్వే ఫారమ్

విజయవాడ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): 'పవన్ కల్యాణ్, జగన్, రఘువీరారెడ్డి, చంద్రబాబు.. ఎవరు ముఖ్యమంత్రి ఉండాలని కోరుకుంటున్నారు? రాష్ట్ర ప్రభుత్వ పని తీరు బాగోలేదన్న అభిప్రాయంతో ఏకీభవిస్తారా? ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఏ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు? లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులుగా ఎవరిని కోరుకుంటున్నారు? మీ ఎమ్మెల్యే పని తీరు ఎలా ఉంది? సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? రుణ మాఫీ విఫలమైందన్న ప్రతిపక్షం ఆరోపణలతో ఏకీభవిస్తారా?'.. ఇవీ పీకే బృందం ఓటర్లను అడుగుతున్న ప్రశ్నలు. మీ పేరు, మీ అభిప్రాయాన్ని అత్యంత రహస్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ పీకే బృందం ఓటర్లకు పలు ప్రశ్నలతో కూడిన ఓ ఫారాన్ని ఇస్తోంది. ఏజిస్ అనే సామాజిక పరిశోధనా సంస్థ తరపున తాము ఈ సర్వే నిర్వహిస్తున్నామని వచ్చిన వ్యక్తులు చెబుతున్నా.. వారంతా పీకే బృందంలోని సభ్యులేనని తెలుస్తోంది. వైసీపీ రాజకీయ సలహాదారుగా నియమించుకున్న పీకే (ప్రశాంత్ కిశోర్) బృందం జిల్లాల్లో పర్యటిస్తోంది. ఈ బృందాలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకుంటున్నాయి. ప్రభుత్వ పని తీరు, చంద్రబాబు పాలనా తీరుపై ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబడుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్న ఈ బృందాలు.. తాము ప్రశాంత్‌కిశోర్ మనుషులమని కానీ, వైసీపీ కోసం సర్వే చేస్తున్నామని కానీ ఎక్కడా చెప్పడం లేదు. ఢిల్లీ నుంచి వచ్చిన సంస్థ ముఖ్య ప్రతినిధులు స్థానికంగా తెలుగు తెలిసిన వ్యక్తుల ద్వారా ఈ సర్వే నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా, పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. సర్వే చేయడానికి వచ్చిన వ్యక్తి పేరుతోపాటు అతను ఏజిస్ అనే సంస్థ నుంచి సర్వే కోసం వచ్చినట్టు తెలిపే ఒక ఫారాన్ని ప్రతి ఇంటిలో అందజేస్తున్నారు. ఆ ఫారంలో నియోజకవర్గం పేరు, గ్రామం, పోలింగ్ బూత్ నంబర్‌తోసహా ఉన్నాయి. దిగువన 16 ప్రశ్నలను, వాటికింద ఎ,బి,సి,డి పేరిట సమాధానాలను పొందుపరిచారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితిని అధ్యయనం చేయడానికి వచ్చామని, రాష్ట్రంలోని వేలాది మందిని ఇంటర్వ్యూలు చేస్తున్నామని చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఎవరికి ఓటేశారు? ఇప్పుడు ఎవరికి ఓటేస్తారు? వంటి ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.



ఐదుగురు జడ్జిలు.. భిన్న మతాలు

తలాక్‌పై తీర్పు చెప్పిన సుప్రీం ధర్మాసనం ఇదీ

న్యూఢిల్లీ, ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): అత్యంత కీలకమైన ట్రిపుల్ తలాక్ తీర్పుపై విచారణకు ఏర్పాటైన ధర్మాసనం కూర్పు ప్రత్యేకంగా జరిగింది. ఇందులో ఉన్న ఐదుగురు న్యాయమూర్తులు ఐదు వేర్వేరు మతాలకు చెందిన వారు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ విరుద్ధమంటూ 3:2 మెజారిటీతో తీర్పు వెలువరించిన ధర్మాసనంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేహర్ (సిక్కు), జస్టిస్ కురియన్ జోసెఫ్ (క్రిస్టియన్), జస్టిస్ ఉదయ్ లలిత్ (హిందూ), జస్టిస్ రోహిన్‌టన్ నారీమన్ (పార్శి), జస్టిస్ అబ్దుల్ నజీం (ముస్లిం) సభ్యులు.

● చీఫ్ జస్టిస్ ఖేహర్



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్ 1952లో చండీగఢ్‌లో జన్మించారు. 2011 సెప్టెంబరు 13న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఈ ఏడాది జనవరి 4న ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఈ నెల 28న పదవీ విరమణ చేయనున్నారు. వివాదాస్పద నేషనల్ జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్ కమిషన్ (ఎన్జేఏసీ) చట్టం రాజ్యాంగ విరుద్ధమంటూ రెండేళ్ల క్రితం తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనంలో ఖేహర్ సభ్యుడు. ట్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ చట్టం చేయాలని ఆదేశించారు.

● కురియన్ జోసెఫ్



జస్టిస్ కురియన్ జోసెఫ్ 1953లో జన్మించారు. స్వస్థలం కేరళ. 1979లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన కురియన్.. 2000 సంవత్సరంలో కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010లో హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. 2013 మార్చి 8న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ప్రధాన న్యాయమూర్తుల కాన్ఫరెన్స్‌ను గుడ్‌ఫ్రైడే రోజు నిర్వహించవద్దని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసి అప్పట్లో వార్తల్లో నిలిచారు. ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించారు.

● ఆర్‌ఎఫ్ నారీమన్



జస్టిస్ ఆర్‌ఎఫ్ నారీమన్‌ది మహారాష్ట్ర. 1956లో జన్మించారు. 2011 జూలై 27 నుంచి 2013 ఫిబ్రవరి 4వ తేదీ వరకు భారత సొలిసిటర్ జనరల్‌గా పనిచేశారు. 2015 జూలై 7న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. రాజ్యాంగ, సహకార, సివిల్ చట్టాల్లో విశేష అనుభవం గలవారిగా గుర్తింపు పొందారు. ఐటీ చట్టంలోని 66ఏ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధమంటూ తీర్పు వెలువరించారు. తక్కువకాలంలో సరైన తీర్పు వెలువరిస్తారనీ ఈయనకు పేరు. నారీమన్ మంచి సంగీత ప్రియుడు కూడా. ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించారు.

● ఉదయ్ ఉమేశ్ లలిత్



ఉమేశ్ లలిత్ 1957లో జన్మించారు. 2014 ఆగస్టు 13వ తేదీన సుప్రీం న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకున్నారు. 1983లో తన పేరును బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్నారు. క్రిమినల్ లాయర్‌గా వృత్తిని ప్రారంభించిన ఉమేశ్.. కొన్నాళ్లు బాంబే హైకోర్టు అదనపు జడ్జిగా పనిచేశారు. 2011లో సుప్రీం కోర్టు.. 2జీ స్పెక్ట్రం కేసుల కోసం ఉమేశ్‌ను సీబీఐ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది. ఈయన ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించారు.

● ఎస్ అబ్దుల్ నజీర్



అబ్దుల్ నజీర్ 1958లో కర్ణాటకలోని మూదాబిద్రిలో జన్మించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకున్నారు. ట్రిపుల్ తలాక్‌కు రాజ్యాంగబద్ధత ఉందా? అనే విషయ మ్మీద గత మేలో ఏకబిగిన ఆరు రోజుల పాటు జరిగిన విచారణలో నజీర్ ఒక్క మాటా మాట్లాడలేదు.

సామాజిక సంస్కరణ: నక్వీ

- భారత రాజ్యాంగ విలువల విజయం: రవిశంకర్ ప్రసాద్
- సుప్రీం కోర్టు నిర్ణయం ప్రగతిశీలమైనది: అరుణ్ జైట్లీ
- మహిళల హక్కుల సాధన దిశగా ముందడుగు: రాథోడ్



పలువురు కేంద్ర మంత్రులు సైతం సుప్రీం తీర్పును కొనియాడారు. లింగ సమానత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. దీనిని మత విశ్వాసాలతో ముడిపెట్టి చూడవద్దన్నారు. ప్రభుత్వం కఠినమైన ధోరణితో వ్యవహరించబోదని, సమాజానికి హానిచేసే అంశాలను రూపుమాపేందుకు సం స్కరణల దృష్టితోనే ముందుకెళ్తుందని కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ అన్నారు. ఈ అంశంపై చట్టం చేసే ముందు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతోనూ చర్చిస్తుందని చెప్పారు. దీన్ని మతమపరమైనదిగా కాకుండా సామాజిక సంస్కరణగానే చూడాలన్నారు. సుప్రీం తీర్పు భారత రాజ్యాంగ విలువలు సాధించిన విజయమని న్యాయ మంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు. పలువురు ముస్లిం మహిళలతో కలిసి ప్రభుత్వమే ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ముందుకు తీసుకెళ్లిందని, కోర్టు ముందు వారు వ్యక్తపరిచిన అభిప్రాయాలే ప్రభుత్వ అభిప్రాయాలని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ స్పందిస్తూ.. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రగతిశీలమైనదని, మెజారిటీ నిర్ణయమే అమలు కాబోతోందని అన్నారు. ఇది మత పరమైన చట్టాలు ప్రగతిశీలమైనవిగా ఉండాలని నమ్మేవారి విజయమని వ్యాఖ్యానించారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకువచ్చిన ముస్లిం మహిళలను ఆయన ప్రశంసించారు. కాగా మహిళల హక్కుల సాధన దిశగా అతిపెద్ద ముందడుగు పడిందని మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ అన్నారు. ఈ తీర్పు ఒక మైలురాయి వంటిదని ట్వీట్ చేశారు.

ఛాందసవాదుల నోళ్లు మూయించింది

- తీర్పును వ్యతిరేకిస్తే సైతాన్‌ను సమర్థించినట్లే: ఆర్‌ఎస్‌ఎస్
- ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలి: వీహెచ్‌పీ

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పు.. ఇస్లామిక్ ఛాందసవాదుల నోళ్లు మూయించిందని ఆర్‌ఎస్‌ఎస్ సీనియర్ నేత ఇంద్రేశ్‌కుమార్ అన్నారు. దీనిపై ప్రభుత్వం సరైన చట్టం చేయాలన్నారు. ఈ తీర్పును వ్యతిరేకించేవారు సైతాన్‌ను సమర్థిస్తున్నట్లేనని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ ముస్లిం రాష్ట్రీయ మంచ్ (ఎంఆర్ఎం) ప్యాట్రన్ ఇన్ చీఫ్‌గా వ్యవహరిస్తున్న ఇంద్రేశ్‌కుమార్ మాట్లాడుతూ.. సుమారు 9కోట్ల మంది ముస్లిం మహిళలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సామాజిక సమస్యకు సుప్రీం పరిష్కారం చూపిందన్నారు. ట్రిపుల్ తలాక్ బాధితులైన మహిళలు, వారి పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కాగా ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా అన్నారు. అంతేకాదు.. ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ కనకుండా నిషేధం విధించాలని, ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

మహిళలకు న్యాయం దిశగా ముందడుగు



- లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్

ఇండోర్, ఆగస్టు 22: సుప్రీం కోర్టు తీర్పుతో దేశంలో మహిళలకు న్యాయం దిశగా ముందడుగు పడిందని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ అన్నారు. అందరు మత పెద్దలు దీనిని అదేవిధంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. 'భర్త విడాకులిచ్చి, ఇంటినుంచి బయటికి పంపిస్తే ఆ మహిళ పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. దేశంలో మహిళలందరికీ న్యాయం చేసేందుకు ఒకే రకమైన చట్టం ఉండాలి' అని మహాజన్ అన్నారు.

ముస్లిం మహిళల హక్కులు కాపాడే తీర్పు: లక్ష్మణ్

- తీర్పును ముస్లిం సోదరులు అంగీకరించాలి: దత్తాత్రేయ



హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ముస్లిం మహిళల హక్కులని కాపాడేలా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. సుప్రీం తీర్పుని రాష్ట్రశాఖ పూర్తిగా స్వాగతిస్తోందన్నారు. సుప్రీం తీర్పుని ఒకరి విజయం, మరొకరి అపజయంగా భావించరాదని చెప్పారు. ముస్లిం మహిళల ఆత్మగౌరవం, స్వావలంబన అంశంగా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మంగళవారం ఇక్కడ పార్టీ మీడియా కన్వీనర్ సుధాకర్‌శర్మతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రిపుల్ తలాక్‌కి వ్యతిరేకంగా పోరాడుతున్న ముస్లిం మహిళలకు బీజేపీ సర్కారు, ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. ఇస్లాం దేశాల్లోనూ ట్రిపుల్ తలాక్ అమలు చేయడం లేదన్నారు. అలాంటిది అసదుద్దీన్ ఓవైసీ దానికి మద్దతు పలకడం విడ్డూరమన్నారు. ట్రిపుల్ తలాక్‌కి మతం రంగు పులమాలని చూడటం సరికాదని, సుప్రీం తీర్పుని అందరూ శిరసావహించాల్సిందేనన్నారు. కాగా, ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని ముస్లిం సోదరులు అంగీకరించాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. ట్రిపుల్ తలాక్‌కి వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం మహిళలకు ఆయన అభినందనలు తెలిపారు.

ముమ్మారుకీ చెల్లదు



(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా దాఖలైన ఏడు పిటిషన్లపై విచారణ జరిపిన అనంతరం సుప్రీంకోర్టు ఈ తీర్పు చెప్పింది. ఇందులో ఐదు పిటిషన్లు షాయరా బానో, గుల్షన్ పర్వీన్, అతియా సాబ్రీ, ఇష్రత్ జహాన్, ఆఫ్రీన్ రెహ్మాన్ అనే ముస్లిం మహిళలు దాఖలు చేసినవే. ఒకేసారి మూడుసార్లు తలాక్ చెప్పడం, ఫోన్ల ద్వారా, ఎమ్మెయిల ద్వారా కూడా తలాక్ చెప్పి 'నీకూ నాకు సంబంధం లేదు' అని తేల్చేయడాన్ని ఆ మహిళలు సవాలు చేశారు. ఈ పిటిషన్లలో ట్రిపుల్ తలాక్‌తో పాటు నిఖా హలాలా, బహు భార్యత్వాన్ని కూడా వారు సవాలు చేసినప్పటికీ.. వాటన్నిటినీ పరిశీలించిన సుప్రీంకోర్టు తన విచారణను తలాక్‌కు మాత్రమే పరిమితం చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం... మంగళవారం 395 పేజీల సంచలన, చరిత్రాత్మక తీర్పు వెల్లడించింది. ముగ్గురు న్యాయమూర్తులు కలిసి మెజారిటీ తీర్పు ఇవ్వగా... మరో ఇద్దరు కలిసి ప్రత్యేకంగా 275 పేజీల తీర్పు చెప్పారు. 'ముమ్మార్లు ఒకేసారి తలాక్ చెప్పడం చెల్లదు. ఇది రాజ్యాంగ విరుద్ధం. పక్కన పెట్టేయాల్సిందే' అని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్‌ఎఫ్ నారీమన్, జస్టిస్ యూయూ లలిత్ నిర్ద్వంద్వంగా తేల్చి చెబుతూ మెజారిటీ తీర్పు ఇచ్చారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ట్రిపుల్ తలాక్ చెల్లదనే అన్నారు. అయితే... 'ఇది రాజ్యాంగ విరుద్ధమేమీ కాదు. కానీ, ముస్లిం మహిళలపై వివక్ష చూపుతోంది. దీనిని నిషేధిస్తూ కేంద్రం 6నెలల్లోపు చట్టం చేయాలి. అప్పటి దాకా ఈ పద్ధతి అమలులో ఉండదు' అని తీర్పు ఇచ్చారు. ముస్లిం సంస్థలు, షరియత్ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని చట్టం రూపొందించాలని తెలిపారు. వెరసి... ఒకేసారి ముమ్మార్లు తలాక్ చెప్పడం చెల్లదని ఐదుగురు జడ్జిలు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. 'చట్టం చేయాలి' అన్నది మైనారిటీ తీర్పు మాత్రమే. దీనిని కేంద్రం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉండదు. మెజారిటీ తీర్పు ప్రకారం.. ఒకేసారి ట్రిపుల్ తలాక్ చెప్పడం ఇక చెల్లుబాటు కానట్లే! 'ట్రిపుల్ తలాక్ ఖురాన్ ప్రాథమిక సూత్రాలకే వ్యతిరేకం. ఖురాన్‌కు వ్యతిరేకమైనదేదీ ఆమోదయోగ్యం కాదు. అంతేకాదు, ఈ విధానం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోంది' అని మెజారిటీ తీర్పులో న్యాయమూర్తులు స్పష్టం చేశారు. 'ఒకేసారి మూడుసార్లు తలాక్ చెప్పేయడమంటే... రాజీకి, మధ్యవర్తిత్వానికి తలుపులు మూసినట్లే. ఇక వెనక్కి తీసుకునే వీలు కూడా ఉండదు. తలాక్ సనాతన సంప్రదాయమని, వందల ఏళ్లుగా ఉందన్న కారణంతో దీనిని అనుమతించలేం' అని జస్టిస్ నారీమన్ స్పష్టం చేశారు. కాగా, సుప్రీం తీర్పును దేశవ్యాప్తంగా పలువురు ముస్లిం మహిళలు స్వాగతించారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన గొప్ప సంస్కరణల్లో ఒకటిగా అభివర్ణించారు. కేసులో ముస్లిం మహిళలకు కేంద్రం పూర్తిస్థాయిలో అండగా నిలిచిందని ప్రశంసించారు. అయితే.. సుప్రీం తీర్పు ప్రకారం ప్రభుత్వం చట్టం తేవాలని.. అప్పుడే నిజమైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. షియా పర్సనల్ లా బోర్డు కూడా దీన్ని సమర్థించింది. మరోవైపు.. ఈ తీర్పుపై వ్యాఖ్యానించేందుకు అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు (సున్నీ) వ్యతిరేకించింది. సుప్రీం తీర్పు చరిత్రాత్మకమని ప్రధాని మోదీ కొనియాడారు.



ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధం

"వైవాహిక జీవితానికి ఖురాన్ ఎంతో ప్రాధాన్యం ఇచ్చింది. తప్పనిసరి పరిస్థితుల్లోనే విడాకులకు అనుమతిస్తోంది. (దీనికి సంబంధించి ఖురాన్‌లో ఉన్న నియమ నిబంధనలన్నీ తన తీర్పులో యథాతథంగా పొందుపరిచారు.) అందుకు కూడా అనేక విధి నిషేధాలున్నాయి. భార్యాభర్తల నడుమ రాజీకి, మధ్యవర్తిత్వానికి ఖురాన్‌లో అవకాశం కల్పించారు. కానీ, ట్రిపుల్ తలాక్‌లో రాజీకి ద్వారాలు మూసేశారు. అంటే.. పవిత్ర ఖురాన్ మౌలిక సూత్రాలకే ఈ పద్ధతి విరుద్ధం. ఇది షరియత్ నిబంధనలనూ ఉల్లంఘిస్తోంది. తలాక్ చెప్పడానికి తగిన, విలువైన కారణం ఉండాల్సిందే. అంతే కాదు, భార్య తరపున ఒకరు, భర్త వైపు నుంచి మరొకరు మధ్యవర్తిత్వం వహించి రాజీ ప్రయత్నాలు చేయాలి. ప్రయత్నాలన్నీ విఫలమైతేనే తలాక్ అమలు చేయాలి. ట్రిపుల్ తలాక్‌కు చట్టబద్ధత లేదని 'షమీమ్ ఆరా వర్సెస్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం' కేసులోనే తీర్పు వెలువడింది. ట్రిపుల్ తలాక్‌ను మతవిశ్వాసంలో అంతర్భాగంగా చూడాలన్న సీజేఐ అభిప్రాయంతో నేను ఏకీభవించలేను. ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు అనుసరించవచ్చు. ఇది రాజ్యాంగబద్ధమైన హక్కు. కానీ, శాంతి భద్రతలు, ఆరోగ్యం, నైతికత తదితర నియమావళికి లోబడి ఈ హక్కు ఉంటుంది. వందల ఏళ్లుగా కొనసాగుతోందన్న ఏకైక కారణంతో దీన్ని అనుమతించలేం. ముస్లిం పర్సనల్ లా అమలు చట్టం-1937 చేసిన తర్వాత... ఖురాన్‌కు వ్యతిరేకంగా ఉన్నదేదీ చెల్లుబాటు కాదు. ట్రిపుల్ తలాక్ చెల్లుబాటు కాదు!"

– జస్టిస్ కురియన్ జోసెఫ్.

'మేం'తో గందరగోళం!

- ఉమ్మడి తీర్పుగా భావించిన మీడియా

న్యూఢిల్లీ, ఆగస్టు 22: 'ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధం కాదు. కానీ, ముస్లిం మహిళలపై వివక్ష చూపుతోంది. దీనిని నిషేధిస్తూ కేంద్రం చట్టం చేయాలని మేం తీర్పు చెబుతున్నాం' మంగళవారం సుప్రీంకోర్టు హాలులో ప్రధాన న్యాయమూర్తి తీర్పు చెప్పగానే ఒక్కసారిగా అంతా సంచలనం! 'మేం' అని ఆయన చెప్పగానే, ఇది ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకాభిప్రాయంతో ఇచ్చిన తీర్పుగా పాత్రికేయులు భావించారు. 'బ్రేకింగ్' ఇచ్చేందుకు పరుగులు తీశారు. 'తలాక్ రాజ్యాంగ విరుద్ధం కాదన్న సీజేఐ అభిప్రాయంతో విభేదిస్తున్నాను' అని జస్టిస్ కురియన్ జోసెఫ్ చెప్పడంతో చిన్నపాటి కలకలం మొదలైంది. జస్టిస్ కురియన్, జస్టిస్ నారీమన్ విడివిడిగా తీర్పులు రాశారు. 'జస్టిస్ యూయూ లలిత్ నాతో ఏకీభవిస్తున్నారు' అని జస్టిస్ నారీమన్ చెప్పారు. దీంతో, ఈ ముగ్గురిది మెజారిటీ తీర్పుగా మారింది. జస్టిస్ ఖేహర్, జస్టిస్ నజీర్‌లది మైనారిటీ తీర్పు అని స్పష్టమైంది.

కేంద్రమే చట్టం చేయాలి!

ఇద్దరు జడ్జిల మైనారిటీ తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 22: 'ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధం కాదు' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ పేర్కొన్నారు. ఒకేసారి ముమ్మార్లు తలాక్ చెప్పడం చెల్లదంటూనే.. దీనిపై కేంద్రమే 6నెలల్లో చట్టం చేయాలన్నారు. తనతోపాటు జస్టిస్ ఎస్ఏ నజీర్ తరఫున జస్టిస్ ఖేహర్ ప్రత్యేకంగా రాసిన 275 పేజీల మైనారిటీ తీర్పు సారాంశమిది...

'ట్రిపుల్ తలాక్ వందల ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం. అది ఇస్లాంలో అంతర్భాగం. సున్నీలలో హనాఫీ వర్గానికి చెందిన ముస్లింలు 1400 సంవత్సరాలుగా తలాక్‌ను అనుసరిస్తున్నారు. ఇది రాజ్యాంగం ప్రసాదించిన మతస్వేచ్ఛ (ఆర్టికల్ 25) నిబంధనలకు లోబడి ఉందా అనేది పరిశీలించాం. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకమేమీ కాదనే నిర్ధారణకు వచ్చాం. ఒక మత విశ్వాసాన్ని రాజ్యాంగ విరుద్ధంగా నిర్ధారించలేం. అయితే, ఇది స్పష్టంగా మహిళలపట్ల వివక్ష చూపుతోంది. దీనిని చట్టం ద్వారానే సరిదిద్దగలం. చట్టం చేయడం కేంద్రం చేతుల్లోనే ఉంది. కానీ, ఆ బాధ్యతను మాకు అప్పగించాలని భావిస్తున్నట్లుంది. 'విశ్వాసాలు, మతానికి సంబంధించిన అంశాలు న్యాయవ్యవస్థ పరిధిలోకి రావు. లింగ వివక్షను చట్టం ద్వారానే రూపుమాపగలం' అని ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా అభిప్రాయపడింది. దీనితో మేం ఏకీభవిస్తున్నాం. సతీ సహగమనం, దేవదాసీ, బహుభార్యత్వాన్ని చట్టాల ద్వారానే నిషేధించాం. బ్రిటిష్ పాలకులే పలు చట్టాల ద్వారా ముస్లింలకు మేలు చేశారు. అలాంటిది, స్వతంత్ర భారత్‌లో ఎందుకు చేయలేం? చాలా ఇస్లామిక్ దేశాలు ట్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ చట్టాలు చేశాయి. మతపరమైన అంశాల్లో సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోలేదు. చట్టాలకు భాష్యం చెప్పి, అమలు చేసేలా చూడటమే సుప్రీంకోర్టు బాధ్యత. కానీ, ఈ విషయం కొంత భిన్నమైనది. అందుకే, రాజ్యాంగంలోని సెక్షన్142 ప్రకారం మాకు సంక్రమించిన అధికారం మేరకు ఈ ఆదేశాలు జారీ చేస్తున్నాం. ట్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ 6నెలల్లోపు కేంద్రమే చట్టం చేయాలి! ముస్లిం పర్సనల్ లా, వివిధ ఇస్లామిక్ దేశాల్లోని షరియత్‌ను పరిగణనలోకి తీసుకుని చట్టాన్ని రూపొందించాలి. అప్పటిదాకా ఒకేసారి ట్రిపుల్ తలాక్ (తలాక్-ఇ-బిద్దత్)ను నిషేధిస్తున్నాం! ఆరు నెలల్లోపు ఈ చట్టం అమలులోకి రానప్పటికీ... ట్రిపుల్ తలాక్‌పై మేం విధించిన నిషేధం కొనసాగుతుంది.'

దేవుడికీ ఇష్టం లేదు!

భారత్‌లో షియా ముస్లింలు ట్రిపుల్ తలాక్‌ను గుర్తించరు. ఇది సున్నీలకు సంబంధించిన విషయం. అందులోనూ భారత్‌లో అత్యధిక సున్నీ ముస్లింలు హనాఫీ విధానాన్ని అనుసరిస్తారు. దీని ప్రకారం... ముస్లింలలో పెళ్లి అనేది ఒక ఒప్పందం మాత్రమే. ఇతర ఒప్పందాలు రద్దు చేసుకున్నట్లే, పెళ్లిని కూడా రద్దు చేసుకోవచ్చు. అయితే... దేవుడు ఇష్టపడని విషయాలలో విడాకులు ఒకటని మహ్మద్ ప్రవక్త ప్రకటించారు. కుటుంబ జీవితానికి సూత్రమైన వివాహాన్ని విడాకులు విచ్ఛిన్నం చేస్తాయి. ఇది వారి పిల్లలపైనా ప్రభావం చూపుతుంది. హనాఫీ సంప్రదాయంలో విడాకులకు అనుసరించే విధానాల్లో ఒకటి ట్రిపుల్ తలాక్. కానీ... అది పాపమని కూడా 'హనాఫీ' చెబుతోంది. ఇస్లాంకు సంబంధించిన ఐదు సూత్రాల్లో మొదటిది... 'ఖురాన్‌లో చెప్పింది అనుసరించాలి!'. ట్రిపుల్ తలాక్ అన్నది ఇందులో లేదు. ట్రిపుల్ తలాక్ పాపమనే ఈ సూత్రాలు చెబుతున్నాయి. అంటే... రాజ్యాంగంలోని మత స్వేచ్ఛకు కూడా ఇది విరుద్ధమే. ఇక... రాజ్యాంగంలోని 14వ అధికరణ సమానత్వ హక్కును ప్రసాదించింది. చట్టం ముందు అందరూ సమానులే. అంతేకాదు... ఆ చట్టం కల్పించే రక్షణ కూడా అందరికీ సమానంగా వర్తిస్తుంది. ట్రిపుల్ తలాక్ దీనికి కూడా విరుద్ధమే!

– జస్టిస్ రోహిన్టన్ నారీమన్, జస్టిస్ యూయూ లలిత్



సుప్రీం తీర్పుపై పూరీ తీరంలో సుదర్శన్ పట్నాయక్ సైకత శిల్పం


చెల్లవంటే చెల్లవు

ఇదీ కేంద్రం వాదన

ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా, బహుభార్యత్వం విషయంలో కేంద్ర ప్రభుత్వం తొలి నుంచీ ముస్లిం మహిళకు అండగానే నిలిచింది. ఈ మూడు అంశాలకూ వ్యతిరేకంగా తన గళాన్ని బలంగా వినిపించింది. ఈ కేసులో కేంద్రం వాదన స్థూలంగా ఇదీ.. ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా, బహుభార్యత్వం వంటివి ముస్లిం మహిళలకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నాయి. సమాజంలో వారి స్థాయిని గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ మూడు అంశాలూ ముస్లిం పురుషులతో పోల్చితే ముస్లిం మహిళలను తక్కువ చేస్తున్నాయి. వారి పరిస్థితిని బలహీనపరుస్తున్నాయి. ఇతర సామాజిక వర్గాల మహిళలతో పోల్చినా, ఇతర దేశాల్లోని ముస్లిం మహిళలతో పోల్చి చూసినా ఇవి మన దేశంలోని ముస్లిం మహిళల సామాజిక స్థాయిని, వారి గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. రాజ్యాంగం దేశపౌరులందరికీ ప్రసాదించిన ప్రాథమిక హక్కులను ముస్లిం మహిళలు వీటి కారణంగా పూర్తిస్థాయిలో అనుభవించలేకపోతున్నారు. పురుషుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జీవించాల్సిన పరిస్థితిని రాజ్యాంగంలోని 14, 15 అధికరణలు ఏమాత్రం ఆమోదించవు. పైగా ఈ మూడు అంశాలూ సమాజంలో మహిళల పాత్రపై కాలం చెల్లిన సంప్రదాయ విలువలకు సంబంధించినవి. మతం అనుమతిస్తోందనే వాదనతో ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించలేం. ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా, బహుభార్యత్వం బాధితులు కొందరే ఉండొచ్చు. కానీ, ఆ భయం, ఆందోళన మాత్రం ముస్లిం మహిళలందరిలో ఉంటుంది. తలాక్-ఎ-బిద్దత్, తలాక్-ఎ-హసన్, తలాక్-ఎ-ఎహ్‌సాన్.. ఇలా ఏ పేరుతో పిలిచినా అవన్నీ ఏకపక్షమే. అందువల్ల ట్రిపుల్ తలాక్‌ను, నిఖా హలాలాను, బహుభార్యత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలి.

వార్తలు మార్చిన వైఖరి!

ఇది సున్నితమైన సమస్య. కేంద్రమే చట్టం ద్వారా పరిష్కరించాల్... ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు వైఖరి తొలుత ఇలాగే ఉండేది. తలాక్‌పై ఎన్ని పిటిషన్లు దాఖలైనప్పటికీ... 'ఇది ప్రభుత్వ విధానాలు, చట్టాలకు సంబంధించినద్' అంటూ తోసిపుచ్చేది. కేంద్రమే దీనిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు సూచించింది. అయితే... అదే సమయంలో పత్రికల్లో వచ్చిన రెండు కథనాలు సుప్రీంను ఆలోచింపచేశాయి. అందులో ఒక కథనం... 'ముస్లిం మహిళలు - సమానత్వం కోసం ఆరాటం' అనే శీర్షికన ఒక ఆంగ్ల పత్రికలో ప్రచురితమైంది. ఏకపక్షంగా విడాకులు ఇవ్వడం, బహుభార్యత్వంతో ఎదుర్కొంటున్న కష్టాలను అందులో కళ్లకు కట్టేలా వివరించారు. . దీంతో... 2015లో జస్టిస్ ఏ.ఆర్.దవే, జస్టిస్ ఆదర్శ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం స్పందించింది. ఈ అంశాన్ని ప్రధాన న్యాయమూర్తికి నివేదించి తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం కూడా త్రిపుల్ తలాక్ చెల్లదని తన అభిప్రాయం చెప్పింది.



తలాక్‌పై నారీభేరి

ఐదుగురు మహిళల న్యాయపోరాటం ఇదీ

ట్రిపుల్ తలాక్‌ను తప్పు బడుతూ సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు అన్యాయానికి గురైన ఎందరో ముస్లిం మహిళలకు గొప్ప సాంత్వన. 'అందరి' ఈ విజయం వెనుక ఆ 'కొందరు' జరిపిన సుదీర్ఘపోరు దాగుంది. నిత్యవేధింపులకు తోడు.. ముమ్మారు తలాక్ చెప్పి భర్త ఏకపక్షంగా వదిలించుకుంటే

పెళ్లయిన 15 ఏళ్లకు..



షాయరా బానో: ఈమె వయసు 35 ఏళ్లు. ఇద్దరు పిల్లలు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉధమ్‌సింగ్ నగర్ జిల్లా కాశీపూర్ వాస్తవ్యురాలు. పెళ్లయిన 15 ఏళ్ల తర్వాత భర్త ఈమెకు ముమ్మారు తలాక్ చెప్పి వదిలించుకున్నాడు.

స్పీడ్ పోస్ట్ ద్వారా తలాక్



ఆఫ్రీన్ రెహమాన్: రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన ఆఫ్రీన్ (26)ను మాట్రిమోనీ పోర్టల్ ద్వారా భర్త ఏరికోరి పెళ్లిచేసుకున్నాడు. పెళ్లయిన రెండు మూడు నెలలకే ఆఫ్రీన్‌కు అత్తవారింటి నుంచి వేధింపులు మొదలయ్యాయి. అదనపు కట్నం కోసం తీవ్ర ఒత్తిడి చేశారు ఈ క్రమంలో పుట్టింటికి వెళ్లిన ఆమెకు నిరుడు మేలో తలాక్ చెబుతూ భర్త నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా ఓ లేఖ అందింది.

నిఖా నుంచే వేధింపులు..



గుల్షన్ పర్వీన్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాంపూర్‌కు చెందిన గుల్షన్ పర్వీన్ (31)కు 2013లో నిఖా జరిగింది. పెళ్లయినప్పటి నుంచే వరకట్న వేధింపులతో చిత్రవధ అనుభవించింది. రెండేళ్లక్రితం గుల్షన్ పుట్టింట్లో ఉన్నప్పుడు భర్త నుంచి ఆమెకు తలాక్‌నామా అందింది. స్టాంప్ పేపర్‌పై తలాక్‌నామా రాసి పంపాడు.

దుబాయ్ నుంచి ఫోన్‌లో తలాక్..



ఇష్రత్ జహాన్: పశ్చిమబెంగాల్‌లోని హౌరా ఈమె సొంతూరు. నలుగురు సంతానం. పెళ్లయిన పదిహేనేళ్ల తర్వాత ఈమెకు విడాకులిచ్చాడు భర్త. అదీ.. టెలిఫోన్ ద్వారా. 2015 ఏప్రిల్‌లో ఇష్రత్ పుట్టింట్లో ఉన్నప్పుడు ఫోన్ చేసి ముమ్మారు తలాక్ చెప్పాడు.



ఓ పేపర్ ముక్కపై తలాక్ రాసి..


అతియా సబ్రి: యూపీలోని షహరన్‌పూర్‌కు చెందిన అతియా (30)కు 2012లో పెళ్లయింది. ఇద్దరు పిల్లలు. రూ.25 లక్షలు తేవాలని అత్తింటివారు వేధిస్తున్నారంటూ అతియా.. 2015లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొన్నాళ్లకే.. భర్త ఓ కాగితపు ముక్కపై ముమ్మారు తలాక్ రాసి ఆమెను వదిలించుకున్నాడు.

మనమే మార్చుకుందాం



ట్రిపుల్ తలాక్ ఖురాన్‌లో చెప్పిన విడాకుల విధానం కాదు. ఒకే విడతలో మూడుసార్లు తలాక్ చెప్పి వదిలించుకోవడం మంచి పద్ధతి కాదని మహ్మద్ ప్రవక్త అనేక పర్యాయాలు స్పష్టం చేశారు. అయితే, ట్రిపుల్ తలాక్‌ను ప్రవక్త నిషేధించలేదు కదా.. అనే వాదనతో కొన్ని ఇస్లామిక్ సమాజాల్లో ఇది చలామణిలో ఉంది. ప్రవక్త బోధనలకు విలువనివ్వకుండా చట్టంలోని లొసుగుల్ని తమకు అనుకూలంగా మరల్చుకునే ప్రబుద్ధులు ఎక్కువ కావడంతో 20 ముస్లిం దేశాలు ట్రిపుల్ తలాక్‌ను నిషేధించాయి. భారత్‌లోని ముస్లిం పర్సనల్ లా బోర్డు కూడా ఎప్పుడో నిషేధించాల్సింది. బాధిత మహిళలు సుప్రీం కోర్టుకు వెళ్లడంతో దీన్ని నిషేధించి సుప్రీం కోర్టు మంచి పనే చేసింది. దీనిని ముస్లిం మత సంబంధ విషయాల్లో జోక్యం చేసుకోవడంగా కొందరు అంటుండగా.. కోర్టుల జోక్యం పెరిగి ముస్లింలు తమ మతాన్ని ఆచరించే పరిస్థితి లేకుండా చేస్తారేమోనని కొందరు ముస్లింలు భయపడుతున్నారు. దేశంలో ప్రస్తుత రాజకీయాలు చూస్తే వీరి భయాన్ని కొట్టి వేయడానికి లేదు. ముస్లింలు తెలుసుకోవాల్సింది ఏంటంటే.. ముందుగా మీ మతాన్ని పూర్తిగా తెలుసుకోండి. ఇస్లామోఫోబియా అనేది ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ పార్టీలకు బాగా పనికొచ్చే సాధనంగా ఉన్న ప్రస్తుత తరుణంలో మీలో లోపాలుగా కనిపిస్తున్న అంశాలే వారికి ఆయువుపట్టు అని అర్థం చేసుకోండి. ఇతరులు చెప్పకముందే ఆ లొసుగుల్ని సవరించుకోండి. మంచిని పది మందికి అర్థమయ్యేలా ప్రచారం చేయండి. చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం ప్రయోజనం?

- మహ్మద్ హనీఫ్, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్



ముస్లిం దేశాల్లో 'తలాక్' చెల్లదు

అత్యధిక ముస్లిం దేశాల్లో ట్రిపుల్ తలాక్ ఆచారాన్ని పాటించడం లేదు. చాలా దేశాలు రద్దు కూడా చేశాయి. వ్యక్తిగతంగా భార్యకు భర్త అప్పటికప్పుడు హడావుడిగా మూడు సార్లు తలాక్ చెప్పి వదిలేసేందుకు వీల్లేదు. సివిల్ కోర్టుల్లో మాత్రమే విడాకులు తీసుకోవలసి ఉంటుంది. ఈజిప్టు, పాకిస్థాన్‌లలో వెంటవెంటనే ముమ్మారు తలాక్ చెబితే దానిని ఒక్కసారి చెప్పినట్లుగానే భావిస్తారు. భారతదేశంలో 17.2 కోట్ల మంది ముస్లింలు ఉంటే వారిలో అత్యధికులు సున్నీలు. వారే ట్రిపుల్ తలాక్ ఆచారాన్ని పాటిస్తున్నారు. అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) ఈ విధానాన్ని ఇతర ముస్లిం దేశాల్లో మాదిరిగా సంస్కరించి ప్రజాస్వామ్యబద్ధంగా మహిళలకు హక్కులు కల్పించాలని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు వ్యాఖ్యానించాయి. అలా జరక్కపోవడంతో ఇప్పుడు సుప్రీంకోర్టు ట్రిపుల్ తలాక్ చట్ట రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొన్ని ముస్లిం దేశాల్లో ఈ ఆచారం ఎలా ఉందో క్లుప్తంగా తెలుసుకుందాం.

ఇరాక్: షరియా కోర్టులను రద్దు చేసిన తొలి అరబ్ దేశం. 1959లో కోర్టుల ద్వారా మాత్రమే విడాకులు పొందాలని చట్టం తెచ్చింది. అందరికీ ట్రిపుల్ తలాక్ చెల్లదు. భార్యాభర్తల్లో ఎవరైనా విడాకులు కోరుకోవచ్చు.

బంగ్లాదేశ్: ట్రిపుల్ తలాక్ కోర్టుల్లో చెల్లదు. భార్యగానీ, భర్త గానీ విడాకులు ఇవ్వదలిస్తే ముందుగా లిఖితపూర్వకంగా నోటీసివ్వాలి.

టర్కీ, సైప్రస్: తలాక్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే మొదట ఆ వివాహాన్ని గణాంకాల విభాగంలో నమోదు చేసుకుని ఉండాలి. అప్పుడే సివిల్ కోర్టులో విడాకుల ప్రక్రియ మొదలు పెట్టొచ్చు.

ఈజిప్టు: ఒకే దఫా మూడుసార్లు తలాక్ చెబితే దానిని ఒకసారి చెప్పినట్లుగానే పరిగణించాలని 1929లో అంగీకరించారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయవచ్చని కూడా తీర్మానించారు.

ఇండోనేసియా: కోర్టులో మాత్రమే విడాకులు పొందాలి. భార్యాభర్తలు పరస్పర అంగీకారంతో తలాక్ తీసుకోవడం కుదరదు.

మలేసియా: న్యాయస్థానాలే నిర్ణయించాలి.

ఇరాన్: విడాకుల కోసం ప్రత్యేక సివిల్ కోర్టులు ఏర్పాటుచేశారు. పరస్పరం అంగీకారానికి వస్తే రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి విడాకులు తీసుకోవచ్చు. - సెంట్రల్ డెస్క్

పాకిస్థాన్: కోర్టులో మాత్రమే విడాకులు తీసుకోవాలి. భార్యకు విడాకులు ఇవ్వదలచిన భర్త ముందుగా స్థానిక కౌన్సిల్ చైర్మన్‌కు నోటీసు ఇవ్వాలి. దానిని భార్యకు కూడా పంపాలి. ఇన్‌స్టంట్ తలాక్ లేదు.

శ్రీలంక: శ్రీలంక చట్టం ఆదర్శప్రాయమైనదని ఇస్లామిక్ మేధావులు చెబుతారు. తొలుత ఖాజీకి నోటీసులివ్వాలి. ఇరువైపులా బంధువులకు, పెద్దలకు, ఆ ప్రాంతంలోని ముస్లిం ప్రముఖులకు కూడా పంపాలి. అందరూ కలిసి రాజీ ప్రయత్నం చేస్తారు. నోటీసులిచ్చిన 90 రోజుల తర్వాత సాక్షుల సమక్షంలో తలాక్ చెప్పవచ్చు.

సౌదీ అరేబియా: విడాకులు అరుదు. భర్త తన మనసులో అనుకుంటే చాలు.. భార్యకు తలాక్ చెప్పవచ్చు. సిరియా, జోర్డాన్, బ్రూనే, సూడాన్ దేశాల్లో కూడా ట్రిపుల్ తలాక్ ఆచారం లేదు.

స్వాగతిస్తున్నాం: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఏళ్ల తరబడి వివక్షకు గురవుతున్న మహిళలకు ఈ నిర్ణయం ఊరటనిస్తుందని పేర్కొంది. ఆ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ ట్విటర్‌లో స్పందిస్తూ, ట్రిపుల్ తలాక్‌ను పక్కన పెట్టాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. న్యాయం కోసం పోరాడిన మహిళలకు అభినందనలు అని ట్వీట్ చేశారు. కాగా ట్రిపుల్ తలాక్ దుర్వినియోగమవుతుందన్న ఉద్దేశంతోనే సుప్రీం కోర్టు ఈ తీర్పునిచ్చిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా అన్నారు. ఈ విధానం సరైంది కాదని ముస్లిం పర్సనల్ లా బోర్డు కూడా చెప్పిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్.. సుప్రీంకోర్టు మంచి నిర్ణయం తీసుకుందన్నారు. దీనికి ఎటువంటి ముగింపు లభిస్తుందో చూడాలన్నారు. కాగా సుప్రీం కోర్టు మంచి నిర్ణయం తీసుకుందని వామపక్షాలు పేర్కొన్నాయి. సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నట్లు సీపీఎం పొలిట్ బ్యూరో ఒక ప్రకటనలో తెలిపింది. సంస్కరణలనేవి అన్ని పర్సనల్ లా బోర్డుల్లోనూ తీసుకురావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా అన్నారు.

బీజేపీ ఎత్తుగడలపై సుప్రీం దెబ్బ: ఎన్సీపీ

న్యూఢిల్లీ, ఆగస్టు 22: న్యాయవ్యవస్థను అడ్డుపెట్టుకొని తమ వ్యూహాలను అమలు చేయాలన్న బీజేపీ ప్రయత్నాలను సుప్రీంకోర్టు దెబ్బ కొట్టిందని ఎన్సీపీ పేర్కొంది. ట్రిపుల్ తలాక్‌పై అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకొని చట్టం చేయవచ్చని, కానీ ఒక వర్గం ఓటుబ్యాంకును కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఆ పని చేయడంలేదని ఎన్సీపీ అధికార ప్రతినిధి నవాబ్ మాలిక్ ఆరోపించారు. కాగా బీఎస్పీ, అప్నాదళ్ పార్టీలు సుప్రీం తీర్పును స్వాగతించాయి. మహిళల హక్కులను, గౌరవాన్ని కాపాడాలని పేర్కొన్నాయి.

బీజేపీది రాజతీయం

- ఉమ్మడి రాష్ట్రాల మైనారిటీల కమిషన్ చైర్మన్ రసూల్ ఖాన్



హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నానని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మైనారిటీల కమిషన్ చైర్మన్ ఆబిద్ రసూల్ ఖాన్ తెలిపారు. తీర్పులో అనేక అంశాలు అయోమయ పరిస్థితిని సృష్టిస్తున్నాయన్నారు. ఇది మత సంస్థలు, మత పెద్దలు చర్చించి పరిష్కరించుకోవాల్సిన అంశమన్నారు. ట్రిపుల్ తలాక్‌ను బీజేపీ ప్రభుత్వం వివాదం చేసిందన్నారు. ముస్లింల సంప్రదాయంలో తలాక్‌పై మూడు విధానాలున్నాయన్నారు. కుటుంబంలో వివాదం వచ్చినపుడు భార్యాభర్తలు పరస్పరం చర్చించి విడాకులు తీసుకోవడం, మధ్యవర్తుల సంప్రదింపులతో విడాకులు పొందడం సంప్రదాయంగా వస్తోందన్నారు. అయితే, ట్రిపుల్ తలాక్ పేరుతో కొందరు దీన్ని దుర్వినియోగం చేయడంతో సమస్య తీవ్రత పెరిగిందన్నారు.

సుప్రీం తీర్పును గౌరవిస్తాం

- క్షేత్రస్థాయిలో అమలు సులువు కాదు: అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తానని, అయితే అందులోని సామాజిక అంశాలను మరింత లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సామాజిక సమస్యలకు చట్టాలు పరిష్కారం చూపలేవన్నారు. బాల్యవివాహాలను నిషేధించినా దేశంలో పలుచోట్ల కొనసాగుతూనే ఉన్నాయన్నారు. సుప్రీం తీర్పును అమలు చేయడం క్షేత్ర స్థాయిలో అంత సులువు కాదన్నారు. ఈ తీర్పును పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. ట్రిపుల్ తలాక్ బాధిత ముస్లిం మహిళలు 0.01% కూడా లేరన్నారు. ముస్లిం మహిళల అభివృద్ధి, సాధికారతపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే వారి అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలన్నారు.

ఇది పర్సనల్ లాబోర్డు వైఫల్యం: బుఖారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ముస్లిం పర్సనల్ లా బోర్డు వైఫల్యం వల్లే 'ట్రిపుల్ తలాక్' వివాదం సుప్రీంకోర్టు వరకు వెళ్లిందని ఢిల్లీ జామా మసీదు ఇమామ్ సయీద్ అహ్మద్ బుఖారీ వ్యాఖ్యానించారు. ఈ నీచ పద్ధతితో వంచితులైన మహిళల కష్టాలను పర్సనల్‌లా బోర్డు పట్టించుకొని ఉంటే ఇక్కడిదాకా వచ్చేది కాదన్నారు. "మొదట కోర్టుకు జోక్యం చేసుకొనే హక్కు లేదన్నారు. తర్వాత నిఖా ఒప్పందంలో ట్రిపుల్ తలాక్ చెల్లదని షరతు చేరుస్తామన్నారు. చివరకు ట్రిపుల్ తలాక్ చెప్పేవాడిని సంఘ బహిష్కారం చేస్తామన్నారు. ఇది సరికాదు" అని బుఖారీ వ్యాఖ్యానించారు.

ఉమ్మడి పౌర స్మృతి తెండి: తస్లీమా నస్రీన్

కోల్‌కతా, ఆగస్టు 22: సుప్రీం తీర్పును బంగ్లా రచయిత్రి తస్లీమా నస్రీన్ స్వాగతించారు. ముస్లిం మహిళల పట్ల వివక్ష పోవాలంటే దేశంలో ఉమ్మడి పౌరస్మృతి తేవాలని పిలుపునిచ్చారు. సుప్రీం తీర్పు పర్సనల్ లా బోర్డుకు చెంపదెబ్బని వ్యాఖ్యానించారు. అయితే, దీనివల్ల ముస్లిం మహిళలకు ఏదో ఒరుగుతుందనుకుంటే భ్రమేనని అన్నారు. మత ప్రాతిపదికన చట్టాలు చేయడంలో అర్థం లేదని చెప్పారు. సుప్రీం తీర్పును ప్రముఖ నటి షాబనా అజ్మీ, దియామీర్జా స్వాగతించారు.



ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన అనంతరం ఓ తలాక్ బాధితురాలి భావోద్వేగం

సగమే గెలిచాం!

- చట్టం తేవాలి... శిక్షలు పడాలి
- ముస్లిం మహిళా బోర్డు ఆకాంక్ష



న్యూఢిల్లీ, ఆగస్టు 22: ట్రిపుల్ తలాక్ చెల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముస్లిం మహిళలు ఆనందోత్సాహాలతో స్వాగతించారు. ముఖ్యంగా సామాజిక కార్యకర్తలు తీర్పును స్వాతంత్ర్యానంతరం వచ్చిన అతిగొప్ప సంస్కరణల్లో ఒకటిగా ప్రస్తుతించారు. ఇది ఇస్లాం విజయమని, దేశంలోని ముస్లిం మహిళల విజయమని అఖిల భారత ముస్లిం మహిళల పర్సనల్ లా బోర్డు వ్యాఖ్యానించింది. తీర్పు ముస్లిం మహిళలకు కొత్త ఆశలను కలిగించిందని పేర్కొంది. బోర్డు అధ్యక్షురాలు షాయిస్తా అంబర్ మాట్లాడుతూ, "ట్రిపుల్ తలాక్‌ను శాశ్వతంగా నిషేధిస్తారని ఆశిస్తున్నాం. అది ముస్లిం మహిళల జీవితాలను దుర్భరంగా మార్చింది. నిజానికి ఇస్లాంలో ట్రిపుల్ తలాక్ లేనేలేదు అన్నారు. ఈ వివక్షాపూరితమైన ఏర్పాటు మత పెద్దలమని చెప్పుకొనే వారే ఏర్పాటు చేశారు. లక్షల మంది ముస్లిం మహిళలు ఇబ్బందులు పడ్డారు" అని చెప్పారు. ఎలాంటి ఒత్తిడులకూ లొంగకుండా, అదే సమయంలో షరియాకు హాని జరగకుండా ట్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ సత్వరమే ప్రభుత్వం చట్టం తేవాలని కోరారు. సగం యుద్ధమే గెలిచామని, కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చి, ఈ దురాచారాన్ని కొనసాగిస్తున్న వారిని శిక్షించేంత వరకు పూర్తి విజయం సాధించినట్లు కాదని పిటిషనర్ల తరఫున పోరాడిన ఫరాహ్ ఫయాజ్, జకియా సుమన్, నూర్జహాన్ నియాజ్ తేల్చిచెప్పారు. మహిళా పర్సనల్ లాబోర్డు తరఫున వాదించిన న్యాయవాది చంద్రరాజన్ మాట్లాడుతూ, "తీర్పు చరిత్రాత్మకమే. కానీ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం చట్టం తెచ్చాకే నిజమైన న్యాయం జరుగుతుంది" అన్నారు.

గట్టి చట్టం తేవాలి

- షియా పర్సనల్ బోర్డు

అఖిల భారత షియా పర్సనల్ లా బోర్డు అధికార ప్రతినిధి మౌలానా యాసూబ్ అబ్బాస్ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించారు. ట్రిపుల్ తలాక్ పేరుతో ముస్లిం మహిళలపై జరుగుతున్న వేధింపులకు తెర పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సతికి వ్యతిరేకంగా తెచ్చినంత కఠిన చట్టం తేవాలన్నారు.

సెప్టెంబరు 10న చెబుతాం

- సున్నీ బోర్డు

అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు(సున్నీ వర్కింగ్ కమిటీ సభ్యుడు జఫర్యాబ్ జిలానీ మాట్లాడుతూ, ఈ అంశంపైనా, బాబ్రీ మసీదు అంశంపైనా సెప్టెంబరు 10న భోపాల్లో సమావేశం అవుతున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేసి, భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించుకుంటామనిచెప్పారు.

మిగిలిన రెండూ ఉన్నట్లే!

షరియత్ ప్రకారం మూడు రకాల తలాక్‌లు అమలులో ఉన్నాయి. అవి.. తలాక్-ఎ-బిద్దత్, తలాక్-ఎ-ఎహ్సాన్, తలాక్-ఎ-హసన్. ఇందులో తలాక్-ఎ-బిద్దత్ అంటే... ఒకేసారి వెనువెంటనే మూడుసార్లు తలాక్ చెప్పడం. ఇది చెల్లదని సుప్రీంకోర్టు ఇప్పుడు స్పష్టం చేసింది. అంటే మిగిలిన రెండు విధానాలు అమలులో ఉన్నట్లే. తలాక్-ఎ-ఎహ్సాన్ అంటే.. తలాక్‌ను మూడుసార్లు చెప్పాల్సి ఉంటుంది. మొదటి సారి తలాక్ చెప్పిన తర్వాత మూడు నెలల సమయం తీసుకొని రెండోసారి తలాక్ చెప్పాల్సి ఉంటుంది. మరో మూడు నెలల తర్వాత మూడోసారి (చివరి సారి) తలాక్ చెప్పాలి. అంటే మొత్తం ఆరు నెలల సమయం తీసుకోవాలి. ఈ మధ్య కాలంలో భార్యాభర్తలు శారీరక సంబంధం పెట్టుకోరాదు. రాజీపడితే తలాక్ రద్దవుతుంది. మూడోసారి తలాక్ చెప్పిన తర్వాత వాళ్లకు విడాకులు మంజూరవుతాయి. ఈ మధ్య కాలంలో భార్య ఖర్చులను భర్త భరించాలి. మూడోసారి తలాక్ తర్వాత ఆ భార్యాభర్తలు మళ్లీ కలిసి ఉండే అవకాశం లేదు. ఈ తలాక్ ఇప్పుడు ఎక్కువగా అమల్లో ఉంది. తలాక్ హసన్ కూడా దాదాపుగా ఇలాంటిదే. అయితే, ఈ తలాక్‌ను నెలకోసారి చొప్పున మూడుసార్లు చెప్పాలి.

- సెంట్రల్ డెస్క్

భార్య ఇచ్చే విడాకులు ఖులాహ్..

ఖులాహ్ అంటే భార్య ప్రతిపాదించే విడాకులు. భర్త వేధింపులను భరించలేక అతడి నుంచి విడిపోవాలని భార్య అనుకుంటే ఖులాహ్ ప్రతిపాదించొచ్చు. అయితే, దీన్ని భర్త ఆమోదించాలి. తన నడవడికను సరిచేసుకుంటానని పెద్దల సమక్షంలో హామీ ఇచ్చి భార్య అంగీకారంతో మళ్లీ కాపురం చేసే అవకాశం భర్తకు ఉంది. ఖులాహ్ ఇచ్చే భార్య.. భర్తకు పరిహారం ఇవ్వాలి. ఈ పరిహారం తనకు భర్త పెళ్లి సమయంలో ఇచ్చిన మెహర్ కంటే ఎక్కువగా ఉండరాదు. ఇక ఇప్పుడు వివాదాస్పదమైన ఒకేసారి మూడు తలాక్‌లు ఇచ్చే ప్రతిపాదన ఇస్లాం, షరియత్‌కు విరుద్ధం.

- సెంట్రల్ డెస్క్

అప్పుడు షా బానో...

ఇప్పుడు షాయరా బానో



న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం 1985లో షాబానోకి అన్యాయం జరిగినా.. 2017లో షాయరా బానోకు న్యాయం జరిగింది. షాబానోకి అప్పట్లో సుప్రీం ధర్మాసనం న్యాయం చేసినా అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్యాయం చేసింది. కానీ ఇప్పుడు షాయరా బానోకు మద్దతుగా సుప్రీంకోర్టులో కేంద్రం వాదనలు వినిపించి న్యాయం చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన షాబానో అనే 62 ఏళ్ల మహిళకు 1978లో ఆమె భర్త తలాక్ చెప్పారు. తనకు శాశ్వతంగా మనోవర్తి లభించేలా ఆదేశించాలంటూ షాబానో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు షాబానోకి అండగా నిలిచింది. మనోవర్తి చెల్లించాల్సిందేనని తీర్పునిచ్చింది. అయితే ముస్లిం సంఘాలనుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో ముస్లిం మహిళల చట్టం-1986కు రాజీవ్ గాంధీ సవరణలు తీసుకొచ్చి వారికి మనోవర్తి లేకుండా చేశారు. సుప్రీంకోర్టు తీర్పు నిర్వీర్యం చేశారు. అయితే ఇప్పుడు మాత్రం కేంద్రం మహిళల పక్షాన నిలిచింది.



సుప్రీం తీర్పు చరిత్రాత్మకం




న్యూఢిల్లీ, ఆగస్టు 22: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు మంగళవారం ఇచ్చిన తీర్పును ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని, ముస్లిం మహిళలకు సమానత్వం కల్పించేందుకు, మహిళా సాధికారత సాధించేందుకు బలాన్నిచ్చిందని ట్విటర్‌లో పేర్కొన్నారు.

నవోదయానికి నాంది



న్యూఢిల్లీ, ఆగస్టు 22: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశంలో నవోదయానికి నాంది పలికిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా అన్నారు. ఇది దేశంలోని కోట్ల మంది ముస్లిం మహిళలు ఆత్మాభిమానంతో, సమానత్వంతో జీవించే హక్కును కల్పించిందని పేర్కొన్నారు. దీంతో నవభారత్ దిశగా స్థిరమైన అడుగు పడినట్లయిందన్నారు. ముస్లిం మహిళల ఆవేదనను ప్రభుత్వం సుప్రీం ఎదుట వినిపించినందుకుగాను ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

వివక్ష నుంచి మహిళలకు ఊరట: రాహుల్




న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఏళ్లుగా వివక్షకు గురవుతున్న మహిళలకు ఈ నిర్ణయం ఊరటనిస్తుందని పేర్కొంది. ఆ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ స్పందిస్తూ, ఏకకాలంలో ట్రిపుల్ తలాక్‌ను పక్కన పెట్టాలన్న సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. న్యాయం కోసం పోరాడిన మహిళలకు అభినందనలు అని ట్వీట్ చేశారు.

ఓ మైలురాయి: అటార్నీ జనరల్

ఉమ్మడి పౌరస్మృతి దిశగా అడుగు పడింది: రోహత్గీ





న్యూఢిల్లీ, ఆగస్టు 22: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు మైలురాయి వంటి తీర్పునిచ్చిందని అటార్నీ జనరల్ కేవీ వేణుగోపాల్ అన్నారు. తన తర్వాత అటార్నీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్న ముకుల్ రోహత్గీ.. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో ఈ అంశాన్ని చక్కగా వినిపించారని, మంచి ఫలితాన్ని రాబట్టారని ప్రశంసించారు. ఈ తీర్పుతో దేశంలో ఉమ్మడి పౌరస్మృతి దిశగా ముందుకు అడుగు పడినట్లయిందని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున ఈ అంశంపై వాదనలు వినిపించిన రోహత్గీ.. తీర్పును స్వాగతించారు. ముస్లిం మహిళలు కూడా దేశంలో అందరు పౌరుల్లాగే అన్ని అంశాల్లోనూ భాగం కావచ్చునన్నారు. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పు దేశం సాధించిన ప్రగతికి నిదర్శనమని అదనపు సొలిసిటర్ జనరల్ పింకీ ఆనంద్ అన్నారు. సుప్రీం తీర్పు ప్రగతిశీలమైనదని, ముస్లిం మహిళల హక్కులను కాపాడేదిగా ఉందని మాజీ అటార్నీ జనరల్, సోలీ సొరాబ్జీ అన్నారు. ఈ తీర్పును ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చి ఉంటే ఇంకా బాగుండేదన్నారు.

బీజేపీ.. ఖుషీ ఖుషీ

వాజ్‌పేయి చేయలేని సాహసాన్ని చేసిన మోదీ.. ముస్లిం మహిళలకు ఇచ్చిన మాట నిలిచింది

- **మైనారిటీల భద్రతకూ భరోసా అనే సందేశం**
- **త్వరలో అయోధ్య ఎజెండా కదలిక**
- **చెదిరిన ప్రతిపక్షాల స్వప్నాలు**

న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పుతో బీజేపీ నేతల ఆనందానికి పట్టపగ్గాల్లేకుండా పోయాయి. ఈ తీర్పు నేపథ్యంలో.. 2018లో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మహిళల ఓట్లు తమకే పడతాయన్న ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. తలాక్‌కు వ్యతిరేకంగా సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన ముస్లిం మహిళలకు అండగా నిలబడి.. ఆ శాపం నుంచి వారికి విముక్తి లభించడంలో కీలక పాత్ర పోషించిన మోదీ సర్కారును ముస్లిం మహిళలు మర్చిపోరని, ఎన్నికల సమయంలో కచ్చితంగా తమ పార్టీని వారు గుర్తుంచుకుంటారని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఈ తీర్పుతో ముస్లిం మహిళలకు సామాజిక భద్రత కూడా లభించనుందని, ముస్లిం మహిళల చరిత్రలో మోదీ పేరు నిలిచిపోతుందని ముస్లిం మహిళా సంఘాలు ఇప్పటికే ఆయనను ఆకాశానికి ఎత్తేస్తున్నాయి. మిగతా పార్టీలన్నింటికన్నా భిన్నంగా ఆలోచించిన మోదీ.. ముస్లిం మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని వారు చెబుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయడానికి మోదీకి ఈ తీర్పు రూపంలో మంచి అవకాశం లభించిందని కొంతమంది ముస్లిం మత పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి, ఆర్టికల్ 370, అయోధ్యలో రామమందిర నిర్మాణాల విషయంలో వాజ్‌పేయి చేయలేని పనిని మోదీ చేస్తున్నారు. బీజేపీ ఎజెండాలోని ఈ మూడు అంశాలను నెరవేర్చడానికి తమకు పూర్తి బలం లేకపోవడమే కాకుండా సంకీర్ణ ధర్మాన్ని పాటించేందుకు వాజ్‌పేయి వీటిని పక్కన పెట్టేశారు. అయితే ఇప్పుడు తలాక్ విషయంలో సుప్రీం ఇచ్చిన తీర్పుతో ప్రత్యేకంగా ఉమ్మడి పౌరస్మృతి చట్టం తీసుకురావాల్సిన అవసరం లేకుండా పోయిందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి సంబంధించిన పనులు కూడా డిసెంబరులో ప్రారంభమవుతాయని, దీనికి సంబంధించిన పూర్వరంగాన్ని మోదీ తయారు చేస్తున్నారని సంఘ్, వీహెచ్‌పీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. తలాక్ అంశాన్ని తేల్చినట్లుగానే రామ మందిర నిర్మాణాన్ని కూడా సుప్రీంకోర్టు తేల్చుతుందని, దానికి ముస్లిం మత పెద్దలను ఒప్పించే పనిలో మోదీ ఉన్నారన్నది వారి నమ్మకం. తలాక్ అంశాన్ని రాబోయే ఎన్నికల్లో తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ నేతలు అప్పుడే తమ వ్యూహాలకు పదును పెట్టారు. ప్రతిపక్షాలను ఆత్మరక్షణలో పడేసి మైనారిటీలకూ తామే అండగా ఉంటామన్న భరోసాని కలిగించేందుకు తగిన తంత్రాన్ని మోదీ, షాలు రూపొందిస్తున్నారు.



ఒక్కో మెట్టూ దాటుకుంటూ...

ట్రిపుల్ తలాక్ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి బీజేపీ మొదటి నుంచి పావులు కదుపుతూ వచ్చింది. ట్రిపుల్ తలాక్ దురాచారంపై ముస్లిం మహిళల్లో చైతన్యం తీసుకొచ్చారు. తర్వాత తలాక్‌కు తలాక్ చెప్పాల్సిందేనంటూ మోదీ గట్టిగా వాదించడంతో ముస్లిం మహిళల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ క్రమంలో ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015లో షాయరా బానో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమెకు మోదీ బాసటగా నిలబడ్డారు. వారం క్రితం పంద్రాగస్టు వేడుకల్లో కూడా ప్రధాని మోదీ తలాక్ అంశాన్ని ప్రస్తావిస్తూ ముస్లిం చెల్లెళ్లు, తల్లులకు అండగా ఉంటానని తెలిపారు. తలాక్‌పై తీపి కబురు కోసం దేశంలోని 90మిలియన్ల ముస్లిం మహిళలు ఎదురు చూశారు. అంటే తలాక్ అంశం మాకు కొత్త ఓటు బ్యాంకును దగ్గరకు చేర్చిందనే కదా అర్థం అని అని బీజేపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షాల కలలు చెదరిన వేళ..

తలాక్ అంశం బీజేపీకి అనుకూలంగా మారడంతో కాంగ్రెస్‌తో పాటు మిగతా ప్రతిపక్షాలు కలలు ఒక్కసారిగా చెదిరిపోయాయి. తలాక్‌ను అత్యున్నత న్యాయస్థానమే రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేయడంతో దానికి వ్యతిరేకంగా గొంతు విప్పలేని పరిస్థితి ప్రతిపక్షాలకు కలిగింది. మోదీ పాటకు వంతపాడటం మినహా వేరే దారిలేకుండా పోయింది. కాంగ్రెస్ సీనియర్ నేత కపిల్ సిబల్ సుప్రీంకోర్టులో తలాక్‌కు వ్యతిరేకంగా ముస్లిం పర్సనల్ లాబోర్డుకు అనుకూలంగా వాదించడాన్ని బీజేపీ నేతలు ఒక అస్త్రంగా మలుచుకోబోతున్నారు. దీంతో కాంగ్రెస్ కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోంది. సెక్యులరిజం పేరుతో కాంగ్రెస్ వేసుకున్న లెక్కలన్నింటినీ తలాక్ దెబ్బతో మళ్లీ సవరించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ముస్లిం మహిళల విడాకుల కోసం పార్లమెంటులో తీసుకురాబోయే చట్టాన్ని ఆమోదించే సమయంలో ప్రతిపక్షాలు ఏవిధంగా వ్యవహరిస్తాయో వేచి చూడాల్సిందే.

రెండేళ్లు.. ఎన్నో మలుపులు!

ట్రిపుల్ తలాక్ కేసు సాగిందిలా!

2015 అక్టోబరు 16: విడాకుల్లో ముస్లిం మహిళలు లింగవివక్షకు గురవుతున్నారో లేదో పరిశీలించేందుకు ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాలని చీఫ్ జస్టిస్‌కు సుప్రీంకోర్టు బెంచ్ వినతి.

2016: భర్తలు ట్రిపుల్ తలాక్ చెప్పి అన్యాయంగా తమను వదిలేశారంటూ సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన షాయిరా బానో, గుల్షన్ పర్వీన్, అతియా సాబ్రీ (యూపీ), ఇస్రత్ జెహాన్ (బెంగాల్), ఆఫ్రీన్ రెహ్మాన్ (రాజస్థాన్).

2016 ఫిబ్రవరి 5: ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా, బహుభార్యత్వంలో రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాల్లో సహకరించాలని నాటి అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీకి సుప్రీంకోర్టు సూచన.

మార్చి 28: పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వ అంశాలపై అత్యున్నత స్థాయి కమిటీనివేదిక ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం ఆదేశం. ముస్లిం పర్సనల్ లా బోర్డు, పలు సంస్థల ఇంప్లీడ్‌కు అనుమతి.

అక్టోబరు 7: ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా, బహుభార్యత్వాలను తీవ్రంగా వ్యతిరేకించిన కేంద్రం. భారత రాజ్యాంగ చరిత్రలో ఏ ప్రభుత్వమూ ఇలాంటి వైఖరి తీసుకోలేదు.

2017 ఫిబ్రవరి 14: సుమోటోగా తాను విచారిస్తున్న కేసుకు మిగతా పిటిషన్లన్నిటినీ జోడించిన సుప్రీంకోర్టు.

ఫిబ్రవరి 16: ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా, బహుభార్యత్వాల రాజ్యాంగబద్ధతపై విచారించి నిర్ణయం తీసుకోవడానికి ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన.

మార్చి 27: ఆ మూడు అంశాలపై దాఖలైన పిటిషన్లకు విచారణార్హత లేదని ముస్లిం పర్సనల్ లాబోర్డు వాదన.

మార్చి 20: ఈ అంశాలు చాలా ముఖ్యమైనవేనన్న కోర్టు. మే 11 నుంచి రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుగుతుందని వెల్లడి.

మే 11: ట్రిపుల్ తలాక్ ఆచారం మతసంబంధమైనదో కాదో పరిశీలిస్తామని ధర్మాసనం వెల్లడి.

మే 12: ట్రిపుల్ తలాక్ ఆచారం దారుణమని కోర్టు స్పష్టీకరణ.

మే 15: ట్రిపుల్ తలాక్‌ను కోర్టు రద్దు చేస్తే ముస్లిం వివాహాలు, విడాకుల క్రమబద్ధీకరణకు కొత్త చట్టం తెస్తామని కేంద్రం వెల్లడి.

మే 16: ట్రిపుల్ తలాక్ 1400 ఏళ్లుగా మత విశ్వాసాలకు సంబంధించిందని పర్సనల్ లా బోర్డు వెల్లడి.

మే 17: నిఖానామా సందర్భంగా ట్రిపుల్ తలాక్‌ను అంగీకరించనని చెప్పే అవకాశం ముస్లిం మహిళకు ఇవ్వొచ్చా అని పర్సనల్ లా బోర్డుకు సుప్రీం ప్రశ్న. ట్రిపుల్ తలాక్ ఇస్లాంలో భాగం కానేకాదని, మెజారిటీ-మైనారిటీ గొడవ కూడా కాదని కేంద్రం స్పష్టీకరణ.

మే 18: రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వాయిదా

మే 22: ట్రిపుల్ తలాక్‌తో పెళ్లి రద్దుచేసుకోకూడదని పెళ్లికొడుకులకు ఖాజీలు చెప్పేలా సూచిస్తామని పర్సనల్ లా బోర్డు అఫిడవిట్. ట్రిపుల్ తలాక్ చెప్పే ముస్లింలను సామాజికంగా బహిష్కరించడం, వివాహ వివాదాల పరిష్కారానికి మధ్యవర్తి నియామకం వంటి మార్గదర్శకాలు జారీచేస్తామని వెల్లడి.

ఆగస్టు 22: ముమ్మారు తలాక్ చెప్పే ఆచారం రాజ్యాంగవిరుద్ధం, అక్రమమే గాకుండా పవిత్ర ఖురాన్‌కు కూడా వ్యతిరేకమని రాజ్యాంగ ధర్మాసనం (3-2 మెజారిటీతో) తీర్పు. ఆరు నెలలపాటు ట్రిపుల్ తలాక్‌పై నిషేధం విధించాలని, ఆలోపు పార్లమెంటులో చట్టం చేయాలని చీఫ్‌జస్టిస్ ఖేహర్, జస్టిస్ అబ్దుల్ నజీర్ సూచన.

కొత్త చట్టం చేయం!

ట్రిపుల్ తలాక్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలు చాలు

- **ఇన్‌స్టంట్ తలాక్ చెబితే గృహహింస కేసు!**
- **సుప్రీంతీర్పుపై రాష్ట్రాలకు సలహా ఇస్తాం: కేంద్రం**

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రకటించిన తర్వాత దాన్ని నిషేధిస్తూ కొత్తగా చట్టం చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కూడా ఈ దురాచారాన్ని పాటించే వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి కొత్తగా చట్టం అక్కర్లేదని, గృహహింస తదితర చట్టాలు చాలని అభిప్రాయపడింది. ట్రిపుల్ తలాక్ వివాదాల్లో సుప్రీంకోర్టు తీర్పు వర్తించేట్లు చూడాలని అన్ని రాష్ట్రాలను కేంద్రం కోరనున్నట్లు హోంశాఖ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు త్వరలో అడ్వయిజరీ పంపనున్నట్లు చెప్పాయి. "ప్రభుత్వం ఈ సమస్యను నిర్మాణాత్మక పద్ధతిలో చేపడుతుంది. తీర్పును ప్రాథమికంగా పరిశీలిస్తే ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని, చట్ట విరుద్ధమని ధర్మాసనంలోని మెజారిటీ సభ్యులు తేల్చిచెప్పారు" అని న్యాయమంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు. ట్రిపుల్ తలాక్‌ను కొట్టేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎలా అమలు చేస్తారని, చట్టం ఎందుకు చేయబోవడం లేదని అడిగిన ప్రశ్నలకు న్యాయశాఖ అధికారి ఒకరు సమాధానం ఇచ్చారు. ఇక నుంచి భర్త ట్రిపుల్ తలాక్ చెప్పినా వారి వివాదం రద్దు కాబోదన్నారు. "సుప్రీం కోర్టు తీర్పు వచ్చినప్పటి నుంచి ఎవరు ట్రిపుల్ తలాక్ చెప్పినా దాన్ని పరిగణనలోకి తీసుకోరు. భర్త వైవాహిక బాధ్యతలు కొనసాగుతూనే ఉంటాయి. ట్రిపుల్ తలాక్ చెప్పిన భర్తపై పోలీస్ స్టేషన్లో గృహ హింస చట్టం కింద కేసు పెట్టే అధికారం భార్యకు ఉంటుంది" అని తెలిపారు. ఇప్పటికే ఉన్న శిక్షా నిబంధనలు ట్రిపుల్ తలాక్ దురాచారాన్ని అడ్డుకోగలవన్నారు. లా కమిషన్ సుప్రీంకోర్టు తీర్పును ఉమ్మడి పౌరస్మృతి కోణంలో అధ్యయనం చేయనుంది.

రాజ్యాంగ ధర్మాసనం దృష్టిలో 'పర్సనల్ లా' ఏమిటనేది లా కమిషన్ వెలికితీయనుంది. మత విశ్వాసాలు, మత విధానాలపై ప్రశ్నలకు 400 పేజీల తీర్పులో సమాధానాలను వెతకనుంది. ఉమ్మడి పౌరస్మృతిపై న్యాయ కమిషన్ ఇచ్చే నివేదికను కేంద్ర ప్రభుత్వం అఖిలపక్షం ముందు ఉంచుతుంది. ట్రిపుల్ తలాక్ తీర్పు కోసమే న్యాయ కమిషన్ ఉమ్మడి పౌర స్మృతి అధ్యయనాన్ని నెమ్మదిగా కొనసాగించింది.

గృహహింస చట్టం నిర్వీర్యం

- **సుప్రీం '498(ఏ)' తీర్పుపై మహిళా సంఘాల పిటిషన్**

న్యూఢిల్లీ, ఆగస్టు 22: మహిళలను హింసించే వారు శిక్షల నుంచి తప్పించుకునేలా గృహహింస చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారంటూ జాతీయ మహిళా కమిషన్‌కు పలు మహిళా సంఘాలు పిటిషన్‌ను సమర్పించాయి. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చిన రోజే.. 150 మహిళా సంఘాలు ఇటీవలే గృహహింస చట్టంలోని 498(ఏ) సెక్షన్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు గురించి పిటిషన్ దాఖలు చేశాయి. అంతేగాకుండా మహిళా కమిషన్‌లో పురుషుల (అన్యాయంగా కేసులు ఎదుర్కొంటున్నామనే వారు) కోసమూ ఓ విభాగాన్ని ఏర్పాటు చేయాలంటూ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి మేనకగాంధీ ఆదేశాలనూ పిటిషన్‌లో తప్పుబట్టాయి. అయితే వారి పిటిషన్‌పై స్పందించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ లలితా కుమారమంగళం.. భావోద్వేగాలతో 498(ఏ) సెక్షన్‌ను దుర్వినియోగం చేయడాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

'సెక్షన్ 377' పైనా స్పందించండి

- **స్వలింగ సంపర్కానికి మద్దతివ్వండి**
- **సుప్రీంకు ఎల్జీబీటీ హక్కుల కార్యకర్తల మొర**
- **వైవాహిక అత్యాచారంపైనా..!: మహిళా హక్కుల కార్యకర్తలు**

న్యూఢిల్లీ, ఆగస్టు 22: ఒకేసారి ముమ్మారు తలాక్‌కు దేశ అత్యున్నత న్యాయస్థానం చెల్లదని చారిత్రాత్మక తీర్పు వెలువరించిన నేపథ్యంలో సెక్షన్ 377(పరస్పర అంగీకారంతో వయోజనలు మధ్య సాగే స్వలింగ సంపర్కం నేరం)పైన కూడా స్పందించాలని ఎల్జీబీటీ హక్కుల కార్యకర్తలు విన్నవిస్తున్నారు. ట్రిపుల్ తలాక్ తీర్పుతోనైనా ప్రజలు మరిన్ని ప్రగతిశీల చట్టాలకు మద్దతునివ్వాలని గే హక్కుల కార్యకర్త హరీశ్ అయ్యర్ అన్నారు. అదేవిధంగా, వైవాహిక అత్యాచారంపైనా స్పందించాలని కొందరు మహిళలు కోరుతున్నారు. వైవాహిక అత్యాచారం, సెక్షన్ 377పై పోరాడాల్సిన సరైన సమయం ఇదేనని అంటున్నారు. 'ప్రియమైన సుప్రీం కోర్టు.. దయచేసి ఇక వైవాహిక అత్యాచారం, మైనర్ భార్యల కేసులపై స్పందించండి' అని ఆలిండియా ప్రొగ్రెసివ్ వుమెన్స్ అసోసియేషన్ కార్యదర్శి కవిత కృష్ణన్ కోరారు.

దేశం నుంచే తరిమికొడతాం

డ్రగ్స్‌పై కేంద్ర, రాష్ట్ర సంస్థల ప్రతిన.. స్మగ్లర్లు భయపడేలా మూకుమ్మడి దాడులు

- **విదేశీయులపై గట్టి నిఘా.. పాస్‌పోర్టులపై దృష్టి**
- **ముంబై, చెన్నై, వైజాగ్ పోర్టులపై డేగకన్ను**
- **వీలైతే ఇంటర్‌పోల్ సాయం కూడా**
- **ఇకమీదట ప్రతి రెండు నెలలకోసారి సమావేశం**
- **ఎక్సైజ్, ఎన్‌సీబీ, డీఆర్ఐ, కస్టమ్స్, ఇమిగ్రేషన్ అధికారుల భేటీ**

హైదరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులను పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌పై మూకుమ్మడి దాడులు నిర్వహించి దేశం నుంచి తరిమికొట్టాలని కేంద్ర, రాష్ట్ర సంస్థలు సంకల్పం తీసుకున్నాయి. ఇక ముందు చేసే దాడులు మరింత తీవ్రంగా.. స్మగ్లర్లు వెన్నులో వణుకు పుట్టేలా ఉండాలని నిర్ణయించాయి. "యువత, విద్యార్థులు, సినీ ప్రముఖులు, ఐటీ ప్రొఫెషనల్స్‌ను డ్రగ్స్ బారి నుంచి కాపాడుదాం. డ్రగ్స్ సరఫరా విధానం (మోడస్ ఆపరెండీ) ఏమిటో పసిగట్టి, అడ్డుకట్ట వేద్దాం. విదేశీయులు, వారి పాస్‌పోర్టులపై నిఘా పెడదాం. ఏ డ్రగ్ ఏ దేశం నుంచి వస్తోంది. కొత్తగా పుట్టుకొస్తున్న డ్రగ్స్ ఏమిటి? మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్కడ? వంటి అంశాలపైనా దృష్టి పెడదాం. సీపోర్టులు, ఎయిర్‌పోర్టుల వద్ద గట్టి నిఘా పెట్టి డ్రగ్స్ భూతాన్ని తరిమికొడదాం" అని ప్రతినబూనాయి. డ్రగ్స్‌పై మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ఎక్సైజ్, పోలీసు, ఎన్‌సీబీ, డీఆర్ఐ, కస్టమ్స్, ఇమిగ్రేషన్, రైల్వే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్పీ సింగ్, జోనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ సిన్హా, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ ఏడీజీ ఎంకే సింగ్, ఏడీ ప్రసాద్ అడెల్లి, పోలీసు శాఖ నుంచి అడిషనల్ డైరెక్టర్ జనరల్ గోవింద్ సింగ్, రాచకొండ కమిషనరేట్ అడిషనల్ డీసీపీలు డీవీ శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ కమిషనర్ ఆర్వీ చంద్రవదన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కమాండెంట్ సుధీర్ కుమార్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన అసిస్టెంట్ కమిషనర్ షక్ కరీముల్లా, కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ ఆర్‌కే రామన్, ఇమిగ్రేషన్ బ్యూరో అసిస్టెంట్ డైరెక్టర్ ఏకే మహంతి పాల్గొన్నారు. ఇలాంటి సమావేశం హైదరాబాద్‌లో జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల ప్రస్తుత పరిణామాలు, కొకైన్ రవాణా నెట్‌వర్క్, ఆఫ్రికా డ్రగ్స్ రవాణా నెట్‌వర్క్, సీపోర్టు, ఎయిర్ పోర్టుల ద్వారా డ్రగ్స్ అక్రమ రవాణా అంశాలపై ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు.

సీ పోర్టులే స్వర్గధామం!

దేశంలో ప్రధాన నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోల్‌కతాల్లో డ్రగ్స్‌ను ఎలా కట్టడి చేయాలి, మున్ముందు ఎలాంటి దాడులు చేయాలన్నదాని గురించి చర్చించారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి ప్రధాన నగరాలకు ఎక్కువగా ఆఫ్రికన్ దేశాలు, నెదర్లాండ్స్ నుంచి డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని గుర్తించారు. నెదర్లాండ్స్ నుంచి ఎక్కువగా ఎల్ఎస్‌డీ వస్తుందని, ఆఫ్రికన్ దేశాల నుంచి కొకైన్, డీఎంటీ, ఎండీఎంఏ వంటి డ్రగ్స్ వస్తున్నాయని ఎన్‌సీబీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్పీ సింగ్ వివరించారు. హైదరాబాద్ వంటి నగరాలకు ప్రధానంగా వైజాగ్ సీపోర్టు నుంచి ఎక్కువగా డ్రగ్స్ వస్తున్నాయని, ఈ దృష్ట్యా అక్కడ కస్టమ్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముంబై, చెన్నై, కోల్‌కతా సీపోర్టుల వద్దా నిఘా పెంచాలని నిర్ణయించారు. శంషాబాద్ వంటి ఎయిర్‌పోర్టులో చాలా సార్లు డ్రగ్స్ పట్టుబడ్డాయని, ఇలాంటి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుల వద్దా నిఘాను తీవ్రతరం చేయాలని సూచించారు. ముఖ్యంగా సీపోర్టులు, ఎయిర్‌పోర్టుల్లో ఆఫ్రికన్ నేషనల్స్‌పై ఓ కన్నేసి ఉంచాలని చెప్పారు. చాలా మంది విదేశీ స్మగ్లర్లు రూట్స్‌ను మారుస్తూ డ్రగ్స్‌ను తరలిస్తున్నారని అంచనా వేశారు. ఆఫ్రికన్ దేశాల నుంచి డ్రగ్స్‌ను తెచ్చేవారు.. కొన్ని సార్లు గల్ఫ్ దేశాల మీదుగా వస్తున్నారని, మరోసారి రూటు మారుస్తున్నారని గుర్తించారు. హైదరాబాద్ వంటి నగరాల్లో విదేశీయులు ఎక్కడెక్కడ నివసిస్తున్నారు, వీరి పాస్‌పోర్టులు ఎక్స్‌పైర్ అయ్యాయా అన్న విషయాలన్నీ గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. ఒకవేళ పాస్‌పోర్టుల గడువు మీరితే... వెంటనే ఇమిగ్రేషన్ అధికారులకు సమాచారం ఇచ్చి, వారిని దేశం నుంచి పంపించాలని నిర్ణయించారు.

పబ్‌లు, క్లబ్‌లపై అప్రమత్తం

ప్రధాన నగరాల్లోని డ్రగ్స్ డెన్‌లను గుర్తించి, దాడులు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా పబ్‌లు, క్లబ్బులు, బార్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. స్కూళ్లు, ఐటీ సంస్థలు, సినీ ఇండస్ట్రీ విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని నిర్ణయించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతకు డ్రగ్స్ భూతం అంటుకోకుండా గురుతర బాధ్యతను తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా గుట్టుగా నిఘాను పెంచాలని నిర్ణయించారు. డ్రగ్స్ స్మగ్లర్లు ఒక రాష్ట్రంలో డగ్స్‌ను విక్రయించి, వెంటనే మరో రాష్ట్రానికి వెళ్లిపోతున్నారని.. ఇలా ఒక రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మినట్లు సమాచారం అందగానే... ఆ స్మగ్లర్ గురించి వెంటనే పొరుగు రాష్ట్రాలను అప్రమత్తం చేయాలన్నారు. డ్రగ్స్ మూలాలను కనిపెట్టేందుకు అవసరమైతే ఇంటర్‌పోల్ సహాయాన్ని తీసుకోవాలని నిర్ణయించారు. దేశం తరపున ఎన్‌సీబీ అధికారులే ఇంటర్‌పోల్ సహాయాన్ని కోరుతారని అన్నారు. అంతర్జాతీయ స్మగ్లర్ల విషయంలోనూ ఇదే పంథాను పాటించాలని చెప్పారు. దాడులపై డ్రగ్స్ కంట్రోల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు మరింత మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. తెలంగాణ నుంచి ఇదివరకే ఒక బృందం శిక్షణ తీసుకుందని, అవసరమైతే మరో బృందాన్ని శిక్షణకు పంపిస్తామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ తెలిపారు.


ఇకనైనా న్యాయం జరుగుతుందా?

- **సుప్రీం తీర్పుపై బాధిత మహిళల్లో సందేహాలు**

హైదరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పుపై బాధిత ముస్లిం మహిళలు ఏమనుకుంటున్నారు? తమకు ఇకనైనా న్యాయం జరుగుతుందనే భరోసాతో ఉన్నారా? ఈ ప్రశ్నలకు సుప్రీం తీర్పు వెలువడిన అనంతరం జరిగిన ఈ ఘటనే ఉదాహరణ. అది హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని మహిళా పోలీస్ స్టేషన్. సమయం.. ఉదయం 11:30 గంటలు.. షాజియా అనే ఓ వివాహిత ఆదరాబాదరాగా అక్కడికి వచ్చారు. అక్కడనున్న సీఐ మాధవీ లతను ఉద్దేశించి ఆమె అడిగిన తొలి ప్రశ్న.. "ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల నాకు ఇకనైనా న్యాయం జరుగుతుందా?" అనే!! భర్తపై షాజియా పదిహేను రోజుల క్రితం మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుప్రీం తీర్పు.. మంగళవారం నుంచే అమల్లోకి వస్తుందని, సోమవారం వరకు దాఖలైన కేసుల విషయంలో ఏమీ చేయలేమని షాజియాకు సీఐ వివరించారు. అంతలోనే షాజియా.. "నిఖాను నేను కాపాడుకోలేకపోవచ్చు.. తల్లిదండ్రులు నా భర్తకు కట్నంగా ఇచ్చిన నగదు, ఇతర లాంఛనాలనైనా తిరిగి పొందగలానా? నా కూతురి పోషణకుగాను నెలవారీ ఖర్చులనైనా ఆయన నుంచి పొందవచ్చా?" అని షాజియా.. దీనంగా ప్రశ్నించారు. ఈ ఒక్క కేసులో కాదు.. దేశవ్యాప్తంగా సుప్రీం వెలువరించిన తీర్పుపై బాధిత మహిళల్లో ఎన్నో సందేహాలున్నాయి. కాగా ట్రిపుల్ తలాక్‌పై ఇటీవల బషీర్‌బాగ్ మహిళా పోలీస్ స్టేషన్‌కు వారానికి పది చొప్పున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో చాలామటుకు గల్ఫ్ దేశాల నుంచి ఫోన్ ద్వారా, మెసేజ్‌ల ద్వారా చెప్పిన తలాక్ కేసులే ఎక్కువ ఉండటం గమనార్హం.

20 ఏళ్ల తర్వాత హిందూమతంలోకి!

- **మైసూరులో 'ఘర్ వాపసి'**



హోమాల మధ్య శేషాద్రి, ఆర్య

బెంగళూరు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మైసూరు నగరానికి చెందిన సయ్యద్ అబ్బాస్, అతని కుమారుడు సయ్యద్ అఫీక్... హిందూ మతంలో చేరారు. 20 ఏళ్ల క్రితం వీరు హిందూమతాన్ని వదిలి ఇస్లాం సంప్రదాయాన్ని అనుసరించడం ప్రారంభించారు. రెండు దశాబ్దాలపాటు అందులోనే కొనసాగారు. ప్రస్తుతం మనసు మార్చుకున్న సయ్యద్ అబ్బాస్ హిందూ మతంలోకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. శ్రీరామసేన వ్యవస్థాపకుడు ప్రమోద్‌ముతాలిక్ నేతృత్వంలో మంగళవారం మైసూరు దేవరాజ్ మొహల్లా ఆర్యభవన్‌లో ఇందుకోసం 'ఘర్ వాపసి' కార్యక్రమం నిర్వహించారు. వేదమంత్రాలతో హోమం నిర్వహించిన అనంతరం వారు తమ పూర్వపు పేర్లను తిరిగి స్వీకరించారు. తండ్రి శేషాద్రిగానూ, కుమారుడు హర్షల్‌ఆర్యగా పేరు మార్చుకున్నారు.

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

maa movies	హరియాణా X దబాంగ్ రాత్రి 8.గం
Star Sports 2	యోధా X తమిళ్ తలైవాస్ రాత్రి 9.గం

జూనియర్ హాకీ కోచ్‌గా జూడ్ ఫెలిక్స్



న్యూఢిల్లీ: భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్ జూడ్ ఫెలిక్స్ సెబాస్టియన్ జూనియర్ హాకీ జట్టు కోచ్‌గా నియమితుడయ్యాడు. ఒలింపిక్స్, వరల్డ్ చాంపియన్‌షిప్‌ను దృష్టిలో పెట్టుకుని 33 మంది జూనియర్ ఆటగాళ్లకు జూడ్ శిక్షణ ఇవ్వనున్నాడు. జూడ్ 1993-95 మధ్య జాతీయ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 1993 వరల్డ్ కప్, 1994 ఆసియా క్రీడల్లో జట్టుకు సారథ్యం వహించాడు. 1995లో అర్జున అవార్డును అందుకున్నాడు.



దేవేంద్ర సర్దార్ సింగ్

ఖేల్‌రత్నాలు దేవేంద్ర, సర్దార్

- ప్రసాద్‌కు ద్రోణాచార్య, హకీమ్‌కు ధ్యాన్‌చంద్
- సాకేత్, జ్యోతి సురేఖకు అర్జున
- క్రీడా అవార్డులు ఖరారు
- 29న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ: భారత పారా అథ్లెట్ దేవేంద్ర జఝారియా, హాకీ స్టార్ సర్దార్ సింగ్ భారత అత్యున్నత క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న గెలుచుకున్నారు. తెలుగు క్రీడాకారులు సాకేత్ మైనేని (టెన్నిస్), వెన్నం జ్యోతి సురేఖ (ఆర్చరీ) అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ క్రీడా పురస్కారాల జాబితాను కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఖరారు చేసింది. మొత్తంగా ముగ్గురికి ధ్యాన్‌చంద్, ఏడుగురికి ద్రోణాచార్య, 17 మందికి అర్జున అవార్డులు లభించాయి. జావెలిన్ త్రోయర్ దేవేంద్ర పారాలింపిక్స్‌లో రెండు స్వర్ణాలు సాధించాడు. భారత మాజీ కెప్టెన్ సర్దార్ హాకీలో ఎన్నో ఏళ్లుగా విశేషంగా రాణిస్తున్నాడు. ఈ ఇద్దరి సేవలకు ఖేల్‌రత్న దక్కింది. ఇక, హైదరాబాద్ ఫుట్‌బాల్ దిగ్గజం సయ్యద్ షాహిద్ హకీమ్ ధ్యాన్‌చంద్, ఏలూరుకు చెందిన బ్యాడ్మింటన్ కోచ్ జీఎస్ఎస్‌వీ ప్రసాద్ ద్రోణాచార్య (జీవన సాఫల్యం) అవార్డుకు ఎంపికయ్యారు. బ్యాడ్మింటన్ వర్గాల్లో గంగూలీ ప్రసాద్‌గా సుపరిచితుడైన ప్రసాద్ ప్రస్తుతం బెంగళూరులోని సాయ్ సెంటర్‌లో కోచ్‌గా పని చేస్తున్నారు. ప్రఖ్యాత ఫుట్‌బాల్ కోచ్ ఎస్ఏ రహీమ్ కుమారుడైన హకీమ్.. ఫిఫా అండర్-17 ప్రపంచకప్ కోసం సాయ్ చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. వీరంతా జాతీయ క్రీడా దినోత్సవం అయిన.. ఈనెల 29న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్నారు. ఖేల్‌రత్న గ్రహీతలకు పురస్కారంతో పాటు రూ. 7.5 లక్షలు, అర్జున, ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్ అవార్డీలకు రూ. 5 లక్షల నగదు బహుమతి అందిస్తారు.

సీటీఎల్ కాంట్రాక్ట్ రద్దు

- విజయ్ అమృత్‌రాజ్‌కు ఐటా షాక్

న్యూఢిల్లీ: ఆఖిల భారత టెన్నిస్ సంఘం (ఐటా).. దిగ్గజ ప్లేయర్ విజయ్ అమృత్‌రాజ్‌కు షాకిచ్చింది. అతని ఆధ్వర్యంలో నడుస్తున్న చాంపియన్స్ టెన్నిస్ లీగ్ (సీటీఎల్) కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తున్నట్టు మంగళవారం ప్రకటించింది. ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. అయితే, సమస్యను పరిష్కరించి, ఈ సీజన్ నిర్వహణ కోసం ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే లీగ్‌ను రద్దు చేయడం అన్యాయం అని విజయ్ ఆవేదన వ్యక్తం చేశాడు. అమృత్‌రాజ్ అధ్వర్యంలోని సెకండ్ సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఐటా 2014లో తొమ్మిదేళ్ల కాలానికి ఒప్పందం కుదర్చుకుంది. అయితే, తొలి రెండు సీజన్ల మిగులు మొత్తంతో పాటు, 2016 సీజన్‌కు గాను వార్షిక ఫీజుగా నిర్దేశించిన రూ. 30 లక్షలను చెల్లించడంలో లీగ్ నిర్వాహకులు విఫలయ్యార'ని ఐటా సెక్రెటరీ జనరల్ హిరోన్మన్ చటర్జీ తెలిపాడు. అందుకే, రద్దు చేశామన్నాడు.




సాయిప్రణీత్

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ఒలింపిక్ పతక విజేత సింధు జోరు మొదలైంది. ఈ మెగా టోర్నీలో రెండుసార్లు కాంస్య పతకాలు సాధించిన తెలుగు తేజం అలవోక విజయంతో ప్రీ క్వార్టర్స్‌కు చేరుకుంది. ఈ సారి స్వర్ణమే లక్ష్యమని చెప్పిన సింధు ఆ దిశగా అడుగు ముందుకేసింది. పురుషుల సింగిల్స్‌లోనూ సాయి ప్రణీత్, అజయ్ జయరామ్ ఆరంభ రౌండ్‌లో శుభారంభం చేశారు.

- ప్రీ క్వార్టర్స్‌కు చేరిక
- ప్రణీత్, జయరాం ముందంజ
- మిక్స్‌డ్‌లో భారత్‌కు నిరాశ
- అశ్విని-సిక్కి జోడీ విజయం

సింధు జోరు!



స్టార్ స్పోర్ట్స్-1
మ.3.30 నుంచి

సింధు

గ్లాస్గో: భారత ఏస్ షట్లర్ పీవీ సింధు ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ప్రీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. మంగళవారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో రెండుసార్లు కాంస్య పతక విజేత, నాలుగో సీడ్ సింధు 21-16, 21-14తో కిమ్ హో మిన్ (కొరియా)పై వరుస గేముల్లో గెలుపొందింది. దీంతో మిన్‌పై తన గెలుపోటముల రికార్డును 4-1కి పెంచుకుంది. కాగా.. పురుషుల సింగిల్స్ తొలిరౌండ్లో 15వ సీడ్ సాయి ప్రణీత్, అజయ్ జయరాం విజయాలు సాధించారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రణవ్ చోప్రా-సిక్కిరెడ్డి జోడీ శుభారంభం చేయగా.. సుమీత్‌రెడ్డి-అశ్విని పొన్నప్ప, సాత్విక్ సాయిరాజ్-మనీషా జోడీలు మాత్రం తొలిరౌండ్లోనే ఓటమి పాలయ్యాయి.



అజయ్ జయరాం

సింధు ప్రతీకారం

తొలి రౌండ్లో సింధుకు బై లభించింది. అయితే కిమ్ హో మిన్‌తో జరిగిన రెండోరౌండ్లో ఆమె అలవోక విజయం సాధించింది. గతేడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో కిమ్ చేతిలో పరాజయంపాలైన సింధు ఈసారి మెరుగైన ప్రదర్శనతో ఆ ఓటమికి బదులు తీర్చుకుంది. ఆరంభంలోనే వరుసగా 8 పాయింట్లు సాధించిన హైదరాబాదీ 8-0తో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించింది. బ్రేక్ సమయానికి 11-5తో నిలిచింది. అయితే విరామం తర్వాత పుంజుకున్నట్టు కనిపించిన కిమ్ 8-12తో ఆధిక్యాన్ని తగ్గించే ప్రయత్నం చేసింది. కానీ.. సింధు ఆ చాన్స్ ఇవ్వలేదు. 16-10తో ముందంజ వేసిన ఆమె ఆపై 20-14తో గేమ్ పాయింట్‌పై నిలిచింది. ఈ దశలో కిమ్ రెండు గేమ్ పాయింట్లు కాపాడుకుని రేసులోకొచ్చింది. కానీ.. ఆ వెంటనే విన్నర్‌తో సింధు తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. ఇక రెండో గేమ్ ఆరంభంలోనూ సింధు 8-3తో ఆధిక్యంలోకి దూసు కెళ్లింది. ఈ దశలో కిమ్ పోరాడింది. 8-10తో సింధుకు చేరువైంది. అయితే సింధు మాత్రం తనదైన శైలిలో విజృంభిస్తూ 19-12తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. చివర్లో కిమ్ నుంచి ప్రతిఘటన లేకపోవడంతో ఈ గేమ్‌తోపాటు మ్యాచ్ సింధు సొంతమైంది.

ప్రణీత్ సులువుగా..

సింగపూర్ ఓపెన్‌లో టైటిల్ సాధించి ఫామ్‌లో ఉన్న సాయి ప్రణీత్ ఈ మెగా టోర్నీని విజయంతో ప్రారంభించాడు. తొలిరౌండ్లో ప్రణీత్ 21-18, 21-17తో వీ నాన్ (హాంకాంగ్)పై వరుస గేముల్లో విజయం సాధించాడు. 48 నిమిషాలపాటు సాగిన ఈ మ్యాచ్‌లో వీ నాన్ ఆరంభంలో గట్టి పోటీనివ్వడంతో ప్రణీత్ 5-9తో వెనకబడ్డాడు. ఓ దశలో 14-16తో తొలిగేమ్ కోల్పోయేలా కనిపించాడు. కానీ.. ఆ తర్వాత అద్భుత ప్రదర్శన చేసి ఆ గేమ్‌ను దక్కించుకున్నాడు. రెండో గేమ్‌లోనూ వీ నాన్ పోరాడినప్పటికీ కీలక సమయాల్లో పాయింట్లు రాబట్టిన ప్రణీత్‌నే విజయం వరించింది. మరో మ్యాచ్‌లో 13వ సీడ్ అజయ్ జయరాం 21-14, 21-12తో లూకా వ్రాబెర్ (ఆస్ట్రియా)పై సునాయాస విజయం సాధించి రెండో రౌండ్ చేరుకున్నాడు.

మిక్స్‌డ్‌లో నిరాశ..

మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. ఎన్నో ఆశలు పెట్టుకున్న భారత జోడీ సుమీత్ రెడ్డి-అశ్విని పొన్నప్ప 17-21, 21-18, 5-21తో చైనా ద్వయం వాంగ్ యిల్యు-హువాంగ్ డోంగ్‌పింగ్ చేతిలో మూడు సెట్లపాటు పోరాడి ఓడింది. మరో మ్యాచ్‌లో సాత్విక్ సాయిరాజ్-మనీషా జోడీ 20-22, 18-21తో క్రిస్టియన్‌సెన్-తిగెన్ సెన్ చేతిలో ఓటమిపాలైంది. కాగా.. భారత టాప్ జోడీ, 15వ సీడ్ ప్రణవ్ చోప్రా-సిక్కిరెడ్డి మాత్రం తొలి రౌండ్లో 21-12, 21-19తో ప్రజక్తా సావంత్ (భారత్)-యోగేంద్ర క్రిష్ణన్ (మలేసియా) ద్వయంపై గెలుపొందింది. అయితే మహిళల డబుల్స్‌లో మాత్రం అశ్విని పొన్నప్ప-సిక్కిరెడ్డి జోడీ 21-15, 21-13తో రిరిన్ అమేలియా (ఇండోనేసియా)-అనా చింగ్ చెయోంగ్ (మలేసియా) ద్వయంపై విజయం సాధించింది. ఇక పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట 8-21, 12-21తో జపాన్ జోడీ హిరోయుకి యెండో యుతా వతానబె చేతిలో ఓడింది.

అర్జున ఖ్యాతికి మసక

- ఇష్టారీతిన విసిరేస్తున్నారు
- ప్రతీ ఏటా అవసరమా?
- ఎంపిక విధానం మార్చాల్సిందే
- మాజీ క్రీడాకారులు అశోక్, శ్రీరామ్



అశోక్ కుమార్

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక క్రీడా పురస్కారం అర్జున అవార్డు ఖ్యాతిని మసకబారుస్తున్నారని, ప్రభుత్వం వాటిని ఇష్టం వచ్చినట్టు విసిరేస్తోందని పలువురు మాజీ క్రీడాకారులు ఎద్దేవా చేశారు. పురస్కారాల ఎంపిక విధానం, ప్రదానంపై క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ కుమారుడు, భారత హాకీ మాజీ కెప్టెన్ అశోక్ కుమార్, లెజెండరీ మిడిల్ డిస్టెన్స్ రన్నర్ శ్రీరామ్ సింగ్ షెకావత్, వాలీబాల్ జట్టు మాజీ సారథి సురేశ్ మిశ్రా తదితరులు పెదవి విరిచారు. 'అవార్డుల గౌరవాన్ని కాపాడాలి. అసలు ప్రతీ సంవత్సరం అర్జున ఇవ్వాల్సిన అవసరం ఏముంది? అవార్డులను ఇష్టంవచ్చినట్టు విసిరేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కొన్ని పరిమితులు పెట్టాలి. ఆసియాడ్, ఒలింపిక్ పతక విజేతలకే ప్రదానం చేయాలన్న నిబంధన ఉండాలి. అవార్డుల విలువను పెంచాల'ని అశోక్ కుమార్ పేర్కొన్నాడు. 1974లో అర్జున అవార్డు అందుకున్న అశోక్.. తమను పరిగణనలోకి తీసుకోవాలని అథ్లెట్లు స్వయంగా దరఖాస్తు చేసుకునే ప్రస్తుత విధానాన్ని తప్పుపట్టాడు. భారత స్క్వాష్ స్టార్ సౌరవ్ ఘోశాల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. 'నాకైతే అవార్డులకు ఫలానా వ్యక్తిని సిఫారసు లేదా నామినేట్ చేసే ప్రక్రియలోనే లోపం ఉందనిపిస్తోంది. అసలు ప్లేయర్‌ను సిఫారసు చేయడం, అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్న మాటే బాగోలేదు. పురస్కారాల కమిటీనే ప్రతిభ ఆధారంగా విజేతలను ప్రకటించాలి. అవార్డుకు దరఖాస్తు చేయడం అంటే తమకు ప్రయోజనం కల్పించాలని కోరినట్టేన'ని చెప్పుకొచ్చాడు. కనీసం ఆసియా గేమ్స్ స్థాయిలో విజేతలకు అర్జున అందించాలని గతంలో ఈ పురస్కారం కోసం పోరాడిన 1974 ఆసియా గేమ్స్ మిడిల్ డిస్టెన్స్ స్వర్ణపతక విజేత శ్రీరామ్ సింగ్ షెకావత్ సూచించాడు. ఖేల్‌రత్నను గొప్పగా చూడడం అర్జున అవార్డును అవమానించడమేనన్నాడు.

హారికకు 29వ స్థానం

అబుదాబి: భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక అబుదాబి ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్‌లో తీవ్రంగా నిరాశపరిచింది. తొమ్మిది రౌండ్ల ఈ టోర్నీలో మొత్తం 5.5 పాయింట్లు మాత్రమే సాధించిన హారిక 29వ స్థానంలో నిలిచింది. కాగా.. భారత్‌కే చెందిన 15 ఏళ్ల యువ గ్రాండ్ మాస్టర్ ఆర్యన్ చోప్రా (6.5)తో మూడో స్థానం దక్కించుకున్నాడు. ఈజిప్టుకు చెందిన అమిన్ బాసెమ్ 7.5 పాయింట్లతో అగ్రస్థానం సాధించాడు. బ్రిటన్ గ్రాండ్ మాస్టర్ నిగెల్ షార్ట్ (7) రన్నరప్‌గా నిలిచాడు. భారత్‌కు చెందిన విగ్నేష్ (6) పదకొండో స్థానం దక్కించుకోగా.. మురళీ కార్తికేయన్ 18వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.



ప్రత్యర్థి రైడర్‌ను పట్టేసిన గుజరాత్ ఆటగాళ్లు

గుజరాత్ జైత్రయాత్ర

- పుణెరిపై ఘనవిజయం
- యోధాపై బెంగాల్ గెలుపు

లఖ్‌నవ్: ప్రొ కబడ్డీ లీగ్ ఐదో సీజన్‌లో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. మెగా ఈవెంట్‌లో గుజరాత్ ఏడో విజయం సాధించి అగ్రస్థానంలో దూసుకెళ్తోంది. జోన్-ఎలో భాగంగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో జెయింట్స్ 35-21తో పుణెరి పల్టన్‌ను చిత్తుగా ఓడించింది. డిఫెండర్ ఫజెల్ అత్రాచలి తొమ్మిది పాయింట్లతో ప్రత్యర్థికి అడ్డుగోడగా నిలువగా.. కెప్టెన్ సుఖేశ్ హెగ్డే (5), సచిన్ (4), మిఘాని (4) జట్టు విజయంలో పాలు పంచుకున్నారు. పుణెరి ఆటగాళ్లు దీపక్ హుడా (5), సందీప్ నర్వాల్ (4), గిరీష్ (4) తప్ప మిగతా వారు చేతులెత్తేశారు. డిఫెన్స్‌లో దుర్భేద్యంగా ఉన్న జెయింట్స్ 17 టాకిల్ పాయింట్స్ రాబట్టింది. పుణెరి 10 పాయింట్లకే పరిమితమైంది. గుజరాత్ 13 రైడింగ్ పాయింట్లు నమోదు చేయగా.. పల్టన్ 11 సాధించింది. అయితే, రెండు సార్లు ఆలౌటై మూల్యం చెల్లించుకుంది. అనంతరం జరిగిన జోన్-బి మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 32-31తో యూపీ యోధాపై ఉత్కంఠ విజయం సాధించింది. రైడర్ దీపక్ నర్వాల్ (10), జాంగ్ కున్ లీ (4) వారియర్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ నితిన్ తోమర్ (8), రిషాంక్ దేవాడిగ (7) రాణించినా యోధాను గెలిపించలేకపోయారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.**